శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

## ద్వితీయభాగము.

కొఱవి గోపరాజకవికృతము.

UNIVERSITY OF HYDERABAD

కాకినాడ:

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే బ్రకటింపఁబడినది.

1933.

వెల రు 0—12—0.

కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ.

T
81
G645

University of Hyderabad
LIBRARY
Acc. No. 29380
Dated 16.9.87
Hyderabad - 500 134

# సింహాసనద్వాత్రింశిక.

## ద్వితీయభాగము.

ద్వాత్రింశత్సాలభంజికలను పేరుగల ముప్పదిరెండుబొమ్మలు చెప్పిన విక్రమార్కునికథలు. కొఱవి గోపరాజకవిచే రచియింపఁబడిన పండ్రెండాశ్వాసముల పద్యకావ్యము. దీనికిఁ బరిషత్పుస్తకభాండాగారములో రెండు ప్రతులు గలవు. మొదటిది తాళపత్రప్రతి, శిథిలము. రెండవది చెన్నపురిలో రాజకీయ ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునందలి 13-5-9 సంఖ్యగల ప్రతినుండియు, 14-4-8 సంఖ్యగల ప్రతినుండియు వ్రాయింపఁబడినది. ఈరెంటినిబట్టి మే మొక ప్రతిని వ్రాసితిమి. దానిలోఁ బ్రథమభాగమున విశేషము సవరణలు కావలసినభాగములు, లోపము లుండుటచే దానిని బ్రచురించుట కవకాశము కలుగలేదు. ఈద్వితీయభాగమునకు బ్ర॥ పోతాప్రెగడ బ్రహ్మానందరావు పంతులగారొసఁగిన కాగితపుఁబ్రతి మొదవ యాశ్వాసమునుండి కలది యొకటి కొంత సాయము చేసినది. సులభసాధ్య మైన యీభాగమును ముందుఁ బ్రకటింపఁ గలిగితిమి. రెండవది యగు మొదటిభాగమును జాలవఱకు సవరించినారము. శీఘ్రముగనే దానిని ముద్రించెదము.

ఈముద్రితభాగములో షష్ఠాశ్వాసము మొదలు ద్వాదశాశ్వాసమువఱకుఁ బూర్తిగాఁ గలవు. ఇందుఁ బదుమూఁడవ బొమ్మ చెప్పిన కథ మొదలు ముప్పదిరెండు బొమ్మలకథలుం గలవు. ప్రథమసంపుటములో మొదటియైదాశ్వాసములలోను బండ్రెండు కథలుమాత్ర మేకలవు గాని గ్రంథ మించుమించుగా నింతకు మించి యుండును. కృత్యాదిపద్యములు దానిలోనున్నవి, కావునఁ, బీఠిక, కవి కాలనిర్ణయము మొదలగునవి యందే విపులముగా నొనర్పఁబడును.

ఈ గోపరాజు తండ్రి కసవరాజు, తల్లి కామాంబిక, తాత గోపరాజు- హారితసగోత్రజుఁడు. ఈతని తండ్రి నివాసస్థానము వేముగల్లు. ఈతని మూలపురుషుఁడగు పెన్నయామాత్యుఁడు, సనదవోలులో వెలనాఁటి చోడులయొద్ద మంత్రిగా నుండెను. అతని కితఁ డేడవతరమువాఁడు కావచ్చును.

ఈభాగము తొమ్మిదవయాశ్వాసములో 69 వ పుటలో రెండు పద్యము లర్థము కాలేదు. చెన్నపట్టణములోని ప్రతులలోఁ గూడ వీని యర్థము విచార్యమని వ్రాయఁబడియున్నది. కాఁబట్టి వీనిని మేమిందుఁ జేర్పఁ జాల మైతిమి.

పాఠకులు దీని నాదరించి ప్రథమభాగము త్వరలోఁ బ్రకటింపఁబడునట్లాశీర్వదింతురుగాక !

శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

ద్వితీయభాగము. *

## షష్ఠాశ్వాసము.

### —। పదుమూఁడవకథ ।—

క. శ్రీకరుణారసమయ విభ, వాకరనయనద్వయ ప్రభామితు ఘననా
భీకమలస్థితసుతు విను, తాకారు వికారదూరు నఖిలాధారున్. ౧

క. మనమునఁ దలఁచుచు భోజుం, డను వగులగ్నమున నెక్క నరుదేరఁగ నా
సనపాంచాలిక నిలునిలు, మని జనులకు నెల్ల విస్మయంబుగఁ బలికెన్. ౨

క. సత్త్వము సాహసమును దా, తృత్త్వమ్మును విక్రమార్కు తెఱఁగునఁ గనకే
సత్వరగతి నరుదేరఁ బ్ర, భుత్వము ఘన మౌనె యతని బురుడించెదవే. ౩

క. మదిఁ దలఁచి చూడు నావుడు, విదితంబుగఁ దద్గుణములు వినిపింపుము స
మ్మద మొదవ నిచట ననినం, బదుమూఁడవబొమ్మ భోజపతి కిట్లనియెన్.

ఉ. ఖండితవైరిమండలుఁ డఖండపరాక్రమదర్పశాలి యా
ఖండలవైభవుండు త్రిజగద్భరితామలకీర్తిచంద్రికా
మండితమండలాగ్రుఁడు సమగ్రజయాస్పదబాహుయుగ్ముఁ డై
చండతరప్రతాపుఁ డగుసాహసభూషణుఁ డుర్వి యేలుచున్. ౫

గీ. ఆఱునెలలు గడపి యంత దేశాంతర, మరిగి వనము లూళ్లుఁ దిరుగుచుండి
కనియె గంగపొంత జనమేజయుం డను, ధర్మశాలి యైనధర్మపురము. ౬

క. ఆయగ్రహార మొయ్యన, డాయఁగ మా పైన నొక్కటన్ ద్విజునింటన్
రే యుండి రేపకడ నది, తోయంబులఁ గ్రుంకఁ జనుచు ధూర్జటిఁ దలఁచెన్.

ఉ. కామునిఁ గాల్చి బూడిదను గంధముగాఁ గొని యెద్దు నెక్కుచుం
బాములుఁ దోలు నెమ్ములుఁ గపాలములుం దనమేని సొమ్ముగా
గాములఁ గూడి యాడుచును గాడు గృహంబుగ నున్నవాఁడు గం
గామృత వాఁదలం జిలికి నంత సదాశివుఁ డయ్యె నెల్లెడన్. ౮

క. అనుచుం గనుఁగొనెఁ గృతముని, జనసంగన్ ద్విజసురంగఁ జపలతరంగన్
ఘనకంకణలసదంగన్, జనితామితదురితభంగ జాహ్నవిగంగన్. ౯

వ. కని మ్రొక్కి శుచి యై సచేలస్నానంబు సేయుచు. ౧౦

---

* ప్రథమభాగము, అయిదాశ్వాసములు, ప్రత్యంతరము లేమిచేఁ బ్రచురింప నవుపడలేదు.

క. మలినుఁడు మై గడఁగిన ని, ర్మలుఁ డౌ టది చెల్లు లోకమాతా నీలో
దలఁ దడిపినఁ జలి లే దని, వెలయుట యాహారునినుదుటి వేఁడిమిఁ జుమ్మీ.

గీ. ఒకనియడుగుఁ జేరి యొకనియాఁ దల యెక్కి, యొకని వెంటవచ్చి యొకనిఁ గలసి
వెడలి పాఱి తనుచు విందు మ ట్లయ్యు నీ, జీవనంబు లోకపావనంబు. ౧౨

చ. అని కొనియాడుచున్ జలకమాడి శివార్చన దీర్చి సూర్యు నిం
పునఁ బ్రణుతించి యూరిదెసఁ బోవఁగ వీనుల కెల్లఁ దేనియల్
చినుకఁ బురాణవాక్యములు చెప్పెడివిప్రుని జూచి యమ్మహా
జనసభఁ జేరి మ్రొక్కి సరసస్థితితో వినుచుండ నయ్యెడన్. ౧౩

గీ. దానధర్మములకుఁ బూనక తనపొట్ట, నినుపుకొనఁ దలంచుజనుఁడె పశువు
పసరమైన మేఁతఁగు బండియీడ్చుచు దున్ను, నంతకంటెఁ గష్టుఁ డప్రబుధులు.

క. వదనము ప్రసాదసదనము, హృదయము సదయంబు మాట లింపుల తేటల్
మొదలుట మేలునఁ బొదలుట, సదమలవర్తనుల కివియ సహజగుణంబుల్.

క. సురలకు ధరణీసురులకు, హరిహరులకుఁ బ్రియ మొనర్చుయాగము లెల్లన్
సరిగూర్చి యెత్తుచోటను, శరణాగతరక్షణంబు సరిగా వెందున్. ౧౬

చ. అని చదువం బురాణవచనార్థము సత్యముగా నెఱింగి స
జ్జనులు మనంబులోనఁ గడు సంతసమందుచు నుండఁగా భయం
బున మదిఁ దల్లడిల్లుచును బొబ్బలు వెట్టుచు నొక్కవృద్ధకా
మిని కడతెంచి వారలసమీపమున న్మొఱచేసి యేడ్చుచున్. ౧౭

గీ. పొలములోన జింకఁ బులి పట్టుకైవడి, వడి నెదిర్చి సంధ్యవార్చువేళ
గంగలోన మొసలి మ్రింగెను నాపతి, ననదఁ గావరయ్య యయ్యలార!

వ. అనుచుం బెదవులు దడుపుచు దీనవదనయై మ్రొక్కిన నక్కజంబుగా నక్కా
మిని యక్కఱఁ జక్కఁబెట్టలేమి నక్కటా యనుచు నొక్కటియును ననలేక
విప్రజాతి గావున నొండొరులమొగంబులు చూచుచు నున్నెడ నిగుడు
గప్పిన నిప్పు చొప్పున నున్న యప్పురుషరత్నం బప్పుడ దిగ్గున లేచి. ౧౯

క. తల్లీ యిఁక నుల్లంబునఁ, దల్లడ మందకుము మొసలితలఁ ద్రెంపుదు నీ
వల్లభు విడిపింతును నే, నిల్లోలిసి గలఁతు హాలకల్లోలముగన్. ౨౦

గీ. అనుచు నభయమిచ్చి యటఖడ్గసహితుఁడై, గంగఁ జొచ్చి రాజపుంగవుండు
కొంకు లేక యీఁది యంకెలు వేయుచుఁ, గడఁది మొసలిఁ దృణముగాఁ దలంచె.

గీ. పిడుగుకంటె మిగుల బెడిదమౌ నడిదంబు, పూని డాసి వ్రేసి దానిఁద్రుంచి
యంటుఁగోఱ లెడపి గంటి మంత్రించుచు, బడుగు బాఁపనయ్య వెడలనడిపె.

క. నిజనామము దలఁచిన నం, బుజనాభుఁడు వచ్చి మొసలిఁబోఁగొని కరుణన్
గజపుంగవుఁ గాచిన క్రియ, ద్విజపుంగవుఁ గాచి మనుజదేవుఁడు వెడలెన్.

శా. ఆవేళన్ జను లెల్ల నుల్లములఁ జోద్యంబందుచు న్నేలు మే
లీవీరాగ్రణి సాటి చెప్పఁ గలరే యేవీరు లైన న్భువిన్
దైవం బీతనిపాలఁ గల్గె నని వింత ల్గాఁ బ్రశంసింపఁగా
నావిప్రుండు నిజప్రియాసహితుఁడై హర్షించి దీవించుచున్. ౨౬

ఉ. సాహసికాగ్రగణ్య రథసంబున నీ వరుదెంచి యమ్మహా
గ్రాహముఁ ద్రుంచి నన్నుఁ గృపఁ గాచితి దీనికి మాఱు మేలుగా
నీహిత మే నొనర్చెదను నీ వతిదుర్లభ మంచు దీని సం
దేహము లేక కైకొనుము దేవసమానుఁడ వీవు గావునన్. ౨౭

క. ఓపురుషవర్య నే నొక, తాపసు దయఁ దొల్లి నర్మదాతీరమునన్
గోపాలమంత్రజపమున, నేర్పినక్రియఁ దపము సేయుచుండఁగ నాకున్.

వ. ఒక్కనాఁటి రాత్రి సుఖస్వప్నావసరంబున. ౨౮

సీ. మేఘంబు కడఁబొల్చు మెఱుపు కైవడినున్న పీతాంబరముదిండు బిగియఁగట్టి
తరుణాతపద్యుతి హరిచందనం బొప్ప రవిభంగి నురమున రత్న మలర
యమునాజలమ్ముపై నమరు నెత్తమ్ముల తమ్ములౌ తెలిగన్నుఁదమ్ము లమరఁ
గరిరాజుశిరమున ఘనరత్నఖచిత మౌ దండచాడ్పునఁ బీలిదండ యమర
వన్నెలన్నియుఁ దనలోనివన్నెలనఁగ, గరుణఁబొడవైనరూపశృంగారమనఁగ
గోపికల మనసు కొల్పిన తీపులాఁకు, రమణఁగనుపట్టెగోపాలరత్న మెదుర.

వ. ఇట్లు సన్నిహితుండై. ౨౯

శా. ఆదేవుండు మహాప్రసన్నవదనుండై యాత్మలోనం గృపా
శ్రీ దైవాఱఁగ నన్నుఁ జూచి తలఁపు ల్సిద్ధించు నీ కిప్పుడో
భూదేవోత్తమ నీజపంబును దపంబు న్సార్థకం బైకొంటి నే
నీదైవంబ ఫలంబు దీనికిఁ దగన్ నిర్మించి నీ కిచ్చెదన్. 30

వ. వినుము స్ఫటికసోపానంబులును గనకఘంటికలును నింద్రనీలస్తంభంబులును మహారజతకుడ్యంబులును రమ్యహర్మ్యంబులును చీనాంశుకధ్వజంబులును గుసుమితపర్యంతవనంబును విద్యాధరీగణంబును గామగమనంబును గలుగు ది

వ్యవిమానంబు దేహావసానసమయంబునఁ బ్రాపించు నని యానతిచ్చి చని యె నట్టిఫలంబు నీ కిచ్చి కృతార్థుండ నయ్యెదఁ గైకొను మనిన నమ్మను జేంద్రుండు. 3౦

క. ఆత్యాతురుఁ డని నిను నా, నిత్యకృపావృత్తిఁ గాచి నిలిపితిఁ గాకేఁ బ్రత్యుపకారంబున కీ, కృత్యము సేయుదునె దీనికిం బియ మేలా. 3౧

గీ. అనదఁ గాచుట కులవిద్య యండ్రు మాకు, రాజపుత్రుండ నిదియధర్మంబుగాదె నీకుఁ జేసిన మేలుగాఁ గైకొనకుము, క్షత్రియకులంబుభువిదానపాత్రమగునె.

ఉ. నావుడు విప్రుఁ డిట్టినవచనంబుల నాతని విక్రమార్కుఁగా భావములోపలం దెలిసి పార్థివశేఖర నేఁడు నీ వవం తీవిభుఁ డౌట నే నెఱిఁగితి న్నతి యన్యుల కిట్టిచిత్తము న్నావును సాహసంబు శుభలక్షణము ల్వినయంబుఁ గల్గునే. 3౪

చ. ఇది కడు మేలు చేకుఱె నరేశ్వర నిన్గనుఁగొంటి బ్రహ్మకుఁ వదన భుజోరుపాదముల వర్ణము లుద్భవమందె నాల్గు చ క్కఁదనమునందు విప్రులకు క్షత్రియజాతికి నొక్కవేళ మే లొదవఁగఁ బెట్టుచుం గొనుట యుం దమలోపలఁ జెల్లువిద్వదర్. 3౫

ఉ. ఈదురవస్థ కడ్డువడి హీనుని విప్రునిఁ గాచె నంచు నీ మేదినిలోనఁ గీర్తియును మేలుఁ దలిర్చదె విన్నవించుచో నాదరణంబు సేయఁ దగదా సుకృతం బిది మహదానమే కా దననేల కొమ్మనుచుఁ గైకొనఁ బ్రార్థనచేసి యిచ్చినన్. 3౬

ఉ. కైకొని విప్రు వీడుకొని గంగకు భక్తి నమస్కరించి కం థాకరవాలయోగవిధిదండసమన్వితుఁ డై నృపాలుఁ డ స్తోకమనఃప్రసాదమున జోగివిధంబున నంతనంత ను త్సేకము లేక యేగి బహుదేశములుం గలయం జరించుచున్. 3౭

సీ. రుచిరసరోలంబరోలంబకలకంఠకలకంఠకులవ్రాతకలకలంబు
బంధూకబంధుసౌగంధకగంధినికేతనకేతకీకేతనంబు
పరిభూతభూతప్రపంచాస్యనాగేంద్రనాగేంద్రనాగేంద్రభోగభూమి
సేకసము త్సేకభీకరసూకరకాసారకాసారభాసురంబు
చలపలాశపలాశరసాలసాల
తాలహింతాలకీలలోత్తాలతలము

మృగమృగాదనమృగనాభిమృగమయంబు
వింధ్యవనము సొత్తెంచె నవంధ్యబలుఁడు. ౩౮

క. అక్కడఁ గడు దూరము చని, యొక్కెడ నిలుచుండి హాహా మొలయఁగ జలమే
దిక్కునఁ గానక చీఁకటి, నక్కజముగ నిండి శూన్య మగుగుడిఁ గనియెన్. ౩౯

క. శాశ్వతముగ నాముందఱ, నీశ్వరలక్ష్మీశభారతీశ్వరముఖులై
విశ్వజనాశ్రయముగ నొక, యశ్వత్థముఁ జూచి చేర నరుగఁగఁ గ్రిందన్.

క. వెడఁదమొగంబును గోఱలు, మిడిగ్రుడ్లును గుఱుచచెవులు మిడిమిడిపన్నుల్
సుడిగొన్న వెండ్రుకలతో, సుడియఁగ నొక బ్రహ్మరాక్షసుం గనుఁగొనియెన్.

చ. కని నిశ్శంకుఁడు సాహసాంకుఁడు మహాకౌతూహలుండై రయం
బున డాయం జని యిట్టి కాఱడవిలో భూతంబవై యుంటి వె
వ్వనిమూలంబున నయ్యె నెవ్వఁడవు సర్వంబుం దగం జెప్పుమా
యనిన నిట్టూర్చి గండి వాఁడు నిజవృత్తాంతస్మృతిన్ న్నస్రుఁడై. ౪౨

క. ధరఁ గలపురాణముల వ్యా, కరణంబుల శాస్త్రములు నిగమములఁ గవితం
బరిణతుఁడ నాలోనే మున్ని, పురోహితుఁడ జన్మసంఘుఁ బురుహూతుండన్.

గీ. అధిపుకొలువున నేఁ బరిహాసకాని, నగుటఁ జేసియు నొకవిప్రుఁ దెగడి పుచ్చి
యట్టికీడున నిట్టిరం బైనయడవిఁ, జచ్చి గతి లేక బ్రహ్మరాక్షసుఁడ నైతి. ౪౪

క. ఈయెడ నీనుండఁగ నిచె, వేమేఁడులు చనియెఁ గీడు విడువదు బలిమిన్
నీయట్టిపురుషరత్నం, బీయలజడి నాపనోపు నీశ్వరునాన౯. ౪౫

ఉ. నావుడు వానిదీనవచనంబులకుం గరుణార్ద్రచిత్తుఁడై
భూవరుఁ డాత్మలోనఁ దలపోసి వినిశ్చయబుద్ధి నీయప
ద్భావముఁ బాపనోపెడు నెపంబుగఁ జిత్తమునం దలంచి నా
జీవముఁ వేఁడినం గొఱంత సేయక యిచ్చెద వేఁడు మియ్యెడన్. ౪౬

చ. అనవుడు వాఁడు సంతసము నచ్చెరువుం గనుఁ బిచ్చలింపఁగా
మనమునఁ బొంగి పాపము క్రమంబునఁ బాయఁగ గంగలోన వి
ప్రునిఁ దగఁ గాచి కైకొనిన పుణ్యము నేకడఁ గల్గఁబోలు నిం
పెనయఁగ ముక్తిమార్గమున నేగెద నాఫల మిమ్ము నావుడున్. ౪౭

గీ. బ్రహ్మరక్షణమునఁ బడసిన సుకృతంబు, బ్రహ్మరక్షకుండు భక్తి నొసఁగ
బ్రహ్మరాక్షసుండు బ్రహ్మమీఁజినపర, బ్రహ్మపదముఁ జేరి భవ్యుఁ డయ్యె.

క. నిష్పాపదేహుఁ డై గతి, నిష్పన్నుం డైన నగసి నెలఁతలు గొలువం
బుష్పాయుధసముఁ డై మణి, పుష్పకమున నుండి మ్రొక్కి పోయెన్ దివికిన్.

వ. ఇట్లు తం దరిగిన తదనంతరంబ ౫౦

శా. ధాత్రీపాలకశేఖరుండు నటఁ దత్కార్యంబు సంధిల్లఁగాఁ
జిత్రం బంది విదేశపర్యటన మీక్షింపంగ నాకున్ జగ
న్మైత్రీకారణ మయ్యె నంచు మది నానందించుచు న్గాఢచా
రిత్రుండై మగిడె న్యశంబు దిశలన్ రెట్టింప నుజ్జేనికిన్. ౫౧

క. కావున నీకీగుణములు, లే వీజన్మమున నెక్కటే వీ వనినన్
భావం బెడలఁగ ధారా, భూవల్లభుఁ డంత నంతిపురమున కరిగెన్. ౫౨

—। పదునాల్గవకథ ।—

వ. మఱియును గతిపయదినంబులు చనిన. ౫౩

క. కదలనివిల్లును గాలిం, బొదలెడు నారియును నిద్రబోయెడుశరముం
బదనుండు జడముడియుఁగల, ముదిజోదున్నొదలి వేల్పుముదపునఁదలఁతున్.

క. అని భోజుఁడొక్కవేళం, గనకాంబరభూషణములు గడు బెడఁ గడరం
జని సింహాసన మెక్కఁగఁ, గని పదునాలుగవబొమ్మ కలకలఁ బలికెన్. ౫౫

క. ఓనరనాయక చెల్లని, పూనికలని నెఱపనేల భువి నుజ్జయినీ
మానవనాథుని కెనయగు, గానగుణము లేక యెక్కఁ దరమే నీకున్.

క. నావుడు నాతని వితరణ, మే వెరవున నెచట నోదవె నెఱిఁగింపు మనన్
భావజ్ఞులు మనమున సం, భావింపఁగ నిట్లు సాలభంజిక పలికెన్. ౫౭

క. ఆయవనీపతి కీర్తి, స్థేయుఁడు పరన్నృపకులాధిధేయుఁడు ధృతిగాం
గేయుఁడు వితరణగుణరా, ధేయుఁడు జనసత్వనైన తేయుఁడు చుమ్మీ. ౫౮

ఉ. పార్థివుఁ డొక్కనాఁ డవనిభారము మంత్రికి నప్పగించి ధ
ర్మార్థము మేన నించుక ప్రయాసము దోఁపఁ జరింపకుండినన్
వ్యర్థము జీవనం బని నయంబున వెల్వడి యోగివేషి యై
తీర్థములుం బురంబులు విదేశములుం దగ సంచరించుచున్. ౫౯

క. అగణితసౌధోజ్జ్వలరుచి, గగనస్థలి యభ్రగంగగతి వసురంగా
నగపక్షవైరినగరము, నగి మెఱుగతి నున్న యొక్కనగరముఁ గనియెన్. ౬౦

క. ఆనగరముచేరువ ను, ద్యానవనాంతరమునందు నలరెడునదిలో
స్నానంబు చేసి సిద్ధస్థానం బగు నచటిగుడికిఁ జని సంప్రీతిన్. ౬౧

క. అంబురుహంబులు దనహ, స్తాంబురుహంబులఁ దెమల్చి యతిధీయుం డై
త్ర్యంబకునిదేవి యగు జగ, దంబకు నంబికకు భక్తి నర్చన లిచ్చెన్. ౬౨

ఉ. ఆకడ మున్ను చండికకు నర్చన లిచ్చుచుఁ గొల్చియున్నయ
స్తోకతపఃప్రసిద్ధుఁ డవధూతుఁడు చూచి యుదారమూర్తి నీ
వీకడ కేల వచ్చి తను డేను విదేశిఁ బరిభ్రమించుచున్
మీకృపఁ గోరి తీర్థములు మెట్టుచు నిక్కడ కేగుదెంచితిన్. ౬౩

క. అనవుఁడు నాతఁడు నవ్వుచు, ననుమానము లేదు విక్రమార్కుఁడ వగుటం
గని యెఱుఁగుదుఁ బూర్వంబున, ననుమాధుని జేసి మొఱఁగ న్యాయంబగునే.

వ. అనిన నశ్శం డే నియ్యెడం బరదేశి నగుట దప్పదు సకలరాజ్యభారంబున నీతిధురంధరుం డగు మంత్రిశిరోమణి భట్టిం బురంబున నిల్పి భవాదృశు లగు పురుషరత్నంబులం జూచుట కారణంబుగాఁ దీర్థంబులం దిరుగుచున్నవాఁడ ననిన నజ్జనవల్లభునకు బుద్ధి సెప్పుచు సిద్ధవల్లభుం డి ట్లనియె. ౬౪

క. పూజ్యుఁడవు సకలతిమిరహ,రజ్యోతీరూప మైనరవిమూర్తివి నీ
రాజ్యంబు నిఖిలధర్మ, ప్రాజ్యం బది విడిచి యిటకు రాఁ దగ వగునే ౬౫

క. ధనముం గృషియును విద్యయు, వనితయు నృపసేవనంబు వాణిజ్యంబుం
దనగర్మంబుఁ జికిత్సయు, ననుదినమును గట్టిగాఁగ నరయఁగ వలయున్. ౬౭

గీ. ధరణిఁ దిరుగ నన్యధరణీపతులచేత, నచట నొండు కార్య మయ్యెనేని
దిక్కు గలదె వేల త్రిమ్మరు టది యేల, చాలు నింక మగిడి చనుము పురికి.

ఉ. నావుడు భూవరుం డమునినాథ ననుం గృపఁ జూచి పల్కుచో
నీవచనంబు దప్ప దది నీతియుతం బగు వస్తురత్నముల్
దైవికమానుషంబు లనఁ దద్గుణముల్ ద్వివిధంబు లందులో
వేవురకో దైవ మొక్కఁ డన వేవురు నుద్యము మొక్కఁ డం డ్రిలన్. ౬౯

ఉ. ఈయెడఁ గర్మభూమియగు డెవ్వరికైనను బుద్ధి నేర్పునం
జేయఁగ లేదు కాల మెడచేసిన నేతిము లెత్తి కాల్వలుం
బాయలుఁ గొల్లు నూతులును బావులు రాట్నములున్ జలార్థమై
చేయఁగనాయెఁ గాక మఱి చేయనినాఁ డవి తామె పుట్టునే. ౭౦

క. ధాత మును నోరుఁ గన్నులుఁ, జేతులుఁ దగ నిచ్చి కుడువఁ జేకూర్చినచోఁ
జేతఁ గడి యందుకొనఁడే, నాతఁడుఁ గడి యేగి వచ్చి యంగిటఁ బడునే.

క. ఉత్తముఁ డుద్యోగఫలా, యత్తుఁడు భాగ్యాభిలాషి యధముఁడు రెంటం
జిత్తంబు గొల్పు మధ్యముఁ, డుత్తముకడ నుండ లక్ష్మి యొడఁబడు నెపుడున్.

వ. అట్లయ్యును మానుషకృత్యంబున కుపహతి గలదు గాని దైవకృతంబు
నకుఁ జేటు లేదని మున్ను నాకుఁ బ్రసన్నుం డైన పరమేశ్వరునిమీఁద
భారం బిడి నిశ్చింతుండ నై చరియింపుదు. ౭౩

గీ. లావు లేనివేళ దైవంబు గలిగిన, నెచట నైన లక్ష్మి యేగుదెంచు
నడవిఁ జొచ్చినంత యక్షులకృపఁ జేసి, రాజశేఖరునకు రాజ్య మయ్యె.

ఉ. నావుడు రాజశేఖరుఁడు నా నతఁ డెవ్వఁడు యక్షదైవసం
భావన యెట్లు గల్గె జనపాలక యాకథఁ జెప్పు మన్న నా
భూవరుఁ డిట్లనున్ ద్రవిళభూమిఁ బరుం డతఁ డాజిశత్రులం
బ్రోవులుగా నొనర్చి సిరి వొందఁగ రాజ్యము సేయుచుండఁగన్. ౭౪

ఉ. నొచ్చినవారి సూను లగునూర్వురు రాజులు దండు గూడి పై
వచ్చినఁ గోటలోనఁ బరివారము గొంచెము గావున న్వడి
న్వచ్చి చనంగ నానృపతి వేగమ పత్నియుఁ దానుఁ గానలోఁ
జొచ్చి నిగూఢమార్గమునఁ ద్రొక్కుచుఁ గందుచు లోనఁ గుందుచున్. ౭౫

ఉ. అక్కడఁ బ్రొద్దు గ్రుంకఁగ మహావటవృక్షముఁ జేరి విన్ననై
చెక్కిటఁ జేయిఁ జేర్చి తనచేడియ చింత మునుంగ నాత్మలోఁ
బొక్కుచు నిద్ర లేక తలపోయఁగ నానడురేయి వింతగా
నక్కటి మఱ్ఱిమీఁద గల యేవురు యక్షులు కార్యదక్షులై. ౭౬

చ. మనకు విహారదుర్గ మగు మద్రపురంబున కీశుఁ డైన యా
జనపతి నిన్నఁ జచ్చె మఱి సంతతి లేదు తదీయరక్షకే
వ్వని నిఁక నిల్పి రాజ్యసుఖవైభవ మిత్తము చెప్పుఁ డంచు నే
ర్పునఁ దమలోనఁ గూడి తలపోయుచునుండఁగ నొక్కఁ డిట్లనున్. ౭౭

ఉ. ఇంతవిచార మేల మన కీవటవృక్షము క్రిందనున్న భూ
కాంతుని నప్పురంబునకుఁ గర్తగఁ జేయుద మెల్లి నావుడున్
సంతసమంది యందఱును సమ్మత మా నిది యంచుఁ బల్కినం
జింతి దొలంగి యానృపతి చెల్వయుఁ దానును నుల్లసిల్లఁగన్. ౭౮

ఉ. ఆకమలాప్తసూతుఁ డుదయాద్రికిఁ జేరుచుఁ బూర్వదిక్కునం
జేకొని కెంపుగుంపు గొనఁ జేయుచుఁ దారల పెంపు డింపఁగా

చీఁకటి రాజశేఖరుని చీఁకటితోడన కూడి పాయఁగా
నాకడ యక్షు లాతనికి నప్పురమార్గముఁ జెప్పి యంపఁగన్. ౧౦

ఉ. భాస్కరుఁ డంతలో నుదయపర్వత మెక్కఁగ భూవిభుండు శ్రీ
యస్కరి యైనలక్ష్మిక్రియ యంగన తోడుగ నేగి కానలోఁ
దస్కరమార్గము ల్గడచి దవ్వులఁ *గాంచెఁ దటాంతకీలితా
హస్కరరత్నజాలవలయం బగుయక్షవిహారదుర్గమున్. ౧౧

ఉ. ఆనగరంబుచేరువ వనాంతముఁ జొచ్చి సరోవరంబులో
స్నానము చేసి భాస్కరుని సారజపంబునఁ గొల్చుచుండఁగా
మానవు లెల్ల నెవ్వనికి మద్రపురాధిపతిత్వ మిత్తు మం
చూనినచర్చ నున్నయెడ నయ్యన యక్షులు బుద్ధి గొల్పినన్. ౧౨

క. మదకరిణిచేతి కొక చ, క్కఁదనపు వనమాల† యిచ్చి కదలించినచో
నది యెవ్వనిమెడ నిడియెను, విదితంబుగ నతఁడె మనకు విభుఁడౌననుచున్.

క. అందఱు నొక మదహస్తిని, నందముగ నలంకరించి హస్తాగ్రమునం
జెందొవలదండ యిడి వే, డ్కం‡ దూర్యధ్వనులు చెలఁగఁ గదలించినచోన్.

క. జంభారి నెదురుకొనఁ జను, కుంభీంద్రునితోడి పిడియొకో యిది యనఁగాఁ
గుంభిని పురి వెల్వడి యా, కుంభినిపతియున్నత దండ కొమరుగ వైచెన్.

వ. ఇట్లేనుఁగు పువ్వులదండ మెడ వైచిన. ౧౩

ఉ. ఆ ద్రవిళేశుఁ డాత్మసతి యప్పురలక్ష్మియుఁ బోలె మున్నుగా
భద్రగజంబు నెక్కి కవిపాఠకగాయకకీర్తనీయుఁడై
మద్రపురంబు సొచ్చెఁ దను మంత్రులు గొల్వ మహాసనస్థుఁడై
రుద్రసఖుండు వోలె నతిరూఢికి నెక్కె నుదారసంపదన్. ౧౪

మ. రమణీచందనగీతవాద్యకుసుమస్రగ్వస్త్రభూషాదిభో
గములం గోరికి మీరిఁబోవ నతిసౌఖ్యం బందుచు న్మంత్రివ
ర్గము కార్యంబులు దీర్పఁ బౌరు లనురాగం బంది నందింప రా
జ్యము సేయంగ సహింపలేక బలిమి న్సామంతభూమీపతుల్. ౧౫

ఉ. ఎక్కడివాఁడొ వీఁడు మన మిందఱ ముండఁగఁ దేరకాఁడు దా
నిక్కడఁ జేరి మద్రపుర మేలెడి వీనికి రాజ్య మిం కిటం

---

* గాంచెను రత్నకారితా, హస్కరరత్నరాజినిలయంబగు- † చక్కదనముగువనమాల- ‡ వేడ్కం దూర్యధ్వనులు.

డక్కిన హాని యగా నని కడఁగి తదుద్ధరణాభిలాషులై
యొక్కెడ దండు గూడుకొని యుక్కునఁ గోటకుఁ జుట్టుముట్టిరన్. ౮౯

గీ. అపుడు సంధిమాట లైన నాడింపక, దొరల నైనఁ బోరి కరుగుఁ డనక
ధరణివల్లభుండు తా నైనఁ గదలక, యతివతోడ నెత్త మాడుచుండె. ౯౦

వ. అయ్యవసరంబున మంత్రులును దొంబులును బరివారంబును వైరు లెత్తి వచ్చి
కోటమీఁద విడిసినప్పుడు నీ పురంబునకు రాజధర్మం బగు నె మాకు నైన నెల
నాన తిమ్మనిన విని యు పెనసిభంగి నున్నఁ దత్కాంతారత్నంబు పాచికలు చే
తంబట్టుకొని. ౯౧

గీ. తఱిమి సామదానదండభేదములలో, నొకట నైన వైర ముడుపవలయుఁ
బగతు రెల్లఁ గూడి *పై నెత్తివచ్చిన, నెత్త మాడుచుండ నీతి యగునె.

క. అనవుడు జనవల్లభుఁ డిది, మనచేఁతల నొనె †దైవమాయాగత మై
చననున్నవి చను నెచటను, మననున్నవి మను జలాగ్నిమధ్యములందున్.

క. వృక్షముననున్న యెగురు, యక్షులు మనరాజ్య మొసఁగ హరియింపఁగ న
ధ్యక్షులు మన కిది పనియె, యక్షంబులు వైపు చాలు నాడుద మబలా.

వ. అని యనంతరంబ తత్ప్రతిస్మరణంబుగాఁ బలికిన మనంబున నెఱింగికొని
యయ్యక్షు లక్షణంబ మన మిచ్చిన రాజ్యంబున కుపద్రవంబు పుట్టుచున్న
యది యొక యుపాయంబు తర్కింపవలయు నని వచ్చి యాకూడిన రాజుల
లోఁ బరస్పరవైరంబును మనోవైకల్యంబును బుట్టించిన నాదండు రెండ
ట్టలై. ౯౫

మ. తమలోఁ బోరుచు నస్త్రఘట్టన సముద్యద్భూరివహ్నిస్ఫులిం
గము లాశాంతములం బతంగములుగాఁ గావింపఁగా బాహువి
క్రమముల్ చూపి గజాదిసైన్యములు మగ్గం దోం మ రక్తపూ
రము కెందూళి నణంపఁగాఁ గడఁగి రారాజన్యు లాజి న్వడిన్. ౯౬

ఉ. అక్కలహంబు చూచి చని యానృపశేఖరుఁ డాజిభూమిలోఁ
జిక్కిన యశ్వరత్నములు సింధురబృందములు స్యందంబులుం
బెక్కుధనంబు లస్త్రములు భేరులు జోళ్ళును గోటలోనికిం
గ్రక్కునఁ గొంచు నేగి యధికం బగుసంపద నెలె నప్పురిన్. ౯౭

*పైవచ్చి విడిసిన, యపుడు నెత్తమాడ నర్హమగునె †దైవకృత మగుటయో, చననున్నవి వేగమ చను.

వ. అనిన విని యయ్యవధూతకుం డిది భాగ్యం బంటి వేని పూర్వకృతసుకృతి విశేషంబున నిది లభించెం గాక కానినాఁ డిటు గా నేర్చునే తొల్లి నేఁడు నుం జేయవేని నింతియు కాదు యక్షసహాయంబు గలిగియు నుద్యోగి యయ్యరణ్యంబు గడచి మద్రపురంబుఁ జేరిన కతంబున రాజ్యంబు గలిగెం గావున దైవంబున కుద్యోగంబు ఫలసాధకం బగు నదికారణంబుగ నీవును రాజ్యంబేమఱక పాలింపు మని వీడ్కొలుపుచు. ౯౮

క. నీమహిమకుఁ గడు నెలవగు, భూమీశ్వర భూమి నిది యపూర్వం బనుచుం
గామితఫలదాయక మై, లేమి యుడుపు చంద్రకాంతలింగము నిచ్చెన్.

క. ఇచ్చినఁ గైకొని పురికి, వచ్చు నెడ నొప్పుఁ డొకఁడు వదనము వాడ
న్వచ్చని యాప్పుల నాఁకట, వెచ్చుచుఁ జనుదెంచి మనుజవిభు దీవించెన్.

గీ. మూఁడు దినము లయ్యె వేఁడంగ నెచ్చట, గమికెఁ డన్న మైనఁ గలుగదయ్యె
గ్రాసమాత్ర మేమి గలిగిన నాకిచ్చి, నన్నుఁ గరుణఁ బ్రోవు మన్నఁ జూచి.

క. ఇక్కడ నన్నము దొరకదు, దిక్కి తనికి నిట్టి పసిఁడి దినరా దిఁక నీ
యక్కఱకు నడ్డ మగు నని, లెక్కింపక చేతి సిద్ధలింగము నిచ్చెన్. ౧౦౨

వ ఇచ్చిన. ౧౦౩

శా. ఆపుత్రుండు మహాప్రభావమున దివ్యాకారుఁడై క్షుత్పిపా
సావైకల్యము లెల్లఁ బాసి చనియెన్ స్వాపాలు దీవించుచున్
దేవేంద్రప్రతిమానుఁ డానతఁడు నాదేశాంతరవ్యాప్తి నా
కీపట్టన్ హితమయ్యె నంచుఁ గళతో నేతెంచె నుజ్జనికిన్. ౧౦౪

గీ. నీకు సత్త్వగుణము లేక యోగక్షియ, నెక్కరాదు చలము దక్కు మనిన
నచ్చెరువుఁబ్రియంబునొచ్చెముఁబెనఁగొనఁ, జరిగిభోజుఁడంతిపురముసొచ్చె.

వ. అంతటఁ గొన్ని దినంబు లరిగిన. ౧౦౬

## —( పదునైదవకథ. )—

క. కమలారిఁ గమలహితదృ, క్కమలుని గమలాంకనాభికమలాకరునిం
గమలాంకరమణిరమణుం, గమలాసనహృదయకమలకమలప్రియునిన్.

క. మఱిఁ దలఁచుచు భోజుం డొక, సుదినంబున నెక్కఁగోరుచుం జనుదేరన్
మొదలనె వారించుచు నా, పదియేనవబొమ్మ యిట్లుపలికెం బెలుచన్.

క. మర్యాద యెఱుఁగ విది తగు, కార్యమె యోవిక్రమార్కు కరణిని నీకున్
ధైర్యము సాహసమును నా, దార్యమ్మును లేక యెక్కఁ దగవే దీనిన్.

వ. అనవుడు నతని సాహసాదికోదారభావంబు లెట్టి వనిన నప్పాంచాలిక నప్రపంచంబుగా నిట్లని చెప్పం దొడంగె. ౧౧౦

ఉ. ఏమని చెప్పఁ దక్కిన నరేశ్వరు లెవ్వరుఁ గారు గాని నేఁ
డీమహి విక్రమార్క విభు నీకున కాదు రమోనుబాణ సం
గ్రామమున వ్రతి న్విమతఖండన మై బలిమి న్మఖప్రభ
రాముఁడుఁ గాముఁడుం బరశురాముఁడు భీముఁడు సోముఁడుం గదా. ౧౧౧

గీ. అట్టి మనుజవిభుఁడు భట్టి ప్రధానిగా, నయ్యవంతి నేలు నాదినములఁ
గలఁడు వేదవేది ఘనుఁడు ధర్మజ్ఞుఁడు, సుశ్రుతుండు నాఁగ నాశ్రితుండు.

ఉ. సుశ్రుతుఁ డెల్లతీర్థములుఁ జూచెద నంచు దృఢవ్రతస్థుఁడై
యాశ్రితకల్పవృక్ష మగు నాపతిపంపున నేగి ధర్మస
ద్విశ్రమముగా సుదేశములు మెట్టుచుఁ బుణ్యముఁ గూడఁబెట్టుచు
న్విశ్రుత మైనతన్మహిమ వించు వెసం జనియెం బ్రయాగకున్. ౧౧౩

మ. తరగ ల్చేతులు పక్షిజాతములకూఁత ల్కంకణక్వాణముల్
*నురువు ల్తెల్లని చామరంబు లన నన్యోన్యంబు నుప్పొంగుచు
న్సరి గంగాయమునల్ తగం గొలువఁగా ఛాయావటచ్ఛత్రసం
స్ఫురణం జెల్వగు తీర్థరాజ మచటం జొచ్చెం బ్రశంసించుచున్. ౧౧౪

క. నీలము ముత్యముఁ గూర్చిన, పోలిక హరిహరులు గూడుపొందున నొకచోఁ
గ్రాలెడి గంగాయమునల, నోలాడె నిముంచు మకరయుతుఁ డావేళన్. ౧౧౫

మత్తకోకిల. అందు భక్తులు ముక్తిత్రోవకు నందుకోలగు నందమా
బిందుమాధవదేవునిం గని ప్రీతిఁ గొల్చి విసీతుఁడై
యిందుశేఖరు విశ్వనాథు ననేకభంగులఁ గొల్చునా
పొందుచేకుఱ నేగె విప్రుఁడు పుణ్యరాశికిఁ గాశికిన్. ౧౧౬

వ. అచ్చటం గదలి యట్లేగి యక్షభైరవేశ్వరంబును, భూతభైరవేశ్వరంబును, గాలభైరవేశ్వరంబును, గపాలేశ్వరంబును, బాతాళభైరవేశ్వరంబును, మతంగేశ్వరంబును, జంబుకేశ్వరంబును, మణికర్ణికేశ్వరంబును, సాంబాదిత్యంబును, గరుడాదిత్యంబును, లోలార్కంబును, బిందుమాధవంబును మున్నుగాఁగల బహుకోటితీర్థంబులచేత నలంకృతంబైన పంచక్రోశంబుఁ బ్రవేశించుచుఁ దద్గుణప్రశంసోన్ముఖుండై. ౧౧౭

*అరుదాఫేనము వెల్లచామరలనఁగ.

క. శివుఁ డిందుఁ బక్షపాతికిఁ, జెవి మంత్రముఁ జెప్పఁ బూని శిర మటు వాల్చెన్
శవముపయిఁ బడినసురనది, శివపదరాజ్యోచితాభిషేకము సుమ్మీ. ౧౧౯

క. ఉమ సైనఁ దొండ మైనను, గడఁ జైనను దుష్టి మైనఁ గడు వెస వీటం
బమునప్పుడ పురుషుండును, బశుతతియు నగుమాపు వడసి వడనేరదటే. ౧౨౦

వ. అని కొనియాడుచు.

శా. ప్రాలేయాచలచందనద్రవసుధాప్రాచుర్యవీచీలస
త్త్రైలీడ్డోల విశాలశీలసుమనఃస్త్రీజాలఫాలస్థలా
వ్యాలోలాలకమాలికానుకలనావ్యాలంబరోలంబలీ
లాలోలాంబుజచిహ్నితం గనియె మధ్యాహ్నంబునన్ జాహ్నవిన్. ౧౨౧

వ. కని యందు నిమజ్జనం బొనర్చి భస్మత్రిపుండ్రాదిశైవలక్షణలక్షితుండై సకల
దైవతారాధ్యు విశ్వేశ్వరశ్రీమన్మహాదేవుని సందర్శించి సాష్టాంగదండప్ర
ణామంబు లాచరించి నిటలతటకరకమలపుటుండై నుతియించుచు. ౧౨౨

శా. వింటి న్సర్వపురాణములు ద్విజులే వెంట న్నినుం బోలరే
రంటం దీర్థవిలోకనా జపతపోయజ్ఞాదిపుణ్యంబు లొం
డొంటి న్మీఱఁగ భాగ్యవైభవము నేఁ డుప్పొంగ ముక్కంటి ని
న్గంటిన్ జన్మఫలంబు గంటి నిచటం గాశీశ విశ్వేశ్వరా. ౧౨౩

మ. నినుఁ జూడం జనుదెంచు నప్పుట నెడ న్నెక్కొన్న మార్గశ్రమం
బున విచ్ఛాయములైన భక్తులపదాంభోజంబు లత్యంత న
మ్రనిలింపావళిమౌళిరత్నములచే రక్తాతిరక్తప్రభం
గనుపట్టున్ శివరాజ్యపట్ట మగుచుం గాశీపురాధీశ్వరా. ౧౨౪

వ. అని కొనియాడి కృతకృత్యుండై యందు మానసత్రయంబు గడపి పదంపడి
ఫల్గునవర్ధనంబును, జిహ్వాలోలంబును, దక్షిణమానసంబును, నుత్తరమా
నసంబును, బ్రహ్మసరోవరంబును మున్నుగాఁ గల స్థలంబులఁ బితృపిండ
ప్రదాన తర్పణపరుండై, పితృముక్తికారణంబు లగు నీశానవిష్ణుకమలాసనకార్తి
కేయవహ్నిత్రయార్కరజనీశగణేశ్వరాది దేవతా చతుర్దశపాదంబులను, నక్ష
యవటచ్ఛాయయు, జనార్దనహస్తంబును, మొద లగుస్థలంబులఁ గల్పితపితృ
తర్పణుండై గదాధరునకుం బ్రణమిల్లి, యుగళగౌరికి మ్రొక్కి మగిడివచ్చుచో
నొక మహావనంబున. ౧౨౫

సీ. కన్యకాధీన మై ఘనవైభవంబుతో మణిమయప్రాకారమహిమ గలిగి
పురుషవర్జిత మైన పురము గనుంగొని యట నొక్క దేవాలయంబుఁ జేరి
దానిచేరువ నున్న నూనెకొప్పెర పొంత విపులమౌ కనకమండపము క్రింద
మోహనం బైన వివాహవేదికమీఁది *రత్నపట్టికలోని వ్రాఁత చూచి
నరుఁడు తైలకటాహంబు నడుమఁ బడిన, నెఱయఁ గందర్పసంజీవినీసమాఖ్య
నమరుకన్యయు రాజ్యంబునతనిసొమ్ము, లనుచు నేర్పడియున్న పద్యంబుచదివి.

వ. దానికి విస్మయభయసంశయాన్వితుం డై. ౧౨౮

క. ఈయుడుకునూనె దగ్గఱఁ, బోయినఁ దాఁ జచ్చుఁ జచ్చెఁబో యావిభవం
బేయనుభవమున కగు నని, డాయక మది నులుకు మిక్కుటం బై మగిడెన్.

క. ఉజ్జయిని కరుగుదెంచి సు,హృజ్జనములఁ గూడి వారలెల్లం బ్రీతిం
బజ్జం జనుదేరం జని, యజ్జనవల్లభుని నుతుల నభినందించెన్. ౧౨౯

క. ఆవిక్రమార్కుఁ డతిసం,భావనమైఁ గుశల మడిగి పరభూముల నీ
వేవెంటఁ దిరిగి చోద్యము, లేవేఁ జూచితివొ చెప్పు మేర్పడ నన్నన్.

సీ. ధరణీశ యొక్కతీర్థంబులు చూచుచు వెలసిన క్షేత్రనములకు నేగి
మగిడియేతెంచుచో మాణిక్యమయ మైనపురములో గుడియొక్కఁ బొంగి కాంగు
నూనెకొప్పెరఁగంటి నానూనెలోపలఁ బడ్డవారికి నష్టసిద్ధులింబు
నందులకన్యయు నగపడు నని యున్న పద్యంబుఁ జూచితిఁ జోద్య మదియు
ననిన సాహసాంకుఁ డచ్చెరువందుచు, నాపురంబు చూత మనుచుఁ గదలి
చనియె నతనిఁ గూడి శస్త్రసహాయుఁ డై, సుగ్మంబు లైనమార్గములను.

వ. చని చని యచట దేదీప్యమానం బైనపురంబు సొచ్చి తద్విభవంబు వర్ణిం
చుచు ముందఱ నతి సుందరం బైన పందిరిక్రింద సువర్ణమయ జలపూర్ణక
లశంబులను మృగనాభిలేపనంబులను ముక్తాఫలరంగవల్లికలను, గనకరం
భాస్తంభంబులను, రత్నతోరణంబులను నలంకృతం బైన వివాహవేదిపై పల
కలోని పద్యంబు చూచి సముత్సుకుం డై. ౧౩౨

క. చేరువగుండములోపలఁ, గోరికతో జలకమాడి గుడిలో లక్ష్మీ
నారాయణులం గాంచియు, ఘోరం బగు నుడుకునూనెకొప్పెరఁ జేరెన్.

వ. ఇట్లు చేరి. ౧౩౪

---

* పసిండి ఘంటికలోని.

క. నలనలఁ గ్రాఁగెడు తైలము,కొలఁది మెఱుఁగఁ దలఁచు భంగి గుణరత్నసము
జ్జ్వలుఁడు గుబేలున నుఱికెను, జలనిధిలో నసమించు జలజాప్తు క్రియన్.

వ. అంత సంధ్యాంగనయుం బోలె హరిచందనారుణపయోధరభారయు నార
క్తాంబరయు వికసదిందీవరాక్షియు రాగవతియు నైనకందర్పసంజీవనీ నాగ
కన్య చనుదెంచి నిజవిద్యాప్రభావంబున నారాజుం బునరుజ్జీవితుం జేసిన.

గీ. జలజకాంతి మెఱయ జలధివెల్వడి తూర్పుఁ,గొండ యెక్కినట్టి యెండతేని
చొప్పు దోఁప నూనెకొప్పెర వెల్వడి, నిలిచె విప్రుమోము తెలివి కెక్క.

ఉ. ఆతనిఁ జూచి కన్య వినయంబున మ్రొక్కి యమేయసాహస
ఖ్యాతచరిత్ర నాదుప్రతకల్పిత నేఁడు ఫలించె నే నిఁక
న్నీతగుదాసి నైతిఁ గరుణించుము రాజ్య మనుగ్రహింపు సం
ప్రీతి యొనర్చుదానఁ దగురీతి ననుం బని వంపు మిత్తఱిన్. ౧౩౮

ఉ. నావుడు దాసివేని విను నావచనం బిఁకఁ బ్రోపుసేయ కీ
దేవసమానుని న్ధరణిదేవుని శుశ్రుతు నాశ్రయింపు త
ద్భావము పల్లవింప నని పార్థివుఁ డానతి యిచ్చె నంత ల
జ్జావనతాస్య యాచు నెదురాడక లేమ వరించె విప్రునిన్. ౧౩౯

మ. ధరణీనాయకుఁ డిట్లు చేకుఱినకాంతారత్నమున్ రాజ్యమున్
ధరణీదేవున కిచ్చి నిల్పి తనయత్నం బీగతిన్ ధర్మసం
చరణాసక్తి ఫలించె నంచు మదిలో సంతోష ముప్పొంగఁగా
ననుదెంచె న్నిజదాసభృత్యగణగణ్యం బైన యుజ్జైనికిన్. ౧౪౦

క. విను మదికారణముగ నో, జననాయక యెక్కఁ దగదు చను మనవుఁడు నె
మ్మనమున నచ్చెరు వందుచు, మనుజేంద్రుఁడుసదనమునకుమగుడంజనియెన్.

శా. ఉష్ణాంశుద్విజరాజలోచను నపాయోపేతతావచ్ఛిదా
నిష్ణాతస్థిరతత్త్వబోధమయమానిస్వాంతపం కేజవ
ర్తిష్ణుఁ న్విష్ణు నగణ్యపుణ్యధనవర్ధిష్ణు న్గదాధృష్ణు భ్రా
జిష్ణు న్నంతితకృష్ణకాంతిచయరోచిష్ణుం దమోజిష్ణునిన్. ౧౪౨

ఉ. నిర్జరసిద్ధసాధ్యభజనీయపదాంబుజయుగ్ముఁ దిగ్గ్వపా
దార్జునరశ్మిమారుతహితాత్ముని రక్షితయక్షరక్షకున్
గర్జితభాసురప్రళయకాలసమంచితపంచవక్త్రు న
త్యూర్జితతర్జనాచరణదుర్జయు దుర్జనుదూరు ధూర్జటిన్. ౧౪౩

మాలిని. ప్రవిమలతరచిత్తా బ్రహ్మసంస్తుత్యవృత్తా
భువనభరితకీర్తి పుణ్యలావణ్యమూర్తీ
దివిజభరణలోలా దీనరక్షానుకూలా
భవమురరిపురూపా భాగ్యభోగ్యస్వరూపా. ౧౪౪

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలీకభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళకళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్రమహారాష్ట్రభూపాలరూపనూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెలనాఁటిపృథివీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్యపౌత్ర హారితసగోత్ర పవిత్రసకలసుకవిమిత్ర కసువరాజతనూజ గోపరాజప్రణీతం బైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు విక్రమార్కుని ధైర్యసాహసౌదార్యప్రశంస యన్నది షష్ఠాశ్వాసము.

శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

## సప్తమాశ్వాసము.

క. శ్రీసంపన్నకుబేర, ప్రాసాదోపవనపవనపానస్ఫురదు
ల్లాసఫణీంద్రఫణామణి, భాసురనిజమూర్తిఁ బరమపావనకీర్తీ. ౧

క. మదిలోపలఁ దలఁచుచు న, భ్యుదయం బగునట్టిలగ్నమున గద్దియపైఁ
బదమిడు నెడ వారించుచుఁ, బదియాఱవబొమ్మ భోజపతి కిట్లనియెన్. ౨

— పదాఱవబొమ్మ చెప్పినకథ —

క. అతిశయముగ నుజ్జయినీ, క్షితిపతిక్రియ దానగుణము సిద్ధింపక సం
గతిమాలిన చేఁతల సుర, పతిసింహాసనముమీఁదఁ బదమిడఁ దరమే. ౩

వ. నావుడు నతనియతిశయగుణజాలం బెట్టి దనిన. ౪

మ. వినుమీ భోజధరాతలేంద్ర త్రిజగద్విఖ్యాతకీర్తిప్రియుం
డనుకూలక్షితిపాలరక్షణకళాయత్తప్రభావుండు స
జ్జనచిత్తాంబుజమిత్రుఁ డిష్టవనితాసంభోగపంచాయుధుం
డనఘుం డుజ్జయినీవిభుండు నిజరాజ్యం బింపుతో నేలఁగన్. ౫

శా. ఆరాజన్యశిరోమణిం గొలువ నెయ్యం బొప్పఁగా నింపు పెం
పారం దక్షిణభూమిపాలురు మహాయత్నంబుతో రత్నము
ల్నారీరత్నములుం దురంగములును న్నాగంబులు న్మున్నుగాఁ
జేర న్వచ్చి వనంబులో విడిసి రాసీమావిభాగంబులన్. ౬

ఉ. ఇంతులమానభంగము మహీరుహపంక్తులదర్పమూల మ
త్యంతమహోత్సవంబుల విహారము జాణలభోగభాగ్య మా
కంతుని ప్రాపు కోకిలశుకంబుల వాచవిపంట నాఁ బ్రజల్
సంతసమంద నంతట వసంతము వచ్చె వనాంతభూమికిన్. ౭

మ. మొదలన్ దక్షిణమారుతంబు వనభూము లొత్తుచు న్వేఁక ను
న్మదపంచాయుధవహ్నిచిహ్న మగు ధూమంబో యన న్వీవఁగాఁ
దుద లొక్కించుక యెండఁ గందు వెడలం ద్రోచెం గడల్ స్రుక్కఁగాఁ
బద నింకన్ బిరు సయ్యెఁ బండెఁ బడియెం బర్ణంబు లుర్వీస్థలిన్. ౮

క. కాకులలోఁ గోకిలములు, కాకులఁ బడలేక కులము గలయఁగఁ బవనుం
డాకులపా టొనరింపఁగ, నాకులపా టయ్యె విరహు లగులోకులకున్. ౯

క. శీలము వదలనిపథికుల, తాలిమిఁదూలించు మారుతము వెల్లున నా
భీలం బగుమదనాగ్ని, జ్వాలలక్రియ బాలపల్లవము లొప్పారెన్. ౧౦

శా. ఏచెం గ్రొన్నన మాధవీలతలపై సంపెక్కి సంపెంగలుం
బూచె న్మావులుఁ బొన్నలుం బొగడలుం బొల్పొందె రాచిల్కలు
న్వాచాలత్వము సూపెఁ బుష్పాడి దిశ ల్వ్యాపింప సొంపారఁగా
వీచెం గమ్మనితెమ్మెర ల్మరునకు న్విచ్చోపులై ప్రాపులై. ౧౧

శా. కాయం జొచ్చె రసాలము ల్విరహు లాకంపింపఁగాఁ గోయిల
ల్గాయం జొచ్చె మనోజదిగ్విజయ మాఘోషించుచుం దుమ్మెదల్
మ్రోయంజొచ్చె నవీనపుష్పశరము ల్నాత్తంబుగాఁ జిత్తజుం
డేయఁజొచ్చె నతు ల్మదిం గలఁగఁగా నెచ్చోటులం దానయై. ౧౨

సీ. గంధబంధురుఁ డైన గంధవాహుండు మున్నెచ్చినపట్టుపుటేనుఁ* గనఁగఁ
బచ్చపక్కెరలట్లు పక్షంబు లొప్పారు వరకీరములు వారువము లనంగఁ
బదహాతిఁ బుష్పాళ్లు పర్వఁగా నేతెంచునలులమూఁకలు కాలిబలములనఁగఁ
బంచమస్వరములఁ బరిణమింపఁగఁజేయు పికములు కీర్తిగాయకు లనంగ
నేచియున్న మావు లెల్ల గొల్లైన లన, లలిత మైనరాజ్యలక్ష్మి మెఱసి
యితరనృపులభంగి ఋతుచక్రవర్తియు, నతనిఁ గొల్వవచ్చి యచట విడిసె.

క. ఆవృత్తాంతము దెలియం,గా విని సచివేంద్రుఁ డచట గందర్పసఖున్
భూవరులను సత్క్రియ సం,భావింపఁ దలంచి సార్వభౌమున కనియెన్. ౧౩

గీ. ధరణిపాలురెల్ల ధరణీశ మిముఁ గొల్వ, వచ్చియున్నవారు వనములోన
గౌరవంబు మెఱసి వారల కవసరం, బిచ్చి కరుణఁ జూడ నిచ్చగింపు. ౧౪

క. ఇంతియ కాదు నరేశ్వర,యింతులతొలువేఁట†ఋతువు లేలెడుఘనుఁ డా
కంతుని ప్రాణసఖుండు వ,సంతుం డున్నాఁడు కొలువఁ జనఁగావలయున్.

క. "కాలో వసంత" యనువా,క్యాలంకృతి నన్నిఋతువులం దధికుఁడు త
త్కాలోచితపూజలచేఁ, గాలాత్మకుఁ డైనవిభుఁడు కడుఁ బ్రియ మందున్.

గీ. పూజ్యులైనవారిఁ బూజింపకున్నచో, మేలు దొలఁగునండ్రు మేదినీశ
యష్టసిద్ధు లాది నగపడ్డ వనక నేఁ, డవ్వసంతపూజ కరుగవలయు. ౧౭

*పట్టపు నేనుఁగు- †తొలునెట, తలవెంట,-

క. అనవుడు నాఁగా కనినం, జని యుపవనమధ్యమున వసంతోత్సవఖే
లనమునకుఁ దగినవస్తువు,లానగూర్చి యమాత్యచంద్రుఁ డాయ్యానమున గిడెన్.

వ. ఇట్లు మగిడి. ౨౦

ఉ. పంచశరాధిదేవతలపట్టులుగా మణివేదిపంక్తిని
ర్మించితి రత్నమండపము మించులబట్టల మేలుకట్లు గ
ట్టించితిఁ గాంతి దిక్కుల నటింపఁగఁ గాంచనతోరణంబు లె
త్తించితి విన్నవింప నరుదెంచితి రాఁ గరుణించు భూవరా. ౨౧

సీ. అని విన్నవించిన జనవల్లభుండును జతురంగబలములు సరస నడువ
భేరులు శంఖము ల్పెక్కగారులు మ్రోయ దిక్కుల నినదంబు పిక్కటిలఁగఁ
గవిరాజగాయకస్తవములు నిగుడంగ శూరులు ధీరులుఁ జేరికొల్వ
నన్మహోత్సవమున కాభరణంబులౌ నంగనారత్నంబు లరుగుదేరఁ
బ్రజలకెల్లను గన్నులపండుగాచు
వాయువేగ మనుత్తమాశ్వంబు నెక్కి
గతులఁ ద్రొక్కించి మెఱయుచు గవనివెడలి
యరిగె నుద్యానవనములో నవనివిభుఁడు. ౨౨

ఉ. అప్పుడు చేరవచ్చి సమయం బిది దర్శనయోగ్యమంచు న
వ్వొప్పిదుకాంతలుం దురగయూథము రత్నచయంబు ముద్దుగాఁ
గప్పము లెల్లఁ దెచ్చి మది గప్పెడుభీతి దొలంగ నద్భుతై
యొప్పన చేసి రాన్నృపతు లుజ్జయినీపతికిం గ్రమంబునన్. ౨౩

సీ. అంగాధిపతి వీఁడె వంగాధిపతి వాఁడె నేపాళపతి వాఁడె భూపతిలక
కర్ణాటపతి వీఁడె కాంభోజపతి వాఁడె సౌవీరపతి వాఁడె సార్వభౌమ
గూర్జరపతి వీఁడె కొంకణపతి వాఁడె కుంతలపతివాఁడె కంతురూప
బర్బరపతి వీఁడె పాంచాలపతి వాఁడె మత్స్యాధిపతి వాఁడె మానవేంద్ర
యనుచు వేఱువేఱ నందఱు నెఱిఁగించి, యధిపుచేతఁ గుశల మడుగఁజేసి
వీడియముల గారవింపించె నీతిస్వతంత్రబుద్ధి యైన మంత్రివరుఁడు. ౨౪

క. అజ్జనపతు లందఱుఁ దన, పజ్జం జనుదేర మండపములోనికి వి
ద్వజ్జనచింతామణి యగు, నుజ్జయినీధరణిపాలుఁ డాయ్యానఁ జనియెన్.

ఉ. అందు వసంతుని న్రతి ననంగుని లక్ష్మి నుపేంద్రు గౌరి న
య్యిందుకళాధరు న్శచి సురేంద్రుఁ గ్రమంబునఁ బూజచేయఁగా

దుందుభిమర్దళప్రముఖస్ఫూర్జరవంబులు నిండ నేర్పున
నున్ందరు లాటపాటల వినోదము చూపిరి తీపులంటఁగన్. ౨౬

వ. అప్పుడు కర్పూరాదిసుగంధద్రవ్యంబులు వసంతచాలనం బొనర్చెడి వారిలో నుండి కలహకంటకుం డను రాచలెంక వెడలి వచ్చుచుఁ దనమీసములను నంటిన సుగంధంబు విదిర్చికొనుచుఁ జూచిన నెదుర నున్న యేకాంగవీరుం డను సంగపతిలెంక తనదు దురభిమానంబునం గనలి. ౨౭

క. ఏరా ముందఱ గానక, నేరమి పైఁ దెచ్చుకొనుచు నీమీసలు నా
చేరువ వడిపెట్టెద విది, యోరీ యేకాంగవీరుఁ డుంట యెఱుఁగవే. ౨౮

క. నావుడుఁ బరిమాళించెద, నీవుండుట యెఱిఁగి కాదె యిది వ్రేటుగ నేఁ
గావించెదఁ జేరికిఁ దగు, లావించుక కలిగె నేని లటపట లేలా. ౨౯

వ. అనినం దివియు మనుచు నయ్యిద్దఱుం గప్పిన దుప్పట్లు తొలంగవైచి జట్టునం గఠారంబులు దుస్సిన దగ్గఱం గల తలవరు లెడసొచ్చి పట్టి తొలంగం దిగిచి యీమహోత్సవంబులో నిట్టిగలబలు సేయ మీయట్టి బలుబంట్లకు సందిక్రంతలజగడంబులు వల దని తోడ్తోని చని రత్నమండపముఖశాల నైన కొలువుమండపంబులో నున్న గోవిందచంద్రుం డనుపడవాలు ముందటం బెట్టి యీకలహకంటకుం డంగాధిపతిలెంకతోఁ బోట్లాడఁగ డగ్గఱ నెడ మానిపించి యిద్దఱుం దోడితెచ్చితి మవధరింపు మనిన నతండును.

క. తగునోయి కలహకంటక, జగడంబులు సేయ కొంతసమయము లేదే
పగపాటి నీకు నితనికిఁ, దగిలిన దీవిందుతో వితండము గలదే. ౩౦

గీ. అనుచు నతని దూఱి యూతనిదెసఁ జూచి, యితనితోడ జగడ మేల యయ్యె
ననుడు నతఁడు వలికె నను నితఁ డిప్పుడు, వ్రేసెఁ గాన నిట్టివివర మయ్యె.*

క. ఆపడవాలును దమభటుఁ, గోపించుచుఁ గవుల బారకుల శూరుల నా
లోపలఁ గూర్చుండఁగ నిడి, యీపాడి దగంగఁ దీర్పుఁ డని నియమించెన్.

సీ. వారలు నేకాంగవీరుఁడ వ్రేటున కై తగిలినవాఁడ వనుచుఁ జూచి
కలహకంటక యేలకలహంబు గై కొంటి వనుడుఁ బోట్లాడవే ల్డు యెన్ననుడు
మఱి తావు లేదె యీమర్గ మేర్పడఁ జెప్పు మనవుడు వ్రేయుటయదినిజంబు
నామీసములసుగంధము విదిర్చికొనంగ నితఁడు నేనుండుటయెఱుఁగ వనిన
మాటమీఁద నదియె వ్రేటుగాఁ జేసితిఁ బిఱికి వీఁడు బురుకపిట్టయంత
గాని లేఁడు వీనిఁ గైకొందునా నేను, జెండి పాఱవైతు భండనమున. ౩౧

*వైచెగాన నిట్టివివరమయ్యె.

వ. అని పలికినఁ గలహాకంటకుం గోపించి తుచ్ఛపుఁబలుకులు పలుకుదురె
పగవాని ఘనత చేసినఁ దనదొడ్డతనం బెక్కు డగు నతని హీనంబుగాఁ బలికిన
నరిపూనికెం దాను హీనుం డగు నింతియ కాదు విక్రమాగ్రుండును నం
గాధిపతియును మిత్రులు వారికన్నులం బుట్టిన కొడుకులు మీలో జగడంబు
వలవదు. ౩౫

క. మగతనము నెఱపఁ బూనియుఁ, బగ యేమియు లేనిచోటఁ బరిమాళింపం*
దగ దతనికి నది నీకును, దిగులువడ న్నిలువనాడఁ దగ దాతనితోన్. ౩౬

గీ. అనఁ గలహాకంటకుం డనునల్ల నవ్వి, పంతమా మీ రెఱుంగని పాడిగలదె
గుడికిఁ గొలువున్నఁబంటు మల్లని కొలంది పంత, మయ్యె నిచ్చట నదియొట్టు లంటి రేని.

వ. ఒకఁడు దేవరభాండాగారంబు నింటికడం బాలెము వడం గొలిచి పళ్లెరం
బులఁ బ్రసాదంబు దినుచుఁ బోతుక్రియ నుండ నొకనాఁడు దేవర దర్శింప
వచ్చి వారిసందడిలో నొక్క యీడిగ తనకాలు ద్రొక్కినం గోపించి యే
మిరా బంటుమల్లున న్నెఱుంగవా తన్నితి వనిన నతండు నే నెఱుంగన యీ
సందడిలోఁ గాలు దాఁకె ననిన నెరయుం దన్ని యెఱుంగ ననినం బోని
చ్చెదనా యనుచు నందంద దట్టించిన నయ్యీడిగ డాకేలి కటారి వలకేల
నందుకొని తన్నినాఁడ నే మని యెదవురా యనిన నతని బిఱుసు చూచి
బంటుమల్లండు స్రుక్కి యేమియు నే మని యెద దేవర కూడిగంపుబంటుం
గాన దోస మని యెద నని యెం గావున. ౩౮

క. ఆపంతము గాకుండఁగ, నా పేరును నతని పేరు నానాంబులుగా
మీపిన్నవాండ్ర మన్నును, జేపట్టి యొకింత వేడ్క సేయుఁ దగున్. ౩౯

వ. అని ప్రొక్కిన నట యంగపతిభటుండు- ౪౦

గీ. మీకుఁ బిన్నవాఁడ నేకాంగవీరుండ, ఱంకెవైచిన నడబింక మైన
నగినఁ గేరడించిన స్త్రీసలంటినఁ, †బట్టి తివియ నాకుఁ బాడిగాదె. ౪౧

గీ. నృపులుగవులుభటులుఁగృపణులుశూరులు,నొక్కచోటఁగూడియున్నవారు
వీరుమెచ్చమన్నువిడిచిమన్నించుట,ఘనతయిదియుమీకుననుచుమ్రొక్కె. ౪౨

క. అమ్మాటలు విని పెద్దలు, మమ్మిట మన్నించి మీరుఁ మాకిట జగడం
బిమ్మనినఁ గలహాకంటకుఁ, డెమ్మెయి మెయికొనక యున్న నిరవడనిమతిన్.

---

*బగగలిపింపఁదగదతనికేని నీకును. †చూడ నిదియు నాకుఁ బాడిగాదె.

వ. మీర లిద్దఱు రాచలెంకలు గావున నారాజులు సూడంగఁ బోట్లాడవలయు నాయితపడి రండనిన మాకు నిదియ యాయితంబు బంటువానికిం గటారి చేత నున్నం జాలదె యనుడు నేమియు బంటుతనంబునకుఁ గొఱఁత గాదు రాజు వెడలివచ్చునంతకుం బోయి రండని యొండొండ యనిపినం జని రనంతరంబ. ౪౪

సీ. కఱకంచువలిపెంబు గట్టిగాఁ గాసించి చెలిత్రాడు కాసెపై బలియఁజుట్టి
దేహంబు కప్పుగా లోహకంచుకలీల జిగిబిగిగల నల్లజిగు రమర్చి
వక్షఃస్థలంబున రక్షపూసలపేరు దండతాయెతులును దగ ధరించి
తిలకంబు దళముగాఁ దీర్చి చుంగులపాగ తలముడితోఁ జొల్లెమలవరించి
కేలఁ బుల్లతియును నీలి నూలునఁ బూని కేలిగతిఁ గటారికోల వట్టి
సంగడీలుగొల్వఁ జనుదెంచె నొక మత్తగజముభంగి కలహాకంటకుండు. ౪౫

వ. అటఁ గొందఱు సంగడీలం గూడి. ౪౬

క. నగుమొగమలరఁగఁ గస్తురి, తిగురు మెయి న్నలఁది కాసె దిటమై మెఱయన్
మగతనముఁ గటారియుఁ దో, డుగ నయ్యేకాంగవీరుఁడుం జనుదెంచెన్. ౪౭

సీ. అపుడు చుక్కలలోన నమృతాంశుగతి దోఁప రాజులు గొలువంగ రాజు వెడలి
వచ్చినఁ దత్పరివారసమేతుఁడై పడవాలు డగ్గఱి భటులఁ జూపి
వారివైరముఁ బరివారంబుఁ దగవును మున్నుగా నన్నియు విన్నవించెఁ
దనలెంకఁ దిట్టి యుగ్గడి కొట్టికిఁ జేయ భట్టి నంగాధిపుం బాలుపెట్టె
వారు మాకు సెలవుగా రెండునూటలు, విడువుఁడనియు నృపుని వెఱపుసూపఁ
బనిచెఁ గర్త గాన బంటుతనమునకు, విడుతురయ్య......... ౪౮

క. నాపుడు నిద్దఱుఁ జని పృథ్వీవరునకు వాంఛ్ఛచలము వినిపించిన నే
నీవీరుల నొప్పించుట, భావం బోడఁబడ దటంచుఁ బతి చింతించెన్. ౪౯

క. ఆవేళ నమాత్యుఁడు మహీవర నీమాట సేయ రేమనవచ్చున్
లావరులై లెంకల మని, కావరమున నున్నవారు గైకొన రొరులన్. ౫౦

గీ. పసుల కుయ్యిగాదు బ్రాహ్మణుచెఱగాదు, స్వామిహితముగాదు వ్రతము గాదు
లోకహితముగాని యేకాంగిపోరునఁ, జచ్చువాని కేమి స్వర్గమహానె. ౫౧

వ. నాపుడు వీరకులోత్తముం డగు వీరకులోత్తముండు. ౫౨

గీ. మానభంగమైనమరణంబు శూరుల, కదియ చూడ నాత్మహత్య గాదె
యాత్మహత్య పాప మది నీవ యెఱుఁగుదు, పాప మొందకున్న బ్రదుకుబ్రదుకు.

వ. ప్రేసినప్రేటును గాఁడినమాటయును లేకయుండుటది మహావ్రతంబు. ౫౪

క. బొంకుట సుర సేవించుట, బొంకమి వేయశ్వమేధములఫలము భటుం
డంకమున సత్యమున్నకె, శంకింపక వచ్చునేని స్వర్గము గాదే. ౫౫

క. అది యెట్లనినను మిత్రుఁడు, మదిఁ గలఁగెడుననియు వీంద్రుమడిసెదరనియుం
గొదికెడు నామన మనవుఁడు, నిదియెంత ప్రసంగమనుచుహితమతిఁబలికెఁ.

క, *అంగాధిపతి యు నేను ను, ముంగల నిరువెపల నిల్చి మొనయుకతారుల్
ఖంగనఁగఁ బట్టి బంట్లకు, భంగము గాకుండ మనసుఁ బట్టెద మనఘా.

క. అనునెడ నిద్దఱు బంటులుఁ, జను దెంచి కడంక మ్రొక్కి జనవర మముఁజూ
డ నవధరించియు విడుమా,యనవుడుఁ బంతముల కొలఁదు లడిగె న్వారిఁ.

వ. అప్పు డ్మొక్కదండనె పోట్లాడంబూని యేకాంగవీరుండు. ౫౯

సీ. పుల్లతి వెట్టిన భూమికిఁ గొసరిన నెదిరిపోటునకుఁ జే యొదుఁగుచున్న
దండకైదప్పినఁ దప్పుగ్రేళ్ళుఁకినఁ బంతంబుగొన్నఁ జౌబళము గొన్న
దాణికిఁ జొచ్చిన దాఁచిన మానిన నరువనొడ్డిన బయలాసపడినఁ
జాఁగఁబొడువకున్న లాఁగంబునకుఁగొన్నమడమగెంటినవ్రేళ్ళుమగుడఁబడిన
దాఉుమాఉులైనఁ దలవంచి పొడిచిన, బాగుగాఁ దలంచు పంతమిదియె
కదిసి య్మొక్కపోటు పదిముఖంబులుగాగఁ, బొడుచువాఁడ దేవరదుగులాన.

వ. అను నంతకమున్న వానిపంతంబులకొలందిం బుల్లతి మున్నగా నన్నియుం
గొని యున్న కలహాకంటకుండు. ౬౧

సీ. మఱిఁ గాకదృష్టి నేమఱక రక్షించుచు సూకరదృష్టిమై ఘాకగొలిపి
గర్దనసేయక మార్జాలదృష్టిమైఁ దరలక పరుజంచి తాఁకఁబూని
భల్లూకదృష్టి నపాంగసంగతి గని కపిదృష్టి వంచించి కాపుసూపి
చేష్టదప్పక గృధ్ర దృష్టి గనుంగొని యొయ్యన ఫణిదృష్టి నొడియఁజూచి
మనసుదేఱఁజూచియును జూడకున్నట్లు, దృఢముగాఁగఁ జోరదృష్టి నడఁగి
జంకిమీఁదఁనొడిసి శార్దూలదృష్టిఁబైఁ, బడుటసురియకాండ్ర పంతమిదియ. ౬౨

క. తొమ్మిదిదృష్టులలో నా, యిమ్మగు పులిదృష్టిఁ జొచ్చి యెదుఱొమ్ము కఠా
రమ్మున నది తొలుపోటుగఁ, గ్రుమ్మెద నే నొండు లేక కుంభినిఁ గూలఁ. ౬౩

వ. అనుడు వింతపంతంబుల కచ్చెరు వంది పొందుగాఁ జూచి విడువుం డన
భట్టియు నంగాధీశ్వరుండును నిలువంబడి విస్తారంబు గలుగ వైహాళి దీర్చి

* ఖంగున దాటుచు రాజును, ముంగలఁ.

యెల్లజనులం గూర్చుండ నిడి గలబపుట్టకుండ నెడ నెడం దలవరుల నిలిపి పట్టెడువారల మాట మాటలలోనఁ బట్టుం డని నియమించి నలువురుబంట్ల నడుమనిడి కఠారంబు లొక్కకొలందిగాఁ గొలిచి నిమ్మపండ్ల దొడసి యెడ గలుగ బంట్లచేతి కిచ్చినం బుచ్చుకొని యవ్వీరులు చూచువారి చూపుగముల కెల్లఁ దార లక్ష్యంబు లగుచు ధీరధీరంబుగఁ జొచ్చి. ౬౪

క. ప్రింగెడు కృష్ణాంగముల, భంగి న్బెబ్బులులక్రియ నిభంబులకరణిన్
సింగములభాతి నలవడు, సంగతితోఁ గదిసి రెల్లజనులుం బొగడన్. ౬౫

వ. కదియుచుం గలహకంఠకుండు తెలిసి పొడుపు మోయన్న యని తెలుపుచు ఘాతగానంగ నోహోహో చాలుం బట్టుం డని యుద్దులం బట్టించి భట్టి నృపుని దగ్గఱం దెచ్చి వీరిజగడంబులు సంతసపడియె* ననిన. ౬౬

క. ఏను కలహకంటకుఁడ గ్రుక్కున నాతని గాఁగిలించుకొను మనవుడు నే
మని సంతసపడుదు మొకటి, యును వీడము పోటులాట యుడిపితి రేలా.

గీ. అనుడు దెలిసిపొడుపుమమాయన్నయంటి, యన్నదమ్ములకొకకలహంబుగలదె
యనిన దక్కలపడుచు నెట్టాడి రేసి, నేమి దప్పగుననుడు మంత్రిశ్వరుండు.

క. ఓకలహకంటకుఁడయిది, నీకొఱకై కాదు శత్రునిన్ డగ్గఱుచున్
రాకొట్టి పిలిచి వాది ను, ద్రేకము పుట్టించి పోటు దెలుపఁగవలయున్.

గీ. కవులు పొగడువేళఁ గాంతలు రతివేళ, సుతులు ముద్దువేళ శూరవరులు
రణము సేయువేళ రాకొట్టి పిలుచుట, పాడి యిదియ మిగుల భజన కెక్కు.

వ. వెండియు నీ వెంతచలంబు గొన్నను గారణంబు లేనిజగడంబు గావున భగవతియు బేతాళుఁడును నట్టాడించి రింకఁ బాడిగాని చెంతలకుం జొరక రమ్మని డగ్గఱం దిగిచిన నప్పుడ రాజులుం బరివారంబును బ్రజలు నిదియ వింతంబనం గలహకంటకుండును నేకాంగవీరుండును గాఁగిలించుకొని యొడ యని యడుగులం బడిన. ౭౧

మ. ధరణీనాయకుఁ డిద్దఱి న్సముముగాఁ దాంబూల జాంబూనదాం
బరభూషాదుల నాదరించి వరుసం బార్శ్వంబుల న్రాజులుం
బరివారంబుఁ గవీంద్రులుం గొలువఁగా భద్రాసనాసీనుఁడై
సరసాలాపకథానుకీర్తనముల న్సంప్రీతితో నుండఁగన్. ౭౨

క. ధనహీనుం డొకవిప్రుఁ, డనువగుచోఁ బెండ్లిసేయ నరము వేడం
దనయుచెయి పట్టుకొనుచుం, జనుదెంచెన్ దైన్యవృత్తి జనపతికడకున్.

*వీరి జగడంబులంతిరపడెను.

చ. దినకరతేజుఁ డౌ జనపతిం గని దీవన లిచ్చి విప్రుఁ డి
ట్లనియె నృపాలశేఖర దయాపరిపూర్ణ మదీయభాగ్యజీ
వన యిది నాతనూభవ వివాహము చాగదు నేఁడు మేరగా
నెనిమిదియేఁడు లయ్యె ధనహీనుఁడఁ గావున వేఁడవచ్చితిన్. ౨౪

సీ. రాజ్యంబు వదలక రసికత్వ మెడలక జయశీల ముడుగక నయము చెడక
దీనులఁ జంపక దేశంబు నొంపక నిజ ముజ్జగింపక నేర్పు గలిగి
విప్రులఁ జుట్టాల వెన్నుసొచ్చినయట్టివారిని గొల్చినవారిఁ బ్రజల
హర్షంబుతోఁ గాచి యన్యాయముడుపుచు మున్ను చెప్పినరీతిఁ జెన్నుమీఱి
చేఁత లొండు లేక ప్రాఁతల విడువక, యశము కలిమి దమకు వశముగాఁగ
వసుధయేలు రాజవర్గంబులోన న,య్యాదివిష్ణుమూర్తి వంద్రు నిన్ను. ౨౫

వ. ఈసీసపద్యంబులో గీతసహితంబుగా నాలుపాదంబుల మొదలియక్షరంబులు, సందర్భంబుల మొదలియక్షరంబులుఁ గ్రమంబునం గూడుకొనంగ నైన నా విన్నపం బవధరింపు మనిన నచ్చెరు వంది క్రమ్మఱం జదివించి మొదళ్ళ నర్థంబులఁ బండ్రెండక్షరంబుల నిడుకొని "రాజ దీని వివాహము చేయవయ్యా" యని యున్న బంధకవిత్వంబున కతి విస్మితుం డై తద్దైన్యం బుడుపం బూని. ౨౬

క. జననాయకుండు విప్రున, కెనిమిదికోట్లర్థ మిచ్చి యెల్లనరేంద్రుల్
తనుఁగొల్చినడువఁగా నొ,య్యనఁబురికరుదెంచె వైభవాఢ్యత మెఱయన్.

క. కావున నీవాతని సరి, గావు నృపా మగిడిచనుట కార్యం బనినన్
భావమునఁ దద్గుణము సం,భావించుచు భోజవిభుఁడు మగుడంజనియెన్. ౨౭

వ. మఱియుఁ గొన్నిదినంబు లరిగినఁ బదియేడవవాకిటం జనం జూచి. ౨౮

## —॥ పదునేడవబొమ్మకథ. ॥—

క. నీలాంబరసోదరు రజ,నీలాంఛనదివసచిహ్న నేత్రవిలాసున్
నీలగ్రీవప్రియసఖు, నీలోత్పలనీలవర్ణు నీలారమణున్. ౩౦

శా. తాత్పర్యంబున సంస్తుతించుచుఁ బ్రశస్తం బైనలగ్నంబునన్
సత్పాత్రప్రతిపాదితార్థుఁడయి భోజక్షోణిపాలుండు సం
పత్పూర్ణంబగు వైభవంబు మెఱయ న్భద్రాసనం బెక్కఁగాఁ
దత్పాంచాలిక నిల్వు నిల్వు మని తత్రస్ఫూర్తిగా నిట్లనున్. ౩౧

క. నృపరత్న మైనయుజ్జయి, నిపతిక్రియ సాహసాదినిపుణత్వము న
త్త్యుపకారంబును గలుగక, చపలమతీ దీని నెక్కఁ జనునే నీకున్. ౫౨

క. ఉర్వీనాయకుఁ డయ్యును, నిర్వాణుల మీఱి యర్థనిస్పృహుఁ డగునా
సర్వజ్ఞుని సద్గుణములు, నిర్వచనముగాఁగ వినుము నే వినిపింతున్. ౫౩

క. మాటలయం దెటిఁగెద వే, నాఁటను ముంజేతికంకణంబున కద్దం
బేటికి వితరణగుణమునఁ, బాటిల్లెడి గుణము లెల్లఁ బ్రభువుల కుర్వీన్. ౫౪

క. మతిగలిగి చదువఁ జిలుకలు, *హతమందంగాను బోటులాడుం బశువుల్
వితరణ మెవ్వని గుణమగుఁ, జతురుఁడు శూరుఁడు నతఁడె జనులందెల్లన్.

గీ. విక్రమార్కుబాహువిక్రమం బుర్విలో, నరులచేత నెల్ల నరులుగొనఁగఁ
గీర్తనీయ మైన కీర్తిఁ గీర్తించుచు, నర్థు లర్థములఁ గృతార్థు లైరి. ౫౬

సీ. ఆదివసములవర్షాత్యయోచితముగా దలమైన వానలు వెలుచునంతఁ
దెల్లవాఱినయట్టి తెఱఁగున నా వేళఁ దనమేళనం బెల్లజనులు వొగడ
హంసనాదములు కాహళలుగాఁ దత్పక్షలఘుతాడనములు తాళములుగాఁగ
మదములఁ గ్రాలు తుమ్మెదలఝుంకారమ్ము లమరినవీణాస్వరములో యనఁగ
యోగనిద్రఁ జెందియున్నవిష్ణుని మేలు, కొలుపఁగడఁగు గాయకుం డనంగ
బంధుజీవహార్షపరమాచుఁ దద్రాగ,మయముగా శరత్సమయ మొనర్చె. ౫౭

క. శరదాగమమున నంభో, ధరపటలము విచ్చి చనినఁ దపనుండు మహో
కరి తెరవెల్వడు క్రియఁ బు, ష్కరపిలసన మలరఁ జెలఁగెఁ గరసత్వమునన్.

క. పంకంబులాఱె నేఱుల, పొంకంబులు డిగ్గె తెల్లు పూచెను భువి ని
శ్శంకముగ నంచపిండు కొ, లంకుల విహరించె నట జలమ్ములు దేఱెన్. ౫౯

ఉ. దీప్రముఖంబులౌచు నలుదిక్కులు నేర్పడ దుగ్ధసింధుపూ
రప్రభ నొప్పువెన్నెలలు రాత్రి దివాకృతిఁ దేజరిల్ల లో
కప్రియుఁ డైనచంద్రు సమకక్ష్యలఁ జుక్కలు నిక్కఁగాఁ దదీ
యప్రతిబింబలీలఁ గుముదావళి వొల్చె సరోవరంబులన్. ౬౦

ఉ. తెల్లనిరాజహంసలను దెల్లనికల్వలఁ దెల్లఁదమ్ములం
దెల్లని తెల్లుఁబువ్వులను దెల్లనిశీతమరీచిరోచులం
దెల్లనిచుక్కలన్ జగము తెల్లనయై యమృతాబ్ధిమీఱినం
దెల్లనికన్నుదోయిగల దేవర వచ్చె శరత్తు చూడఁగన్. ౬౧

---

*హతముగఁ బోట్లాడు పసులు నజ్ఞానకృతుల్ -పా.

క. ఇడి గాక పెట్ట గాకయు, వడ గాకయుఁ జలియుఁ గాక వఱపిడి యనియే
ర్పడక యిలఁ బనిమివండఁగ, బహుగులు ప్రియమందిరనఁగఁ బ్రభులకుఁదగదే.

చ. అవని నవంతిభూమివరుఁ డాదిగఁ బార్థివు లెల్ల లక్ష్మియు
త్సవములు మున్నుగాఁ గడుఁ బ్రశస్తములౌ సమయంబులందు న
ర్థ్వులను బారకోత్తముల గాయకుల న్నటుల న్వితీర్ణిచై
భవములఁ దన్పఁజొచ్చిరి ప్రభావసమృద్ధుల నిండు పుట్టఁగన్. ౯౩

ఉ. అట్టిదినంబుల న్నృపకులాగ్రణిదానసమృద్ధి నొత్కర్షన్
బట్టి నుతింపఁగాఁ బరన్నృపాలకు లచ్చెరువంది మెచ్చ నా
యుజ్జిమహీశుఁ డర్థులఁ గృతార్థులఁ జేయుచుఁ గీర్తిచేకుఱం
బెట్టెడునట్టిసద్గుణముపెంపున నాతని మీఱనోపఁడా. ౯౪

క. అని యడిగిన నాబట్టో, య్యన నవ్వుచు నోన్నృపాల హరుని ప్రసాదం
బున సిద్ధపురుషుఁ డగు నా, జననాథుఁడు గుణములందు సామాన్యుండే. ౯౫

క. దానస్తోత్రంబులు నా, మానవపతియందకాని మఱి యొందుదెనం
గానము విను మాతని సరి, పూనెద మనఁ దరమె తరణిపుత్త్రునకైనన్. ౯౬

మ. అనినం జిత్తములోన లజ్జయు వృథాహంకారముం బుట్టఁగాఁ
దనలోఁ దాన యడంచికొంచు మృదువస్త్రస్వర్ణభూషాదు లా
తని కింపొందఁగ నిచ్చి పుచ్చి పిదపన్ దానంబున న్విక్రమా
ర్కునిసాదృశ్యము నొందఁగోరుమతి నాక్షోణీశ్వరుం డుండఁగన్. ౯౭

సీ. ఒకనాఁడుకొల్వులోనికి సిద్ధుఁ డొకరుండు చనుదెంచిసుఖగోష్ఠిజరపునపుడు
తాపసోత్తమ నాకు దానగుణంబున విక్రమార్కుని మీఱ వెరవు గలదె
యనవుడు సాహసహవనంబు చేసిన సిద్ధించు నందుల చేఁత వినుము
యోగినీచక్రంబు నొందుకుండములోన నొకలక్షగోఘృతాహుతులఁ బోసి
పొదలఁజేసి మేను పూర్ణాహుతిగ వేల్చి, వెనుకఁదత్ప్రసాదమున నె బ్రదికి
దాన విభవమునకుఁదగినంత వేఁడుము, మెఱసి సాహసాంకుమీఱవచ్చు. ౯౮

చ. అనవుఁడు నుత్సహించి నృపుఁ డాతని వీడ్కొని రాత్రి సర్వయో
గినులఁ దలంచుచుం జని సకీలకమంత్రజపంబుతోఁ దదీ
యనిలయవహ్నికుండమున నాహుతు లన్నియుఁ బోసి తెంపునం
దనువును వేల్చె నిత్యమగు ధ్యానము దేహముకంటెఁ దీపిగాన్. ౯౯

క. ఆయెడ యోగినులాజన, నాయకు బ్రదికించి నిలిపి నరనాథ మము
న్నీయత్నంబునకుం దగ, నేయిష్టంబైన నడుగు మిచ్చెద మనుచున్. ౧౦౦

క. దండాకృతిగా జనపా, లుండును ధరఁ జాఁగి నిచ్చలును ధనములు నా
భాండాగారము లేదును, నిండం గరుణింపుఁ డనిన నేర్పున వారున్. ౧౦౧

క. నిచ్చలు నీవిటు చేసిన, నిచ్చెద మీకొలఁది నిండు లేదును నిండ
న్వెచ్చించుకొమ్ము నావుడు, నచ్చట నృపుఁ డియ్యకొని గృహంబున కరిగెన్.

ఉ. ప్రొద్దున లేచి యిండ్ల ధనపూర్ణము లౌట యెఱింగి యాత్మలోఁ
దద్దయు సంతసిల్లి వసుధావరుఁ డుజ్జయినీశు మీఱుచుం
బెద్దల నంధులన్ హితులఁ బేదల నందఱఁ గూర్చి యర్థముల్
దొడ్డలు చేసి దాననిరతుం డనఁ బేరము చిక్కుండఁగన్. ౧౦౩

క. ఈగతి ననుదినముఁ ను భాం, డాగారము లెల్ల రిక్తలైనం దనువ
య్యోగినులకు నాహుతిగని, యోగించుచు నిచ్చ ధనములొసఁగుచు నుండున్

ఉ. ఈ క్రియఁ బర్వు కీర్తి నుతియించుచు యాచకు లెల్లఁ జెప్పఁగా
నా క్రమ మేర్పడ న్వని ప్రియంబును జోద్యము నగ్గలింపఁగా
విక్రమభూషణుండు మునివేషముతో నటకేగి యోగినీ
చక్రగృహంబులో నతని సత్త్వముఁ జూడఁ దలంచి యుండఁగన్. ౧౦౫

ఉ. ఆనగరంబులోని నృపుఁ డల్లన రే యరుదెంచి మంత్రని
ష్ఠానిరతాత్ముఁ డై జపము సల్పి ఘృతాహుతులిచ్చి యగ్నిలో
మేనును వేల్చి యోగినుల మెచ్చునఁ దొల్లిటిరూపు దాల్చి యా
పూనిక నర్థము ల్వడసి పోయి భజించె వితీర్ణిఁ గర్ణుఁడై. ౧౦౬

క. మఱునాఁటిరాత్రి మునుకడఁ, దఱి యెఱిఁగి యవంతి విభుఁడు దయ్యైవాఱం
గొఱఁతపడకుండ వెరవుగ, నెఱమంటలకుండ మున్నయెడ కరుదెంచెన్.

క. ఆహోమకుండమునఁ దన, దేహము వేల్వంగ నచటి దేవత లెలమి
న్సాహసము మానుపుచు నీ, యూహిత మే దేని వేఁడు మిచ్చెద మనినన్.

గీ. ఇచటి భూమిపాలుఁ డీక్రియ నిచ్చలు, మిడుకు నగ్నిలోనఁ బడకమున్న
యతని యిందు లెపుడు నర్థంబు చేనిండి, యుండునట్లుగ వర మిందు చాలు.

క. అనవుడుఁ గొనియాడుచు న, ట్లొనరించెద మనుచుఁ బలికి యోగినులంతం
జనిరి నిగూఢుం డై నృపుఁ, డు నవంతికి మగిడె నొక్కఁడును బెంపెక్కన్.

సీ. తదనంతరంబ యాతఁడుతొంటిక్రియవచ్చి యాగంబుసేయఁగా యోగమాత
లరుదెంచి నృపుని ప్రయాణంబునకు నడ్డ మై విక్రమార్కధాత్రీవిభుండు
తనమేనువేల్వఁ దైకొని మఱ్ఱి మెచ్చించి సీయుంఱ్ఱు ధనమున నిండఁ జేసి
నిచ్చలుఁ జావక విచ్చలవిడి ధన మెంతైన నర్థుల కిచ్చికొన్ను
నావుడు నతండు దురభిమానంబు విడిచి, విస్మయంబును లజ్జయు విస్తరిల్ల
మీఁఱఁజూచటు తనుమీఱిమెఱసినట్టి, యతనిఁబొగడుచునగరికినరిగెఁగాన.

క. నీవును నాక్రియ నింటికిఁ, బోవుట మే లనుచుఁ గనకపు త్రిక వలుకం
గా విని యాతఁడు నుజ్జైనీవల్లభుకృపయుఁ దెంపు నేర్పునఁ బొగడెన్.

క. లగ్నము దప్పినచొప్పుల, భగ్నంబగు యత్నమునకుఁ బారులు మది ను
ద్విగ్ను లయి చనఁగ లజ్జా,మగ్నుండై భోజరాజు మగుడం జనియెన్.

—పదునెనిమిదవబొమ్మకథ—

వ. తదనంతరంబ యొకదినంబున నష్టాదశద్వారంబునం బ్రవేశోన్ముఖుండై.

క. వెలిపట్టును బులితోలును,మలయజమును బూదిపూఁత మణులున్ ఫణులుం
దిలకము నెఱగన్నుం గల, వెలఁదియు మగవాఁడునైన వేల్పుఁ దలంతున్.

మ. అని భోజక్షితినాయకుం డమరపీఠారోహణవ్యగ్రుఁ డై
చనుదేరం గని బొమ్మ నవ్వి ధరణీశా విక్రమాదిత్యు చా
డ్పున వేర్కన్ ఘనధైర్యము న్వితరణంబు న్లేక నీకీమహా
సన మెక్కం దర మౌనె యాతని మహోత్సాహంబు సామాన్యమే. ౧౧౬

క. జనవర నిర్వచనముగా, విను ముజ్జయినీవిభుండు విష్ణునిక్రియఁ బా
లనశక్తి మెఱసి మనుజుల, మన మలరఁగ మనుపుచుండి మహి యేలంగన్.

ఉ. క్రూరుఁడు నీరసాత్ముఁడును గుచ్ఛిత బుద్ధియు దూషకుండు నా
చారవిహీనుఁడున్ ఖలుఁడు సత్యవిదూరుఁడు దుర్నయాఢ్యుఁడుం
జోరుఁడు నస్థిరుండు నలసుండును దుర్బలుఁడు న్మదాంధుఁడు
న్మారవికారకష్టుఁడును మందుఁడు మందునకైన లేఁడిలన్. ౧౧౭

క. ఆదివసంబులలో.నొక, వైదేశికుఁ డరుగుదెంచి వసుధాపతిచే
నాదృతుఁ డై యతనికి నా,నాదేశస్థితులు నేర్పునం జెప్పంగన్. ౧౧౮

గీ. మాటలందె యతని మహిమొల్లఁ దిరిగిన, ఘనుని సిద్ధపురుషుఁగా నెఱింగి
మిగుల నాదరించి జగతీవరుండు త,త్కథలు వినుచు మఱియుఁ గౌతుకమున.

క. నిశ్చయముగ భువిఁ దీర్ఘపు,రశ్చరణాసక్తి నుత్తరము దక్షిణముం
బశ్చిమముఁ దూర్పుఁ దిరిగితి, వాశ్చర్యం బేమిగంటి వానతి యిమ్మా. ౧౨౧

క. నావుడు నాతఁడు నేఁ బృథ్వీవలయం బెల్లఁ గలయఁ దిరిగితి నుదయ
గ్రావసమీపంబున నా,నావిధమణిరమ్య మైన నగరము గంటిన్. ౧౨౨

క. కనకాహ్వయ మగునగరము, కనకాచలతట మనంగఁ గాంతిం బొలుచున్
ఘనమండల మందుచు న,వ్వనిమండల మనఁగఁ బసిఁడిగుడి గల దచటన్.

క. సూర్యప్రభయను నది త,త్పర్యంతమునందునుండి పాఱఁగ నతిగాం
భీర్యంబు గలిగి నషుకొని, మర్యాదనె నీరు నిలిచి మడుఁగై యుండున్.

గీ. అచటఁ జంద్రకాంతఖచితసోపానమై, నాల్గుదెసలఁ గాంచనంబులైన
హర్మ్యముల భజించు నఘనాశనం బనఁ, గలదు తీర్థము కడ గానరాదు.

మ. విను మావింధ్యమునందుఁ బ్రాఙ్మన శిరోవిన్యస్తపీఠాంకమై
కనకస్తంభము పుట్టి పుట్టి యినుఁడాకాశంబు బ్రాఁకంగఁ దా
నును నాచొప్పునఁ జక్కఁగాఁ బెరిఁగి భానుం జేరి మధ్యందినం
బునఁ దద్బింబము ముట్టి క్రమ్మఱు నదిం బ్రొద్దున్ దిగం జాఱఁగన్. ౧౨౬

గీ. ఇనుఁడు గ్రుంకువేళ నిక్కఁ దాఁ గ్రుంకుఁ, బొడుచువేళ నట్ల పొడిచిపెరుఁగుఁ
జిత్ర మిద్ది రాజశేఖర సృష్టిలో, నలువ నేర్పు చెప్ప నలవి యగునె. ౧౨౭

క. ఎన్నఁడు నిట్టి విచిత్రము, కన్నది విన్నదియు లేదు కడపట గుణసం
పన్నుని సజ్జనమిత్రుఁ జ,గన్నుత నినుఁ గంటి ననినఁ గడుమోదమునన్.

శా. తన్మాలోచితగోష్ఠి దీర్చి యతనిం దాంబూలపూర్వంబుతో
సత్కారంబుల నాదరించి కొలువుం జాలించి యారాత్రి యు
ద్యత్కౌతూహలుఁ డౌచు ఖడ్గసహితుండై యొక్కఁడు న్భూవరుం
డుత్కోచంబున నేగె నా దెసకు నాయుగ్రాటవు ల్దాఁటుచున్. ౧౨౯

మ. ఘనుఁ డల్లఁగుచుఁ గాంచెఁ గాంచనమయాగారప్రకీర్ణాఘనా
శనతీర్థాంతసమున్నమన్నిజవపుస్సంభూతి హేతుప్రచా
లనలీలాకృతడంబరాంబరతలాలంబోష్ణరుగ్బింబచుం
బనవిస్రంభవిజృంభితాద్భుతరసప్రారంభమున్ స్తంభమున్. ౧౩౦

సీ. కని విస్మితుం డౌచుఁ జని హేమగృహముల రత్నగోపురముల రమ్యమైన
పురము డగ్గఱి దాని పొంత సూర్యప్రభ నానొప్పు నేఁటిలో స్నానమాడి

గుడిలోని యాదిత్యుఁ గడుభక్తిఁ బూజించి యిష్టదైవముఁ బరమేశుఁ గొల్చి
యుపవాస ముండి సముత్సుకుఁడై దేవతాయతనమున నారేయిగడిపి
రేపకడన లేచి పాపవినాశన,తీర్థమునకు నేగి పార్థివుండు
జలకమాడి యచట సంధ్యనారాధించి, జలజమిత్రు నాత్మఁ దలఁచునపుడు.

గీ. తెలిపపడఁగ మొదలి దిక్పతి కెత్తిన, గొడుగుమీఁది పసిఁడిగుబ్బ యనఁగఁ
దూర్పుకొండమీఁదఁ దోఁచె పూర్ణాండుని, మండలంబుభువనమండనంబు.

గీ. తీర్థమధ్యమమున దివ్యపీఠాంకమై, జిగి దొలంక బుగ్గ లెగయుచుండ
నవ్యమైనకనకనాళంబు గలమహా,కమల మనఁగఁ బుట్టెఁ గంబ మపుడు.

క. కడుచోద్యమంది యీఁదినఁ, దడ వగు నని యాతఁ డద్భుతస్తంభముపైఁ
బడనుఱికి పీఁటమీఁదను, జడియక కూర్చుండి యోగిచందము దోఁపన్.

క. *ధరణీశుండెక్కిన మొగ, తిరుగక కంబంబు తొంటితెఱఁగున నాభా
స్వరుగతికొలంది జంకక, పెరిఁగెఁ గపటవామనుండు పెరిఁగినకరణిన్. ౧౩౫

శా. †కంబం బీక్రియ నిక్కుచున్ బిఱుసుగల్గం బెద్దయు న్నిక్కఁగా
గంభీరుం డగురాజు కైకొనఁడ యాకాశంబు ముట్టంగన
య్యంభోజాప్తుఁడు చేరనిచ్చు టది హాస్యంబంచు మధ్యాహ్నసం
రంభంబేర్పడ నెండ చిచ్చు గొని పర్వంజేసె గర్వంబునన్. ౧౩౬

ఉ. చేసిన నెండవెల్లునకుఁ జిక్కక స్రుక్కక స్రుక్కిమిక్కిలిన్
డాసినఁ గ్రమ్మఱ న్రవి దృఢంబుగ రశ్మిసహస్రమెల్లఁ బై
నీసునఁ గప్పినంతఁ జలియింపక నిల్చినవానిఁ జూచి యు
ల్లాసముతోడ నిట్టనియె లావును దార్ఢ్యముఁ దెంపు మెచ్చుచున్. ౧౩౭

గీ. లక్షయోజనంబులను నిల్చియైన నా,యెండ మానవులు సహింపలేరు
నన్నుఁ జేరనోపునా యన్యుఁ డక్షోణి, గాలి నేలపాలు గాకయున్న. ౧౩౮

క. నరనాయక నీ వీమెడఁ, బరమేశ్వరుకరుణఁజేసి బ్రతికితి నిజను
స్థిరభావము సాహసమును, బరికించి మనంబు హర్షభరితం బయ్యెన్. ౧౩౯

క. నీవును నేనును నొక్కటి, గావున నాకుండలములు గైకొను మివి సం
భావనతో నిత్యమును మ,హీవర సౌవర్ణభార మిచ్చుచునుండున్. ౧౪౦

గీ. ఎన్న నాల్గుమూడ లెత్తొకకర్షంబు
నాల్గుకర్షలైన నగుఁ బలంబు

*ధరణిపుఁ డెక్కినమొగ్గక, తిరమై-పా. †కంభంబీక్రియ-రెండుప్రతులలోను.

పలము లొక్క నూఱు తుల యగుఁ దుల లొక్క
యిరువది మితి భార మిది మతంబు. ౧౪౧

క. అని యిచ్చినఁ గైకొని యా, తనిపదముల కెఱఁగి మగుడుతఱిఁ గంబంబో
య్యనఁ గ్రుంకఁగఁ దీర్థమునకు, మనుజేంద్రుఁడు చేరవచ్చె మాపటివేళన్.

గీ. కంబ మచట మునుఁగఁగాఁ గంతుఁగాని తీర, భూమి నిలిచి తగిన నేమ మెల్లఁ
దీర్చి భక్తితోడ దేవతాలయములో, నుండి రేయి గడపి యొక్కరుండు. ౧౪౩

శా. ప్రాతఃకాలమునందు లేచి ధరణీపాలుండు తీర్థంబులో
స్నాతుండై నియమంబుతోడ శివపూజాకృత్యముం దీర్చి సం
ప్రీతిం గ్రమ్మఱి వచ్చుచోఁ దెరువునం బృథ్వీసురుం డొక్కరుం
డేతెంచెం గడుదీనుఁడై యతని సింహాపార దీవించుచున్. ౧౪౪

క. చేరఁ జనుదెంచి యతఁడో, వీరోత్తమ పేదవాఁడ విప్రుఁడ నేనా
హారంబు వేఁడి వచ్చితిఁ, గారుణ్యము మెఱసి యిచటఁ గావుము నన్నున్.

మ. అనినం జూచి కృపారసం బెనయ నాహారార్థి యీవిప్రుఁ డీ
తని కిచ్చో నశనంబు లే దితని చేతఃప్రీతి గావింప నే
ధనము న్లేదు ప్రదాతకుం దగిన పాత్రం బబ్బినం బ్రాణమై
నను వంచింపక యిచ్చు టొప్పు నని పుణ్యశ్లోకుఁ డుద్యుక్తుఁడై. ౧౪౬

క. మితిలేని మహిమ నీకిది, ప్రతిదివసము నొకసువర్ణభార మొసంగున్
మతిఁ జింతింపక పొమ్మని, యతిముదమున నుండలమ్ము లాతని కిచ్చెన్.

శా. దానం బీక్రియఁ జేసి యొక్కయెడఁ దీర్థస్వార్థము ల్సేకు తె
న్నానాచోద్యము లెల్లఁ జూచితి జగన్నాథు న్రపిం గంటి స
న్మానం బచ్చట నొందితిన్ ద్విజుని దైన్యం బంతయుం బాపితిన్
దీనం బుణ్యుఁడ నైతి నంచుఁ బురికే తెంచెం బ్రమోదంబునన్. ౧౪౮

గీ. నీకు నీగుణములు లేక యీగద్దియ, యెక్కఁదగదు మగుడ నేగు మనిన
మనములోన నతనిఁ గొనియాడుచును భోజ, మనుజప భుఁడు భవనమునకు నరిగె.

శా. సంసారాంబుధపూర్ణమగ్నజననిస్తారాంఘ్రిపం కేరుహున్
హింసావర్జితభావభవ్యమతి యోగీంద్రాత్తపద్మావళీ
హంసాకారు వికారదూరుని విమోహధ్వంస నోత్తంసునిం
గంసారాతిఁ బురారిమిత్రుఁ ద్రిజగత్కళ్యాణసంధాయకున్. ౧౫౦

ఉ. కంజభవార్చనీయపదకంజు నిరంజనునిం బురత్రయీ
భంజను నంజనాచలనిభద్విపదైత్యఘనప్రభంజనుః
సంజనితప్రమోదగిరిజాతనుమంజులవామభాగు మృ
త్యుంజయు నాంజనేయవిహితోన్నతగీతకృతార్థరంజనుః. ౧౫౧

మాలిని. గిరివిరచితచాపా కృష్ణమేఘాభిరూపా
సురసరిదవతంసా క్షుణ్ణదైతేయహింసా
గరళగళనదక్షా కంజపత్రాయతాక్షా
పురహరహరిరూపా పుణ్యగణ్యస్వరూపా. ౧౫౨

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలీకభేకఫణీంద్ర వీరఘోట్టవి
భాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్రమహా
రాష్ట్రభూపాలరూప నూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర
వెలనాటిపృథివీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్యపౌత్ర
హారితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజతనూజ గోపరాజప్రణీతం
బైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు విక్రమార్కునిదానమ
హోపకారసాహసౌదార్యప్రశంసనం బన్నది సప్తమాశ్వాసము.

---

శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

## అష్టమాశ్వాసము.

క. శ్రీలలనాతనురుచిరం, పాలతికాచిరవిలాసపరికీర్ణవపు
ర్లీలాతిశయవిడంబిత, నీలాంబుదవర్ణుఁ ద్రిభువనీపరిపూర్ణున్. ౧

—పందొమ్మిదవబొమ్మకథ—

మ. మతిలో నిల్పి యతండు సజ్జనుల సంభావించి దైవజ్ఞస
మ్మతమౌ వేళఁ గడంగి నెక్కఁజనుచో మాన్పించి యేకోనవిం
శతిమద్వారముపొంతబొమ్మ పలికెన్ క్ష్మాపాలకా మూర్ఖు భా
రతపర్వంబు పఠింపఁ బూనుట చుమీ రాఁగిల్లు నీయత్నముల్. ౨

క. ధారానాయక ధారుణి, నారూఢుం డైన విక్రమార్కునికరణిన్
శూరుండును ధీరుండు ను,దారుండును గాక యెక్కఁ దగ దెవ్వరికిన్. 3

మ. అది యెట్లన్న నెఱుంగఁజెప్పెదఁ దదీయం బైనచారిత్రము
న్విదవైరిద్విపసింహ మర్థిజనతామందార మాభూవరుం
డుదయాస్తాచలమధ్యభూమి దనకై నొప్పారు నుజ్జేని సం
పదలం బొంపిరివోవ రాజ్యము నయప్రాజ్యంబుగా నేలఁగన్. ౪

ఉ. ఆజననాథుఁ గొల్చి కనకాభరణంబులఁ దేజరిల్లుకాం
తాజనుల న్విచిత్రవసనంబుల బంటుల నందలంబులం
దేజులఁ జామరంబులను *దెల్లని యెల్లుల నేపు సూపుచున్
రాజులు మంత్రులు న్సుకవిరాజులు నుండుదు రొక్కకైవడిన్. ౫

గీ. అట్టిదివసముల సమస్తభూపాలురు, భటులుఁ గవులు హితులు బలసి కొలువ
సురగణంబులోని సురరాజుభంగి న,య్యవనిపాలుఁ డున్నయవసరమున.

క. ముకుళితకరుఁ డై దౌవా,రికుఁ డెదుర న్నిలువఁబడి ధరిత్రీశ్వర కా
నికగా నొకశుకముం గొని, యొకనల్లని చెంచు వచ్చియున్నాఁ డనుచున్.

క. తత్కారణంబు దెలియ న,ప్పుత్తలికుం డై †నిజాభిముఖమానవసం
పత్తిరదర్శనుఁ డగు భూ,భృత్తిలకుండు వానిఁ బిలువఁ బంచెన్. ౮

---

*దట్టయి నిట్టయి నేటు జూపుచున్ —†ముత్తింతుండై—

మత్తకోకిల. నెమ్మిఁ బచ్చని కుప్పసంబును నీలిచీరయుఁ బీలియుం
దమ్మిపూసలపేరు నెట్టనిధాతుబొట్టును జూడ నం
గమ్ముపైఁ దగు సొమ్ముగాఁ బికిత్తి కాసె నమర్చి పా
ఱమ్ముల న్విలుఁ గేలఁ బూన్చొని యంతఁ జెం చరుదెంచె మున్. ౯

క. దూరంబున నుడుగణపరి,వారుండై వెలుఁగు రజనివల్లభుక్రియ ను
ర్వీరమణులలో నొప్పెడు, నారాజుం జూచి మ్రొక్కి యతివినయమునన్. ౧౦

గీ. నీవు దాడివెట్టి నెగడిన నలుసుక, యీఁకఁ దిరిగి గొందు లీఁగునృపుల
పగిదిఁ బులుఁగులెల్లఁ బఱవ వేఁటాడుసీ, సాళువంబు గొనుము సాళ్వేంద్ర.

క. అని చూపి కొలువులోపలఁ, దనచేతివిహంగమును ధరణీశుని కొ
ప్పన చేసి తాను వచ్చిన, పనిఁ జెప్పఁ గడంగి యతఁడు పతి కిట్లనియెన్.

గీ. నృపులు గానలేని నీమహావసరంబు, నేఁడు గంటి దొడ్డవాఁడ నైతి
మానవేంద్ర యేను మందరగిరినుండి, యరుగుదెంచినాఁడ నవధరింపు.

శా. ఓరాజన్యకులావతంసక తదీయోపాంతభాగమ్మునన్
భేరుండాదిమహామృగేంద్రనివహాభివ్యాప్తమై యున్నత
స్ఫారానేకమహీరుహప్రకరవిస్తారావరుద్ధాగ్రసం
చారంబై నయరణ్యమున్నది తమఃసందోహసందష్టమై. ౧౪

సీ. ఆదివరాహ మాయడవి యేకలములు మన్నించి విడిచిన గున్నయొక్కొ
ద్దిక్కరులక్కడ నక్కు నేనుఁగులచేఁ దోలువడి చన్న దున్నలొక్కొ
చండికసింహ మచటఁ బెద్దపింగంపుఁగమ్పులోఁ దప్పిన కొదమయొక్కొ
కాలునిపోతండుఁ గల కారుపోతులఁ గూడిరాలేకున్న దూడయొక్కొ
మారకమ్మపులి యచట మలయుచున్న, పెద్దనెకములు పెంచిన పిల్లయొక్కొ
యనఁగ వాలుమృగంబుల కదియు దెప్పుకు, నాటుకట్టగుజాడలు తేటపడఁగ.

సీ. అందులపందుల దండంబు క్రీడించు లీలావరాహంబు నేలఁగలసె
నచ్చోటిమదలులాయములతో బెనఁగి యూ మెనుపోతు యములోకమునకుఁ జనియె
నక్కడి కృష్ణమృగౌఘంబుచేఁ జాలఁ దూలి సారంగంబు గాలిఁ బోయె
నటకొండగొఱియలయనుటునన్నొచ్చి మహామేష మగ్నిపాలయ్యె ననఁగ
నొప్పు నితరజంతువులను జెప్పనేల, *దుప్పితెలుఁగులుఁ దోడేళ్లు దుప్పు లిర్లు
†కొరనువులు మెడినాగులు గుజ్జుఁబిల్లిఁ, గణుజు ఱీములుఁ గుందేళ్లుఁ గలవు పెక్కు.

---

*దుప్పితెలుఁగులు వ్యాఘ్రంబు లుప్పతిల్ల-†వరలు మరువాతులున్న పతులుగల్గి- కొఱను
వులు మరినాగులు గుజ్జుకిండ్లు.

ఉ. అన్యోద నొక్కనేకల మహాంకృతితో గుహనుండి నిచ్చలున్
దయ్యము కైవడి న్వెడలి దాడలు గొట్టుచు బెట్టు రొప్పుచుం
జయ్యనఁ జొచ్చి యేర్చిన గజంబులు మున్నుగ నన్మృగంబులన్
వ్రయ్యలుగాఁ బడం బొడిచి వారక చంపుచు నుండు గండునన్. ౧౭

గీ. ఎదిరిపందులు దానిపైఁ గదిసిపోలియుఁ, బందెగాఁడొక్క వ్రేటుగఁ బంతమాడి
రోలి నిలిపి యడిదమునఁ ద్రోలి వ్రేయ, ఖండితములగు గుమ్మడికాయలట్లు.

కం. ఆకొమ్ముకాఁడు తొల్లిటి, యేకలమో కాక యముఁడో యిట్టివిచిత్రం
బేకడఁ గానము విను మది, నీకెఱిఁగింపంగఁ బూని నేఁ బనివింటిన్. ౧౯

మ. వసుధానాయక వేఁటకుం గదలు సత్త్వం బెక్కు మేనంతకున్
సుసరం బౌ లఘు వౌ జయం బగు రిపుక్షోభం బగు న్సద్గుణ
ప్రసరం బేర్పడుఁ జేతి సూటి మెఱయింపం జొ ట్టగు న్వేఁట దు
ర్వ్యసనం బంత్రు ధరిత్రి నిట్టిగతి సౌఖ్యం బొందుచోఁ గల్గునే. ౨౦

కం. అంచుం జెప్పినఁ బ్రియపడి, చెంచుం గనకాంబరములఁ జెలువారఁగ మ
న్నించి వరాహముఁ గ్రుంపఁద,లంచి మృగవ్యప్రయాణలాలసమతి యై.

సీ. దీమంపు వేఁటలు దామెన వేఁటలు తెర వేఁటలును నేర్పు తెరలికలును
బందెమాడినభంగిఁ బందులనొప్పింపఁ బూఁటకాండ్రనఁ దగు వేఁటకాండ్రు
సారమేయంబు లౌ సారమేయంబుల పట్టెడగొలుసులు పట్టినడువ
భేరుండగండగంభీరత్వ ముడిగించు భేరీరవంబులు బోరుకొనఁగ
వారువము నెక్కి మితపరివారుఁడగుచుఁ, బోటుకాండ్రును వడిగల యేటుకాండ్రు
వాటపడ వెన్నసరుదేర వేఁట గదలె, మందరంబున కవనిపురందరుండు. ౨౨

వ. అట్లు గదలి కతిపయదినంబులకు దుశ్చరంబగు నగ్గిరిపశ్చిమతటంబున గండ
భేరుండాదిప్రచండమృగాండజప్రకాండపరిగణ్యం బగునరణ్యంబు దరియం
జొచ్చి యచ్చటి శిలోచ్చయంబులం బ్రతిధ్వనులను సముదంచితంబుగం
జెంచు చెంచులయార్పులును శునకకోలాహలంబులుఁ గాహళాదివాద్యర
వంబులు దిక్కులు చెవుడుపడ సమీపించి. ౨౩

కం. మెలఁకువ లగుచోటుల మను,కులకందువులను జలంబు గొను నెడలను మేఁ
తలపట్లను మృగములకును, వల లొడ్డుచు వేఁటకాండ్రు వలఁకులఁ జనఁగన్.

కం. పులియొదిఁగి మొగసి యశ్వము, తల దొడుకఁగ నృపుఁడు సురియఁ దలద్రెంచిన మే
నిలఁబడఁగఁ బడక యాతల, లలితాశ్వంబునకుఁ బ్బులితలాటము చేసెన్.

చ. అటఁ జదునంతలోపల నవాంబుధరాఘుము భంగి ముందటం
గిటకిటఁ గోఱలన్ ధరణి గీఱుచు రొప్పుచుఁ గొప్పరించుచుం
గిటిగణ మేఘుదేరఁ గని క్రేవలఁబట్టిన వేఁటకుక్క లో
క్కటి గొలుసు ల్వడి న్వ్రుచువఁగాఁ బఱచెం బవమానవేగులై. ౨౭

చ. పఱచుచుఁ గొంకులుం దొడలుఁ బట్టి విదుర్చుచు మాలెగట్టిన
న్నొఱుగుచుఁ గ్రమ్మఱం దొడికి మోఁదలఁ ద్రిప్పినఁ జోటు దప్పఁ గ్రే
ళ్లుఱుకుచు సింగము ల్గరుల నొక్కటఁ బట్టెడు భంగి దాఁటుచుం
గఱచుచుఁ జాగనీక యరికట్టుచు బెట్టుగ నేచెఁ బందులన్. ౨౮

క. కినిసి వరాహము వాడిచిన, శునకముతల ద్రెళ్లి యెగసి చొప్పేర్పడ నొం
డు నెలవునఁ బడియెఁ గవ్వడి, తునుమాడిన యాజయద్రథుని తలవోలెన్.

వ. అంతట వేఁటకాండ్రును నొండొరువులఁ గడవం బాఱి గంటిలేని కుఱుగం
ట్లం గలిగి మెఱుఁగారెడి సూటిగల పందిపోట్లు దృఢంబుగా నత్తుకొని
యొత్తిలి పోయి మొగము దప్పకూటున బలుమాటునం గదిసి పెద్దగున్న
లను, జెఱుగున్నలను, బిడిపందులను, నెడమల్లరంబులను, గొమ్ముకాండ్రను,
నొక్కుమ్మడిం గ్రమ్మనప్పుడు. ౨౯

క. గంధగజలీలఁ బంది మ,దాంధంబై యొకని జీరినట్లుగఁ బొడువ
న్సంధింపం బడిన జరా,సంధుని క్రియ వ్రయ్యలొక్కసరసం బడియెన్. 30

గీ. అట్టి వేళ నృపుఁడు కట్టెదురను*నారి బెట్టుపోడము, నమ్ము పెట్టి తిగిచి
బొట్టు పెట్టినగతిఁ బట్టెలసం దేసెఁ, దిట్టినట్లు పంది మిట్టి పడఁగ.

వ. ఆసమయంబున బెబ్బులిం గని పఱచుపశువులకగిది నవ్వనమదగజంబులు
మొదలుగాఁగల మృగంబులును వేఁటకాండ్రునొక్కదిక్కునకుం బఱతెంచిన
నంతం దత్పశ్చిమభాగంబున. 3౧

సీ. పాతాళ మీఁగినపందిఁ బోరికిఁ బిల్చు క్రైవడి నందంద కాలు ద్రవ్వఁ
గనుసన్నఁ బ్రాణులఁగాల్పఁబూనినమాడ్కిఁగన్నులమిణుఁగుఱుగ్గిమ్ముఁజూచు
దిగ్గజంబులు మది బెగ్గిలి ముగ్గఁగా జాకించుగతి వెక్కసముగ రొప్పు
నర్గునివాయముల నరికట్టఁ జమరీతిఁ గొనవెంట్రుకలు నిక్క గొప్పరించుఁ
దిరుగుచోనష్టమగుకులగిరులఁదునుము, వాఁడియిను భంగిఁగోఱలుతీఁడికొంచుఁ
గాలమృత్యువు రేఁగిన కరణిలోక, మాకులంబుగఁ గవిసె నయ్యేకలంబు.

వ. అట్లు దప్పుల మలయుచున్నం జూచి యచ్చెరువంది యిచ్చ మెచ్చుచుఁ
జిత్తంబున నుత్తలపడక యత్తలం బందుఁకొని. 3౪

*నారి, జిట్టబొడమిరమ్ము పెట్టినగతి పందివొట్లగృచ్చి పట్టెత్తిదద్దెసం—

ఉ. వాహముఁ దోలి రాజకులవర్యుఁడు చేరఁ గృతోల్లసన్మృగ
ద్రోహము నిత్యవీరరసదోహము సంజనితాంజనాద్రిసం
దేహము నత్యుదగ్రఘనదేహము నుద్ధతకాననాంబుధి
గ్రాహము సర్వభీకరగర్వవిరాహము నవ్వరాహముఁ. ౩౫

క. చేరిన నది మది బెదరక, యీరసమునఁ గడచి యతని నెదిరించెను భ
ద్రారమణుని జెనయఁగ భూ,దారాకృతివచ్చు మూకదానవుమాడ్కిఁ.

క. అత్తఱిఁ దనచిత్తంబునఁ, దత్తఱపాటొందు లేక ధరణీరమణుం
డత్తలము వైవ నది గని, తుత్తుమురుగఁ బొడిచె లేఁతతుందిలముక్రియఁ.

క. పొడిచినఁ దడయక పికిలిట, నడిదము బెడిదముగ నెగడ నతఁడశ్వము న
వ్వెడ కడరించినఁ గ్రోధము,వడి మగుడఁగ మగిడెఁబుడమివడవడ వడఁకఁ.

గీ. అల్లదిరిగి చనినవయ్యేకలము వెంట,హయముఁదోలుకొనుచునరిగెన్నృపుఁడు
పందిరూప మైన పాతాళకేతువు, నంటనెయినకువలయాశ్వు పగిది. ౩౯

గీ. తిన్నక్రొవ్వులోన నున్నది నీరుగాఁ, గన్ను లగ్గిమెఱుపుగములు గాఁగ
రొప్పుటుఱుముగాఁగఁగప్పుచొప్పడఁబంది,గాలిఁబఱచు మొగులుకరణిఁబాఱె.

వ. ఇట్లు పాఱిన ఘోరం బగు కాఱడవిలో దూరంబగు నీరంబులందూఱి.

క. పందివెనువెంటఁ నరుగుచు, ముందట నరలోకపాలముఖ్యుఁడు గనియెఁ
మందరముఁ బురందరరిపు,మందిరకందరము నిందుమణిసుందరముఁ.

క. కని డగ్గఱనెడ సూకర, మనువుగ గుహ సొచ్చె నంత నచటితిమిర మా
తనిదృష్టిఁ గప్పె భయపడి, తనుఁజొచ్చిన వానిఁ గావఁ దగు ననుకరణిఁ.

గీ. ధరణిపాలుఁ డంతఁ దురగంబు నచ్చోటఁ, గట్టి వాలుఁ గేలఁ బట్టికొనుచు
లోఁక సొచ్చె నాత్మఁ గొంకక కాలుండు, కదిసి దివియ వట్టి వెదకుపగిది.

ఉ. చొచ్చి మహామృగం బరుగుచొప్పటఁ గానక కందరాంతని
ర్యచ్ఛటులాంశుకూట మగు రత్నకవాటము గాంచి యిచ్చలో
నచ్చెరువంది యందుఁ జని యావల నిండిన చిమ్మచీఁకటిం
గ్రొచ్చుచు నేగ వాలు కడక్రొమ్మెఱుఁగు ల్నిగుడంగఁ గ్రిందికిఁ. ౪౫

ఉ. ఆదెసఁ గొంతదవ్వుల మహారజతాంచితసాలమండల
శ్రీగనరార రత్నకలశీపరిచిహ్నితతుంగశృంగసౌ
ధాదినికేతనప్రసర మైన మహానగరంబు దోఁచెఁ జం
ద్రోదయలీలఁ గన్నులకు నుత్సవమై దిమిరం బడంచుచుఁ. ౪౬

ఉ. అందులపణ్యవీథుల నహర్నిశముం దిమిరంబు లేదు సం
క్రందనరత్నగేహముల కాంతుల నేఁగఁగరా దటంచు న
మ్మందరసీమలందు గరిమంబున దాఁచిన పద్మరాగముల్
క్రందుకొనుం బ్రదీపములకైవడి దివ్వెలపండుగో యనన్. ౪౭

క. అందు బలిచక్రవర్తి ము, కుందుఁడు దన ద్వారపాలకుఁడుగా రక్షో
బృందములు గొలువఁగా నా,నందంబున నుండు నురగనాథులతోడన్.

క. అందులఫణికుల మాపవన, చందనసంవేష్టితభుజంగీవదనా
నందనసుందరతరమగు, మందానిల మానుచుండు మాన్యగ్రహిదుచున్.

క. చెలువారెను నాపురిలో,వలి రక్కసు లొంటుగడలధయ మెఱుఁగక తీ
పులవింటికి జడియుచు మరు, నిలువేలుపుగా భజింతు రింతులుఁ దారున్.

ఉ. ఆపురిఁ గాంచి సమ్మదము నచ్చెరువు న్మదిఁ బిచ్చలింపఁగా
భూపవరుండు వంది యెటువోయె బలంబెటు వోయె దివ్యమా
నీపుర మెట్లు తోఁచె నది యెవ్వని రాజ్యము చూత మంచు ని
చ్చాపర తంత్రుఁడై గవనిచక్కటి డగ్గఱ వచ్చె నయ్యెడన్. ౫౧

ఉ. చేతఁ బసిండిబద్ద విలసిల్లఁగ నొక్కఁడు వచ్చి మ్రొక్కి పృ
థ్వీతలనాథ నాథుఁ డగు విష్ణునిచే సెలవంది దానవ
త్రాత బలీంద్రుఁ డిప్పు డనురాగమున న్నినుఁ బిల్వఁ బంచె ర ౫౨
మ్మా తడయంగ నేల యనుమానము సేయక నీవు నావుడున్.

సీ. ఘనుని సందర్శింపఁ గలిగె నిక్కడ నని యానంద మందుచు వానిఁ జూచి
పురిచొచ్చి రత్నమందిరములసొం పెల్లఁ గోరి చూచుచుఁ బైఁడికోట దాఁటి
చని యవ్వటారుమోసలఁ దాటిమణిమండపంబులో దైత్యులుబలసికొలువఁ
గంకణంబులమ్రోఁత గల్లనఁగాఁ బాఁపజోటులు వసిఁడి వీచోపు లిడఁగ
మెఱుఁగుముత్తియముల పేరులఱుత మెఱయ,నలరుచుక్కలలోని రేవెలుఁగువోలె
మానికంబులగద్దియపైనిదీర్చి, యున్నబలిఁజూచి మ్రొక్కె నమ్మన్నుఱేఁడు.

క. అతనిఁ గనుంగొని దానవ,పతి ప్రియమునఁ గౌఁగిలించి భద్రాసనసు
స్థితుఁ జేసి మిత్రకృత్యో,చితసత్కారము లొనర్చి సేమం బడిగెన్. ౫౪

శా. ధర్మం బెల్లెడఁ జెల్లునా ద్విజులవిద్యాగోష్ఠి రాజిల్లునా
దుర్మార్గంబు లడంగునా ప్రజలు సంతోషింతురా సత్క్రియా
మర్మం బేర్పడ జన్నముల్ జరుగునా మర్యాద వర్తిల్లునా
నిర్మూలంబుగ శత్రులం గెడపుదా నీలక్ష్మి సొం పెక్కఁగాన్. ౫౫

శా. హర్షంబొంది పురందరుండు ధరపై నందందుఁ గాలంబుల
న్వర్షంబు ల్గురియించునా తగిలి విద్వాంసుల్ ప్రశంసింతురా
ఘర్షింపంగల రీతి నీతి దెలియంగా విందురా కీర్తియు
త్కర్షం బందునె దీనులంగడపుదే దానం బనూనంబుగన్. ౫౬

వ. అనినం గృతాంజలి యై మానవేంద్రుండు దానవేంద్ర నేనెంతవాఁడ నన్నింతకుశలం బడిగితివి నీవు మహానుభావుండవు. ౫౭

సీ. కశ్యపసుతుఁడు రక్కసులమేటి హిరణ్యకశిపుండు నీవంశకర్త యనఁగఁ
బరమవైష్ణవుఁడైన ప్రహ్లాదుఁ డద్భుతఖ్యాతచరిత్రుండు తాత యనఁగ
వీరమాహేశ్వరుం డై రూఢి కెక్కిన బాణాసురుఁడు కూర్మిపట్టి యనఁగ
దానవరక్షణజ్ఞానవిజ్ఞానాదిగురుఁ డైనశుక్రుండు గురు వనంగ
నమరలోక మేలుట పరాక్రమ మనంగ, భువనమంతయువితరణాభోగ మనఁగ
దేవదేవుండు హరి యిష్టదైవ మనఁగ, నీమహత్వంబు నాకు వర్ణింపఁదరమె.

మ. ఘనుఁడా విష్ణుఁడు జన్నిదంబు శిఖయున్ గాయత్రిపల్కుల్ మృగా
జినము న్గోఁచియు దర్భలు న్గొడుగు మౌంజీబంధము న్గోపిచం
దనము న్వ్రేలిమిబొట్టుఁ గుండలములున్ దండంబు నందంబుగా
నిను వంచింపఁ గడంగి తాఁ గుఱుచయై నీచేత వర్ధిల్లఁడే. ౫౮

క. వెడమాయలవడు గడిగినఁ, దడయక మూఁడడుగు లిచ్చి ధర్మం బిలనా
ల్గడుగులుగా నిల్పిన నీ, కడిమి వొగడ నలవి యౌనె కమలజునకైనన్.

క. ఆలాగు కపటియైనను, వేలుపె యని యొసఁగు నీదు వితరణగుణముం
దాలిమియు మెచ్చి త్రిభువన, పాలకుఁడచ్యుతుఁడు ద్వారపాలకుఁడయ్యెన్.

క. పాత్రత్యాగి యనంగ జ,గత్త్రయమునఁ బరఁగునట్టి ఘనుఁడవు నను నీ
మిత్రునిక్రియఁ గనుఁగొంటి ప,విత్రచరిత్రుండ నైతి విశ్వములోనన్. ౬౦

సీ. అనవుడు దనుజేంద్రుఁ డతి సమ్మదంబున నుర్వీశ యీకలియుగమునందు
నీతుండు శూరుండు నుదారుండు మఱి లేఁడు నీవె కాకని యని నిన్నుఁ జూడ
వేడుకపడి యేను విష్ణుని యాజ్ఞచే వెడలి రాలేక యీవెరవు పూని
నిన్నిటు రప్పించి కన్నులారఁగఁ గంటి నధికలాభం బయ్యె నంచుఁ బలికి
యిదిసువర్ణదాయి యిదిజరామృత్యునివారణ మనుచు రసరసాయనములు
పేర్మి నిచ్చి యనిపె బిలమార్గ మెఱిఁగింప, నవ్విరాహమైనయసురఁబనిచె.

ఉ. పంచిన, వాఁడు చేరి జనపాలక యీమొగసాలఁ గాచి న
క్తంచరవైరి యన్యులకుఁ గానఁగరాక వసించు, నట్టిరా
త్రించరనాయకుండు నినుఁ దెమ్మని పుచ్చిన నేకలంబనై
వంచనఁ దెచ్చి యిన్ని దురవస్థలఁ బెట్టితిఁ దప్పునై పుమీ. ౬౪

ఉ. దానవనాథుఁ జూచితి సదాతనమా రససిద్ధిఁ గంటి వో
మానవనాథ నాపని క్రమంబున నీహిత మయ్యె నంచు స
న్మానముతోడఁ గొల్చి బిలమార్గము సూపఁగ వచ్చి వెల్వడ
న్వాని నతండు వీడ్కొలిపి వార్వము నెక్కె నుదాత్తచిత్తుఁ డై. ౬౫

చ. మగిడి మహామృగౌఘము సమానుషభూములు నిర్ఝరంబులు
న్నగములుఁ గంటకద్రుమవనంబులు దాఁటుచు వచ్చి యాత్మభృ
త్యగణము రోయుచున్ జనపదంబును గానక కానలోన నా
మృగయునిఁ గాంచి యొయ్యన సమీపముఁ జేరఁగ వాఁడు మెచ్చుచున్.

క. మనుజేంద్ర నీవు క్రోడము, వెనువెంటం జనిన నిన్ను వెదక బలంబుల్
గనుకని చనియె న్నన్నొక, యనువునఁ దురగంబు జాడయరసెద నిచటన్.

క. కంటిఁ బని చెల్లె ననుచుం, గంటకములుఁ గండ్లు దప్పఁగాఁ దోడ్కొని రా
జొంటిపడకుండమృగయుఁడు, బంటుతనము మెఱసియొక్క బయలికిఁ దెచ్చెన్.

గీ. అచటనృపుఁడుసిల్చియుసహాయుశూరుఁడఁ, దోడువలదుహాయముఁదోలువాఁ
డ। నీవు గూడ లేవు నిలువు నీకుని చెల్లె, ననుచు వేఁటకాని నాదరించి. ౬౯

క. రసఘుటికలుగట్టిన మృదు,వసనంబులు వారువంబు వాలుం దక్కం
బసదనము రత్నపథకాది సమస్తభూషణములు దిగ్గన నిచ్చెన్. ౭౦

వ. ఇట్లిచ్చి యనిపి తదనంతరంబున జోడనయు, జంగనడక యుఁ, దురికినడ
యు రవగాలునడయుం గల వారువము నదలించి వాగె వదలి రాగసంజ్ఞం
గదలించి త్రోలిన. ౭౧

క. వలకుం జల్లెడ లాడిం, గలత్రెక్కలకరణి నెగయఁగా నశ్వము ని
శ్చలగతి నాదిత్యునిహయ,ములనుం దనకాలిధూళి బోవంబాఱెన్. ౭౨

వ. తదనంతరంబ ఫేనిలరక్తరక్తాననం బై ఖలీనచర్వణంబగు గంధర్వంబు నాఁగి
నాగంబుల నమలునాగాంతకుపై నున్న ముకుందునిచందంబునఁ గంద
మప్పళించుచుఁ గలంక దీర్చునప్పుడు. ౭3

మ. ధరణీనిర్జరుఁ డొక్కఁ డాత్మసుతుఁడుం దానుం బుభుక్షాజరా
పరితాపంబున మేను దూలి పడఁగాఁ బ్రాణంబు లుద్వేగముం
బొరయంగాఁ జనుదెంచి మూఁడుదినము లొప్పైయె న్నిరాహారతా
పరిఖిన్నాత్ముల మేము నేఁడు దయతోఁ బాలింపవే నాప్రభుఁడా. ౨౪

గీ. అన్న మిచటఁ బట్టెఁడైనను దొరకదు, తనియనిత్తు నన్న ధనము లేదు
మేనితొడవులెల్ల మృగయుని కిచ్చితి, నిప్పు డిద్దఱికిని నేమి యిత్తు. ౨౫

క. ఆతురుఁడు దానపాత్రము, చేతం గలయదియె దానసిద్ధి యగుట ధా
త్రీతలపతి దలఁచి కృపా, న్వితుండై యొక్క ఘుటిక నిచ్చెద ననుచున్. ౨౬

వ. రెండు ఘుటికలు రెండుచేతుల నిడుకొని రసమిది సర్వలోహకాంచనీకర
ణంబు రసాయనం బిది జరామృత్యుహరణంబు వీనిలో నొకటి మీ రిద్ద
ఱు పుచ్చుకొనుం డనినం దండ్రి జరాజీర్ణుం డగుటం జేసి (రసాయనం బి
మ్మనిన.) ౨౭

గీ. ఇతనిమాట పోనఁగ దెల్లలోహంబుల, నూనినంతఁ బసిఁడిగా నొనర్చు
రసమెయిమ్మునాకు రాజనయ్యెదనన్నఁ, దండ్రి వచ్చి కొడుకుఁదలఁగఁద్రోచె.

వ. ఇట్లు పరస్పరభిన్నమనోరథం బగు దుర్వాదంబున శిఖ లూడ దోవతులు
వదలఁ దమచాందసోక్తుల నేన ము న్నాశ్రయించినవాఁడ నింక నీ వడుగకు
మనుచుం ద్రోపుత్రోపులాడంగ నెడసొచ్చి. ౨౯

క. ఇటు మీలోపల నూరక, చిటిపొటి వల దైన మీకుఁ జిత్తప్రియసం
ఘటనముసేసెద నని రస, ఘుటికలు నృపుఁ డిద్దఱకును గొంకక యిచ్చెన్.

శా. ఇష్టార్థప్రతిపాదనన్ ద్విజులఁ దా నీరీతి సత్యంతసం
తుష్టస్వాంతులఁ జేసి వీడుకొని ప్రత్యుద్యోతమౌ సేన సం
దష్టంబై నలుదిక్కులం గొలువఁగాఁ దానేకసిద్ధక్రియా
హృష్టాత్ముం డగుచు న్మహీవరపరుం డేతెంచె నుజ్జేనికిన్. ౩౦

ఉ. వింటివె భోజరాజ పలువెంటలఁ బూనియు వానిఁ బోలలే
వంటిఁ బ్రయత్నము ల్వలవదంటి విచారము లుజ్జగించి నీ
కింటికిఁ బోవు టొప్పు నన నిట్టి గుణశ్రవణోత్సవంబునం
గంటకితాంగుఁడై యతఁడు క్రమ్మఱ నేగె గృహాంతసీమకున్. ౩౧

వ. తదనంతరంబ కొన్ని దివసంబులరిగిన నిరువదియగువాకిట నొక్కఁబూనుకొని.

## — ఇరువదియవబొమ్మకథ —

క. నాగారిగమనమిత్త్రుని, నాగాననజనకు నవఘు నాగాభరణున్
నాగాసురహరుని సువ,ర్ణాగధనుర్ధరుని సందనాగవిహారిన్. ౮౪
ఉ. నిష్ఠఁ దలంచి సర్వధరణీసురసమ్మత మైన వేళ భూ
యిష్ఠము లైన వాద్యము లనేకవిధంబుల మ్రోయ నానవ
శ్రేష్ఠము పొంతఁ జేరఁగఁ బసిండి నొనర్చిన బొమ్మ న్యాయవా
జిష్ఠురవృత్తి దోఁపఁ బలికెం బ్రథిపీపతి నడ్డపెట్టుచున్. ౮౫
ఉ. పొందొకయిం తెఱుంగక ప్రభుత్వము సూపెద వష్టభోగసం
క్రందనుఁ డౌ నవంతిపతికైవడి నీగియుఁ దెంపు లేక యె
క్కందర మౌనె నీవు నినుఁ గానవు గాక తలంచి చూడఁగా
నందని మ్రానిపండులకు నఱ్ఱులు సాఁచుట గాదె భూవరా. ౮౬
ఉ. ఆతనివర్తనంబు దెలియన్విను కోరికి వచ్చినాఁడ వా
సీతలఁ పిప్పుగంటి ధరణీశ్వర చెప్పెద నాఁటదాన నా
చాతురి లెక్కకెక్కదు ప్రసాదముపెంపున నాదరింపు సం
ప్రీతి యొనర్చుదాన నిఁక మిన్నక మాటలు వేయు నేటికిన్. ౮౭
గీ. అయ్యవంతినాథుఁ డష్టదిక్కులఁ గీర్తి, నిక్క నచటనచట నేర్పు మెఱసి
యాఱునెలలు రాజ్య మర్ధవర్షము ప్రవా,సంబు నియతి గాఁగ జరపుచుండు.
మ. దిననాథప్రతిమానరూపుఁ డెలమిన్ దేశాంతరాసక్తి మైఁ
జని యాశ్చర్యకరంబుగాఁ బురములున్ శైలంబులు న్వాఁగులు
న్వనమధ్యంబులుఁ జూచుచుం దిరిగి దివ్యస్ఫూర్తిఁ బద్మాలయం
బన సార్థం బగుపట్టణంబు గనియెన్ హర్షంబు రెట్టింపఁగన్. ౮౯
చ. అట చని పణ్యవీథిఁ గలయం బరికించుచు నొక్కచోట ను
త్కటశశిదీధితిప్రకరధౌతము లైన గతి న్విశంకట
స్ఫటికమయంబు లైనగృహపంక్తులలోపల హేమరత్నసం
ఘటనమునం దనర్చు గుడిఁ గన్గొని డగ్గఱ నేఁగునయ్యెడన్. ౯౦
ఉ. అర్కుఁడు గ్రుంకెఁ జీఁకటి దిగంతముల న్నిగిడెం బ్రియాంగసం
పర్కము లేని మానినులమానముదూల మరుండు మిక్కిలిం
గర్కశుఁడై చెలంగె నిలఁ గల్వలచెల్వము చూచి వానితోఁ
దర్కము పెట్టఁబూనినవిధంబున నెక్కువ నిక్కెఁ జుక్కలున్. ౯౧

క. ఆపయయంబునంబతి సం, ధ్యానము చిత్తనిధుల దీర్చి యాగుడిలోఁ గై
లాసనివాసునిఁ గోరి సు, ఖాసీనుం డైన నలువు రటఁ దమలోనన్. ౯౩

సీ. మనము నేర్పున నిన్నిదినములు భూలోక మంతయుఁ దిరుగుట వ్యర్థమయ్యె
సిద్ధయోగింద్రసిద్ధచారిత్రునిఁ గాలవంచకునిఁ ద్రికాలనాథుఁ
జూడలే కెతిమి చూడంగఁ గన్నులు గలిగియు నిచట నిష్ఫలములయ్యెఁ
బ్రాలేయగిరిప్రాంతఁ బన్నగాటవి నాతఁ డున్నతతపమున నున్నవాఁడు
తెరువులహితులానీనను ప్రరములనుమఁ, బోవలే కైతిమని తలపోసికొనఁగ
విని మనంబున నతనిదర్శనముగోరి, రాజశేఖరుఁ డచట నారాత్రి గడపి.

క. అరుణుం డుదయింపఁగ స, త్వరగతి నుత్తరము గదలి తఱచైనమహా
తరులును గిరులును దాఁటుచుఁ, దెరు వెడలకనడిచికొన్నిదివసంబులతోన్.

క. దుర్వారశరభగండక, దర్వీకరసింహదంతిదంష్ట్రులనెల నై
శర్వాణిజనకుఁ డగు నా, పర్వతపతిప్రాంతఁ జేరె భయరహితుం డై. ౯౬

మ. హిమవత్ప్రాంతము చేరి శీతళము నానీరంబులు స్నిగ్ధసం
యమిసన్దంబులు దేవదారుమయ దివ్యశ్రీకుటీరంబులున్
భ్రమరానందమరందబిందువిలసత్పద్మాకరశ్రేణులుం
గుముదప్రోజ్వలకుంజకుంజరమహాకుంజంబులం జూచుచున్. ౯౭

క. చల్లనికొండ నయంబున, నల్లన కింపయినయట్టి యాభరణగణం
బెల్ల నమకూర్చి దాఁచిన, యిల్లనఁ దగు సర్పవనము నెదురం గనియెన్.

సీ. కన్నులమిణుఁగురుఁగులఁ గ్రమ్మంగ నుమ్మగ్గుచు బుస్సనుచో వేఁడిపొగలునిగుడఁ
బల్లఁదంబున మస్లె నల్లనాగులు నాగపెంజెరలును బెంటిపెంజెరలును
శంఖపాలకులును జాతినాగులు నుగ్గఁ బెంజెరలును నెత్తుఁ బెంజెరలును
గూఁకవేలులుఁ జిల్లుగులియలుఁ ద్రాఁచులుఁ బెరజులుగుత్తుపుఁ బెరజులచటఁ
గలవు తక్కినజెఱ్ఱిపోతులునుదుంప, నాగులునుగొంటిగాఁడులునరియకొక్కు
లేనవాలముజ్జెడుగులు? నిరుమొగముల, పాములును బెక్కు తద్వనభూమినుండు.

క. ఇవ్విధమున ఘోరంబగు, నవ్విపినాంతంబు సొచ్చి యరుగఁగఁ బాముల్
క్రొవ్వున నెగ్రాగుచు నాతని, నెవ్వెంటలఁ దామెయగుచు* నెగురుచుఁ బట్టెన్.

గీ. పట్టి వరుణనాగపాశంబులట్లు మైఁ, జుట్టుకొనిన నతఁడు పట్టువడక
యట్టివేళ జలగ లంటినకరి వోలె, దిట్టతనము మెఱసి తిరుగఁ డయ్యె.

* నెగడుచుఁ,

వ. అట్లు దివసక యుగక్షణంబులుగఁ గడపి పొలతి మృత్యుస్వపక్షనిశ్చలుండై
ముందటఁ జని. ౧౦౧

సీ. పులితోలు కచ్ఛంబుగ మొలఁ గాసించి సర్వాంగములను భస్మంబుపూసి
శిరమునఁ గెంజెడ వెరవార బిగియించి వినుతాక్షమాల హస్తమునఁ దాల్చి
యాసనశక్తికి నాధార మగుయోగదండంబుపైఁ బాణికలమునేర్చి
పట్లు గట్టిన యోగపట్టె పూనిన మేను స్వస్తికాసనమునఁ జక్క నిలిపి
కంధరము వంచి నాసికాగ్రమునదృష్టి, గదియఁ గదలకము క్కన్నుగానరాని
శూలిపోలిక నున్న త్రికాలనాథుఁ, జూచిసాష్టాంగమొరఁగెనాక్షోణివరుఁడు.

వ. ఇట్లు సాష్టాంగదండంబు గావించిన. ౧౦౩

క. అప్పరమయోగి యోగం, బప్పుడు వారించి లేచి యాతనిఁ గరుణం
దప్పక చూచిన మేనం, గప్పినసర్పములు విడిచి కనుకనిఁబఱచెన్. ౧౦౪

శా. దృష్టిం బాములఁ ద్రోలి యాతఁడు ధరిత్రీనాథు మన్నించి సం
తుష్టుండై పలికెన్ జనోత్తమ జగద్దుర్వారదర్వీకరా
శ్లిష్టప్రాంతరమౌ మహాటవి మది న్నెక్కింప కీమంచులో
నిష్టోద్యోగముపూని వచ్చితివి నీయీ డెవ్వరిం జెప్పుమన్. ౧౦౫

గీ. ధరణిలోనఁ బాముకలగాము లుండునం, ద్రిట్టిపాములుమొయిఁజుట్టకొనఁగ
నీవు శంక లేక నేనున్నచోటికి, వచ్చినాఁడ విద్ధివాంఛితంబు. ౧౦౬

క. వినిపింపుము సురలకునై, నను బడయఁగరాని ప్రార్థనలు నీకిత్తున్
ఘనుఁ డని చేరినచోఁ గై, కొని యతనికి నొక్కమేలు గూర్పం దగదే.

మ అనిన న్నంతనమంది సాంజలిపుటుం డై విక్రమాదిత్యుఁ డి
ట్లనియె న్నిష్ఠయతీంద్ర విష్ణుక్రియ నిత్యానందవారాశిఁ జొ
క్కినచిత్తంబున నాస్థయోగవశము క్తిశ్రీసమేతుండ వై
యనువేలంబుగఁ దేలియాడు నిను డాయంగంటి నేఁ జాలదే. ౧౦౮

క. నినుఁ జూచినయవి కన్నులు, నినుఁ బొగడినయదియ జిహ్వ నీగుణగణము
ల్వినినయవి చెవులు నీకుం, బనిచేసినయవియ పాణిపద్మము లనఘా. ౧౦౯

శా. నిత్యానందపదప్రతీతచరితా నీదర్శనం బైనచోఁ
బ్రత్యక్షంబుగ మేననున్న ఫణభృద్బృందంబు లిట్లాడె న
ప్రత్యక్షంబుగఁ గర్మబంధములు నీభంగి న్వేసం బాసె నా
దిలోక్యగ్రద్యుతి పర్విసం దిమిరముల్ దిగ్భాగముల న్నిల్చునే. ౧౧౦

చ. కమలవనైకమిత్రుని ప్రకాశ మొకించుక వర్వ సూర్యకాం
తమునకు దీప్తు లిచ్చినవిధంబున నీకరుణార్ద్రదృష్టి నం
యమివర నాపయిం బొలసినంతనె పాపమువాసి యెల్ల పు
ణ్యములును గల్గె వేత నినుఁ బ్రార్థన చేయఁగ నేల నాకిఁకన్. ౧౧౧

క. అనినఁ దనయిచ్చ నిష్టం, బొనరింపఁ గడంగి యోగి యొక నిజబలవం
బున లాతము బొంతయు గ్ర, క్కున నాతనికిచ్చి వాని గుణములు చెప్పెన్.

వ. ఈబలవపుఁగోడుపున వలసినయన్ని లెక్కలొడ్డి వ్రాసి యీలాతపుఁగోల సవ్య హస్తంబునఁబట్టిముట్టించిన నన్నియు నీవుదలంచిన ప్రాణులై నిల్చి నీవుసెప్పిన పని సేయు; నవి యుడుగవలసిన నెడమచేత నావ్రాఁతలు క్రమంబునం దుడిచిన నడంగు; నెచట నైన నీబొంత దులిపినఁ గోరిన యంతధనంబు నీకిచ్చు నరుగు మని వీడుకొల్పిన. ౧౧౩

ఉ. మ్రొక్కి వినీతుఁడై మగిడి ముందట ఘోరము లైన పాములం
ద్రొక్కుచుఁ గ్రంప లీరములుఁ దూఱుచుఁ గాఱడవి న్మనంబులో
స్రుక్కక మార్గము ల్గడచుచుం గడు దూరము వచ్చి భూవరుం
డొక్కెడఁ గ్రామము ల్వెదుకుచున్న మనుష్యుని గాంచె ఖిన్నునిన్. ౧౧౪

గీ. వానిఁ జూచి యేల వగచెదు కట్టిల, కింతదవ్వరాఁగ నేమికతము
నావుఁ డేను హూణనరపతిబంటఁ ద, త్పుత్రుతోడఁ జావఁ బూనినాఁడ.

గీ. ఆరుమూరుఁ దగ్గి నదె పడుచున్నాఁడు,చూడు మనినఁ గెలన సాదయొనర్చి
చిచ్చు వెట్టి కూల నిచ్చగించెడువానిఁ, జేర నేగి రాజశేఖరుండు. ౧౧౬

క. నరవరసుత నీ కీను, ర్మణమునకుఁ బూననేల మదిలోపల నే
పరిఖేదము గల దది యె, వ్వరిమూలము చెప్పు మనిన వాఁ డనుమతుఁడై.

సీ. ఏ మని చెప్పుదు నిట క్రింద హూణదేశాధీశుఁడైన మాయయ్య తీఱ
నామెడరున వచ్చి దాయాదు లందఱు రాజ్యంబు చేకొని ప్రాభవమున
వెడలఁ ద్రోపించినఁ గడు దుఃఖితుండనై యొకహితుం డైన సేవకుని గూడి
యేతెంచి యిచట నాజ్ఞాతులచేనైన యభిషంగ మోర్వంగ నలవి గాక
యొంటి నడవి నిట్టిమంటఁ జాఁ గడఁగితిఁ, బరిభవంబునొంది బ్రదుకుకంటె
నిదియ మేలుగాఁగ మది నిశ్చయించితి, ననిన నాతఁ డతిదయాళుఁ డగుచు.

క. పగవా రొత్తినయప్పుడు, జగ మెఱుఁగం దెగుట యొండె సైరణయొండెం
దగుఁ గాక మిగుల నొగులుచు,మగవాఁడై మగువవగిది మడియుట తగునే.

చ. ఇటు విను చేటులేని బ్రతు కీనొనరించెద నీకు వైరిసం
కట మడఁగుం బదాతి తురగద్విరదంబులు గల్గు నర్థము
త్కట మగు వీని గొమ్మని నిధానము లేర్పడఁ జెప్పి చేతియా
ఘటికయు యోగదండమును గంథయు వానికి నిచ్చెఁ జెచ్చెరన్. ౧౨౦

శా. తత్సామర్థ్యమునం బదాతితురగస్తంబేరమౌఘంబు న
త్యుత్సేకంబగు సర్వముం గలిగినన్ హూణక్షితీశాత్మజుం
డుత్సేకంబు మనంబునం బొదలఁగా నుత్సాహసంపన్నుఁ డై
మాత్సర్యంబున భూమిఁ గొన్నరిపుల న్మర్దించి నేగె న్వసన్. ౧౨౧

వ. అట్లు క్షుమారుం డరిగిన యనంతరంబున నిజాయుధధైర్యసహాయుండును నన
హాయశూరుండును నగు విక్రమార్కుండు. ౧౨౨

ఉ. సజ్జన దర్శనంబును బ్రసాదముఁ గల్గెఁ బరాధవవ్యథా
లజ్జల నగ్నిలోఁ బడఁ దలంచిన చక్రినిరాజపుత్రునిన్
బుజ్జవ మేర్పడం గరుణఁ బ్రోవఁగఁ జేకుటా నంచుఁ బ్రీతుఁడై
యుజ్జయినీజనాధిపతి యొయ్యన వచ్చె నవంతిభూమికిన్. ౧౨౩

వ. ఇట్టి గుణాఢ్యుండు గావున. ౧౨౪

క. అవ్విక్రమార్కునరిగా, కెవ్విధముల నింటికేగు డిది తగ వనిన
న్నవ్వుచు నందుల కెక్కులు, దవ్వులుగా మగిడె భోజధరణీపతియున్. ౧౨౫

వ. మఱియుఁ గతిపయదినంబు లరిగిన. ౧౨౬

—: ఇరువదియొకటవబొమ్మకథ :—

క. సింధుపతివైరిహితు సుర, సింధుప్రభవాదిచరణు సింధువిహారిన్
సింధురరూపాసురహరు, సింధుతనూజాత్మబంధు సింధురవరదున్. ౧౨౭

మ. హృదయాంభోజములోపలం దలఁచి భోజేంద్రుండు ధర్మార్థకో
విదులున్ జ్యోతిషు లాగమజ్ఞులును సేవింపంగ సొంపారు సం
పద పెంపొంద శుభగ్రహోద్ధరణలబ్ధం బైన లగ్నంబునం
ద్రిదివేంద్రాసన మెక్కవచ్చినఁ బ్రియోక్తిన్ బొమ్మ వల్కెం దగన్. ౧౨౮

చ. వినుమిటు భోజరాజ యొకవిన్నప మే నొనరింతు విక్రమా
ర్కునిక్రియఁ జెంపు నీగియును రాఘికి న్యక్కక యెక్కఁ జెల్ల దే
మునఁ దగు నిన్ను నిచ్చలుఁ బ్రియంబున వచ్చెద వచ్చి క్రమ్మఱం
జనియెద వాళ మానవు యశఃబును సేర్పును దీనఁ గల్గునే. ౧౨౯

క. అతనిచరిత్రము వినఁగోరితివేని నృపాల యవధరింపుము నాకే
చతురతయు లేదు తెంపున, నతివకు నృపసభల మాటలాడం దరమే.

శా. నామాట ల్విన నిచ్చగింపు మతఁడా నాకేశుఁ డిష్టుండుగా
సామంతార్చితపాదపీఠుఁ డగుచున్ సామ్రాజ్యలక్ష్మీకళా
సీమం బా భుజసార మొప్పఁగ నయశ్రీమంతుఁ డాభట్టి ము
ఖ్యామాత్యుండుగ నేలె నుజ్జయిని నిత్యం బైనసత్కీర్తితోన్. ౧౩౧

ఉ. ఆదివసంబులందుఁ బ్రజలందఱు సంతతుల స్సమృద్ధుల
న్మోదము నంది సత్రములు మున్నుగ ధర్మము లాచరించుచు
న్వేదన లేశియుం గనక వేడ్క మనంబుల నిండి యుండఁగాఁ
బేదలు మూర్ఖు లల్పులను పేరును లేదు పురంబులోపలన్. ౧౩౨

క. నిలుపు గలనీతి భట్టికిఁ, జెలికాఁ డనఁ బొలిచి బుద్ధిసింధు వనంగా
వెలసినయమాత్యుఁ డొక్కఁడు, గలఁడతనికిసుతుఁ డొకండుగ్రహిలుఁడనంగన్.

ఉ. ఆగ్రహిలుండు బుద్ధియు నయంబును శీలముఁ దప్పఁగాఁ బిశా
చగ్రహదష్టుఁ డైన క్రియ సభ్యవిచారము పొందు మాని మి
థ్యాగ్రహవృత్తిఁ ద్రిమ్మరుచు నాడఁగఁ జూడఁగ లేక యాత్మలో
నిగ్రహ మంది తండ్రి సుతునిం దెగి తిట్టుచుఁ జాల దూఱుచున్. ౧౩౪

గీ. ఓరిపాపకర్మ యున్న *మంత్రికుమారు, లవనిపాలుఁ గొలిచి యచట నచటఁ
బనులు సేయఁగఁ జడుఁ డనుచు నాకును దేవంపు సేసితి సరివారిలోన.

క. అను వగుతనయుఁడు పుట్టిన, జనకుని కిహపరసుఖములు సమకూరు నన
న్నను వింటి నేను నినుఁగని, †మని మని నేఁడిట్టు నరకమగ్నుఁడ నైతిన్.

క. ఒడ్డును బొడవును రూపును, దొడ్డతనము గలిగి ప్రజతోఁ బొదలనియా
బిడ్డని గనుకంటెను సతి, గొడ్డయినను మే లనంగఁ గుందుటగలిగెన్. ౧౩౭

గీ. ఎట్టకేనియుఁ దగు పుట్టువు గల్గియు, గట్టియైన యెఱుకపట్టు లేక
ఋట్టిభంగి వ్యథలఁ బెట్టుటకంటెను, బుట్టినపుడె యేల గిట్ట నైతి. ౧౩౮

చ. గృహమున నుండి నన్నుఁ గలఁగింపక యొండెడ కేగు మన్న నా
గ్రహిలుఁడు సిగ్గుదాల్చి యధికం బగు మానము పూని లేచి యా
గ్రహమున శాస్త్రము ల్చదివికా నిఁక నింటికి రా నటంచు నా
త్మహితము గోరుచు న్వెడలి దక్షిణభూమికి నేగ నొక్కఁడున్. ౧౩౯

* మంత్రికుమారః కరుణా కోర సరియా గావు-చెడ గుణనులు సేయఁగడఁగి సాకిట దల.
† మనుః దశేనట్టినరక.

వ. ఇట్లేగుచు న్నొక్కనాఁడు *భవనగిరియొద్ద నొక్కయగ్రహారంబు డగ్గఱి యందుఁ గొందఱు సభ్యులు పురాణశ్రవణంబు సేయుచున్న నట తానును జేరి వి నునెడ నప్పౌరాణికుండు తీర్థఫలంబు లెఱింగించుచు. ౧౪౦

గీ. ఏకభుక్తములు ననేకదానములు న,యాచితములు జపము లనశనములు
†జరపి వెచ్చుకంటె సరగునఁ గాశిలో,బొంది విడిచి ముక్తిఁ బొందవచ్చు.

క. మెట్టక పెట్టక పట్టక, గిట్టక తీర్థముల ముక్తికిం జనరా దే
తొట్టును బొరయక మెయిమెయి, కట్టెదురన్ శ్రీనగంబు గనినంజాలున్.

క. తనువు దొఱంగక యిది యొ,క్కనలవి గాదంచు శివుఁడు కైలాసము గ్ర
క్కనవిడిచి బొంది తోఁజనఁ,దనభక్తులకొఱకు నందుఁ దరలక యుండున్.

క. శిలలెల్లను లింగంబులు, సలిలంబులు దివ్యసింధుపూరంబులు తీఁ
గలు సంజీవను లా ద్రుమ,ములు మందారములు చఱులు ముక్తిపదంబుల్.

మ. అని చెప్ప న్విని చిత్తకల్మషము వాయంజేయ శ్రీపర్వతం
బునకే పోవుట మే లటంచు నతఁడా పుణ్యాత్ములం బాసి చ
య్యన నాదిక్కున కేగుచున్ హృదయభృంగాఖ్యస్జగత్ఖ్యాతమై‡
వనగం బల్లన దాఁటి తీర్థసలిలస్నానార్థి యై ముందఱన్. ౧౪౫

మహాస్రగ్ధర. కనియెం గ్రీడద్విహంగన్ ఘనజలరవజాగ్రద్భుజంగ న్మహాపూ
రనిరూఢవ్యూఢదుర్వారభృతరుచితటీరంగభంగ త్తరంగన్ §
జనితశ్రేయానుషంగన్ జలధిహితపరిష్వంగ నార్ద్రాంతరంగన్
జననిర్ధూతాభిషంగన్ క్షతగిరికటకోత్సంగఁ బాతాళగంగన్. ౧౪౬

వ. కని యందుఁ గల దక్షిణావర్తంబునఁ గృతస్నానుం డై మల్లికాకుండంబును, ఘటికేశ్వరంబును, భ్రమరికాశ్రయంబును, గాలహ్రదంబును, దేవహ్రదంబును, సంధ్యామానంబును, జారుకేశ్వరంబును, నందిమండలంబును మున్నగాఁ ద్రింశద్యోజనాయతంబును ద్రింశద్యోజనవిస్తీర్ణంబును నగుటం జేసి బహుకోటితీర్థమయంబు నగు నారమాత్ముమాధరంబుమీఁదికిం జని కనకమయప్రాసాదంబు సొత్తెంచి- ౧౪౭

క. ఆర్జవమున నచ్చటఁ బూ,ర్వార్జిత మగు పుణ్యసముదయమునం గనియె
న్నిర్జరగణసంసేవితు,నర్జునకిరణాంకు మల్లికార్జునదేవున్. ౧౪౮

---

*శ్రీమహాజననంబున నొక్క-యగ్రహారఁబు-మహాఘనగిరియొద్దఁ గొందఱుసభ్యులం. †జరపి చచ్చు కంటె. ‡హృదయభంగాఖ్యన్ జగత్ఖ్యాతమై- §రంగదుత్తుంగ-రంగన్ -రంగనృత్యత్తరంగన్.

వ. కని సాష్టాంగం బెరంగి. ౧౪౯

క. గోపతివాహానునకు నల, కాపతిమిత్రునకుఁ ద్రిపురఖండనసమయా
రోపితగిరిచాపునకును, శ్రీపర్వతనిభున కార్తచింతామణికిన్. ౧౫౦

వ. అర్చన లిచ్చి తనఫాలంబునఁ గేలుదోయి గీలించి. ౧౫౧

సీ. పెద్దమెకముతోలు నిద్దంబుగాఁ గట్టి గాలిగ్రోలెడుసొమ్ము లీలఁ దాల్చి
చలికొండకూఁతుకై సామేన నిమ్మిడి చదలేఱు నెలయును జడలఁ జెరిపి
యేనికమోముతో నెలుక నెక్కిన చిన్నిబొజ్జపాపఁడు నీదుపజ్జ నడువ
ముజ్జోడు మొగముల ముద్దులకొమరుండు పురిగలపులుఁగుపై నరుగుదేర
వెన్నుఁడును నలువయును బల్వేలుపులును, గొలువ *గుబ్బలికొమ్ములగుజ్జునెక్కి
కలిమికొండకు నేతెంచి నిలిచితనుచు, వింటి ముక్కంటి నినుఁ గనుఁగొంటి మంటి.

క. అనుచు ననేకవిధంబులఁ, దన నేర్చినకొలఁది నతఁడు తప్పనిభక్తిన్
వినుతించి పాపముల వీఁ, ట్వోని మగిడెం జిత్తశుద్ధి కొనసాఁగంగన్. ౧౫౩

ఉ. ఆదెసనుండి సర్వజగదాశ్రయు వేదపురాణవేద్యుఁ బ్ర
హ్లాదమనోవిధేయు నసురాంతకు శ్రీనరసింహమూర్తిఁ గా
కోదరరాజతల్పుని నహోబలనాథునిఁ జూడ నేగి త
త్పాదసరోరుహంబులకు భక్తిఁ దగం బ్రణమిల్లి ధన్యుఁడై. ౧౫౪

చ. హరిహరసేవనాసుమతు లైన జను ల్వలసింప సంపదా
కరమగుసొంపుపెంపు గల కన్నడభూమికి నేగి యొక్క భూ
సురవరునాశ్రయించి తగు సుస్థితి నక్కడనుండి యాస్థతో
సురగురునీతిశాస్త్రమును శుక్రునయక్రమముం బఠించుచున్. ౧౫౫

ఉ. అకడ నీతిశాస్త్రవిదుఁడై గురు వీడ్కొని యేగ వేడ్కతోఁ
గాకితమూలశక్తి గనిగా నొనరించిన పైఁడిచట్టునా†
నేకశిలాభిధానమున నెన్నిక కెక్కి ధరిత్రిలోన నే
పోకలఁ బోవియట్టి సిరిపుట్టినయింటికి నోరుగంటికిన్. ౧౫౬

క. పసిఁడియు రత్నము మున్నుగ, నిసుము క్రియం బెక్కుధనము లీనఁగ నిలకు
న్వసుమతియు రత్నగర్భయు, వసుధయు నను పేళ్లు నిక్కువము లౌనచటన్.

ఉ. చందనగంధులు న్విటులు జాణలు దానవినోదులుం బ్రభా
సుందరమూర్తులుం గవులు శూరులుఁ బెద్దలు నుల్లసిల్ల నం

*గద్దరికొమ్ముల- †పైఁడిపట్టునన్-

క్రందనవైభవాఢ్యుఁ డగు కాకతిభూపతి రాజ్యలక్ష్మిఁ బెం
పొందెడు నప్పురంబున మహోత్సవ లీలల నుండె నేర్పునన్. ౧౪౮

వ. అట్లు కొన్ని దినంబు లుండి తత్పురజనపరిచయంబున సకలకళాప్రవీణుండై
మగుడం గడంగి మహాతీర్థవిలోకనార్థియై యట చని దూరంబున. ౧౪౯

క. ఆతఁడు త్ర్యంబకశిఖరో,ద్భూతను విఖ్యాతఁ బరమపూతఁ ద్రిలోకీ
మాత మహాపాతకసం,ఘాతవిఘాతానుయాతఁ గనియెన్ గంగన్. ౧౫౦

క. ఆనదికి మ్రొక్కి ముఖ్య,స్నానం బొనరింప డిగ్గి చని యుదకం బా
లోనం దెకతెక నుడుకం, గా నద్భుతమైన మడుఁగుఁ గని వెరఁగందెన్.

క. పిట్టలు దివిఁ బాఱఁగ నా,కట్టావుల నెఱక లెల్లఁ గమరిన నచటన్
మట్టుపడి కూలుఁ దొడిమల,ప ట్టూడినయట్టి మేడిపండులభంగిన్. ౧౫౨

గీ. అట్లుఘోరమైన యయ్యుష్ణతీర్థంబు, చేర వెఱచి శిశిరవారిలోనఁ
గెలన జలక మాడి వెలి కేగి యట గుడి,లోన నున్నశివునిఁ గానఁబోయి.

వ. అద్దేవు నుచితోపచారంబుల నారాధించి యచట నొక రాత్రి గడపం గ
డంగి యుండె. ౧౫౪

క. ఆయెడ నాకాశంబున, నాయుష్ణాంబుపుల యావు లంటినఁ దప్తం
బై యపరాంబుధి మునుఁగం,బోయెనొకో యూతఁ డన నభోమణి గ్రుంకెన్.

మ. చదలం జుక్కలు పిక్కటిల్లఁగఁ దమస్సందోహము ల్భూమిభా
గదిగంతంబుల నిండ రేయి నిగుడంగా నుష్ణతీర్థంబులో
నుదకం బుబ్బఁగ గొబ్బున న్వెడలి సాంగోపాంగసంగీతులం*
జదురాం డ్రై నెనముండ్రు వచ్చి రట కాసర్వేశ్వరుం గొల్వఁగన్. ౧౫౬

ఉ. మోహనదివ్యమూర్తు లగుముద్దియ లాశివమౌళికి న్మహో
త్సాహముతోడ హేమజలజంబులఁ బూజ లొనర్చి నాట్యస
న్నాహము సేయుచో నొకతె నాదవిశోధన† చేయుచుండె నాఁ
గాహళ వట్టె గానగమకశ్రుతితానవిధాన మానఁగన్. ౧౫౭

గీ. గానభిక్షు వేఁడ హీనస్వరంబున, వదరుకాయ లంది వచ్చినట్టి
వీణియలకు లయలు విప్పిచెప్పెడు భంగి, నందు ముగురు వాడి రందముగను.

క. ‡సాళాదిగీతములును సు,తాళము ధ్రువ గురువు లఘుయుతంబులుఁ దమలో
మేళనమునఁ జెడకుండఁగఁ, దాళము వాయించె నొకతె తద్గతికొలఁదిన్.

---

*సంగీతలై- †నాదవినోదము- ‡సూళాదిగీత-

గీ. గళరవంబు లమర గమకంబుతోఁ బేర్చు, రాగమున మనంబు రంజిలంగఁ
బ్రియుఁడు పోలె నధరబింబంబు చుంబించు, వాసిగ్రోలువట్టె వనితయోర్తు.

గీ. మాధునైన బట్టి ముఖరునిఁ జేయుదు, ననినభంగి సతి మృదంగ మంది
కంకణములు తాళగతి మ్రోయ వాయించెఁ, *దాయ్యలులకు నెద్దిదుష్కరంబు.

చ. తతఘనమర్దళాదినినదంబులు సర్వదినాల్గు హస్తని
ర్గతులును దృగ్విలాసములుఁ గన్నులపండుగ గాఁగఁ దాళసం
గతులు చెలంగఁ బాదకటకంబులు మ్రోయఁగ నాట్యమాడె నొ
క్కతె తొలుకారుక్రొమ్మెఱుఁగు కైవడిఁ దద్రసభావపుష్టిగన్.† ౧౭౨

క. ఎలనాఁగలు మఱి తమలో, పల నృత్తాంగములు వీడువడ నాడుచుఁ గ్రొ
న్నెలతాల్పువేల్పు నిక్రియఁ, గొలిచి మగిడి యేగునపుడు గుడిలో మూలన్.

శా. విస్మేరాకృతినున్న మంత్రితనయు న్వీక్షించి ప్రేయాంస్తు మం
దస్మేరానన లౌచు నీకు సుఖమందం గోరుకు ల్గలనే
నస్మద్భూమికి రమ్మటంచుఁ జనఁగా నయ్యుష్ణతీక్ష్ణోష్మల
న్భస్మం బయ్యెద నంచు భీతి నతఁ డాప్రాంతంబున న్నిల్చినన్. ౧౭౪

క. పాతాళంబున కేగిన, యాతరుణుల దీప్తి భూతలాంతంబున ను
ద్యోతించు నొయనఁ దూర్పున, నాతతమగు కెంపుదోఁప నరుణుఁడు వొడిచెన్.

మ. దిననాథుం డుదయింపఁగా వెడలి భక్తిన్ గౌతమీతీరకా
ననము ల్గాంచుచు నొక్కనాఁడు కడుఁ బుణ్యంబైన కాళేశ్వరం
బున కేతెంచి మహోపచారపరుఁడై ముక్తీశ్వరుం గొల్చి న
మ్మన ముప్పొంగఁగ ధన్యుఁడై మగుడఁ దన్మార్గంబున న్వచ్చుచున్. ౧౭౬

క. హరిహరు లేకం బనియెడు, పురాణవచనంబు దృష్టముగ నొకచోటన్
నరసింహుండును రామే, శ్వరుఁడును గలధర్మపురికి వచ్చెఁగడంకన్. ౧౭౭

చ. అట చని గంగలో జలకమాడుచుఁ గొందఱచే నెఱింగి మి
క్కుటముగ నింపుతో యముని కుండము దాఁటి కడంక బ్రహ్మకూఁ‡
కటియును ముట్టి వెల్వడి జగత్పతి యౌ నరసింహమూర్తి ముం
దటి కరుదెంచి మ్రొక్కి యుచితంబుగఁ బూజ యొనర్చి భక్తితోన్. ౧౭౮

---

*దాయ్యలులకు నెడ్డతోఁగలింప. †ఈ చంపకమాలకు, ప్రత్యంతరములో- గీ. కంకణము లు తాళగతి చెలంగఁగఁ బాద, కటకములును మ్రోయ నటనచూపెఁ, దరుణి యొకతె క్రొత్తమెఱుపు కైవడి నిండి, రసము భావపుష్టిఁ బొసఁగుచుండ. ‡కూకటి యను వేల్పుగొల్పుచు-

ఉ. నర్మద తుంగభద్ర యమునానది జాహ్నవి కృష్ణ గౌతమిం
గర్మము వాయ నెన్ని జలకంబులు దీర్చితినో దయామతీ
ధర్మము లెన్ని చేసితినొ దానము లెన్ని యొనర్చినాఁడనో
ధర్మపురీనృసింహ నిజదైవమవౌ విభు నిన్నుఁ జూచితిన్. ౧౭౯

వ. అనుచుఁ బునఃపునఃప్రణతుండై వెడలి తదాసన్నం బగు దేవాలయంబున
కుం జనుచు నద్దేవు నుద్దేశించి. ౧౮౦

ఉ. శాశ్వత మాకృపారసముచాఁప్పన ముందఱ గంగ వాఱఁగా
విశ్వజనీనవృత్తిఁ బృథివిం దగురూపున నిల్చి సంతతా
నశ్వరభుక్తిముక్తిసదనం బగు ధర్మపురీశుఁ డైన రా
మేశ్వరుఁ డెల్లకాలమును నీవృత మాకు నభీష్టసంపదల్. ౧౮౧

చ. అని గుడి సొచ్చి యీశ్వరున కర్చన లెల్ల నొనర్చి మ్రొక్కి యిం
పున మగుడం గడంగి భువిఁ బుణ్యపదంబులు చూచుచుం గ్రమం
బున నొకయేఁడు పుచ్చి తలఁపు ల్సనుకూడిన నిర్వికారుఁడై
జనకునిఁ జూడవచ్చె నయశాస్త్రవిశారదుఁ డయ్యవంతికిన్. ౧౮౨

సీ. వచ్చితండ్రికిగౌరవముదోఁపమ్రొక్కుచుఁ బ్రియవాక్యములఁగడునయముసూపు
బుద్ధిసింధువుఁ దనపుత్త్రుఁ గౌఁగిటఁ జేర్చి నన్నుద్ధరించితే యన్నయనుచు
సంతసం బందుచు జననాథు దర్శింపఁ జని వాఁడు పోయి వచ్చిన తెఱంగు
చెప్పిమ్రొక్కించిన క్షితిపాలకుండును మోదంబుతో వాని నాదరించి
రాజనీతులుమంత్రికార్యక్రమంబు, లడుగుచును గొంతతడవున కట విదేశ
మేగిచోద్యంబులచ్చట నేమిగంటి, చెప్పుమనవుడు గ్రహిలుండు చెప్పెనదియు.

గీ. కడిమి నంధ్రభూమి గౌతమితో జల, ముడుకుచుండ నుండు నొక్కనుడువు
లోననుండిరాత్రిలోలాక్షు *లెనమంది, వెడలివత్తురచటిమృదుశిగొలువ.

క. వచ్చి తమయాటపాటల, నచ్చంద్రాభరణుఁ గొలిచి యరుగుచు నను వా
రచ్చటికిఁ బిలువ నుదకపుఁ, జిచ్చు సొర న్వెఱచి పోక చిక్కితి గుడిలోన్.

చ. అనవుడు వేడ్క వానిఁ గనకాభరణాదుల నాదరించి పి
డ్డాని నృపుఁ డొక్కఁడు న్వెడలి కొన్నిదినంబుల కంధ్రభూమి కా
ననములు దాఁటి పాపహిమనాశనసార్థము నుష్ణతీర్థముం
గని వెఱఁగంది పొంత నుదకంబులఁ గ్రుంకి శివార్చనామతిన్. ౧౮౬

---

*మీనాక్షు.

క. ఆగుడికిం జని హరు సను,రాగంబునఁ గొలుచు నంత రవిగ్రుంకె నను
ద్వేగంబునఁ జీఁకటి ది,గ్భాగంబుల నిండె మేఘపటలము భంగిన్. ౧౮౭

క. గుడగుడ నుడికెడి యుదకము, ముడివడ గర్జితములట్లు మ్రొయఁగ దెసల
న్వెడఁ గడర మెఱపుఁదీవల, వడువున నమ్మడువు వెడలి వచ్చిరి పడఁతుల్.

గీ. అట్లు వచ్చి పంచమాదిస్వరంబుల, శ్రుతుల లయలఁ దాళగతుల యతుల
గానగేయగీతగాంధర్వభేదంబు, లలవరించి పాడి యాడునపుడు. ౧౮౯

క. నరలోకము పహిలోకము, సురలోకముఁ జూచినాఁడఁ జూచినసతు లె
వ్వరుఁ గారు వీర లని భూ,వరుఁ డచ్చెరువంది యుత్సవముతో నుండెన్.

క. ఆలోన నాటపాటలు, సాలించి యొకింత మగిడి జనపతిఁ గని నీ
వాలోకమునకు రమ్మని, లోలాక్షులు పిలిచి మడుఁగులోనికిఁ జనినన్.

క. కడుఁదెంపరియై భూవరుఁ,డుడికెడు వెడమడుఁగునడుమనుఱికెను మును గ్రాఁ
గెడునూనియకొప్పెరల్లోఁ, బడి వెడలినవాఁడు నీళ్ళఁ*బడు టచ్చెరువే.

క. ఉఱికి తదభ్యంతరమున, నెఱమంటలు దాఁటి వెనుక నేతేరఁగ న
త్తెఱఁగెఱిఁగినిలిచి ప్రియమునఁ, దెఱవలు చెయివట్టి భూపతిం దోకొనుచున్.

గీ. రజతసౌధములును రత్నగేహంబులుఁ, గనకమండపములుఁ గలుగుపురము
సొచ్చి వైభవములు సూపుచు మాణిక్య,సనముమీఁద నతని నునిచి రంత.

క. కనకకలశోదకంబుల, జనపతిచరణములు తొడసి సత్కారము లిం
పునఁ జేసి సఖులు లోచన,వనజంబుల దీపముల నివాళింపంగన్. ౧౯౫

వ. అందు నొకసఖీశిరోమణి నృపశిఖామణికి నయ్యైనమంత్రను జూపుచు.

సీ. అవనీంద్ర యష్టమహాసిద్ధు లీరామ లాఖ్యానగుణము లిం దమరి యుండు
నతిసూక్ష్మరూపమీయణిమచేఁ జేకుఱు మహిఁ బెద్దగాత్రమీమహిమనొదవు
†జలమున మింటను జులక నయ్యెడునట్టి లాఘవం బొనరు నీలఘిమచేత
బరువైనభావ మీగరిమచే నగపడు నీప్రాప్తిచే నగు నిష్టగతులు
నెనయుదలఁపులీప్రాకామ్యమునఫలించు, మనుపఁ జెఱుపనీయీశత్వమునఁ గల్గు
‡నమరవరులైన నీవశిత్వమునఁజిక్కి, మాఱువల్కరు కైకొమ్ము మమ్ముఁ గూడ.

వ. ఈయష్టసిద్ధులకు మేము పరకాయప్రవేశాద్యుపసిద్ధులము. తత్పరిచారికా
సహస్రసహితంబుగా నీరాజ్యంబు గైకొని యందఱ నేలుకొమ్మనిన నతి
విస్మితుం డై యతండు నయవినయంబుల నిట్లనియె. ౧౯౮

---

*దీనఁబడు టచ్చెరువే- †జలములమునుఁగఁగఁ జులకగానయ్యెడు. ‡అమరవరు లాదు
రీవశిత్వమునఁ గాన, మాఱుపల్కక కైకొమ్ము మమ్ముఁ గూడ.

క. మీారలు దేవత లన్యులఁ, గోరం దగ దేను దీర్ఘగుణమెఱుఁగఁగ నా
సీరఁబుల మునిఁగితి మీా, కారుణ్యవిలోకనంబు గలిగినఁ*జాలున్. ౧౯౯

క. అని మ్రొక్కి లేచి చనఁజూ,చిన నాతలఁ బెట్టిఁగి యష్టసిద్ధులు నగుఁ గై
కొను మని మొనిమిదిరత్నము, లనిమిష సతు లిచ్చి వెడల ననిపిరి నృపతిన్.

మ. అకలంకుం డగు నమ్మహీవరవరుం డానందసంస్ఫూర్తిచే
వికసన్మానసుఁడై ప్రసిద్ధవనము ల్వీక్షించుచు న్వింధ్యభూ
మికి గోదావరి దాఁటి కాఁడఁ బేర్మిం బోవుచో నొక్కవి
ప్రకుమారుం గనియె న్నిరంతరగళద్బాష్పాకులప్రేక్షణున్. ౨౦౧

చ. కని యిది యేల యేడ్చెదవు కానలఁ గ్రుమ్మర నేటికన్న నో
మనుజవరేణ్య నాజనని మజ్జనకుం గడు దూఱె దూఱిన
న్మనమునఁ గంది యాతఁడభిమానముతో వనభూమికేఁగె నా
తని నరయంగఁ ద్రిమ్మరుచు దవ్వుగ వచ్చితిఁ గాన నావుడున్. ౨౦౨

క. మాతకడనుండు పొమ్మిదె, నీతండ్రిం బాపువాఁడ నిజమని యతిదుః†
ఖాతురుని మగుడననిపి మ,హీతలపతి రత్నగుణము లెఱుఁగం దలఁచెన్.

గీ. ఇతనితండ్రి యున్నయెడకు నిప్పుడయేగ,వలయు నతనిఁ బ్రోవవలయు ననుచు
రత్నసిద్ధి నంబరంబునఁ జ్వలనై, యర్యమాడ్కి విక్రమార్కుఁ డేఁగె. ౨౦౪

క. అవ్విప్రుఁ జేరి తెలియఁగ, నెవ్వఁడ వీవనుఁడు నాతఁ డిట్లనియె ధనం
బెవ్వింట లేక బ్రతుకుట, నెవ్వ యనుచు నింటితగులు నీఁగినవాఁడన్.

ఉ. కాళ్యపిలోఁ బ్రసిద్ధమగు కంచిని నుండుదు విష్ణుశర్ముఁడం
గశ్యపగోత్రజాతుఁడ వికారవిదూరమనస్కుఁడన్ జగ
ద్వశ్యకళావిశారదుఁడ దైవము చెయ్యి దరిద్రభావనా
కార్యము నొంది భార్య గడుఁ గష్టపుఁబల్కులు వల్క నోర్చితిన్. ౨౦౬

క. కడఁ గుక్కి లేదు నేలం, బడి పొరలఁగ ‡రొండఁలూఁడఁ బడితిని దల దా
ఁచడగట్టఁ గట్టఁ గోకయుఁ, గుడువం గూడును నెఱుంగఁ గుందుట దక్కన్.

సీ. కుండలముండఁజుఁ§గూర్చుండి పడుచులు గంజికి నేడ్చుచు॥గదల లేరు
మోఁకాళ్ళఁ దల లిడి ముడిఁగి నిద్రింతు రేకాలంబునను మేనఁ గప్పులేక

---

*గలిగెం జాలున్. †యాయ్యాదోౄతనునిమగుడననిపి. ‡లొండఁలూడ,—కన్నులూడఁ బడపెండ్రుకలు—§గుంటలముండఁజు- ॥గంజికేడ్చుచునదిగానలేరు.

యతిదరిద్రునకు నిల్లాలౌటకంటెను జచ్చుట గడుమేలు సతుల కెల్లఁ
బాపకర్ముని జెట్టవట్టుట మొదలుగా నిడుమ లేకాని యొం డెఱుఁగననుచు
మగువ తెగివల్లె నవ్వగ మాన్ప లేక
జీర్ణదేహుండ ధనము లార్జింప లేక
యూఁతకోలయుఁ దోడుగా నొయ్య వెడలి
దూర మరుదెంచి *యడవిలోఁ జేరినాఁడ. ౨౦౮

చ. అనవుడుఁ జింత నొంద కది యట్టిద యెమ్ములు బూదిపూఁత దు
స్ననిపసరంబుఁ దోలు మసనంబుల యున్కియుఁ జూచి నిర్ధనుం
డని శివుఁ బాసి రత్ననిధి యైన సముద్రునిఁ గూడె గంగ భా
మినులు ధనంబు లేనిపతి మెచ్చరు లేమియె కీడు గావునన్. ౨౦౯

క. ధన మొకటి యేల తలఁచిన, పను లన్నియు వీనిచేత ఫలియించుం గై
కొను మని మహిమలు చెప్పుచు, నెనిమిదిరత్నములు నతని కిచ్చెంగరుణన్.

శా. ఆవిప్రుండు మణిప్రభావమున దివ్యంబైనదేహంబు స
ద్భావంబున్ ధనలబ్ధియుం బడసి యుత్సాహంబుతోఁ గంచికిం
బోవం గోరి నభోగతిం జనియె, నాభూపాలుఁడున్ దానవి
ద్యావైచిత్రి నటించి వచ్చె నతిమోదంబైన యుజ్జైనికిన్. ౨౧౧

శా. తత్సామాన్యగుణంబు లిట్లొదవినన్ ధారాపురాధీశ నీ
యుత్సాహంబు ఫలించు నిట్టిగతి నీ వూహింపుమా నావుడు
న్మాత్సర్యంబున నెక్కఁ జెల్ల దని యాత్మం జూచి భోజుండు వి
ద్వత్సంఘంబులు గొల్వఁగా మగిడె నాధాత్రీశు నగ్గించుచున్. ౨౧౨

శా. దుగ్ధాంభోనిధికన్యకారమణు నస్తోకప్రభామండల
స్నిగ్ధశ్యామలదివ్యదేహు సుచితశ్రీగోపవేషక్రియా
ముగ్ధస్త్రీహృదయాపహారిఁ గరుణాంభోరాశిఁ దేజఃకళా
దగ్ధానేకమహాసురున్ సురహితుం ద్రైలోక్యరత్నామణిన్. ౨౧౩

శా. గీర్వాణాచలరూపచాపశిఖరాంగీకారదీర్ఘోరుస
స్వార్వీభూతఫణీంద్రసంయుతమహానారాయణాస్త్రున్ జగ
ద్దుర్వారాకృతికాలకూటగిళనాస్తోకాసితగ్రీవు గం
ధర్వేంద్రార్చితపాదపీఠు నిజభక్తవ్రాతచింతామణిన్. ౨౧౪

* చావంగఁ గోరినాఁడ.

మాలిని. దివిజసరిదుపేతా దేవదేవానుజాతా
ప్రవిమలనిజగోత్రా పాండుపుత్త్రైకమిత్రా
వివిధకుధరచారీ విశ్వరక్షావిహారీ
శివమధురిపురూపా సిద్ధబుద్ధస్వరూపా. ౨౧౫

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలీకభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్రమహారాష్ట్రభూపాలరూప నూపురసుందరచరణారవింద సనదప్రోలి పురవరాధీశ్వర వెలనాంటి పృథివీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్యపౌత్ర హారితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజ తనూజ గోపరాజప్రణీతంబైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు సాహసాంకువీరసాహసమహోదారత్వ ప్రశంసనం బన్నది యష్టమాశ్వాసము.

---

శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

## నవమాశ్వాసము.

---

—ఇరువదిరెండవబొమ్మకథ.—

క. శ్రీరామావిహారణగృహి, నారాయణు నలినవికసనగ్రహరాజా
కారాయమానదివ్యశ,రీరాఘ్యున్నతిసనాథుఁ* ద్రిజగన్నాథున్. ౧

శా. భక్తిం గోరి తలంచి భోజనృపుఁ డాభద్రాసనం బెక్క ను
ద్యుక్తుం డై యిరుదిక్కుల న్మెఱపుల ట్లొప్పారుపుణ్యాంగనల్
ముక్తాశేషలు మాళిపై నిడఁగ సమ్మోదంబుతోఁ జేరఁగా
వ్యక్తాలాపము బొమ్మ పేర్చి† పలికె న్వారించుచుం బెంపునన్. ౨

క. ఓరాజ యాస విడువఁగ, నేరవు మావిక్రమార్కనృపుమాడ్కి మహో
దారత్వముఁ దెగువయు నుప,కారంబును లేక యెక్కఁగాఁ దర మానే.‡

వ. అది యె ట్లన్నఁ దద్గుణంబు లాకర్ణింపుము. ౪

సీ. అష్టభోగంబుల నైశ్వర్యమునఁ గళ బలవైరిఁ బురవైరిఁ బద్మవైరి
నతిశక్తి నిలుకడ వితరణగుణమున నహిరాజు నగరాజు§ నంగరాజు
సాహసోత్సవమున నభిమానమునఁ గీర్తిఁ గపికేతు ఫణికేతు గరుడకేతు
దృఢముష్టిఁ జేసూటి దివ్యాస్త్రసామగ్రి బలరాము రఘురాముఁ బరశురాముఁ
[1]పావనత్వమున ఘనసంపత్తి దీప్తి, ననిలమిత్రుని హరమిత్రు నబ్జమిత్రుఁ
బోలు నితఁ డనిజను లెల్లఁ బొగడుచుండ, నవనితలమే లెనావిక్రమార్కవిభుఁడు.

ఉ. వాసవుమీఱి నిత్యవిభవంబునఁ బేదలఁ బ్రోచి వైరిసం
త్రాసవిహీనుఁ డై యతఁడు రాజ్యము మంత్రుల కప్పగించి వ
న్యాసముల న్విదేశగమనంబు చరించుచు నుండ నొక్కెడన్
వేసవి వచ్చెఁ బాంథులకు వేసట పుట్టఁగ వెట్ట గొట్టఁగన్.[2] ౬

ఉ. ఎండకు లావు గల్గఁగ మహీరుహశాఖల నాకు లెల్లఁ బె
ల్లెండల వేఁగ నెందు జల మింకఁగ స్రుక్కఁగఁ బద్మషండము
ద్దండముగాఁగ లోకులు యథావిధి నీడలు గోరుచుండఁగా
రెండవసూర్యునట్లు ప్రసరించె నిదాఘము తద్గుణంబులన్. ౭

---

*దివ్యశరీరార్ధసతీసనాథు-శరీరార్ధసనాథుశర్వు- †లచ్చి-గాఁగ- ‡యెక్కుదర మేనీవన్
§ గిరిరాజు- [1]చాపనైపుణి సంపద సారశక్తి నచ్యుతునిమిత్రు- [2]వెట్టలంటగన్.

క. విరహులమనముల దినమును, బరితాపగ్నినుమడింపఁ బరిమళములచే
దిరిసెంబులఁ గలిగొల్లం, బరువం బేర్పడఁగ నుష్ణపవనము వీచెన్. ౮

క. మండెడుమార్తాండద్యుతి, నెండచు నొండొండ నెఱియ లేర్పడఁగా భూ
మండలము పూర్వమున నవ,ఖండము లయ్యును ననేకఖండము లయ్యెన్.

క. ఉదకముఁ గనవును సీడలు, మొదలాఱఁగఁదలఁకుమృగసమూహంబులయా
పద లెఱిఁగి యిట్టి యమృతా,స్పదమై కడుఁ జల్లనైన చంద్రునిఁ జేరెన్.

గీ. కార్య మయ్యెడు నెడ గర్వంబు పూనక, కాలమహిమఁ దన్నుఁగాచికొనుట
యుచిత మనుచు వెట్ట కోర్వక చలువకై, యత్తవారిఁ జేరె నచ్యుతుండు.

క. తొడిగినపాముల విసమును, మెడవిసమును నొసలిచిచ్చు మెట్టులపడయున్
ముడివడఁగా వడకాలము, గడపుట కడుఁ గడిఁది యయ్యె గరకంఠునకున్.

క. చల్లనిగంగాజలమును, జల్లనిచందురుని గూడ జడలం దిడి తాఁ
జల్లనికొండకు నాశివుఁ, డల్లుండై కొంత బ్రదికె నావేసవిలోన్. ౧౩

గీ. అమృతశీతలాంశు వగు వార్ధిలోనున్న, పద్మనాభునాభిపద్మగృహము
లోనఁ బుప్పొడియును దేనెయుఁ జల్లఁగా, నెండకన్నుఱుఁగకుండెనజుఁడు.

సీ. విసనకఱ్ఱలు వట్టివేళ్లచప్పరములుఁ జందనంబులు ఘనసారములును
జల్లనినీళ్లు నిచ్ఛాభోజనంబులు గలవారి కిష్టసౌఖ్యంబు జరుగఁ
బనిచేసి గంజి యైనను నంబలైనను నెద చల్లఁగాఁ ద్రాగి యెచటనైనఁ
బడియుండి వెన్నెలగుడిపాట* వాడఁగా బేదల కాత్మసంప్రీతి గలుగు
మంచురొంపిముసురు లేకమార్గికులకుఁ,జల్లపాటునఁ† బయనంబు సాగుచుండు
నచ్చవెన్నెల సుఖనిద్ర యంబు కేలి, యనురు వేసవి కితర కాలములు సరియె.

క. అమృతము రసమ్ముక్రియ వేఁ,డిమి నెగసి జలంబు కడకు డిగజాఱిన చం
దముగా నవ్వేసవి జల, మమృతంబై జీవములకు నది చవికెక్కెన్. ౧౬

వ. అట్టి దివసంబుల. ౧౭

శా. గూఢంబౌ నిజవర్తనం బమర నాక్షోణీవరుం డంత నా
రూఢుం డై పరభూములందుఁ గడపెం గ్రూరప్రవృద్ధాతపో
ద్గాఢాంభోరుహమిత్రదీప్తివిదళత్సర్వంసహామండల
వ్యూఢారణ్యవిదాహిదావసముదగ్రోష్మంబునన్ గ్రీష్మమున్. ౧౮

* గడుబొట్టువాడగా. † చల్లబూటుల.

ఉ. అంత విదర్భభూమిఁ బ్రియమంది చరించి యవంతిరాజు వి
శ్రాంతి యొనర్పఁ గుండినపురంబున కేగి యనంతరంబ య
త్యంత మనోహరం బగు నుపాంతవనాంతము సొచ్చి రుక్మిణీ
కాంతకుఁ దొల్లి తాపి యనఁగాఁ దగు దుర్గగృహంబుఁ జూచుచున్. ౧౯

క. రుక్మి యనుమతము లేకయు, రుక్మాంగదవరదుఁ* డగు వసుం డాగుడిలో
రుక్మాభరణాంచిత యగు, రుక్మిణిఁ గొని చనియెఁ దొల్లి రూఢికినెక్కన్.

గీ. అట్టిదేవతాలయము పొంతఁ గొలనిలో, జలకమాడి వెడలి జలజములను
భూవరుండు దుర్గఁ బూజించి ముందట, విశ్రమించియున్నవేళ నొకఁడు.

శా. మార్గశ్రాంతి నొకింత డస్సి విలసన్మాకందసారథ్య మా
దుర్గారామము చొచ్చి వచ్చి నరనాథుం జేరి విప్రుండు దా
న్వర్గాచార్యుఁడు వోలె నావిభుని భావం బెల్ల నీక్షించి సం
†సర్గప్రస్తుతి వాక్యవృత్తి నెఱపన్ సంప్రీతితో నిట్లనున్. ౨౨

క. ఆజానుబాహుఁడవు రవి, తేజుఁడ వబ్జాదిచిహ్నధృతచరణుఁడ వం
భోజేక్షణుఁడవు భిక్షు,వ్యాజంబున నున్న చక్రవర్తివి చుమ్మీ. ౨౩

చ. కరులుఁ దురంగమంబులును గాలుబలంబులు నెవ్వి ఛత్రచా
మరములవారు లెంకలును మంత్రులు నయ్యడపంబువాండ్రు నెం
దరిగిరి రాజ్య మొల్లక మృషాకృతిఁ ద్రిమ్మరు టేమి నామతి
స్ఫురణము దప్పకుండ నిఁక బొంకక చెప్పుము నీవు నావుడున్. ౨౪

ఉ. సత్యము నీమతిస్ఫురణ క్షత్రియవంశకరుండ విక్రమా
దిత్యుఁడ నే నవంతినృపతిం బరదేశ విశేషదర్శనం
బత్యనురక్తిఁ జేయఁగ నయంబునఁ ద్రిమ్మరుచుండుదు నృశా
చిత్యగుణంబు నా కిదియ చెప్పెడి దే మిఁక భూసురోత్తమా. ౨౫

సీ. అనవుడు నాశ్చర్యహర్షంబు లొందుచు భూసురోత్తముఁ డాత్మబుద్ధి నెంచి
మృదులాంబరంబులు మేనఁ బూనక జోగిరైవడి నీకంథ ‡గప్పనేల
హంసతూలికశయ్యయందు నిద్రింపక బూడిదలోఁ బడి పొరలనేల
ఘనమైనరాజ్య మేకచ్ఛత్రముగఁ గల్గఁ దిరిపెమై యూరూరుఁ దిరుగనేల
అష్టభోగములకు నాలయుం బయ్యు నీ, వష్టకష్టములను నలయనేల
కుడువఁ గల్గి నీకుఁ గుడువలేకుండుట, యల్పతరముగాదె యవనినాథ.

---

*రుక్మాంబరధారి. †సద్భర్గం బ్రస్తుతవాక్యవృత్తి విలసింపఁగ నెన్నెర్చుతో నిట్లనున్. సర్గప్రస్తుత.....,విలసించన్. ‡నీగంత-నీబొంత.

క. *ననుఁబోటి పేదయైనను, ధనమించుక కలిగె నేనిఁ దనమది ప్రక్కం
దనవనితాదిసుఖంబుల, మనఁ గోరుం బసర మైన మరగదె సుఖముల్. ౨౭
క. వికటం బగుదారిద్ర్యము, నకుఁ గడపల లేక జీవనము బహుళకుటుం
బకుఁడం గావున జరగక, యొకచో రససిద్ధి వడయ నూహించి మదిన్. ౨౮
మ. అలసత్వం బునఁ బ్రొద్దుపుచ్చక నిరాహారుండనై కంచిలోఁ
వలఁ గామాక్షి గుఱించి యుగ్రతప మేఁ బాద్రెండుసంవత్సరం
బులు సేయుంగఁ బ్రసన్న గామి పిదపన్ భూపాల నాయాత్మలోఁ
గలఁగంబాఱుచు దేవి దూఱుచును భిక్షావృత్తినై† వచ్చితిన్. ౨౯
ఉ. నాకు మహాదరిద్రున కనాథునకు న్భువిఁ ద్రిమ్మరం దగుం
గాక ధనంబు రాజ్యమును గల్గఁగ జోగిక్రియం జరింపఁగా
లోకులు నవ్వరే నృపులలో నినుఁ బోలెడు నట్టివాని నే
నెకడఁ గానఁ జాలు నిఁక నేగుదు నీపురికి న్సుఖంపఁగన్. ౩౦
ఉ. నావుడు లేచి యొంటువచనమ్ములు ‡నోవఁగనిమ్ము కంచిలో
దేవత నీతపంబునకుఁ దేరకొనం గరుణింప దంటి భూ
దేవకులాగ్రగణ్యు యనుదెంచి భవత్ప్రియ మాచరింపఁ ద
త్సేవ యొనర్చి యేను రసిద్ధి ప్రసిద్ధికి నెక్కఁ గాంచెదన్. ౩౧
మ. పొద మాదేవత యున్నభూమి కని యాభూదేవునిం గూడి స
మ్మదలీలం జని రత్నహర్మ్యముల రమ్యంబౌచు సొంపారు సం
పదలం బొంపిరివోవ్వకంచి నయమొప్పం జూచి యచ్చోటఁ జ
క్కదమాభావనఁ జేరనేగె నృపుఁ డాకామాక్షి నీక్షింపఁగన్. ౩౨
మ. అచటం దీర్థములాడి శంభునకు దైత్యారాతికిన్ మ్రొక్కి పు
ణ్యచరిత్రుం డొకకేయిఁ బుచ్చి మఱునాఁ డారాధనాసక్తి మై
నచలంబౌ మతి మూఁడురాత్రులు నిరాహారవ్రతుం డైనచో
నుచితస్వప్నమునందు దేవి వలికెన్ యోగప్రసన్నాత్మ యై. ౩౩
చ. కల యిది నిక్కువం బనుచుఁ గైకొని ముప్పదిరెండులక్షణం
బులఁ జెలువారునట్టి నరపుంగవుకుత్తుకనెత్తు రిచ్చి ది
గ్బలి యొనరించినన్ ద్రవిణకారణమౌ రససిద్ధి చేకుఱు
న్వలవదు నీకు నీయనశనవ్రతఖేదము మేదినీశ్వరా. ౩౪

*ననుబోటియంత యైనను. †భిక్షావృత్తినై. ‡లటుండఁగనిమ్ము కంచిలో.

చ. అనవుడు మేలుకాంచి కడు నద్భుత మందుచు విక్రమార్కుఁ డా
గొనములవాని నింక సమకూర్పఁగ నొండెడ కేగనేల నా
కని మతిఁ దా నె సర్వసుగుణాఢ్యుఁడు గావునఁ దెంపుతోడఁ గ్ర
క్కున నడిదంబు దూసి తనకుత్తుక నొత్తె* నుదాత్తచిత్తుఁ డై. ౩౫

క. ఒత్తఁగఁ బ్రసన్నమతి యై, యత్తఱి నడిదంబు వట్టి యాదేవత లో
కోత్తమ నీతెంపున నా, చిత్తం బిగురొత్తె నిష్టసిద్ధి యొనర్తున్. ౩౬

క. అడుగుమ యనవుడు మది నా, యెడఁ గడుఁ గరుణించి తేని నీవిప్రుఁడు దా
నిడుమలఁ బడి పొరలెడిఁ గృప, యొడవక రససిద్ధి యితని కిమ్మని మ్రొక్కెన్.

ఉ. మ్రొక్కిన నద్భుతంబును బ్రమోదము నొందుచు యోగమాత దా
నక్కఱ దీర్చునట్టి రస మాతని కిచ్చి యవంతినాయకున్
మిక్కిలి యింపునం బరిణమించి యదృశ్యత నొందె విప్రుఁ డిం
పెక్కి తదీయవర్తన మనేకవిధంబులఁ బ్రస్తుతింపఁగన్. ౩౮

ఉ. ఆనరనాథుఁ డంత వసుధామరు వీడ్కొని వేడ్కతోడ ను
జ్జేనికి వచ్చెఁ గావునఁ బ్రసిద్ధగుణాఢ్యుని వానిఁ బోలరే
వీనగుఁబాటుచేత లిఁక నేటికిఁ గ్రమ్మఱు మన్న నాత్మ† ధా
రానరనాయకుం డతనిఁ బ్రస్తుతిసేయుచు నేగె నింటికిన్. ౩౯

— । ఇరువదిమూఁడవబొమ్మకథ । —

వ. మఱియుం ద్రయోవింశద్వారప్రవేశోన్ముఖుం డై. ౪౦

క. ఏవేళ నైనఁ బొక్కిటి, ‡యావెల్లని తమ్మిమొగ్గ యరవిరి గాఁగన్
రేవెలుఁగుఁ బొద్దుఁ గన్నులు, గా వెలిఁగెడి వేల్పుకరుణఁ గావుత మమ్మున్.

మ. అనుచు న్భోజవసుంధరాధిపుఁడు పుణ్యాహంబునం జందనా
ద్యనులేపాంబరమాలికాకనకభూషాలంకృతుం డై మహా
సన మెక్కం జనుచోట బొమ్మ వలికెన్ క్ష్మానాథ యావిక్రమా
ర్కునిచందంబున దానవైభవము నీకుం జాలదప్లుంపుమా. ౪౧

ఉ ఆతనిదానవైభవమహత్త్వముఁ జెప్పెద భాస్కరాంశసం
§జాతుఁడు వాఁడు విక్రమవిశాలభుజాయుగదుర్మదాహిత

---

* నొత్తెను వంతలోపలన్ † నాత్మలో, నానరనాయకుండతని సర్థినుతింపుచు.

‡ యావెలినెత్తమ్మిమొగ్గ § జాతుఁడువిక్రమార్కుఁడు విశాల.

వ్రాతవిఘాతదక్షిణుఁ డవంతిమహీశుఁడు తొల్లి చన్న యా
దాతలలోనఁ గర్ణునికిఁ దండ్రిసుమీ తలపోసి చూచినన్. ౪౩

శా. ఆరాజన్యునిపట్టణంబు విబుధేంద్రాకల్పితంబై సుధ
ర్మారూఢంబును భాస్వదీశ్వరవసువ్యాప్తంబునై పుణ్యవి
స్తారంబై యమరావతీపురవిలాసం బంది నిత్యోత్సవా
ధారంబై పరఁగున్ దురంతదురితోదారవ్యథాదూరమై. ౪౪

సీ. అట్టిపట్టణ మేలు నమ్మహీకాంతుఁడు దేశాంతరాసక్తిఁ దిరుగుచుండు
నెలమితో షణ్మాసములు పుచ్చి మగిడిన నప్పుడు మంత్రులు నాప్తజనులుఁ
బౌరు లుదారులుం బరివారమును గూడి పీలికూటంబులు మేలికట్లు
తలిరుఁదోరణములు నలరుపందిరులును మొకరతోరణములు మున్నుగాఁగఁ
బురి యలంకరించి కరిరాజు మున్నిడి, కదలి పంచవాద్యఘనరవముల
నెసఁగు దర్శనంబు లిచ్చి యెదుర్కొని, తెచ్చి రుత్సవంబు పిచ్చలింప. ౪౫

ఉ. ఆజననాయకుండు జవనాశ్వము లెక్కి చెలంగి ముందటన్
రాజులు భృత్యులై కొలువ రత్నవిభూషితమూర్తులైన యం
భోజదళాక్షు లారతులు మున్నుగఁ దన్నుఁ బురస్కరింపఁగా
రాజగృహంబు సొచ్చెఁ గవిరాజనవామరరాజభూజమై. ౪౬

ఉ. ఈవగిదిన్ గృహంబునకు నేగిన యాతఁడు తొల్లి యోగని
ద్రాపరిశీలియయ్యు నుచితంబుగ రాజ్యము చేసి నేర్పునం
దాపసవేషియై జనపదంబులు గ్రుమ్మరి క్రమ్మఱన్ ధరి
త్రీపరిపాలనాభిరతిఁ దేఁకువ కెక్కిన రాముకైవడిన్. ౪౭

ఉ. పెక్కుదినంబు లక్కడ నభీష్టవధూజనమందిరంబులం
దొక్కొకనాఁడు రేయి మదనోత్సవలీలలఁ దేలుచు న్విభుం
డక్కఱ దీఱఁ దొంటి విరహవ్యథ నెక్కుడు స్రుక్కి మిక్కిలి
న్నక్కువ కెక్కువైన [1]మగనాలి గృహంబున రాత్రిపుచ్చుచున్. ౪౮

శా. అంతర్గేహములందుఁ గ్రొవ్విరులపర్యంకంబుపై వేడ్కతోఁ
గాంతారత్నముతోడఁ గూడి పిదపం గందర్పకేలీపరి
శ్రాంతుండై శయనంబు రెండుదెసలన్ రత్నంపుదీపంబు ల
త్యంతంబు న్వెలుఁగొందఁ గామసుఖనిద్రాసక్తుఁడై యుండుచున్. ౪౯

---

[1] మృగనాభిగృహంబున- అని యన్నిప్రతులలోను.

చ. బలబలఁ దెల్లవాఱునెడఁ బార్థివశేఖరుఁ డత్యరిష్టమా
కలఁగని మేలుకాంచి యధికం బగువిస్మయ మంది లేచి తా
జలకము దీర్చి సంధ్యపరిచర్య యొనర్చి యనేకభూషణో
జ్జ్వలనిజమూర్తి యై కొలువుసాలకు వచ్చి కవు ల్నుతింపఁగన్. ౫౦

గీ. వచ్చి దొరలు గొలువ వజ్రసింహాసనా, రూఢుఁడై ముఖాబ్జరుచి యొలర్పఁ
దన్నుఁ గొలుచువారిఁ దగురీతి మన్నించి, తేరకొనఁగ హితులదిక్కుఁజూచి.

క. వినుఁ డేను రక్తచందన,మున నంగము దోఁగ మేఘమున కెనయగు కా
రెనుబోతు నెక్కి యామ్యము,*చనుచుంటినొకండ నంచు స్వప్నముఁగంటిన్.

క. ఈకల శుభమో యశుభమొ, నా కనవుడు నందఱు స్వనంబుల భీతి
వ్యాకులులై వదనము లా,లోకింపఁగ దృష్టకౌశలుం డొకఁ డనియెన్.

క. ధాతుగుణంబులఁ గల లుప,జాతము లౌ†నినికిఁజూడ్కి సంస్మరణమునన్
రీతి యెఱిఁగి కల విఱుచుట, నీతి చుమీ విఱుపుకొలఁది నిజమౌనదియున్.

గీ. వినుము ధరణీనాథ విన్నప మియ్యెడఁ, దొల్లి యొక్కమనుజవల్లభుండు
దేవుఁ డుదయమైనయావేళఁ గలగని, లేచి యొద్దివనితఁ జూచిపలికె. ౫౧

క. సన్నపుగట్టుననుండి స,మున్నత మగుకొండమీఁది కుఱికితి నని నేఁ
జిన్నకలఁగంటి నీఫల, మెన్నఁగ నీమదికిఁ జూడ నెట్లగుఁ జెపుమా. ౫౨

వ. ‡నావుడు నది ప్రేమపాత్రం బగుభోగస్త్రీ గావునఁ బరిహాసరూపంబుగా నగుచు దిబ్బనుండి కొండ కుఱుకంబోయిన నడుముం గాలు విఱుగంబడి యెద వనిన. ౫౩

క. నగుచుం గేహము వెలువడి, జగతీపతి జలకమాడి సంధ్యార్చన యొ
ప్పుగఁ దీర్చి యేగి కొలువునఁ, దగువారలవంకఁజూచి తనకలఁ జెప్పెన్.

క. చెప్పిన గ్రీనతనికిఁ గలలో, నప్పర్వత మెక్కుడిది మహాశుభ మగు నే
చొప్పున ఫల మొనగూడునొ, తప్పక వినిపింతుమనుచుఁదలపోసి యటన్.

క. నీరాజ్య మల్ప మిది యిఁక, నేరీతులఁ జూడ నీకునింకన్నధిక
శ్రీరమ్య మైనరాజ్యము, చేరం గల దనుచు వారు చెప్పిరి పతికిన్. ౬౦

*చనియెద నేనొకఁడ. †జాతంబులు. ‡క. నావుడునది భోగస్త్రీ, గావునఁబరియాచకం బుగా గుబ్బలినుం, డావలికొండకు నఱుకం, బోవుట యటఁ గాలు విఱుఁగఁబోలుఁబడె దనిన్. (ఒకప్రతి) గ్రీనందఱు.

ఉ. అత్తఱి వచ్చి యొక్కఁడు రయంబున మ్రొక్కి నృపాలశేఖరా
యుత్తరదేశ మేలెడు నృపోత్తముఁ డీల్గిన మంత్రు లన్యులం
జిత్తములందు మెచ్చక విశిష్టగుణాఢ్యుఁడ వంచు రాజ్యము
న్విత్తముఁ గూడ నీ కొసఁగువేడుకఁ *బుచ్చినఁ గానవచ్చితిన్. ౬౧

చ. అనవుడుఁ జోద్యమంది యతఁ డాప్తులమాటలు నిక్కమైన న
మ్మనమునఁ బొంగి వారికిఁ గ్రమంబునఁ గోరిన వాని నెల్ల మె
చ్చున కొనఁగూడ నిచ్చి తగుశూరులు వీరులుఁ గొల్వ నుత్తరం
బున కధికప్రతాపమునఁ బోయె నరాతికులంబు బెగ్గిలన్. ౬౨

వ. అంత నద్దేశంబుఁ బ్రవేశించుచు మనోల్లాసంబున. ౬౩

క. తఱచైన మంది ముందఱఁ, †బరువడిఁ జని తలఁగ ధరణిపతి తురగంబుం
బఱపుచు‡ముందలఁదనకల, విఱిదినక్రియ గ్రుంతఁ గాలువిఱుగంబడియెన్.

వ. అప్పు డందఱును హాహాకారంబుల గుంపులుగూడుకొని పలువరింపంగ వా
రిలో §సద్యస్సంధాననిపుణుం డగుజెట్టి పట్టి దట్టి గట్టిగాఁ గట్టి మంత్రించి
॥సుఖితుం జేసిన సుఖాసనంబుపై నాసీనుండై చనంగ. ౬౪

శా. ఆదేశంబున మూలదుర్గ మగుప్రోలావాసమై యున్న ధా
త్రీదేవప్రకరంబుఁ దత్పౌరజలు మంత్రిస్తోమముం బూజితం
బౌదంతావళముం బురస్సరముగా నంకించి యేతెంచి యా
హ్లాదం బొప్పఁగ రాజుఁ గూడుకొని వాద్యంబు ల్వడిన్ మ్రోయఁగన్.

ఉ. వచ్చినవారికెల్లఁ బతి వైభవ మేర్పడ నల్లపట్టులుం
బచ్చనిపట్టు కెంపు గల పట్టులు సొమ్ములు నాదరంబుతో
నిచ్చి గజంబు నెక్కి తరళేక్షణ లాడఁచుఁ బాడ వీటిలోఁ
జొచ్చి యమాత్యు లొనరఁగ సుస్థిరుఁడై ధరయేలెఁ గావునన్. ౬౫

క. తెలియక పలుకుట యుచితమె, జలజభవుం బోలునట్టి సచివుని భట్టిం
బిలిపింపు మాతఁ డెఱుఁగని, కల లెవ్వియు లేవు పొందుగా నది చెప్పున్.

చ. అనునెడ భట్టి వచ్చినఁ గృతాదరుఁడై తన పొంత నాసనం
బునఁ దగ నుంచి విక్రమవిభూషణుఁ డాకలఁ జెప్పి యేవిధం
బున నిది యున్న దీవు తలపోసి నిజంబుగ నాకుఁ జెప్పుమా
యనవుడు నయ్యమాత్యవరుఁ డాత్మఁ గలంగి కలంగ కిట్లనున్. ౬౬

*బంచిరి- †బరిపిరి- ‡మొదల. §శల్యసంధాననిపుణు. ॥సుచిత్తుంజేసి.

మ. ధరణీనాయక వీరెఱుఁగరె నిషేధం బంచుఁ జెప్ప న్భయా
తురచిత్తంబుల నున్నవార లిచటన్ దోషంబు నిర్దోషము
న్వరవారం దలపోసి చెప్పఁదగు నుర్వీభర్తకు న్నేలుగాఁ
బరిశీలించు నిజాప్తవర్గమున కీభంగి న్భయం బేటికిన్. ౨౦

గీ. కలకు మొదలిజాము ఫలమొక యేఁటిలో, నందుకొను ద్వితీయయామఫలము
అష్టమాసములకు నబ్బుమూఁడవజాము, ఫలము చూడమూఁడు నెలలఁగలుగు.

క. తొలివేకువగాఁ దూర్పుసఁ, దెలుపెక్కఁగఁ గన్నకలలు దినదశకమునన్
ఫలియించుఁ *బసులవిడువం, దలఁకొనుకల సిద్ధిఁ బొందుఁ దద్దివసమునన్ ౨౧

క. ఏనుఁగు గుఱ్ఱముఁ బచ్చని, వ్రానును మేడయును మెట్టు మగపసరంబుం
బూని కలలోన న్నెక్కిన, మానవునకు సుఖము రాజ్యమహిమయుఁ గలుగున్.

క. కలలోఁ బాములుఁ దేళ్ళను, జెలగలుఁ గఱచుటయుఁ †జావుఁ జెప్పెడుఁ బొరిమై
మలమంటుట పొందందగు, లలనలఁ బొందుట సుతార్థలాభము చుమ్మీ.

క. ‡తలఁ బేను దినుటయును బ్రే
వులఁ జుట్టఁగఁబడుట మానవుల నెత్తురుఁ గం
డలుఁ బెరుఁగుఁ బాలు మద్యం
బులు [1]నెయ్యిని ద్రావుటయును ముదముగఁ గలలన్. ౨౨

గీ. నీరు నెత్తురుఁ గనిన [2]నిడుదగు నాయువు, మంట గంట పసిఁడిపంట గంట
తెలుపు లెల్ల మేలు కలలోన వెలిమిడి, యెముక ప్రత్తి లవణ ముముకదక్క.

క. వినుమిఁక [3]మొద్దును గాడిద, నెన పోతును లొట్టిపిట్ట న్నెక్కిన నన్నం
బును బిండియు నువ్వులు గలఁ, [4]దినఁగన నగుఁ గీడు వసుమతీవరతిలకా.

క. నూనెయుఁ గఱియును గ్రొవ్వును, దేనెయుఁ గలఁ ద్రావెనేనతివ్యాధియగున్
వానరముఁ బొగయుఁ గాకియుఁ, గానంబడెనేని కీడు గానఁగవచ్చున్. ౨౩

క. మదగజము దేవరయు మృగ, పదమును గోపురము నీలమణులు న్నవనీ
రదములు ధరణియు యమునయు, నుదకుంభము దక్కనలుపు లొప్పుగలలన్.

చ. జనవర నల్పులందు మహిమం బతినింద్యము దాసి న్నెక్కినన్
ఘనముగఁ గీడు గాన నధికం బగు శాంతి యొనర్చి యాకృతాం

* బసులఁ బిదుకఁ దలకొను- † జావుచేటొదవును మై, ‡ తలఁ బేన తీట, [1] నెయ్యిద్రావుట- [2] నిడికగు, నిగడనా. [3] దొద్దును, (మోదను, [4] దినగోరంగాదు-

తునకు మహోపచారములఁ దుష్టి జనింపఁగఁ జేయ మేలగు
న్నినుఁ బనివంప నిట్లొరులు నేర్తురె రాజవు నీవు నావుడున్. ౮౦

మ. ధరణీశుం డిది యెంతకార్య మని యుత్సాహంబుతో శాంతి చె
చ్చెరఁ గావించి కృతాంతుఁ బూజల నతిక్షేమంకరుం జేసి స
ద్గురులం బేదల విప్రుల న్వరుసతో గోభూతిలార్థంబులం
బరమప్రీతులఁగా నొనర్చి పిదప న్బండారితో ని ట్లనున్. Treasurer ౮౧

క. భాండాగారములందుఁ బసిండియు రత్నములుఁ బట్టుఁజీరలు ధనము
న్నిండ నిడి తలుపు లెవ్వియు, నుండఁగనీయకుము నీవు నుండకు మచటన్.

వ. నీ విప్పుడు పెద్దతలవరికి రాజు బండారంబు చూఱవిడిచె నేఁడు మొదలుగా నేడుదినంబులు దాఁక జను లెల్ల నిచ్చకు వచ్చువానిం గొనిపొం డని చాటించి దేశంబు వారి నెల్లఁ జూఱకు రండని యీప్రొద్దె బంట్లనూరూరికి బంచుమని చెప్పు మనవుడు భాండాగారికుం డతివిస్మితుండయి ధనకనకాదివస్తువులం గోశగృహంబులు నించి విఘటితకవాటంబులుగఁ జేసి తలవరికిం దత్క్రమం బెఱింగించిన. ౮3

క. జనపతి యేడుదినంబులు, తనబండారంబు వస్తుతతి చూఱలుగా
నొనరించు వలయునది కొని, చనరో యని యతఁడు వీటఁజాటఁగఁబంచెన్.

క. ఊరూరికిఁ జెప్పఁగఁ దన, వారిని బనుచుటయు నెల్లవారును గుంత
న్వారింపఁబడక చేరెను, వారికి ప్రియ న్వచ్చి రయ్యవంతీపురికిన్. ౮౫

గీ. వచ్చి వీరువారుఁ జొచ్చి విచ్చలవిడి, బుడమతోఁట వీటఁబుచ్చునట్లు
నేడుదినము లం దనేకవస్తువులను, గొనుచు నేగి రింపు గొనలుపాఁగ. ౮౬

క. తనిసి ప్రజ చనిన సప్తమ,దినమున బండారి వసుమతీరమణునకున్
వినిపించెఁ బూని చూచిన, ధనసంఖ్య త్రయోదశార్బుదము లయ్యెఁజుమీ.

ఉ. ఈగతిఁ జన్న యీగి ధరణీశ్వర నీకడ లేదు గావునన్
వేగమె క్రమ్మఱం జనుము వీఱిఁడి చేఁతలు మాను మన్న నా
త్యాగనిరూఢికి న్నిగుల నచ్చెరు వందుచు భోజుఁ డాత్మ ని
త్యాగమనంబు రోసి తనయంతిపురంబున కేగె సిగ్గునన్. ౮౮

## —ఇరువదినాలుగవబొమ్మకథ—

వ. మఱియు న్నొక్కదినంబునఁ జతుర్వింశద్వారంబునం గడంగి. ౮౯

క. శీతగిరిబంధు*నూతన,శీతకరాభరణు సింధుశీతలమాళిం
జేతోజాతవిఘాతి, న్భూతివిభూషణుని సర్వభూతాధ్యక్షున్. ౯౦

* దినమణి, శీతకరాంబకుని గగనసింధుశశిధరున్.

చ. తలఁపుచు విక్రమార్కుని కథాశ్రవణంబున కిచ్చగించి యు
జ్జ్వలమణికీలితం బగు దివస్పతియాసన మెక్కవచ్చుచోఁ
బలికెఁ బసిండిబొమ్మ జనపాలక నీమతలం పెఱింగితి
న్వల దననేల మేలు వినవచ్చినవారల మాన్పవచ్చునే. ౯౧

శా. ఓభోజక్షితిపాల నిల్చి వినుమా యుర్వీశుఁ డీశార్చనా
లాభాసక్తుఁడు శక్తుఁ డింద్రసమలీలాచారి యాచారి యా
శాభాగప్రవికీర్ణమాయశమున న్సర్వార్థిదారిద్ర్యము
ద్రాభంగక్షమదృష్టదృష్టి కరుణోదారుండు ధీరుం డిలన్. ౯౨

శా. ఆరాజన్యుఁడు నేల యేలునెడ నత్యాశ్చర్యమౌ నేఱు లై
క్షీరంబు ల్ప్రవహించు మ్రాఁకుల మధుశ్రేణు ల్మహావృష్టి సం
ధారాపాతములై స్రవించు ధరణిన్ ధాన్యంబులుం బర్వతా
కారత్వంబునఁ బండుచుండు నరలోకం బొప్పుఁ దత్సంపదన్. ౯౩

గీ. అట్టి దివసముల జనాధీశ్వరుఁడు దే,శాంతరములు చూడ నరుగువేళఁ
*బ్రజలవలనఁ దమవిభాగముల్ దీఱక, వైశ్యసుతులు కోరి వచ్చి రటకు.

గీ. వచ్చి సాగి మ్రొక్కి వసుమతీనాయక, నలువురమును సోదరులము మేము
విన్నవింతు మొకట వినుము పురందర,పుర మనంగ నొక్కపురము గలదు.

క. సుందరులు మేనకాదులఁ, గ్రిందుపఱుపఁ బురుషు లమరకిన్నరులను లీ
లం దెగడఁగ నాపురికిఁ బు,రందరపుర మనఁగఁ బేరు రమణీయ మగున్.

ఉ. ఆపురమధ్యమంబున మహారజతాంచితకుంభదీప్తి సం
దీపిత మైన మేడ హిమదీధితి బింబము మీఱు నందు సు†
స్థాపితవైభవుండు ధనదత్తుఁడు మజ్జనకుండు వైశ్యము
ద్రాపరిపాలకుండు ధనదప్రతిరూపకుఁ డుండుఁ బెంపునన్. ౯౪

చ. సదమలచిత్తుఁ డానతని సద్మమునన్ ఘటసన్నిభంబు లౌ
పొదుగులపాలు క్రిక్కిఱిసి భూమి తదీయయశస్స్వరూపమై
చెదరఁగ మందయానములఁ జెన్ను వహించుచు వేల సంఖ్యల
న్మొదవులు కామధేనునిజమూర్తు లన న్విలసిల్లె నయ్యెడన్. ౯౫

---

*ప్రబలమైన ధనవిభాగముల్ — ప్రజలవలనఁ ధర్మభాగముల్.

†సంప్రాపితవైభవుండు ధనవంతుఁడు.

క. కలలోనైనను గఱవును, దలమెత్తఁగనీక బహువిధంబులధాన్యం
బులరాసులుతద్గృహములఁ, గొలఁదిమెఱుఁగరాకయుండుఁగొండలభంగిన్.

క. అనిలునితోడివివాదం,బున డొల్లిన మేరుశిఖరముల కైన యనఁగా
దినకరున కెదురు *వెలుఁగుచుఁ, గనకంబులప్రోవు లతనిగాదెలనొప్పున్.

క. ఓమనుజాధిప యతనికిఁ, దూమెం డల్లినను బుట్లు తొంబది పండం
గామెఱయు పొలముగల సద్గ్రామంబులు నూఱుగలవు కంచికి నెనయై.

ఉ. ఈగతిఁ బెక్కుసంపదల నెన్నికకెక్కిన మద్గురుండు నీ
రోగశరీరుఁడై బ్రదికి రుద్రసఖుం డనఁ గీర్తి దాల్చుచుం
ద్యాగము భోగముం జరపి దైవగతిం గడకాల మైన ఖ
ట్వాగతుఁడై తనూభవుల వద్దికి నల్వురఁ బిల్చి యిట్లనెన్. ౧౦౨

సీ. ధరణిపై నిడుఁడు ముందటిక్రియ సాగించుఁ డర్థంబునకుఁ గాటులాడవలదు
క్రమమున నాల్గుమంచముకోళ్ళక్రిందనేఁ బాతినయవిమీఁకుఁ బాళ్లుగాఁగఁ
గైకొనుం డాప్తవర్గంబును బెద్దల వైశ్యధర్మంబుల వదలవలదు
సంతసంబును బుద్ధిమంతులై †పెద్దలఁ బోలి బ్రతుకుఁ డంచు బుద్ధిసెప్పి
మిగుల నడలి నేము దిగువకు డించిన, యంత గురుఁడు శివునియందుఁ గలిసె
నాత్మజాతికుచితమైన సంస్కారంబు, నడపి తద్దినములు గడపి పిదప. ౧౦౩

క. సుముహూర్తంబున నామం, చముకోళులక్రిందఁ ద్రవ్వి చరువులలోఁ జి
ట్టుముకయుమన్నుబొగ్గులు, నెముకలు వేర్వేఱఁజూచిహృదయములులికెన్.

మ. భువిలో డాఁగఁగఁ జేసి రాగిచరువు ల్వారించి యీతుచ్ఛవ
స్తువు లేలా మనయయ్య డాఁచె ధన మిచ్చోఁ బెట్టఁడో కాక బు
ద్ధివినాశం బతఁ డొందె నొక్కొ మనలో దృష్టించి యెవ్వాఁడొ దొం
గవిధం బచ్చుగఁ ద్రవ్వి చేకొనియెనో కా కంచుఁ దర్కించుచున్. ౧౦౪

* *

క. అయ్యపనిగాదు దాసులు, నియ్యెడ దృష్టింపనేర రెవరుం జొరలే
దయ్యముగా నాకెంపులు, దయ్యముగొఱయించెననుచుఁ దలపోఁతలతోన్.

క. మాలోనమ్మకయును నొక, పాలుం దేలకయు బహుసభాస్థలముల నీ
మూలములు చెప్పి విసిగితి, మేలాగున నైన నిర్ణయించు నృపాలా. ౧౦౫

వ. అని విన్నవించిన సుముహూర్తమాత్రప్రయాణోన్ముఖుండు గావున ధర్మా

---

*వెలుఁగుచు †పెద్దల బ్రోచి- ***ఇచ్చోటు రెండు పద్యములర్థము కాకున్నవి.

ధికారులను మంత్రులను బిలిపించి దీని నిర్ణయింపుఁ డని యప్పగించి విక్ర
మార్కుండు కొన్నిపయనంబులు భట్టిసహాయుండుగాఁ జనిన. ౧౦౮

శా. ధర్మాధ్యక్షులు మంత్రులుం బిదపఁ దద్వాదంబు దీర్ప న్వణి
గ్జర్గం బేమియుఁ గాన లేక నగుచు న్మాకేల కల్లాడ నం
తర్మాయాపరుఁ డైన మీాజనకుఁ డర్థం బుండఁగాఁ బాళ్లుగా
నిర్మించె న్మను బొగ్గు లాది యగువానిం బంచికొం డిమ్ములన్. ౧౦౯

మ. అని హాస్యంబుగఁ జేసి పుచ్చినను నర్థాసక్తులై *వైశ్యనం
దను లూరూరికి నేగి చెప్పికొనుచున్ ధాత్రిం బ్రతిష్ఠాననా
మనిరూఢం బగు వీడు చొచ్చి చని తన్మధ్యంబునన్ శాలివా
హనునిం గాంచిరి దివ్యతేజుఁ డయి బాల్యక్రీడఁ గ్రీడింపఁగన్. ౧౧౦

చ. కనుఁగొని దివ్యమూర్తి యని గారవ మొంతయుఁ దోఁప మ్రొక్కి యో
దినకరతేజ మాతగవు దీర్పను ధారుణి నెల్లచోటులం
గనికని చెప్పి నిర్ణయము గానక వచ్చితి మాచుఁ దండ్రి చే
సిన నియమంబు మున్నుగ నశేషముఁ జెప్పిన నక్కుమారుఁడున్. ౧౧౧

క. మీాతండ్రియ పాళ్ళులు నిర్ణీతములుగఁ జేసి చనియె నేరక మీారీ
భూతలమునఁ దిరుగఁగ నొక, చాతుర్యము గలుగునట్టి జనుఁడును లేఁడే.†

వ. అయిన నేమి యవ్యోఁ దెలియ వినుండు. ౧౧౩

గీ. ఉముక ధాన్యరాసులెనుకలుపశువులు, మన్నుపొలముగలిగియున్నయూళ్ళ
బొగ్గులును బసిండి ప్రోవులు పాళ్లగా, నిచ్చినాఁడు వానిఁ బుచ్చికొనుఁడు.

గీ. పాదధనము పసులు పసిఁడి యర్ధధనంబు, పావుగొలఁత ధనము పండుభూమి
ధరణి నధికధనము ధాన్యంబుగావున, వానిఁగొనుఁడు పెద్దవానివరుస.‡

ఉ. అనవుడుఁ జోద్యమంది కొనియాడుచుఁ గ్రమ్మఱ మ్రొక్కి వైశ్యనం
దనులు కృతార్థులై మగిడి తండ్రిగృహంబున నున్నసొమ్ము లా
తనివచనస్థితిం గొని ముదంబున నుండఁగ విక్రమార్కుఁ డా
య్యనఁ బరదేశము ల్దిరిగి యాత్మపురంబున కేగి యిమ్ములన్. ౧౧౪

చ. వలనుగ నొక్కబాలకుఁడు వైశ్యులపాళులఁ దీర్చెనంచు మం
త్రులు వినిపించిన న్విని విరుద్ధము బాలున కివ్వివేచకా

*నవర్థాగూసులై, †వినఁడే. ‡గీ. పాదధనము పసులు పసిఁడిపాదధనంబు, పాదధనము పొలముపంటయూళ్లు. ధరణిపాదధనము ధాన్యంబుగావున, వాని గొనుడు పెద్దవానివరుస,

శల మని చోద్యమంది నిజశత్రునిగా మది నిశ్చయించి భృ
త్యులదెసఁ జూచి వాని నిట దోడ్తెనిరం డని పంచెఁ బంచినన్. ౧౧౭

ఉ. ఆనరనాథుభృత్యులు మహాబలులేగి రయంబునం బ్రతి
ష్ఠానపురంబు సొచ్చి శిశుసంగతి నాడెడు శాలివాహు ను
జ్జైనికి విక్రమార్కుని భజింపఁగ రమ్మని పల్కునంత వై
శ్వానరుమీఁద నెయ్యొలుకుచందము గానఁగ నయ్యె నయ్యెడన్. ౧౧౮

గీ. వెఱ్ఱిజోగిఁ జూపి విక్రమార్కుం డని, వెఱపువెట్టి విఱ్ఱవీఁగవలదు
మీనృపాలకుండు తానె రాజె నేని, నిటకువచ్చి బ్రతికి యేగు మనుఁడు.

క. మీరుం బాలియక పొం డని, వీరుండై పలికె నంత వీరుం దమయు
ర్వీరమణునకుం జెప్పఁగ, వైరం బిఁకఁ బుట్టు ననుచు వచ్చిరి మగుడన్.

వ. అంతకుము న్నొకదినాధికవర్ష యగు కన్యకకుం బుట్టినవాని నరయం బో
యిన బేతాళుండు నతనియునికి వినిపింపంగ నతని భృత్యులుం జని యో
మహారాజ నీయాజ్ఞతోడంగూడ మమ్ముఁ బాఱఁ ద్రోపించె నబ్బాలుండు బా
లార్కులీలం గ్రాలుచుండు నని చెప్పి *తద్గిరోక్తు లెఱింగించిన. ౧౨౧

క. కలఁగియుఁ గలఁగక యాతఁడు, బలములు గొలువంగ నేగి పై రాణము ద
ర్పులవిడిసినఁ గొందఱు భృత్యులు ముందఱఁ బాఱిగవనిదూఱిరి వెలుచన్.

సీ. తూఱి తోరణములు ద్రుంపఁగాఁ బ్రజ లెల్ల నడలిన వారిభయంబు లుడిపి
తం డ్రియానాగేంద్రుఁదలఁచితచ్ఛక్తిఁగృత్రిమరూపములకుఁ బ్రాణములువడసి
కదలుచో నిండ్లు వృక్షంబులుఁ గోటలు జంగమత్వము నొంది సరస నడచె
నొక శాలనక్కి బాలకుఁ డది యాదిగా శాలివాహనుఁ డను సంజ్ఞఁ దాల్చె
సేన లట్లు వెడలి భూనాథుభృత్యులఁ, బఱపి మొదలిదండుపైఁ గడంగి
పోరునప్పు డురగములు శేషుపంపున, వచ్చి విక్రమార్కువారి నఱఁచె. ౧౨౩

మ. తనసైన్యంబులు ఘోరసర్పవిషనిర్దగ్ధంబు లైన న్మనం
బునఁ జింతించి యతండు వాసుకి మహాభోగేంద్రు సేవించి యా
తనిచేత న్సుధఁ దెచ్చి సేనలకుఁ జైతన్యంబు రప్పించుతు నే
నని యేఁగె న్నిజభృత్యరక్షణగుణాయత్తుండు మాంధాత్రాదికిన్. ౧౨౪

క. ఆమందరగిరితటమున, భూమీశుఁడు భక్తినిష్ఠ భుజగేంద్రకుల
స్వామికిఁ దప మొనరింపఁగ, నామహాసీయుఁడు ప్రసన్నుఁడై వేఁడు మనన్.

*తద్విరోధోక్తులు.

క. నీరూపం బమృతోద్భవ, కారణ మటు గాన నీవె కర్తవు నాసే
నారక్షణమునకు సుధా, పూరిత మగుకలశ మిచ్చి పుచ్చు మహేంద్రా.

చ. అని ప్రణమిల్లిన న్ఫణికులాధిపుఁ డయ్యమృతంబు కుండలో
నినిచి ప్రియంబుతో నొసఁగి నీఁక నేగుము నావుడు న్రయం
బునఁ దమతల్లి దాస్యము విముక్తము సేయ సుధారసంబు నే
ర్పునఁ గొని వచ్చుపక్షిపతిపోలికతో నృపుఁ డేగుదేరఁగాన్. ౧౨౮

ఉ. దీప్రముఖప్రసన్నుతు లతిప్రమదప్రకృతిప్రశస్తలో
కప్రియవాదు లప్రకటకార్యులు సుప్రభలందు సూర్యచం
ద్రప్రతిమాను లప్రతిహతప్రతిభాగతి నప్రమేయులా
విప్రకుమారు లంతఁ బృథివీపతిఁ జేరి నుతిప్రవీణులై. ౧౨౯

సీ. శివుఁ డిచ్చ మెచ్చి యిచ్చిన దివ్యఫలముఁ గారుణ్యంబుతోఁ గుష్ఠరోగి కిచ్చి
యవధూతుఁ డిచ్చిన యాసిద్ధలింగంబు నాహార మడిగిన యతని కిచ్చి
కంబ మెక్కి నినాఁడు కమలాప్తుఁ డిచ్చిన కుండలంబులు యాచకునకు నిచ్చి
యసురేంద్రుఁ డిచ్చిన రసరసాయనములు కలహించునిద్ద ఱర్థులకు నిచ్చి
నయముతోఁ ద్రికాలనాథుఁ డిచ్చినబొంత, యాదిగాఁగ రాచపేద కిచ్చి
వీరవిక్రమార్క ధారుణిఁ జరియించు, పారిజాత మనఁగఁ బరఁగి తీవు.

క. ఖేచరపతిశిబికర్ణద, ధీచుల నినుఁ బోల్పరాదు దీనుల కర్థం
బేచోట నిచ్చి రుర్విని, నీచాగము సర్వవస్తునివహము గాదే. ౧౩౦

క. అర్థం బన్యుల నడిగిన, యర్థులు వ్యర్థులును గడు నిరర్థులు నట యో
పార్థివ నినుఁ బ్రార్థించిన, యర్థులు సార్థులుఁ గృతార్థు లధికసమర్థుల్.

మ. అనుచుం బెక్కువిధంబులం బొగడఁగా నాబాలవిప్రద్వయం
బును వారించుచు నింత యేల హృదయాంభోజంబులో నున్న ప్రా
ర్థన మీకే మది వేఁడుఁ డిత్తు ననినన్ ధాత్రీశ్వరా నీవు ద
ర్పనిరాజేంద్రుఁడ వేని యాయమృతకుంభంబిమ్ము మాకింపగున్. ౧౩౧

క. అనుచు న్వాలాయఁబుగఁ, దను వేఁడిన మనములోనఁ దత్తఱపడ* కే
మనవచ్చు మీరు నావ, ర్తనమెఱుఁగుదు రెవ్వరొక్కొ దైవతమూర్తుల్.

క. తెలిసెద నని నృపుఁ డావి, ప్రుల సంబోధించి యిచటఁ బొంకకుఁ డధికో
జ్జ్వలము లగునద్దిరూపం, బులమీ రెవ్వరు సమస్తముం జెప్పుఁ డనన్.

---

* దక్కలపడి-దక్కలవిడియే.

గీ. *శాలివాహు నట్లు చంపఁ గడంగు నీ, బలము ఫణులచేతఁ బొలిసినంత
వాసుకికిఁ దపంబు సేసి నీ పమృతము, వడయు టెఱిఁగి మమ్ముఁ బనిచె నతఁడు.

క. వడుగు లయి విక్రమార్కుని, కడకుం జని వేఁడి యమృతకలశము మీఁచే
కుడఁ జేసికొనుఁడు యాచకు, లడిగిన వంచింప కిచ్చు నతఁ డని చెప్పెన్.

క. తప్పక చెప్పితి మేమును, దప్పక నీవును యథోచితము సేయుము నీ
చొప్పు వొగడ వేజిహ్వల, యప్పన్నగవిభున కైన నలవియె భూపా. ౧౩౭

వ. అని నిజరూపంబులు చూపినం గొంత చింతించి విక్రమార్కుం డర్థు లడిగి
నం దనకు మోచినపని గాన నీక తలంగె నను నపకీర్తి వచ్చు దీని మీఁద
నఖిలజగదాధార స్తంభం బగుకుంభీనసేంద్రుండును దన్నింతవానిఁగా దలం
చి వీరలం బంచినచోట వృథపుచ్చుట నాదొడ్డతనంబునకు మిగులం గొఱం
త గావున వైరిమనోరథంబులతోడం గూడ నాయశంబు వర్ధిల్లుంగాక యను
చు నిశ్చయించి. ౧౩౮

క. కుండలిబాలకులకు నధికుం డగు భుజగేంద్రనాయకుం డటు మెచ్చం
గుండ యమృతంబు నేఁ డీకుండఁగఁ దగ దనుచుఁ దప్పకుండఁగ నిచ్చెన్.

ఉ. ఈవెరవొప్ప నర్థులకు నిచ్చి యతం డరుదెంచెఁ గ్రమ్మఱం
గావున నీకు నీగుణము గల్గిన గ్రక్కున దీని నెక్కువా
నావుడుఁ దద్గుణశ్రవణ నందితచిత్తసరోజుఁడైన భో
జావనివల్లభుండును గృహంబున కేగి మఱి న్నుతింపుచున్. ౧౪౦

శా. సారాచారవిచారచారుచరితత్త్వానిర్జరవ్రాతచే
తోరాజీవనిరంతరోల్లసిత విద్యోతప్రభాధామునిం
బారావారపయోవిహారభువనప్రారంభనిద్రాఖ్యమా
యారామాహతకైటభాది ఘనదైత్యస్తోము దామోదరున్. ౧౪౧

శా. శర్వాణీహృదయాంబుజాహిమరుచి న్సర్వంసహాభృద్ధను
ర్గర్వీభూతమహాభుజంగమపతిన్ మందాకినీజూటునిన్
సర్వజ్ఞు న్సకలేశ్వరు న్భువనరక్షాదక్షిణప్రాభవున్
గీర్వాణవ్రజసంతతాభిలషితక్షేమంకరు న్శంకరున్. ౧౪౨

మాలిని. విధురజనశరణ్యా వేదశాస్త్రాద్యగణ్యా
బుధహిత నరవేషా భూమణీభూతశేషా

* శాలివాహుమీఁద నాలంబు సేయుని-బలము.

మధుకరనిభ తేజా మత్కాళీసమాజా
మధురిపుహరిరూపా మర్త్యకర్తస్వరూపా. ౧౭౩

గద్యము. ఇది రాయగజగంధవారణవైరిమండలిక భేకఫణీంద్ర పీరఘోట్టవిభాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రావిళాంధ్రమహారాష్ట్ర భూపాలరూప నూపురసుందరచరణారవింద సనదప్రోలి పురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ కౌండిన్య వెన్నయామాత్యపౌత్ర హారితస గోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజతనూజ గోపరాజప్రణీతం బైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు విక్రమార్క సాహస పరోపకార స్వప్న శాంతి వైభవ దానశూరత్వ ప్రశంసనం బన్నది నవమాశ్వాసము.

శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

## దశమాశ్వాసము.

—॥ ఇరువదియైదవబొమ్మకథ. ॥—

క. శ్రీదయితావదనచ్ఛా, యాదర్శీభూతకౌస్తుభారుణతేజో
మేదురవక్షఃస్థలు డా, మోదరుఁ గాకోదరేంద్రయోజితతల్పున్. ౧

క. నెమ్మనమునఁ దలఁపుచు మో, హమ్మున సింహాసనమున కరుదెంచినఁ జో
ద్యమ్ముగ నిరువదియేనవ, బొమ్మ వలికె *నడ్డపెట్టి భోజనృపాలున్. ౨

క. ఏమని చెప్పెద నుజ్జయి, నీమనుజాధిపునిభంగి నియతంబుగ నో
భూమీశ్వర దివ్యంబగు, సామర్థ్యము లేక యెక్కఁ జన దెవ్వరికిన్. ౩

మ. అది యెట్లన్న నెఱుంగఁ జెప్పెద నరిన్యాపాదనాపాదనో
న్మదబాహాయుగళుం డనంతధనదానప్రీణితక్ష్మాతల
త్రిదశస్తోమ నిరంతరస్తుతిలసత్కీర్తిప్రియుం డంగనా
మదనాకారుఁ డవంతినాయకుఁడు సామ్రాజ్యంబుతో నొప్పుచున్. ౪

శా. ప్రాతఃకాలమునందుఁ గొల్వున నయప్రఖ్యాతు లౌ రాజులు
న్నీతిన్యస్తమనస్కు లౌ సచివులు న్విద్వాంసులుం గొల్వఁగా
జ్యోతిర్మధ్యమున న్వెలింగెడు హిమాంశుంబోలి సొంపొందుచో
జ్యోతిశ్శాస్త్రవిదుం డొకండు ధరణీశుం గాంచి దీవించుచున్. ౫

క. సర్వశుభంబులు నీకడ, నిర్వాహము గలిగి యుండు నీకేమని యా
శీర్వాదం బొసఁగుదు †నా, యుర్వృద్ధి దలంప నవియ యునికికిఁ గోరున్.

గీ. ధరణిమీఁద నధికదానధర్మక్రియా, పరున కాయు వది యపార మగుట
తెల్లమనుచుఁ బలికి తిథివారనక్షత్ర, యోగకరణములను నొప్పఁ జెప్పె.‡

సీ. ఐదింటఁ దానొప్పఁ డట నెన్మిదింటఁ దొమ్మిదియింటఁ బండ్రెంట మేలు శుక్రుఁ
డిందుఁ డాఱింటను నేడింట మూఁటను బదిటఁ జేకొన్న శుభప్రదుండు
శనిరాహుకేతుభూతనయసూర్యులు మూఁటనాఱింట పేలర్చుఁ డట్ల పదిట
రెంట నైదింట నేడింటఁ దొమ్మిదిటను గురుం డున్న నెల్లకోర్కులు ఫలించు

* నడ్డపెట్టి—॥ జెప్పెదనుసువ్యాపారశాలోచ్యదయోన్నద, † నాయుర్వర్ధన మదియె తనకు నునికిం గోరున్ - నాయుర్వృద్ధి దలంప నలని యున్నది మాతృక. ‡ సయుక్తిఁ జెప్పె.

బుధుఁడు చేసిగానిపాండుల నిష్టుఁ డా, వీనికెల్ల దుష్టవేధ లేమి
ఫలముఁ బొప్పుజననభవనంబు మొదలుగాఁ, బదునొకంటనున్నఁ బరమసుఖము.

గీ. అందు*రవితనుజాది మహాగ్రహంబు, లిప్పు డాఱింటనునికి నీయిష్ట మొనరు
గురుఁడు బుధుఁడును బైపయికొనుట మేలు, శుక్రచంద్రులు మూఁటనిల్చుట శుభంబు

వ. అనుచు శుభస్థానంబులు సతని గ్రహంబులును జెప్పి. ౧౦

క. "ధర్మే తిష్ఠతు తే బుద్ధి ర్మనుజాధీశ" యనుచు దీవించినఁ ద
న్మర్మం బెఱింగి నృపుఁడా, ధర్మముచొప్పెట్టి దనిన దైవజ్ఞుండుఁ. ౧౧

క. నీవది యెఱుఁగవె ధర్మము, త్రోవం జనువాఁడు భక్తితోఁ దనశక్తిన్
దేవబ్రాహ్మణపూజలు, గావింపఁగవలయు విగతకల్మషుఁ డగుచున్. ౧౨

క. గురువును దేవరగా స, త్పురుషుని గురువుగ నిజాశ్రితునిఁ బ్రాణముగాఁ
బరవనితఁ గన్నతల్లిగఁ, బరధనము విషంబుగాఁగ భావింపఁదగున్. ౧౩

గీ. అన్నదానము దుర్భిక్షమైనయప్పు, డంబుదానంబు నిర్జలం బైనచోట
నభయదానంబు శరణార్థియైన వేళఁ, జేయుటు చితంబు ఘనదయాశీలమలర.

క. కృత్యాకృత్యవిచారము, నిత్యోచితదాన మాత్మనియమము బుధసాం
గత్యము పరోపకారము, సత్యము వినయంబు నయము జరపఁగవలయున్.

ఉ. ఈకొలఁదిం దదంగము లనేకవిధంబుల నుండు నన్నియు
న్నీకడ నొప్పుచున్న వవనీవర నావుడు విద్యలందుఁ బ్ర
త్యేకసమర్థుఁడైన నృపుఁ డిప్పటి యేఁటి ఫలంబుఁ జెప్పుమా
నాకని యానతిచ్చిన మనంబున నాద్విజుఁ డుత్సహించుచున్. ౧౬

మ. మహిమాఖండలుఁ డంచు భూజనులు సంభావింప నీ వింపుతో
మహిఁ బాలించుచుఁ బుణ్యకృత్యముల ధర్మద్రవ్య మార్జింపఁగా
గ్రహదోషంబులు పుట్టవట్టియిన నోరాజేంద్ర యీయేఁట దు
స్సహపాపగ్రహసంభవం బగునతిక్షామంబు వర్తిల్లెడిన్. ౧౭

ఉ. అక్రమ మాచరించి యిను నర్కతనూజుఁడు తొల్లి యున్న యా
†శుక్రుని రాశిఁ దా విడుచుచు న్శకటాకృతి నున్నరోహిణీ
చక్రము దాఁటి మంగళుని సద్మము చేరఁ గడంగి యేఁటిలో
వక్రగతిం జరింపఁగ నవర్షణమై చనుఁ గొన్నివర్షముల్. ౧౮

క. పటిపటి సిల పటియలుగా, ‡నెఱసిన వనపంక్తులెండ నిరుపమమగునా
వఱపునఁ బండ్రెండేడులు, కఱ వింక నతిదుస్తరంబు గాఁగల దధిపా. ౧౯

---

* అందురవిదనుజమంత్రిముఖ్యగ్రహమ్ము- † శుక్రునిదాని- ‡ నిరిసిన వనపంక్తు లెండ వాడ త్రెవ్వని- (వాడతప్పని)

చ. అనవుడు దీనికడ్డపడునట్టి యుపాయము గల్గెనేని నా
యను వెలిఁగింపు మన్న వసుధామరతృప్తియె కారణంబుగా
నొనరిన దేవతార్చనల హోమములన్ గ్రహపూజ*మున్నుగా
జనవర †శక్తికిం దగినశాంతియొనర్పుము వర్షణంబగున్. ౨౦

క. ఇనుమున నాశనిరూపం, బొనరించి వినీలవస్త్రయుక్తంబుగ న
ర్చనము రచియించి ఖదిరేం,ధనమున హోమంబుసేయఁ దత్ప్రీతియగున్.

చ. అనినఁ ద్రివిక్రముండు మొదలైన పురోహితుల్ గ్రహాదిపూ
జనములు సేయఁ బంచి మృదుశాలిమయాన్నముఁ బాయసంబులున్
మునుముగఁ బిండివంటలు సమూహముగా నొనగూర్చి యిష్టభో
జనముల ‡భూసురుల్దనియ శాంతి దలంబుగఁ జేసి శక్తితోన్. ౨౨

క. దేశాధీశ్వరుఁ డర్థుల, కాశాపరిపూర్తి సేయ నారాధిత యా
నాశాపురమున దేవిని,వేశాంగణసీమ హోమవిధి గావించెన్. ౨౩

ఉ. ఈగతిఁ బెక్కుహోమములు §నీగుఁ బూజలుఁ జేసిచేసి వ
ర్షాగమ మేమియుం గనక చక్కట యాగము మీఱు నాశుభో
ద్యోగము వ్యర్థమయ్యె శివయోగినియుం గరుణింపఁ దంచుఁ జిం
తాగతుఁ డైనవేళ ¶గగనస్థలి నయ్యశరీరి యిట్లనున్. ౨౪

ఉ. భూపకులేంద్ర యింత దలపోయఁగ నేటికి యోగమాత యా
[1]శాపురి సంతసిల్లి యతిసత్త్వము నీకొసఁగెం బ్రభావసం
దీపితదివ్యశస్త్రవిహతిన్ దిననాథతనూజవక్రమా
ర్గాపఘనోపరోధ మభయంబునఁ జేయుము వృష్టి గల్గెడున్. ౨౫

ఉ. పంటలు పెక్కుగల్గు నని పల్కిన నానృపుఁ డాత్మలోన ము
క్కంటి రఘూద్వహు న్విజయుఁ గైకొని మ్రొక్కుచు దివ్యబాణము
ల్వింట నమర్చి పంక్తిరథులీలఁ గడంగి ప్రతాపశక్తి మి
న్నంటి గ్రహంబు లెల్ల విరియంగ శనైశ్చరు నడ్డకట్టినన్. ౨౬

ఉ. ఆశని నిల్చి నీబలమహత్త్వము మెచ్చితిఁ దొల్లి నీవు గౌ
రీశునిచేఁ దపంబున నభీష్టము లందితి, నేఁడు శక్తి నా

---

*మున్నొనర్చను- †శక్తికిం దగిన శాంతి యొనర్పను వర్షణంబగున్. యొనర్పుమతర్షణంబులన్.
‡ భూజనుల్దనియ- § నింపుగఁబూజలు- నీగులుశాంతిఁజేసి- ¶గగనాంతమునందశరీరి-
1 శాపురిశక్తిసంతసిలి సత్వము-

*కాశము గట్టి నాదగు ప్రకాశము ద్రుంచితి నేఁటినుండి నీ
దేశములోపలం గలవు దీనఁ బ్రజ లున్నతియొప్పఁ జేసెదన్. ౨౭

శా. హర్షం బయ్యె భవత్కృతంబున నృపాలాగ్రేసరా కోరిన
న్వర్షంబు ల్గురియింతు నెప్పుడయిన న్వర్ధిల్లు పొమ్మన్న ను
త్కర్షంబాటిన శౌర్యమొప్పఁగ సుభిక్షం బుర్విఁ దోఁపంగ దు
ర్ధర్షుండై చను†దెంచి భక్తిఁ గొలిచెన్ ధాత్రీశుఁ డాశాపురిన్. ౨౮

వ. అది గావున. ౨౯

క. ఈసామర్థ్యము ‡నీకడ, వీసంబునులేదు మగిడి వెసఁ జను మనినన్
వేసరినభంగి భోజుం, డాసింహాసనము డిగి గృహంబున కరిగెన్. 30

వ. తదనంతరంబ కతిపయదినంబు లరిగిన షడ్వింశతితమద్వారంబునఁబోవుచు.

—। ఇరువదియాఱవబొమ్మకథ ।—

క. తెల్లనికొండయు గుజ్జను, దెల్లనిప్రాఁతయును మేను దెల్లనిపాముం
దెల్లని చుక్కలతేఁడును, దెల్లనిచదలేఱు గలుగు తెల్లనివేల్పున్. 3౧

శా. చేతఃపద్మమునం దలంచి §విహితాశీర్వాదభూమీసుర
వ్రాతంబున్ హితవర్గముం =గొలువ సౌవర్ణోజ్జ్వలద్భూషణా
న్వీతుండై సుదినంబునం గడఁగి దేవేంద్రాసనాసక్తితో
నేతేరం గని బొమ్మ వల్కె వసుధాధీశు న్నివారించుచున్. 33

క. కార్యంబుగానిచేఁతలు, మర్యాదలుగా వవంతిమనుజేంద్రు క్రియన్
ధైర్యమును సత్యమును నౌ,దార్యంబును లేక యెక్కఁదగదన్యులకున్. 3౪

ఉ. ఆతనిధర్మవర్తనకథామృతపానముఁ గోరుదేని పృ
థ్వీతలనాథ నిల్చి విను ధీరుఁ డుదారుఁడు శూరుఁ డాతఁడ
త్యాతతకీర్తికాముఁడు ¶సదామితదానవినోది సాహస
ఖ్యాతచరిత్రుఁ డార్తహితకారణశీలుఁడు నేల యేలఁగన్. 3౫

మ. గజవాజిప్రముఖంబులౌ బలములన్ గర్వంబు రెట్టింప న
క్కజమౌ రాజ్యము సేయురాజులు మదిం గంపించి సేవింపఁగాఁ

---

*కాశముమట్టి నాకడఁ బ్రకాశభజించితి. †చనుదెంచె వేగ నెలమిన్ ధాత్రీశుఁ డుజ్జ్జనికిన్.
‡నీకరవీసంబునులేదు. §విహితాశీర్వాదమౌ భూసుర. =గొలువ నాస్వర్ణోజ్జ్వలద్భూషణా
¶సుధాకరదానవినోది. సుదారసదానవినోది.

బ్రజలెల్లన్ ధనధాన్యపుత్రవనితాభాగ్యంబులం బొందియు
న్నిజధర్మంబులు దప్పకుండిరి [1]మహానిర్వాహులై యందఱున్. ౩౬

శా. ఆకాలంబున విక్రమార్కుఁడు విధేయుం డైన దేశాంతరా
లోకాసక్తి మహిం జరింపఁ జని వాలుం జోగివేషంబు ని
త్యాకల్పంబుగ నంతటం దిరిగి ప్రత్యావృత్తుఁడై వచ్చుచో
నాకర్ణించె నతండు కాఱడవిలో [2]హంభాయనున్ ధేనువున్. ౩౭

చ. అట విని యిట్టి కాఱడవి నద్భుతమైనది ధేనుఘోష ము
త్కటమదపుండరీకహరిగండకసంకుల మైనచోటి క
క్కట పసు లెట్లు వచ్చె విధికల్పన చూచెద నంచు నేగి ముం
దట గిరిపొంతఁ గొంతయెడ దవ్వుల రేగడ వెంచలోపలన్. ౩౮

గీ. నాల్గుకాళ్ళు రొంపి నాటిన నుంకించి, వెడలి రాఁగడంగి వెడలలేక
దీనవదన మైనధేనువుఁ బొడఁగని, యతిదయాళుఁ డయ్యె నవనివిభుఁడు. ౩౯

చ. అనువగువేళ డగ్గఱిన యాయతిథిం, జెఱనున్న భూమిదే
వునిఁ, గడుఁ రొంపిఁ బడ్డ పశువున్, వ్యసనాతురుఁడైన యేలికం,
దన పగవారు గొన్న బిరుదంబున దుఃఖితుఁడైన మిత్రునిన్,
ఘనబలుఁ డయ్యుఁ గైకొనని కష్టునిఁ జూడఁగ నోడుఁ గాలుఁడున్. ౪౦

గీ. అనుచు వెంచ సొచ్చి తనకాళ్లు గట్టిగాఁ, బెట్టి తోఁకమట్ట పట్టి యెత్తఁ
జట్టుభంగి రొంపి పట్టును పీడక, మొదవు కొంతయైనఁ గదలకుండె. ౪౧

క. *ఆయవసరమున ఘన మగు, నాయావు నెత్తలేక యలసగతుండై
నాయకుని జగము గని నగు,నోయని వెలుఁగుడిగె నన నినుండటఁ గ్రుంకెన్.

గీ. మెట్టు గట్టుఁ జెట్టు మిట్టును బల్లము, బయలు ననుచు నేరుపఱుపరాక
మిన్ను వచ్చి నేలమీఁద వ్రాలిన యట్లు, దెసలఁ జీకువాలు దీటుకొనియె.

క. పగలు బయలనుండక కొం,డగుహాలలోఁ జొచ్చుకొని యడంగి దినాంతం
బగుదడవ వెడలె గూబలు, నిగుడం †జీఁకట్లు పోలె నీలాకృతులై. ౪౨

సీ. అప్పుడు చీఁకట్ల కుప్పలచొప్పున ఘుమఘుమధ్వనుల మేఘములు వొడమె
నందుల మెఱపు లయ్యంజనాచలభూమి దావాగ్నిశిఖలచందమున మెఱసెఁ
బెల్లుగాఁ బెటులు పెఠిల్లున మ్రోయుచుఁ బిడుగులు తొడితొడిఁబడియెఁగడల

---

[1]మహానిర్వాణులై యుర్వరన్ [2]సంభారవంబారగన్. *ఆయవసరమున సాఘనుఁ, డా యావును—ఘనుఁడై యాయావును, †జీఁకట్లయట్లు.

రువ్వన వడి నెడ త్రెవ్వని గాలితో గవ్వకులంతలు చిన్కు లవనిఁ దొరఁగెఁ
బిదప నెత్తుగఁ జోరునఁ బెద్దవాన, కడవలను గ్రుమ్మరించిన వడువు దోఁపఁ
గురియుచుండంగ వఱదలు గ్రుంత మిట్ట, లొక్కకొలఁదిగఁ బాఱె నీళ్ళక్కజముగ.

శా. ధారాపాతజలాతిశీతఘనవాతక్షిప్తమా వృష్టిలో
నారాజన్యుఁడు *గోవుడించి చన నన్యాయం బటంచు న్మహా
ధీరుండై తనబొంత గప్పె నిజశ్రీదత్తసాహాయ్యుఁడై
యారే యెల్లను దాని మాటగుచు ధర్మాసక్తితో నిల్వఁగన్. ౮౬

గీ. మిత్రుఁ డరిగిన యెడ శత్రువునై యిట్లు, గాసి వెట్టిన మదిఁ గలఁగఁ డితఁడు
ధర్మశీలు నెదురఁ దామసగుణములు, నిలువ వనుచు రజని తలఁగిపోయె. ౮౭

శా. ప్రత్యూషం బగునంత వాన వెలిచెం బ్రవ్యక్తమై దిక్కులం
దత్యాభాసము గల్గె జక్కవకవల్ హర్షించెఁ జీఁకట్లు దే
శత్యాగంబుగఁ బాసెఁ దమ్ములు వికాసం బొందఁ బూర్వాద్రి నా
దిత్యుం డుద్గతుఁ డయ్యెఁ గుంకుమగతిం దేజంబు రాజిల్లఁగన్. ౮౮

క. పక్షులు వలుకుచుఁ దమతమ, పక్షము లగువానిఁ గూడి బాలార్కరుచిం
బక్షంబులు కెంపడరఁగఁ, బక్షీంద్రుని పిల్ల లనఁగఁ బాఱం దొడఁగెన్. ౮౯

ఉ. అప్పుడు విక్రమార్కుఁడు ప్రయాసము వుట్టఁగఁ దోఁకవట్టి తా
నెప్పటి యట్ల పూనికొని యెత్తఁగ ధేనువు లేవకున్న నే
చొప్పు నెఱుంగ లేక యిది చూడఁగ సన్నము చాల వ్రేఁగు నా
కప్పరమేశుఁ డిచ్చిన మహాబల †మిక్కడ నుక్కె నక్కటా. ౯౦

ఉ. కొమ్ములు పట్టి యెత్తఁ బధికుం డొకఁ డైనను గల్గఁ డిట్టి ఘో
రమ్మగు కాననలోపల నరప్రసరం బది యెట్లు గల్గు నా
యిమ్ముల యత్న మేల ఫలియించుఁ బురాకృతవృత్తి నైన భా
గ్యమ్మునఁ గాక యంచు మదిఁ గందుచు ముందఱఁ బాఱఁ జూచినన్. ౯౧

సీ. ‡గజములంతేసి మృగంబులఁ జెండాడు, గోరు లంకుశముల కొలఁదిమీఱఁ
జాఱలు తనచేతఁ జచ్చినజీవుల, లెక్కబొట్టుల క్రియ నక్కజముగఁ
న్యాక పెట్టునఁ బ్రజ నుర్వఁ గూలఁగఁ జేయు, కాలదండాకృతి వాల మొసఁగ
మదిఁ గ్రోధవహ్నికి మొదలైన నిప్పులపెంపునఁ గన్నుల ||కెంపు గదుర

*కట్టిడించి, ఛేదించి. †మిక్కుడ. ‡గజములయంతవృగ. ||కెంపుదేర.

బ్రణుతవీరరసము పట్టినకడవనాఁ, దవరు రౌద్రరసము దాన యగుచు
నవని [1]మ్రింగుమూర్తి నావులించెఁ నుమహా, వ్యాఘ్రమొకటి కానవచ్చె నెదుట.

క. కని దీని నెత్తఁ దోడ్పను, మనుజుని దలఁపంగఁ బసులమూరియె వచ్చె
న్ననుఁ గండమాలమీఁదను, మొనకురుపుం బుట్టె నన్నమోసంబాయెన్.

చ. ఇది కడు దుస్తరం బనుచు నెంతయు నాతురుఁడైన నంతలోఁ
జెదరక బంటుమీఁదఁ బరజించుచు డగ్గఱుశూరుఁడై వడిం
బదములచప్పు డేర్పడని బాగునఁ బొంచి చలించి వాలమున్
వదనము చేయి నెత్తుకొని వ్యాఘ్రము పైఁబడియెం గడిందిగన్. ౫౮

క. కుడు నెడ నడ్డముసొచ్చిన, పుడమిఱేఁడు గడిమి యెడమభుజ మడిచెఁ దనుం
బొడగని యుఁబొడుచు వెఱిఁగియు, జడియఁడనుచుఁ బొగడి చేతఁ జఱచినవ్యాఘ్రిన్.

గీ. పెడమరించి యతనిఁ దొడరక యాపులి, మిత్తిభంగిఁ గుత్తిమీఁది కుఱికి
మును దిలీపుఁ డిష్టముగఁ గాచునందిని, నెగసిపట్టు నామృగేంద్రకరణి. ౫౯

క. ఉఱికిన నాపులితల దెగ, నఱికినఁ బులి మాయ మైన నభమున సురల
త్తఱి మెచ్చి పుష్పవర్షము, తఱముగఁ [2]గురియించి రథయదాయకుమీఁదన్.

చ. అవనివరుండు నెమ్మనమునం దతివిస్మయ మంద నొక్కలా
ఘవమున లేచి పల్వలము గ్రక్కున వెల్వడి కుత్తి లోచనో
త్సవమగు దివ్యభావమున సన్నిధిఁ గైకొని యేను గామధే
నువ నిను మెచ్చితి న్నదికి నూఁకొనునిష్టము వేఁడు నావుడున్. ౬౦

క. తద్భాషణమున మదిఁ గడు, నద్భుతముఁ బ్రియంబునిగుడ నాతఁడుసురనం
పద్భోగభాగ్యనిధి యని, సద్భావముతోడ మిగుల సన్నుతుఁ డగుచున్.

క. అమృతాహారులు నసురులు, నమృతంబునకై మహాప్రయాసముతో న
య్యమృతాంభోనిధి దరువఁగ, నమృతము నీయందఁ గలుగ నటఁ బుట్టితి వే.

క. పుట్టినయ ల్లంబుధి తోఁ, బుట్టువు లమృతేందు[3]కల్పభూజము లవియ
ప్పుట్టున నూరక మనఁగా, నిట్టి విరోధంబు నీకు నేలా కలిగెన్. ౬౧

గీ. తల్లి యింతకును గతం బేమి తెలియఁగా, నానతీయవలయు ననుచు మ్రొక్కి
నిలిచి యున్న సురభి నృపవర్యుఁ దనపుత్రు, రీతి మిగుల నాదరించి పలికె.

సీ. పురుహూతుఁ డొకనాఁడు గురువాదిగాఁగల విబుధసంఘంబు సేవింపుచుండ
నూర్వశియునురంభయునుమంజుఘోషయునాతిలోత్తమయునునాఘృతాచి

---

[1] నవని బీటవెట్టి యావులించెను. [2] గురియంజేసి రథయ దాయకునిపై కేడ్గన్. [3] కల్ప
భూజాదులచే, పట్టునురలోకమనఁగా.

ప్రియదర్శనయు సుకేశియును మేనకయు నానెనమండ్రు దివ్యనాయికలుఁగొలువ
గరుడగంధర్వకిన్నరపన్నగేంద్రులు తమనియమంబులు తగభజింప
వసువులును రుద్రు లుభయపార్శ్వముల నుండ
సిద్ధు లెనిమిది తనపొంతఁ జేరి నిలువఁ
దుంబురుఁడు నారదుఁడును బ్రస్తుతులు సేయ
నధికసంపదఁ గొలువున్నయవసరమున. ౬౩

శా. పర్యాయప్రకృతప్రసంగముల సంభాషించుచో దేవతా
చార్యుం డో సకలజ్ఞ నారదమునీశా నేఁటికాలంబునం
గార్యాకార్యవిచారముం గృపణరక్షాదక్షకత్వంబు నౌ
దార్యంబుల్ ఘనధైర్యముం గలిగి యేధాత్రీశుఁ డొప్పుల్ భువిన్. ౬౪

మ. అనిన న్నారదుఁ డో సుపర్వకులవంద్యా యిప్పు డుర్వీస్థలి
న్మనుజాధీశులు లెక్కమీఱఁ గల రేక్ష్మాపాలురున్ దీనపా
లనధైర్యంబున లావున న్వితరణోత్సాహంబున న్విక్రమా
ర్కునిసాదృశ్యము నొందలే రతనిఁ జేర్కొన్న న్నృభోద్ర్కముల్. ౬౫

చ. అని పలుకంగఁ దాని మహాసనసంస్థితుఁ డైన పాకశా
సనుఁ డతివిస్మయంబుఁ గడుసంతసముం బొడమంగ సమ్ముఖం
బున నిలుచున్న నన్నుఁ గని పూని ధరిత్రికిఁ బొమ్ము విక్రమా
ర్కునిసుగుణమ్ము లేర్పడుచు రూపము గైకొనుమంచుఁ బంచినన్. ౬౬

ఉ. నే నిట వచ్చి యిచ్చటికి నీవును రాఁగల వంచు దుర్బలం
బైన గవాకృతిన్నిలుచునంతట వచ్చితి వింద్రుమాయ న
వ్వానయు గాలియుం గలిగె వ్యాఘ్రము పైఁబడుటయ్యె నన్నియు
*న్మానవనాథ యిన్నిటికి మానుగ నోర్చితి గాన మెచ్చితిన్. ౬౭

ఉ. నావుడు సమ్మదం బతిఘనంబుగఁ బొంగి యవంతినాథుఁ డో
దేవి భవద్విలోకనము దివ్యపదస్థితికారణంబు నా
దైవము గల్గెఁ జాలు వివిధంబగుసంపద నీశుభానుకం
పావిభవంబునం గలదు భవ్యుఁడ నైతి నటంచు మ్రొక్కినన్. ౬౮

శా. క్షోణీనాయక నేఁటి మెచ్చునకు నీ సాహాయ్యతిఁ గైకొమ్ము గీ
ర్వాణాధీశుఁడుఁ బొందలేని శుభము ల్ప్రాపించు నీకంచు న

* న్మానవనాథ సైచియభిమానము దాల్చితి గాన.

క్షీణోల్లాసముతోడ వచ్చు సురభిం జేపట్టి దీనాతుర
త్రాణాసక్తుఁ డతండు క్రమ్మఱి మహోత్సాహంబుతో వచ్చుచున్. ౧౯
ఉ. అంపెలు గట్టి చేత నొకయష్టి ధరించుచు నెత్తిపెండ్రుక
ల్చింపల వ్రేలఁగా ముదిమి జీవనరంబులు తక్కిస్రుక్కి యా
కంపిత మైనవత్సు మనుకంపకు హేతువుగాఁగఁ బ్రార్థనా
లంపటుఁ డయ్యు మేనికి బలం బొడఁగూడమిఁ గుందువిప్రునిన్. ౨౦
చ. కనుఁగొని యేల కుందెదవు కారణ మే మిది చెప్పు మన్న నో
యనఘ మహాదరిద్రుఁడ ననల్పకుటుంబికుఁడ స్వినష్టజీ
వనుఁడను జావఁగోరి యిట వచ్చితి దేమని చెప్ప నావుఁడు
న్ననమున నిట్టితెం పుడుగుమా యని రాజు కృపార్ద్రచిత్తుఁడై. ౨౧
క. నే వేఁడినకోరుకు లివి, గా వనఁగా రాదు గానఁ గారుణ్యముతో
నీవిప్రుని రక్షింపను, దేవీ పొమ్మనుచుఁ గామధేనువు నిచ్చెన్. ౨౨
ఉ. ఇచ్చి నభఃస్థలంబున సురేశ్వరుఁ డాదిగ దేవసంఘము
ల్మెచ్చఁగఁ దొంటిమార్గమున మ్రొక్కిలి వేడుకతో నవంతికి
న్వచ్చె నృపాలుఁ డిట్టి గుణవైభవ మింకిటఁ గల్గెనేని నీ
విచ్చట వచ్చు టొప్పు మనుజేశ్వర యుక్తము నీ వెఱుంగవే. ౨౩
క. నావుడు విని యుజ్జయినీ, భూవల్లభుసద్గుణములు పొగడుచు హితులన్
సేవకుల వీడుకొని భో,జావనివల్లభుఁడు నిజగృహంబున కరిగెన్. ౨౪
వ. మఱియును గతిపయదినంబులు జరిగిన. ౨౫

—। ఇరువదియేడవబొమ్మకథ ।—

క. అక్రూరవరదు రణరం,గక్రీడాశమితవిమతుఁ గమలారమణుం
జక్రీశ్వరపర్యంకుని, జక్రాయుధభరణు దుగ్ధసాగరశాయిన్. ౨౬
మ. అతితాత్పర్యమునం దలంచుచు నిలింపాధీశభద్రాసన
స్థితికై సంపద పెంపుమీఱఁగఁ గృతాశీర్వాదభూనిర్జరా
న్వితుఁడై భోజవిభుండు డగ్గఱు నెడ న్వీక్షించుచు న్సత్తవిం
శతమద్వారము నొద్ద బొమ్మ సుజనాశ్చర్యంబుగా నిట్లనున్. ౨౭
ఉ. పూతచరిత్రు సాహసవిభూషణుఁ బోలఁ జరించుచోట దుః
ఖాతురుఁ డైనవాఁడు తనకబ్బినయోగికిఁ బాత్రుఁ డంచు నే
జాతివిభేదము న్గుణవిచారము సేయక యిచ్చునట్టి యా
దాతృగుణంబు లేక వసుధావర నీ కిది యెక్క శక్యమే. ౨౮

శా. పాత్రాపాత్రవివేక మంచు ధనలోభం బెక్కడంజేయు నీ
ధాత్రి న్నీతులు గల్గఁగాక ఘనచింతాఖిన్నుఁ డౌవాఁడె స
త్పాత్రుం డంచు నెఱుఁగు టొప్పు ననుచుం దత్పాలదానంబుల
న్మిత్రత్వంబు వహించు సర్వజనులు న్మెచ్చంగ వాఁ డెల్లెడన్. ౨౯

మ. వివరింతు న్వీను తద్గుణంబు లఖిలోర్వీనాథసంసేవ్యుఁ డ
య్యవనీపాలకుఁ డ్యోక్తరుండ పరదేశాలోకనాసక్తి యు
త్సవమై సొంపు నటింపఁ గ్రుమ్మరుచుఁ బ్రాసాదోజ్జ్వలం బైన చం
ద్రవతీదుర్గము గాంచెఁ *గాంచి కెనయై రాజిల్లుచు న్నుండఁగన్. ౩౦

ఉ. ఆపుర మద్రిమీఁద వివిధావరణంబు ననేకలోకసం
దీపితమధ్యమం బనుగతిప్రకటీకృతసోమసూర్యవీ
థీపరిణాహరమ్యము నతిస్థిరభూభృదుపాశ్రయంబునై
శ్రీపతియాజ్ఞనుండు నది రెండవయబ్జభవాండమోయనన్. ౩౧

ఉ. ఆనగరంబు సొచ్చి నవహర్మ్యనిరంతరరమ్యవాటికం
బై నవణిక్పథంబున ననంతసువస్తుసమూహదర్శనే
చ్ఛానిరతిం జరించి మణిసంఘటితంబగు న్యోక్తదేవతా
స్థానముఁ జేరి భిక్షుకవిధంబున నచ్చట విశ్రమింపఁగన్. ౩౨

సీ. చెంగావి వలిపెంబుఁ జెలువార ధరియించి దలముగా మేన గంధంబుఁ బూసి
తిలకంబు కస్తూరిఁ దీర్చి జాదులఁ గలిగొట్లలఁ బొడవుగాఁ గొప్పు పెట్టి
కందుదుప్పటిగప్పి యందియ డాకాలఁ గీలించి పువ్వులకోల వట్టి
నిద్దమౌ కుచ్చుల †యుద్దాలు కిఱ్ఱని మ్రోయఁగా నుల్లాసమునఁ జెలంగి
నలువురేవ్రుసంగడీలెలమితోడఁ, బోఁకలాకులు ‡నోడిలోనఁబోసికొనుచు
జాణతనముననట్టహాసములు నొలయఁ, బెచ్చురేగుచుఁగోలు వఁగా వచ్చె నొకఁడు.

క. వచ్చి గుడిసొచ్చి యుండఱు, దిచ్చులు తనతిండికొఱకు [1]దీపులు వెట్టన్
మెచ్చుచు వేడుకయాటల, నచ్చోటం బ్రొద్దుపుచ్చి యల్లన మగిడెన్. ౩౪

క. మఱునాఁడు పెదవు లెండఁగి, నెఱిచెడి వదనంబు వాడ [2]నిస్సత్త్వముతో
గుఱుగోఁచి గట్టుకొని క్రమ్మఱ వచ్చెన్వాఁడు దుఃఖమలినాకృతియై. ౩౫

---

* గాంచికి సదృశంబై వెలుఁగొందఁగన్-గాంచికి సమానంబై వెలుఁ- † ఉద్దాలు= చెప్పులు. ఉద్దాలు మ్రోయఁగా నుల్లాసమున బోకి రేయుయ్య జేరి- ‡ నోటిలోఁబోసికొనుచు.
[1]దీపులువుట్టన్. [2]నిఃసత్త్వముతో.

గీ. వచ్చి వెచ్చనూర్చి యచ్చోటఁ గూర్చున్న, వానిఁ జూచి మనుజవల్లభుండు
నీవు నిన్న రమ్య మావేషమున వచ్చి, నేఁ డిటేల వచ్చినాఁడ వనిన. ౮౯

సీ. చెప్పిన దీన నే సిద్ధియగా నట్లయ్యె నడిగిన నాకిది యడఁపనేల
మేటి జూదరి యన వాటమౌ తివ్రుటమై నాడుచుండుదు నే నహర్నిశంబు
దృష్టియేమఱక [1]సందియు జోగరంబును దిగయును గాళనాఁ దేటపడిన
యచ్చులలోన నే యచ్చైనఁ గైకొని మాటలాడిన యట్లు కేటుగలుగఁ
దలఁపుగతి వచ్చుఁగోరినదాయమనఁగ [2],శకునిజూదమువీనియచ్చొకటియనఁగ
గెలుపునాదిగ నొప్పుచు గెలుబవేర్చి, యెల్లపిడికిళ్ళు విడిపించియేనకొందు.

క. ధనము గలుగఁ జూచి తమకంబు పుట్టించి, మొదల గెల్వనిచ్చి పిదపగెలిచి
నలువు రౌననంగ బలవంతు నైనను, నిలువనాఁగికొందు [3] నిమిషమునను.

క. చతురంగంబున నే నతి,చతురుఁడఁ గరితురగమంత్రిశకటభటప్ర
[4]స్థితి పరహస్తము సేయుదు, క్షితి మెచ్చఁగ రాజు బంటుచేఁ గట్టింతుఁ. 

క. ఎక్కడఁ గోరిన దాయము, లెక్కువతక్కువలు గాక యే తేరంగా
నెక్కటి నెత్తమ్మున గొ, మ్మొక్కటియును నాడ నేన యొక్కటిఁ జూమ్మా. ౯౦

క. తగులు విరి యైనఁ గనుమె,చ్చుగ నాడుదుఁ బులుల మూఁటజూదంబులలో
మిగులఁగ నేర్పరిబాగిడి, తిగుటఁ సొగటాల నే నతిప్రౌఢుండఁ. ౯౧

ఉ. మేదిని నిట్లు జాణలకు మెచ్చగు నాటలు నేర్చువారికే
నాది యనంగ నొప్పుచు నహంకృతి నివ్వదు దర్పనాడి యా
జూదమునందుఁ జిక్కి విరసు ల్నను నవ్వఁగ మేనివజ్రభూ
షాదిసువస్తువు ల్గెలిచినాతని కిచ్చి వివర్ణ మొందితిఁ. ౯౨

ఉ. దైవబలంబు లేమి గతి దప్పిన నర్థము గోలుపోయితి
న్నావుడు బుద్ధిగా దని మనంబున కింపు జనింపఁ జేయ ను
ర్వీవరుఁ డిట్లను న్వినుము వీజేఁడిచేఁతలు మాను మేదినిఁ
దేవతల న్భజింపు సుగతిస్థితులొక్కట నీకుఁ జేకురుఁ. ౯౩

క. †ధనమును సత్యము శౌచం, బును నాదిగఁ గోలుపోవు భువిదుర్వ్యసనం
బని యెన్నఁబడ్డ జూదమ్మున బ్రుంగుడు వంగుడౌటఁ బొందిది యగునే. ౯౪

[1] సందియు జాగరంబును దిగయునుగరయునా-సంటయు జాగరంబును దీగయుంగరము నై దిటబడిన. [2] ద యనే శి- [3] నాఁచికొందు [4] స్థితిపరహస్తము- †ధనము యశమును సత్యంబును... బుర్రింగుడుబుర్రింగుడౌట- బ్రుంగుడు మగ్గుడౌట.

క. జూదమున నలుఁడు చెడియెను, జూదంబున నట్టిధర్మజుండును జెడియెన్
*జూదమున ధాతువాదము, వాదంబునఁ దొడరఁ జేటవశ్యము గలుగున్.
ఉ. హితుని తెఱంగునన్ హితము నిష్టముఁ జేకుఱ బుద్ధి చెప్పితి
న్మతిఁ బరికించి దుర్వ్యసనమగ్నుఁడవై చెడకుంటి వేని సు
స్థితి గొనఁగూడు లోకమునఁ దేఁకువయుం జెడకుండు నన్న నా
†కితవవరుండు నవ్వి యది గేలిగఁ జేయుచు బల్కెఁ బ్రౌఢుఁడై. ౯౯
గీ. ద్యూతకేళిరసము త్రోవ యెఱుఁగక, పలికెదీవు వెడఁగుభావమునను
‡వలనుగల్గి వాఁడఁ జెలమనీరునుమ్రాడ్డి, దీన నర్థ మొదవు తెరువు పుట్టు.
క. ధనలాభంబుఁ బురాణము, వినికియు వాద్యంబు యోగవిద్యయు శాస్త్రం
బును సంగీతముఁ గావ్యం, బును నాటకములును జూదమున కెనయగునే.
క. గెలుపుతమకమునఁ జిత్తం, బలరంగాఁ గపటజూద మాడక యెవ్వం
డలసుఁడయి చనియె భువి సి,న్నులజన్నుఁడు వాఁడె కాఁడె పసరము భంగిన్.
క. [1]ఒకరూక వట్టి పదివేలకు నొడ్డుచు నాడినట్టిలాభము గరద
ప్పకయిత్తురుఁ గొండ్రనువరు, లకటా జూదంబులోన నన్నృతము గలదే. ౧౦౦
ఉ. ఆట జయంబుఁ జేకొసిన నర్థము చేకుఱ దాన మేటిగా[2]
నోటమిఁ జిక్కి ద్రవ్య మిడనోపని పేదల కడ్డమాచు మా
ఱాట భజింప ధర్మ మగునా తన మోక్షము గల్గుఁ గావునం
దోటికిఁ జూచువార లిది దుర్వ్యసనం బన నమ్మవచ్చునే. ౧౦౧
ఉ. హితభావంబున బుద్ధి చెప్పితివి నాకిష్టంబుగా దాట నం
తతము నన్నంతసమందఁ జేయ నొకచో దైవంబు దప్పించినన్
మతి వేలొండుల కక్కునే ధనము సంపాదించెఁ బూర్వంబున
న్నతిమంతుం డనురాజు బుద్ధిఁ జని సన్మానంబుతో నుండెనే. ౧౦౨
ఉ. నావుడుఁ దత్కథావివరణంబునకుం జెవి యాని భూవరుం
డావిధ మేర్పడం దెలుపు మన్న దురోదరశీలుఁ డిట్లనున్
దేవసమానుఁడైన జయదేవుఁడు నా ధర యేలుచుండె ర
త్నావళిసంజ్ఞ నొప్పిన మహానగరంబున ధర్మశాలి యై. ౧౦౩

* జూదమునం జాఁబూనడవాదంబున- † కితవరుఁడల్లనవ్వి- ‡ వలనుగల్గియాడ- 1ఒక మాడకట్టి... శారదప్పక- గొండ్రిండ్రఁ, గాఁడ్రినడుడు- 2దానగామమా- దానదానగాదు పెరోటమి.

చ. అతనికిఁ గాంతిరేఖ యనునంగనకుం బ్రభమాంశకన్యకఁ డౌ
సుతుఁ డుదయించి బాలుఁ డగుచు న్నయశాస్త్రము లాగమంబులుం
గృతులుఁ బఠించి యోగములకీ లోకయింత మెఱింగి సర్వస
మ్మతమగు నేర్పుకల్మి మతిమంతుఁడునాఁ బరఁగెం బురంబునన్. ౧౦౮

మ. అతికాలంబునఁ బెద్దయై నృపుఁడు పుణ్యారణ్యవాసంబు ప్ర
స్తుతమైన న్నయభూషణుం డను సమాత్యుం బిల్చి తత్సన్మతి
న్సుతునిం బట్టము గట్టి యేగ నట నశోకప్రభా నామ్యుఁ డౌ
మతిమంతుం డిల యేలుచుండెఁ గనసామ్రాజ్యంబు పూజ్యంబుగన్. ౧౦౯

క. రత్నాకరమేఖలఁ దన, పత్నిగఁ జేపట్టి సుగుణబాహురుఁ డనఁగా
రత్నావళిలో నాయక, రత్నంబై తేజరిల్లెఁ బ్రజ రంజిల్లన్. ౧౦౬

క. ఱేలు నిగూఢాకృతితో, వాలు సహాయముగ లోకవార్తలుఁ గీడు
న్మేలును వరయుచుఁ దిరుగఁగ, బాలుని నొకనాఁడు మంత్రి ప్రార్థనచేసెన్.

క. మేదినిలో నీనడవడి, యాదినృపాలకులచరిత మైనది నాకుం
గాదనరా దొకగతి నిది, గాదసియెద నాత్మ నొంపుగాఁ దలఁపకుమీ. ౧౦౭

గీ. నేఁడు చెప్పవలసె నృపుఁడ నీజాతక, మడుగునాఁడు బుధుల కడను వింటి
వినుము మొదలియంశమునఁ బుట్టినాఁడవు, చోరశిక్ష నిన్ను సోఁకుననిరి. ౧౦౯

క. రజనిసమయములఁదిరుగకు, సుజనులతోఁ బొత్తుసేయు సోమకళాంకు
న్భజియింపుము హితులను మముఁ, బ్రజలను జేపట్టుమిదియ ప్రార్థనమాకున్.

గీ. అనుడు బాలనృపతి యూఁగాకయుపిదియొండు, బుద్ధిఁజూచి బ్రదుకుపొందుగాదు
గామకోపలోభగర్వమత్సరమోహా, ములనెకాని *రాజ్యబలముగొనదు.

క. కామక్రోధాదులు నిస్సీమముగా వుపవకున్నఁ జేటుగు నొకచో
నేమునినై యుండఁగ మఱి, నామీఁదను జోరదండనం బేల యగున్. ౧౧౨

మ. ఇది తప్పంజను టొప్పనంచు నపురే యేకాకియై యేగి భూ
తదయాళుం డనుమానిచేత శుభతత్త్వజ్ఞానుఁడై యంబికా
స్పదమధ్యంబునఁ బెక్కునాళ్లు పవనాభ్యాసంబుతో నుండె ను
న్మదసారంగకురంగసంఘుపరిగణ్యంబౌనరణ్యం బులోన్. ౧౧౩

క. పోఁడిమి చెడియును దనమది, వాఁడిమి చెడనీక లబ్ధవైరాగ్యుండై
వాఁడతినియమంబునఁబదు, †మూఁడేఁడులదాఁక ధ్యానముననుండంగన్.

---

* ములనెకాదు రాజుబలముచనను. † మూఁడేఁడులదనుక- మూఁడేండ్లందాఁక.

మ. ఒకనాఁ డేగురుదొంగ లంతికమునం దొప్పారు మందారనా
మకమౌ దుర్గము లీల నేలుచు మహాక్ష్మాపాలుఁడౌ జీవర
త్నుకకన్యాసదనంబు కన్న మిడువాంఛన్ వచ్చి యద్దేవి క
త్యకల కం బగుభక్తిభావమున సాష్టాంగంబుగా మ్రొక్కుచున్. ౧౧౫

క. లోకేశ్వరి నీకృప నీ, క్ష్మాకాంతుని కూఁతురగు ప్రకాశినిసొమ్ము
ల్లాకట్టిన నాదలరెదఁ, నాకల్పము నీకు నిచ్చి యరిగెదను చుమీ. ౧౧౬

క. అని కానికె మొక్కొని చన, ఘననాథుఁడు మ్రొక్కెఁ దనను దిక్కుల నిండెన్
జనులు పదు లుడిగి రారెను, లనువరులై తిరుగఁ జొచ్చి రానగరములోన్.

మత్తకోకిల. గాలిచీరయు నొప్పిబూడిద గడ్డగోరుచు గొంకియుం
గోలయు న్వెలుగాన్పుపుర్వులచ్రోవి ముంతులబంతియున్
మైలమొంతుల కొయ్య కత్తెర మూటుగన్నపుఁగత్తియు
న్నీరదింతులు నల్లపూఁతయు నేర్పుతోడుగ మ్రుచ్చులున్ ౧౧౮

క. చప్పుళ్లాలించుచుఁ దమ, చప్పుళ్లడఁచుచును జొచ్చి సందులలోనం
జొప్పెఱుఁగకుండ *నేగుచు, తెప్పలు గూలైనడాఁగుచింపుచుఁ బురిలోన్

గీ. ఉలుకు మ్రగ్గువంత నొకచోట మ్రొగ్గల, యల్లిమొదలకుండి †యన్నకదుపు
కొదవియంతనంత గొదుగుచు లోపలి, మెలఁకు వగసి ‡కోటచులుక దాఁటి.

గీ. పాలెమున్నవారిపై నొప్పిబూడిద, మందు చల్లి పెద్దమగులు కొంత
కూలఁ ద్రవ్వి రాచకూఁతు రుండెడిమేడ, కత్తిరించినట్లు గంటు వెట్టి. ౧౨౧

క. తోడిదొడిఁ గ్రోవులపుష్పల, కడివి దివియ లార్చి గంటి వెలుఁగాలోనం
బడకుండఁ [1]జెలులుమాటఁగ, నొడయని కియ్యమలుకు లేక యొకరుఁడు సొచ్చెన్.

గీ. అచట నూర్పులరసి యాబాల నిద్రించు, టెఱిఁగియొయ్య డాయనేగి వాఁగు
మీఁలఁ బుడికిపట్టు జాలరికై వడిఁ, బుడికి పుచ్చుకొనియెఁ దొడవులెల్ల. ౧౨౩

సీ. అన్నియు నాలకు నందిచ్చునప్పుడు ముందు స్వయంవరమున కనుచు డాఁచి
దండియపై నిడ్డ తపనీయమాలిక భుజము సోఁకిన దానిఁ బుచ్చుకొనుచుఁ
గన్నంబు వెడలి సంగడికాండ్రఁ గూడిన నందఱు నుల్లాస మతిశయిల్ల
దుర్గంబు వెలువడి దూరస్థలంబున సొమ్ముల తరబడి చూచునపుడు
వెనుకఁ బురములోన ఘనముగా అంతయ్యె, నారెపులునుదివియ లందికొనుచుఁ
గల్లపుట్టె ననుచు నెల్లదిక్కుల జాడ, లరయఁ జొచ్చి §రతివిహస్తులగుచు.

---

* నీగుచు † యన్నకరవుకదిలి- యంతిలేచి- ‡ కోటముఖ దాటి- [1] కాలమాటుగ- చెయ్యి మాటిడి § రతిభయార్తులగుచు.

క. ఆకలకలమున నిలువక, యాకులులై పసిఁడిపేర యధికం బనుచున్
లోకేశ్వరికై గుడియా,వాకిటఁ బాఱుచును లోనవైచిరి ముచ్చుల్.

క. ఆపసిఁడిపేరు గుడిలోఁ, దాపసుఁడై నిష్ఠ నున్న ధరణీపతికం
ఠోపాంతంబునఁ దగిలెం, బాపంగా రానికర్మబంధము భంగిన్. ౧౨౬

చ. తలవరు లంతలోఁ బ్రతిపదంబును జాడలు పట్టి వచ్చుచున్
బలబలఁ దెల్లవాఱ గుడిప్రాంతము డగ్గఱి యాతలోన ని
*శ్చలనిజగాత్రుఁడై నియమసంస్థితుఁడౌ మతిమంతుఁ జేరి త
ద్గళమున వ్రేలుచున్న నవకాంచనమాలికఁ గాంచి యుగ్రులై. ౧౨౭

ఉ. ముచ్చిత? రాచసొమ్ము లివి ముచ్చుగ నన్నియుఁ దెచ్చి మౌనివై
యిచ్చట నున్నఁ బోవిడుతుమే వినఁ జెప్పుము తోడిదొంగ లిం
కెచ్చట నున్నవార లని యీడిచి చేతులు గట్టి మోఁదుచుం
దెచ్చి కడంకతో వసుమతీపతిముందటఁ బెట్టి రాతనిన్. ౧౨౮

సీ. జీవరక్షకుఁ డను నీవు జీవంబు వోనాడక చెప్పరా తోడివారి
నెక్కడనుంచితి తస్కరసొమ్ములు తెమ్మని కొట్టించి ధృతి యడంచి
యొకయుత్తరంబు నీయక యున్నఁ జంపింపఁగడఁగియుఁ దనపేరికడిమి దలఁచి
†కోపించి కాల్సేయి గోయించి వెడలించె నాలోననొకవైశ్యుఁ డతని బ్రోవఁ
గరుణ నుడుకునూనె గాచించి వగయూర్చి, కూడునీళ్లు నొసఁగి వాడుఁదేర్చి
పాటిగుడిసెనొక్కచోటఁ గట్టించి యుం,చునిచ్చి దినమునరయుచున్న నతఁడు.

క. ‡తనజన్మఫలము దప్పునె, తను వెడలినమీఁద నైనఁ దప్పదు నేఁ డీ
యుభవమునఁ దీర్చెదనని, మనమునఁ దలపోసి యాత్మమరణంబుడిగెన్.

శా. ఆవైశ్యోత్తము ప్రోపునన్ బ్రదికి పుష్టాకారుఁడై రాత్రి నా
నావైచిత్రి ననేకరాగముల గానం బింపుగాఁ జేయఁగా
దేవస్త్రీక్రియ మేడనున్న నృపపుత్రీరత్న మాలించి కా
మావేశంబు భజించి దాది నటకుం ¶బ్రార్థింపఁ బుత్తెంచినన్. ౧౩౧

సీ. అది వచ్చి యాతని యాకార మీక్షించి మది రోసి క్రమ్మఱ సుదతిఁ జేరి
యిలఁగల రాజపుత్త్రుల నెల్ల మెచ్చకయుండి నీ విప్పు డామొండివానిఁ

---

* శ్చలమునివేదయోగమున సంస్థితు † గొంచుచు నతనికాలుంజేయు గోయించ— రోజుచు నతనికాలుంజేయి. ‡ జననఫలము దప్పునె యీ- ¶ బ్రార్థించి—న్మర్థించి.

దెమ్మని పుచ్చితి కొమ్మ నీవెఱుఁగవు నగుఁబాటు గాకున్న జగములోన
ననవుడు నమ్మక యాబాల తానభిసారికాకృతి గూఢచారి యగుచు
వచ్చి చూచి దుఃఖవహ్నిచేఁ గ్రాఁగుచుఁ, దెలివి సెడక దేహదీప్తి మెఱయ
నఱకఁబడిన పసిఁడి తెఱఁగున నున్నయా, ధీరచిత్తుని జయదేవసుతుని.

క. చూచి తను మఱచి పైఁబడఁ, జూచిన నావాది నిలిపి క్షోణీపతికిన్
నీచందము చెప్పి తదా, లోచితగతి నితనిఁ గూడు టొప్పుఁ గృశాంగీ.

వ. అదియునుం గాక. ౧౩౪

క. మును నీవు స్వయంవరమున, కని డాఁచిన కనకమాలికాభరణం బీ
తని ముట్టి వచ్చెఁ గావున, నొనరినపతి యితఁడె కాఁగ నొప్పుం బదమా.

చ. అని మగిడించినం దిరిగి యంతిపురంబున కేగి మీన కే
తనుఁ డభిమానముం దగవుఁ దాల్మియు సిగ్గు నడంపఁ దొంపునన్
జనకుని వేఁడి నీవు ననుఁ జంపినపాపము నొందు వాఁడ వీ
పని కడచేసితే ననుచుఁ *బ్రార్థన యేర్పడఁ జేసి మ్రొక్కినన్. ౧౩౬

మ. అకటా పేరుచు బెంపు సొంపు నతిరమ్యాకారముం గల్గువా
నికి నే నిచ్చెద నంచు గారవముతో నిన్నుంచ నీ విట్లు వం
శకళంకం బొనరించి తీవు మొదలెంచం గోర వీమోడివా
నికి మోహించితి మాకుఁ జిచ్చిడితివో నీవేల నేమేటికిన్. ౧౩౭

క. అని పదరు టిట్యుకోలుగఁ, జని సఖులును దాను వెఱపు సమయించి ప్రకా
శిని మతిమంతుని దోడ్తేని, తనమేడకుఁ †దెచ్చెఁ బ్రజలు దను నవ్వంగన్.

గీ. తెచ్చి జలకమార్చి దివ్యాంబరంబులు, గట్టనిచ్చి మంచిగంద మలఁది
యిష్టభోజనమునఁ దుష్టి గావించి యా, కొమ్మ తన్ను నతనిసొమ్ముఁ జేసె.

వ. అంత. ౧౪౦

క. వెఱ పుడిగి యతఁడు రతికళ, లెఱుకపడం బాదలు తివుట హృదయము గరఁగన్
నఱకంబడియును జనిగల, చెఱకు క్రియం దీపులుట్టఁ జెలువం గలసెన్.

వ. ఇట్లు కలసి సతిపతు లుండునంత. ౧౪౨

క. ఒకనాఁటిరాత్రి తేజః, ప్రకటాకృతు లిద్ద ఱనిలపథమున డిగి మే
డకు వచ్చి నిలిచి రాబా, లికపతి పానుపుననుండి లేచి తలంగన్. ౧౪౩

* బ్రార్థననేర్పడఁ జెప్పిమ్రొక్కినన్. † నేగ,

సీ. నిలిచిన వారి యుజ్జ్వల దివ్యతేజంబు చూచి దిగ్గనఁ దాను లేచి యచట
నిద్దఱఁ గూర్చుండ నిడి యర్చనము లిచ్చి యేల విచ్చేసితి *రెవ్వ రనుచుఁ
గార్యంబు నాచేతఘటియించు విఘటించు నీవెంతతా నెంతనిబువుమనుచుఁ
గలహంబు బుద్ధికిఁ గర్మంబునకు నైన నింద్రుండు మాన్పించియిటకుఁ బుచ్చె
నీవు నిర్ణయింపు దేవేంద్రునానతిం, ద్రోవరాదు శిక్షితుండ వీవు
బుద్ధిఘనమొ కర్మము ఘనంబొ చెప్పుమా, యేను బుద్ధిఁ గర్మ మీతఁ డనిన.

వ. అతఁడు విని బుద్ధికర్మంబుల కిట్లనియె. ౧౪౫

ఉ. ఎంతటివాఁడ నేను దివిజేంద్రునియానతి నన్నుఁ గూర్చి మీ
యంతటివారువచ్చినఁ గృతార్థుఁడ నైతి ఫలానువృత్తి మీ
పంతము మీ రెఱుంగరె శుభం బశుభంబును గూడి చేయుచోఁ
గొంతయుఁ గీడు లే దుభయకూటము గాదె ఫలంబు పట్టునన్. ౧౪౬

గీ. బుద్ధిదేవి నీవు పొందుగా ‡నిలువక, కర్మఫలము లెట్లు గదియు నైనఁ
దండ్రి కర్మ మీవు తనయవు మీతండ్రి, యెక్కుడైన నీకు నేమికొఱఁత.

క. దుర్మార్గునకును బుద్ధి స్వధర్మునకును విధికృతంబు తప్పదు "బుద్ధిః
కర్మానుసారిణీ" యను, మర్మము చెప్పుదురు నీకు మఱియొక తెరువా!

క. మును బుద్ధి ద్రోవఁజాలని, నను దృష్టాంతముగ నమర నాయకుఁ డిటకుం
బనిచె ననుఁ జూడ జగడము, పని లే దని యొడఁబడంగఁ బలికి వినతుఁ డై.

ఉ. చేటటుదప్ప లక్ష్మి నిరసించి వనంబున మానినైనచో
నాటునఁ గాలుఁ జేయిఁ జనునాపదఁ బ్రాణము తీపినుంట నీ
జోటియు వెంట వచ్చుటయుఁ జూడ నయుక్తము లైన వింక నే
పాటులఁ బెట్టఁ జూచెదవొ బాపు, విధీ! నిను మీఱ వచ్చునే. ౧౫౦

చ. అని వినయోక్తిగాఁ బలికినంతనె కర్మము బుద్ధియుం గడం
కను దెరువేది మాకనుచుఁ గైకొని యొక్కటి యాచు నిర్ణయం
బునకుఁ బణంబుగాఁ గడుఁ బ్రమోదముతో నమృతంబు దెచ్చి పో
సిన నతికాంతిగా నతని చేయును గాలును వచ్చెఁ జెచ్చెరన్. ౧౫౧

ఉ. ఈగతిఁ బ్రోచి వారు సన నీవల బాలిక యేగి హస్సపా
దాగమన ప్రకారము ప్రియంబుగఁ దండ్రికిఁ జెప్పె నాతఁడు

---

*రెవ్వరేమి, కార్యంబు నాచేత ఘటియింపఁగా మదిఁ దలఁచి వచ్చితిరది తెలుపు మనిన.
‡నిద్వడ, విద్వక.

స్వేగమ వచ్చి యల్లుని నవీనరతిప్రియుఁ జూచి యాత్మపు
త్రీగుణభాగ్యసంపద నుతించుచుఁ గౌఁగిటఁ *జేర్చె నాతనిన్. ౧౫౨

చ. అతనిచరిత్రముం దెలిసి యత్యనురాగముతో నతండు దా
సుతరహితుండు గానఁ దనక్షోణికి నాతని రాజుఁ జేసిన
న్నతి నతిహృష్టుఁ డౌచు మతిమంతుఁడు తత్పురి యేలుచు న్నిజ
క్షితి కరుదెంచి మంత్రికుల సేవితుఁడై సిరు లొందెఁ గావునన్. ౧౫౩

క. నీవెరవును నావెరవును, దైవగతిం గాని కొనకు దయ గలిగిన నా
త్రోవల నాడుచు నుండఁగ, నీ వర్థముప్రాపు గమ్ము హితభావమునన్. ౧౫౪

సీ. నావుడు నట్లకాఁ గావింతు నూఅను మని వాని ననిపిన యవపరమునఁ
బరదేశు లిద్దఱు భాషించుచో నొకఁ డిల యెల్లఁ గన్నారి యింద్రకీల
నగముపై నున్న మనస్సిద్ధి యనుదేవిఁ జూడ నైతిమి విశేషములను మనము
అష్టదిక్కుల నున్న యష్టభైరవులకు నష్టాంగరుధిరంబు లర్చనముగఁ
జేసి కంఠరక్తసిక్తంబు బలియిచ్చు, జనులకోర్కు లెల్ల శక్తి యిచ్చు
నమ్మఁడనుచుశాసనమువ్రాసియున్నది, † యెచటియాత్ర సేయ నరుగమకట.

క. అని పలుకఁగ వృత్తాంతము, విని విప్రుమహానుభావుఁడు విస్మితుఁడై వా
లును మగతనముం దోడఁగఁ, జనియె నృపుఁడు చనిన సన్యాసాదికి నెనయై.

చ. అట చని కాంచె భూమివరుఁ డష్టనసిద్ధితపోనుకూలముం
గుటిలకిటిద్విపారిమదకుంజర సేవితసానుమూలముం
జటులగుణచ్ఛటారటితసంయమిరక్షణపుణ్యశీలముం
గటకమణిద్యుతిప్రకటకందరకూలము నింద్రకీలమున్. ౧౫౭

చ. కని గిరిమీఁద నున్న గుడికిందువకుం జని యందుఁ దీర్థమ
జ్జన మొనరించి వచ్చి కొనసాగఁగ దేవికి భైరవాదికం
బునకుఁ బ్రియంబు సేయఁ దనమూర్తి వధింపను వేడ్క ఖడ్గమె
త్తినఁ గరుణాప్రసన్నయయి దేవత యాతని నడ్డపెట్టుచున్. ౧౫౮

ఉ. ఇచ్చకువచ్చినట్టివర మేమిట వేఁడుము కా దనాక నీ
కిచ్చెద నన్న ‡భూమివరుఁ డీవు ననుం గరుణించితేని యే
రొచ్చెముఁ జూడ కాడుచును నోడుచు నిర్థనుఁ డౌచునున్న యా
దిచ్చున కెల్లకాలము నతిద్రవిణం బొసఁగం దలంపుమా. ౧౫౯

*జేర్చెఁ జెచ్చెఁన్. †యెచటఁజూడఁబోదమనుచున్నట్లు. ‡నాకవలెనేశ్వరుఁడుం గరుణించితేని-

క. అని వేఁడి యతని కర్థము, తనియఁగ నిప్పించి సమ్మదంబునఁ బురికిం
జనుదెంచె విక్రమార్కుఁడు, తనతిరుగుడు సర్వజనహితంబై నెగడన్.

ఉ. వెంచలఁ జెర్వులన్ బడుల వెన్నెల రేగటఁ జోట నైన వం
చించక యొక్కచందమునఁ జిక్కులు మున్నుడఁ బంచినట్లు వ
ర్షించు నవాంబుదంబుక్రియ జీవనకారణ మాచు లక్ష్మి ప్ర
పించిన నెల్లవారలకుఁ బెట్టినయాతఁడె దాత గావునన్. ౧౬౧

క. నీ కింత దానచతురత, లేకుంకిని దీని నెక్కలేవనవుడు న
ట్లాకర్ణించి యతఁడు హితవాక్యము గొల్వంగ మగిడి లోనికిఁ జనియెన్.

శా. దుర్గానాయక మానసాంబురుహసంతోషప్రియాహంసు నం
తర్గాఢస్థితవైరిదానవవిభేదక్రీడనాప్రౌఢు స
న్మార్గారూఢమునీంద్రచింత్యనిజనామస్తోముని సత్క్రియా
స్వర్గౌకఃపతి నిందిరారమణుఁ గంసధ్వంసిఁ దార్క్ష్యధ్వజున్. ౧౬౩

శా. హస్తన్యస్తసువర్ణభూధరధనుర్జ్యాపన్నగాకర్షణో
దస్తాంభోనిధికన్యకారమణబాణజ్వాలాప్లుష్టదై
త్యస్తోమాత్రియపుర్గణస్థితకురంగాక్షీగణాగణ్యచ
క్షుస్తీక్ష్ణోదకశాంతకోపదహనున్ సోమార్ధసహస్రిక్షుణున్. ౧౬౪

మాలిని. దురితహరచరిత్రా తోషితాత్రేయమిత్రా
పరుషజనవిదూరా భక్తరక్షావిహారా
స్థిరతరనిజకీర్తి దేవతాచక్రవర్తీ
పురహరహరిరూపా బుద్ధసిద్ధస్వరూపా.

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్ర మహారాష్ట్రభూపాల రూపనూపురసుందరచరణారవింద సనదప్రోలిపుర వరాధీశ్వర వెలనాంటి పృథ్వీశ్వర రాజ్యసముద్ధరణ కొఱవి వెన్నయామాత్యపౌత్ర హారితసగోత్ర పవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజతనూజ గోపరాజప్రణీతంబైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు విక్రమార్కునిదివ్యసామర్థ్యంబును సర్వదాతృత్వంబును మతిమంతోపాఖ్యానంబును సాహసాంకు సర్వోపకారత్వంబు నన్నది దశమాశ్వాసము.

శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

—। ఏకాదశాశ్వాసము ।—

క. శ్రీసహితకంఠభూషణ, వాసుకిఫణరత్నరుచిరవపురర్ధకృతా
*వాసనిజతోషమయ గౌ,రీసఖ్యవిహారి నిందురేఖాధారీ. ౧

—। ఇరువదియొనిమిదవబొమ్మకథ ।—

మ. కడుభక్తి న్మదిలోన నిల్పుకొని లగ్నం బొప్పఁగాఁ గూర్చి పెం
పడర న్విప్రులు తన్నుఁ జేరి కొలువన్ హస్తానుకర్షంబు లే
ర్పడ నాభోజమహీవరుండు మఱియు న్భద్రాసనం బెక్కున
య్యెడఁ బాంచాలిక యడ్డపెట్టి మఱి సభ్యేష్టంబుగా నిట్లనున్. ౨
చ. ప్రియమున నిర్వరింపక గభీరగుణం బిటు లుజ్జగించి సం
శయ మగునుద్యమంబునకుఁ జాగిన నేల ఫలించు నీకు ను
జ్జయినినృపాలుభంగి నతిసాహసము న్సకలోపకారమున్
దయయును లేక యిచ్చుటఁ బదం బిడవచ్చునె భోజభూవరా. ౩
చ. అతనిగుణంబు లెట్టివని యానతి యిచ్చెదవేని నిల్చి నీ
మతి నికఁ నాదరించి వినుమా వినిపించెదఁ గొంతకొంత యు
ద్ధతపరిపంథికుంజరవిదారణసింహపరాక్రము న్నత
†క్రతుసుఖసఖ్యు నార్తహితకారణు నెట్లు నుతింప నేరుతున్. ౪
ఉ. యాచకపారిజాత మని యర్థులు దన్ను నుతింపఁ ద్యాగభో
గాచరణంబునం బరఁగి యబ్ధులు మేరగ నుర్వియెల్ల సం
కోచము లేక యేలుచు నకుంఠితవిక్రముఁ డై విదేశముల్
చూచుమనంబుతో నతఁడు జోగివిధంబున నేగి యొక్కఁడున్. ౫
గీ. గురిజపేరు లఱుతఁ గొమరారధరియించి, యడవిమొల్లలఁ గురులందుఁ జెరివి
పాఱుటాకులు మొలబాగుగాఁగట్టి యే, తెంచుచెంచుసతులఁగాంచికాంచి.
క. మాకందములును రక్తా,శోకములును జంపకములు సురపొన్నలు నా
లోకించుచుఁ బ్రియపడి నరఁ,లోకేశుం డొక్కవనములోఁ దిరుగంగన్. ౬

---

* వాసవయశోమనిజగా. † క్రతుసఖునార్తలోక.—నార్తమర్త్యహిత.

సీ. అతని ప్రతాపాగ్ని నవమానితం బైన పగిది బింబమునఁ దాపంబు వొదల
నంభోజహితుఁడు మధ్యాహ్నకాలంబున నిప్పులు వర్షించుచొప్పు దోఁప
సర్వజంతువుల కసహ్యంబుగా మహానగము లెడఁగ నెండ నిగుడఁజేయఁ
బలుచనయ్యెను జౌటిపట్టులు వేఁడిమిఁ గసవులు మొదలారఁగమరఁ జొచ్చె
విహగకులము తాము విహరించుతరువుల, కేగ కీరములను నీఁగఁ దొడఁగె
వడ ఘనంబు గాఁగ వాయువు వీతేర, జగము శూన్యమైన చంద మొందె.

క. ఆవేళఁ బేదచెంచుల, కావాసం బైనపల్లె ప్రాంతంబున ఛా
యావితతము లగు *పురుగుల, క్రేవఁ బరిశ్రమము దీర్ప క్షితిపతి నిలిచెన్.

చ. అట పరదేశికు ల్నలువు రధ్వపరిశ్రమఖేదఖిన్ను లై
నిటలములందుఁ బెంజెమట †నిల్వక చెన్నులు జాఱ నెండ చేఁ
గటముల రక్తకాంతి నధికంబుగ జొత్తిల దప్పి నోష్ఠపం
పుటములు వాడఁగా వగరుపుట్టఁగ వచ్చిరి వెచ్చనూర్పుచున్. ౧౦

క. వారిం గైకొని శీతల,వారిం దృష దీర్చి గారవముతోడ ఫలా
హారంబు లొసఁగి తుష్టిరి,హారం బొనరించి యలఁత యంతయుఁ దీర్చెన్.

క. సమనంతరంబ మీ రీ, క్రమమున బెట్టులయునేల ఘర్మాంతపరి
భ్రమణమున నింత పుట్టునొ, యిమతులు వధియింపఁగడఁగి వెసదగిలిరొకో.

క. నావుడు నొక్కరుఁ డాతని, భావజ్ఞుం డగుచు మిగులఁ బ్రణుతించి నిజా
జీవ మెఱిఁగితి వల్లా, నావిధ మేర్పడఁగ విను భయంకర మరయన్. ౧౩

క. ఈతల మూఁడామడలం, దాతతముగ మాల్యవంత మనుగిరి మెఱయున్
వేతాళనగర మనఁగఁ గి,రాతేశ్వరుఁ డేలునొకపురం బున్న దటన్. ౧౪

చ. దయ యొకయింత లే దచట ధర్మము పేర్కొనరాదు ప్రాణసం
శయము విదేశి కయ్యెడ రసాలవనాంతమునందు శోణిత
ప్రియ యను నొక్కదేవత యభీష్టవిధాయిని భీషణోన్నతా
లయమున నుండుఁ గొండరికులంబున కప్పుడు సంటివేలు పై. ౧౫

ఉ. ఏము విదూరయానమున నెంతయుఁ జిక్కి యనంతరంబ వి
శ్రామపదంబు గోరుచు రసాలసుశీతలమైన దేవతా
ధామము చొచ్చి చండికకు దండనమస్కృతు లాచరించి యా
సీమనె యుంటి మొక్కవలచేరినపక్షులభంగి నజ్ఞతన్. ౧౬

---

*వృక్షవిశేషము. † నీరుబిందువులజాఱు.

క. ఆమెడ నగరము దెస న,న్యాయుతఁ బోసిక ప్పుఁ డరిక్షుఁడు వే
డాయుచు మెడగట్టుం డపి, కూయుచఁ బెను అంతు పుట్టి గుండియుండరన్.

చ. చందనకుంకుమార్ద్రఘనసారసవాక్షతపాత్రహస్త యై
సుందరి యోర్తు భూమనుజపుణ్యలక్ష్మియు నవ్వలక్ష్మి పోలిక
న్నందఱ నేగుదెంచి గుడిమోసలఁదూఱుము మస్సుఁ గాంచి చూ
డ్కిం దయ దొంగలింపఁ బలికెం బలుకు ల్లడి కింపుపుట్టఁగన్. ౧౮

చ. వెలువక యున్నవార లిట వెక్కితనం బిది గాదె కొండనుల్
చులు కొంకయింత లేక *మనుజుం డమదేవత కింక నిత్యముం
జెలు పొనరింతు రిప్పుడది †సేకివిదేశులఁ బట్టుచున్నవా
రెలుఁగఁగ జెప్పితి న్నడలి యేగుఁడు ప్రాణము పక్తె గల్గినన్. ౧౯

చ. అనవుడు నేము నాత్మహృదయంబులు త్రుళ్ళి తల్లడింపఁ జ
య్యన వెలి కేగి వాకిట భయంకర మైనఁ దదీయపక్షియుం
బునఁ గలుకోట మెక్కి సురపాన్యలు నేపిల మున్నతోటలోఁ
గనుకనిఁ బాఱి వచ్చితిమి నచ్చఱి చూపుడు బన్నడించుచున్. ౨౦

మ నడుము న్నిల్వఁగనోడి యూరములలోన న్నన్తె గంటెం దడం
బడుచు న్లేమచు రెంపయోజనములం బ్రాణాపదం బాఁటి గా
అడవి న్నీరముపట్టు గానక నిరాహారవ్యసనం బెక్కి యి
క్కడఁ బుణ్యాత్ముని నిన్నుఁ గాంచితిమి సౌఖ్యం బయ్యె భాగ్యంబునన్. ౨౧

క. పోమెక మిఁక నీవా, కోయిల నగరంబు పొంతకుం జనవల ద
న్యాయులు వాం డ్రని చెప్పదుఁ, గోయిని కుతుకమున జననిభునం డిటకదలెన్

ఉ. అంతటఁ గాంచె నాతఁడు నిరంతరపక్వఫలప్రసూనని
శ్చింతము రామపాదసరసీరుహవిన్యాసితాంతరస్వప
ర్యంతము భూర్జపత్రలిఖితోపగతోత్సుకకిన్నరీ ప్రియో
దంతము పుండరీకహరిదంతదురంతము మాల్యవంతమున్. ౨౩

క. ఆపర్వతంబు చేరువఁ, బాపాత్ములకెల్ల నునికిపట్టగుపుర మా
భూపాలుఁడు గాంచి తదీ, యోపాంతవనంబులోని కొయ్యన నేగెన్. ౨౪

సీ. అచ్చట నొకసరోజాకరంబునఁ గృతస్నానుఁడై దేవతార్చనకు నేగి
నిచ్చలుఁ గ్రొత్తయౌ నెత్తుట జొత్తిల్లు రంగంబు గల గుడి రాజుచొచ్చి

* మనుచుం † జోగివిదేశులఁ-

ఖడ్గంబు మాతులుంగఫలంబు నభయంబుఁ బునుకయు నంకుశమును వరంబు
నురియయు సూత్రంబుఁ గరములధరియించి శోణిత ప్రియయున్న సొంపుచూచి
యుగ్రదేవత యని యూహించి తలఁకక, రక్తపుష్పము లనురక్తితోడ
నొనరఁ బూజచేసి వినుతించి ప్రణమిల్లి, యచటఁ గొలిచియున్న యవసరమున.

వ. ఆనగరంబుదెసనుండి దిమ్ము రేఁగినయట్లు *తూఁగొమ్ములుఁ బుష్వనం గ్రోవులునుం దప్పెటలును డక్కలును బెక్కువిధంబుల దిక్కులు చెవుడుపడు పుచు మ్రోయ నవ్వాద్యరవంబునకు బాసటయై తమ యార్పులుం బెడ బొబ్బలును గిరిగహ్వరంబుల నుపబృంహితంబులుగా గంధపుష్పార్చితుం డగు నొక్కదీనుని నడుమ నిడుకొని కేలుచ †కాసకోలలు మెఱయించుచు బరికెతలల కలకుఁగొండదములు పనుదెంచిన నప్పరమ కారుణికుండు. ౧౩

ఉ. దీనుని నేటి కిచ్చటికిఁ దెచ్చితి రింతట దేవి మెచ్చునే
హీనుఁడు దుర్బలుండు జడుఁ డేడ్చెడి వీఁ డవలక్షణుండు మీ
రీనరుఁ దెచ్చి చూపి జగదీశ్వరి నిట్లడికింపఁ జూతురే
యేనుఁగు చిక్కెనేని మఱి ‡యెంపలిచెట్టునఁ గట్టవచ్చునే. ౧౪

క. వీనిం బోవఁగనిం డిదె, నే నుత్తమకులుఁడ మాంసనిబిడుఁడఁ బ్రియస
న్మానసుఁడ నన్ను నరబలి, గా నిచ్చిన దేవి మెచ్చుఁ గరుణం బ్రోచున్. ౧౫

వ. అని యద్దేవికి నుద్రేకంబు పుట్ట వాని నిరసించి తాను మొయిగొనిన నాబోయలు నీకొండీనినే చంపించుట మే లని వానిని విడిచిపుచ్చి యతనికి నట్ల గంధపుష్పాక్షతాదు లిచ్చి దేవిచేరువ గట్టుని యతని ముందట నిడి తలంగిన. ౧౬

గీ. మెచ్చుగాఁగ నిట్టి మొకము ॥సాళించెద, ననుచుఁ జండిమంత్ర మొనరఁ జెప్పి
పూజకుం దొకండు భూమీశుతల ద్రుంప, బెడిద మైనవాఁడి యడిద మెత్తె.

క. అతని ప్రభావమునఁ బరా, హతమై తద్గుణము మెచ్చి యయ్యెడ వాదే
వత యడిదము గొని మతినా, తత మగుకోపమున వానితల దెగ నడిచెన్.

శా. ఆపాపాత్ముని నట్లు ద్రుంచి నవరక్తాస్వాదన ప్రీతయై
భూపాలోత్తముధర్మముం దయయుఁ దెంపు న్మెచ్చుచుం బ్రేరభూ

---

* తూఁగొమ్ములనుం బుష్వనగ్రోవులనుం దప్పెట్లుం దిండ్లును ఢక్కలును(దిండ్లును అనుటకు, నుంట్లును అనియు) †కాసలతో గొలకలు మెరయిం- ‡ఎంపలిచెట్టు అని వాడుక, రొంపలి యని యుండు ప్రయోగము. ॥సాధించెద-

తోపేతంబుగ డాకినీసముదయం బుప్పొంగుచు న్నర్తన
వ్యాపారంబులఁ దోఁచుచూపఁ జెలఁగెన్ వ్యక్తస్వరూపంబునన్. 3౨

ఉ. అంతఁ బ్రసన్నయై నిలిచి యార్తశరణ్యుని నిన్ను మెచ్చితిం
జింతిత మైన కార్య *మిదె చేకుఱ నిచ్చెద వేఁడు మన్న భూ
కాంతుఁడు మ్రొక్కి నీకృప గల్గిన నేమి కొఱంత నేఁడు నా
కింతియు చాలు మర్త్యబలి యెన్నఁడుఁ గోరక పూజ లొందుమా. 33

మ. అని ప్రార్థింపఁగఁ బూజకుం దుసట దివ్యాకారుఁడై యంబరం
బున భాసిల్లుచు నిల్చి ఖేచరుఁడు †గర్వాంగుఁడ న్నేఁ గుబే
రుని శాపంబున స్రుక్కి యీగతి సతిక్రూరుండనై యిప్డు డో
జననాథా భవదాగమంబు కలిమి న్పాపావధిం బొందితిన్. 3౪

క. నావుడు వెఱఁ గందుచు నీ, కేవిధమున శాప ‡మయ్యె నీకథ తెలియం
గా వినిపింపుము మాకని, భూవల్లభుఁ డడుగ దివ్యపురుషుఁడు నవ్వెన్. 3౫

గీ. ధనదు దేవపూజ కనువగు క్రొవ్విరు, లెచట నైనఁ గోసి యేన తెత్తుఁ
×దెల్లవాఱ విరులు దేనొకనాఁ డేగి, మధువనమున నొక్కమగువఁ గంటి.

క. అన్నెలఁతుక యెదురను సుర,పొన్నలు గోయంగవచ్చి పుష్పాయుధుచే
నున్న నెఱవాదియమ్ములఁ, గన్నుల నగుచున్న చెలియకడకుం జనియెన్.

క. అట చని మదిసమ్మదము, త్కటముగ సఖిఁ గౌఁగిలించి కానఁగరావో
విటవంచని ¶యిన్నిదినము, లెట పోయితి వనిన నదియు నిట్లని పలికెన్.

క. రతిలంపటుఁడును శృంగా, రతిలకుఁడు ననఁగ విటులు రసికత్వమునన్
క్షితిఁ దిరుగుచు §నావెర వ,ద్భుతముగ విని నన్నుఁ గెలువఁ బూనికడంకన్.

క. నాయింటికి నరుదెంచిన, నాయిద్దఱ కేను జందనాగురుకస్తూ
రీయుతముగ నుపచారము, సేయించితిఁ దెక్క¹రముగఁ జిత్తము లలరన్. ౪౦

వ. తదనంతరంబ వారలు కుసుమంబులుం దాంబూలంబులుఁ బుచ్చుకొని యో
విటవంచనీ నీపేరు నిజంబుగ నెటువంటి విటులనైన మోసపుత్తువఁట నిక్క
వంబే యని యడిగిన. ౪౦

క. కల్లలు నిజములు ధర్మము, లొల్లంబును బ్రియము మోహమును నలుకయు న
య్యుల్లసము నయమును సరిగాఁ, జెల్లువు [illegible] యుందు క్షితిపతులందున్.

* * * * *

---

*మిటు. †గర్వోర ఖ్యుఁడన్ ‡శాపమట్లె శాప మొదవె ×కాన కరిగి విరులు దేనొకనాఁ
డిచ్చ- ¶యిన్నాళ్ళ- §నా పేరిద్భుత- 1 తేకరముగ-

సీ. మఱియు నొక్కండు బ్రాహ్మణవిటుం డనువరి ననుఁగోరి చనుదెంచి నాకునైన
తగులెల్ల విని నన్ను దర్శింప మఱి యుపాయము లేక సురపొన్న లమరఁగట్టి
మూఁ డెత్తులుగఁ జేసి మును మాలకరి వోలె నేతెంచి నాచేతి కిచ్చినంత
నిరుదెసలందున్న యిద్దఱ కొసఁగి యం దొక్కటి నేఁ గొన నుత్సహించి
యందుఁ దేని గ్రోలు నళిఁ జూచి యిదియును
క్షణము సౌఖ్యమొందఁ గాక యంచు
ముడిచికొనక దండఁ దొడమీఁద నిడుకొంటిఁ
గ్రొత్తవాని కియ్యకోలు గాఁగ. ౪౭

వ. తరువాత వానికిఁ బసిండిటంకం బిప్పించి నంచిలోఁ బడినయప్పుడు గాని యిది దక్కదని పలికి యాతుమ్మెద ప్రియము చెపకుండు మాగవనియొద్దిసురపొన్నమీఁద పిడిచిపొమ్మని వీడుకొలిపిన వాఁడును నట్లు చేయుచుండ జని మత్సమాగమంబునకుఁ బెక్కువిచారంబులు సేయుచు నెఱజాణయగుటం జేసి.

ఉ. నిష్ఠము నంచిలోఁ బడుట నీరజమిత్త్రుఁడు గ్రుంకు వేళఁగాఁ
బుష్కరనేత్ర చెప్పె నళి పొన్నపయి న్విడుమంట లోనికిన్
దుష్కరవృత్తి గా దదియు త్రోవ చుమీ యని చూపు టయ్యె నే
శుష్కవిచారము ల్వలదు సూర్యుఁడు గ్రుంకిన నంద యేగెదన్. ౪౮

క. అని నిశ్చయించుకొనునెడ, వనజాప్తుఁడు నిష్ఠమాడ్కి వారిధిలోనన్
మునుఁగఁగ నెగసిన పొగ క్రియ, ఘనముగఁ దిమిరంబు దిశలఁ గనుకనిపర్వెన్.

గీ. అంతఁ బొద్దు వుచ్చి యంధకారంబుగోఁ, బొన్నయెక్కివచ్చి పొంచిపొంచి
జగతిమీఁద నొక్కశయ్యపైఁ బురుషుల, నడుమ నిద్రవోవు నన్ను లేపె. ౫౧

* * * * *

వ. పిదప నయ్యిద్దఱం గదలించి యిప్పుడు నాతోడఁ గ్రీడసల్పినవాఁ డెవ్వండు చెప్పుఁడా యనిన వారిద్దఱు నొండొరులఁ జెప్పుకొనఁ దారు గాకుండుట దెలిసికొని *కళవళపడి యిది యేమి చోద్య మని విచారించుచు నుండఁగ, నేను, బగలు వచ్చిన మాలకరి యప్పుడు దెచ్చిన మూఁడెత్తులలో నిరుదెసలనున్న మీకు రెంటి నిచ్చి కడమ నాకొసంగిన దండయందుఁ దుమ్మెద సుఖియింపని మ్మని తొడమీఁద నిడుకొనినభావంబు మీ రెఱుంగరైతిరి.

క. అరసికుఁ డెఱిఁగి వచ్చిన, నీరీతుల నడుమఁ గలిసి యొఱుకపడఁగ మా
†చీరలువీడ్వఁటిచితిమి వి,చారింపఁగ నేల నాదు జయ మాఁ గాదో. ౫౨

---

*తక్కులపడి †చీరలు వీడ్వఁదఁగట్టిన, సారస్యం బిదియు గాదుజుమీ.

క. నాఁడు వనితల నెవ్వఁడు, గావంగా నోపు మాప్రకార మొరులకు
న్నీ వెఱఁగింపరు మని లజ్జావనతముఖాబ్జులగుచు నరిగిరి చెలియా. ౫౬

ఉ. నిన్నటిరాత్రి యాతఁడు పికతి నిచ్చట నిద్రమించుచుం
బొన్నలు గోయుపద్ధతి నపూర్వపుఁబంతము నింటివే యనం
బ్రన్నన నవ్వి యాకొలఁది పంతము లెవ్వరుఁ జేయ రవ్వలో
నిన్నుఁగఁ గాముకు న్గెలువ నేర్తురె యంచు నుతించె బోటియున్. ౫౭

గీ. ఇట్టిగోష్ఠి వినుచు నేను గూఢంబుగాఁ, దరువుమీఁదఁ బెద్దతడవు నిలిచి
విరులు గోసికొంచు నరిగెను వంతలో, విభుని దేవపూజ వేళ దప్పె. ౫౮

చ. అలుకుచు నేగ నాతఁడు శివార్చనవంచక మాల్యవర్తిటి
న్నిలిచి దినంబు మానవుల నెత్తురు ద్రావెడి శోణితప్రియుం
గొలిచి మనుష్యహంత వయి కోవిలలోపల నుండుమంచు న
న్నలిగి శపించె నీశ్వరసిరాకరణం బిది రిత్తపోవునే. ౬౦

వ. అపుడు వడవడ వడంకుచు నే నపరాధినైతిని బుద్ధ్యాకార్యంబు వదలి దుర్గోష్ఠి విన్నదానికి ఫలం బిపుడి ట్లయ్యె దేవర యానతి తప్పునా నాకెన్నండు శాపావధి యానతిమ్మని మ్రొక్కిన భవసఖుండు గొంత ప్రసన్నుండై నీ వాదేవతం గొలిచి తత్ప్రియుండ వుండఁగ నెప్పుడే నొకపురుషుండు నరబలి మాన్పింపం దాఁ జేసనయ్యెడి నప్పుడా దేవి చేత శత్రుహతిని శాపముక్తుండవు గమ్ము పొమ్మనిన- ౬౧

క. ఖేచరభావం బుడిగి వ, నేచరభావమున నిట్లు నిచ్చలు జనుల
న్నీచుఁడనై వధియించుచు, నీ చేతం బూర్వపదము నేఁడిదె కంటిన్. ౬౨

మ. అనుచుం జెప్పి కుబేరకింకరుఁడు దా నాకాశమార్గంబునం
జనియెం గ్రమ్మఱ శోణితప్రియయు నాజ్ఞాపాలు నగ్గించి నీ
మనమార న్నను గోరినట్టికొలఁది న్నర్త్యోపహారంబు నై
కొను టె మానితి నారికేళము విప్రాల్పెం బ్రసన్నాత్మయై. ౬౩

వ. తదనంతరంబ- ౬౪

ఉ. దేవతఁ జూచితిన్ జనులఁ దింటయు మాన్పితి యక్షభృత్యు స
ద్భావము నొందఁ జేసితి ముదంబిట చేకుఱె నంచు వీటి కు
ర్వీవరుఁ డేగుదెంచె నిఁక వింటివె వేగమ నీవు నింటికిం
బోవుట మే లనంగ విని †భోజనృపాలుఁడు క్రమ్మఱె న్వసన్. ౬౫

---

†భోజుఁడు క్రమ్మఱ నేగ లోనికిన్.

—। ఇరువదితొమ్మిదవబొమ్మకథ ।—

క. అంభోధిశయను కమలా,రంభోగ ప్రౌఢు నబ్జసంభవగురునిన్
జంభారివినుతగుణసం,రంభా టోపాంధ కారక రాళజ్వాలిన్. ౬౬

మ. తనచిత్తాబ్జములోఁ దలంచి మతియున్ ధాత్రీశుఁ డాపాకశా
సనుసింహాసన మెక్కవచ్చిన సముత్సాహంబు వారించి కాం
చనపాంచాలిక వక్త్ర దానగుణవిస్తారంబున న్సాహసాం
కుని సాదృశ్యము నొందఁ జేక యిది నీకుం జెల్లునే పార్థివా. ౬౭

క. ఆతనిదానము భువన,ఖ్యాతము సకలోపకారకారణము దయా
చాతుర్య*తుర్యవిధము,త్యాతతధనకనకసముదయాకరము భువిన్. ౬౮

క. త్యాగంబున స్తుతి క్రియయు, యోగంబున ముక్తిపతియు నుచితం బగును
ద్యోగంబున సంపదయును, భోగంబున సుందరియును బొందినఁగూడున్.

క. అనుచును ద్యాగము యోగం,బును నుద్యోగంబు నిష్టభోగంబును బెం
పొనగూడఁ దగినకాలం,బున జరపుము నవ్విభుండు భువి యేలంగన్. ౭౦

చ. ఉరగము లెల్ల శేషులు పయోనిధు లెల్ల సుధాబ్ధు లెటు లం
బరనదు లద్రు లారజతపర్వతముల్ గ్రహము లున్నధాకరు
ల్తరువులు కల్పవృక్షములు దైవతసంఘము లన్నియు న్మహే
శ్వరు లనఁ జెల్లె నెల్లెడల †సాహసభూమణుకీర్తివర్తనన్. ౭౧

ఉ. అట్టిదినంబుల న్నృపులు నాశ్రితులుం గవితారసజ్ఞులుం
జుట్టలు మంత్రులుం దొరలు శూరులు వీరులుఁ గొల్చియుండఁగా
దిట్టతనంపుఁ బ్రోక యనఁ దేఁకువ క్కెక్కి విదేశవర్తియౌ
బట్టొకఁ డేగుదెంచి జనపాలశిఖామణిఁ గాంచి పెల్లుగన్. ౭౨

సీ. బ్రహ్మయు వని రాజుఁ బ్రస్తుతిచేసి తదాజ్ఞ సుఖాసీనుఁ డై భజించి
కవితయు సర్వలక్షణపరిజ్ఞానంబు సత్యవాదమును ధీచాతురియును
జాగంబు శౌర్యంబు సరసోక్తియును నాఁగ నిత్యోదుగుణముల నెన్నఁబడ్డ
చండపుత్రుండఁ బ్రచండవాచాలుండఁ జండపురాణదీక్షాగురుండ
నవనిపాలు రెల్ల నరిగాఁపులట్ల నా, కిచ్చుధనము లెల్ల నియ్యకొనుచు
నుత్సవమునఁదిరుగుచుండి యీజగములో, నినుమహాప్రదాతయనఁగవింటి.

---

*చాతుర్యవిదితమదియు, †సాహసభూమణుఁ డుర్వి యేలఁగన్.

సీ. సత్కీర్తిపతికిని సత్కుక్షిలోపల భువనత్రయంబును బొదలుచుండు
గావున నింతకు నీవె తండ్రివి నీదుధనము యాచకులకుఁ దల్లి సుమ్ము
తమపితృధనము లేతత్తైనఁ గైకొన్న నిది భాగ మని భువి నెన్నఁబడునె
తనకుటుంబముఁ బ్రోవఁ దా నెంత ప్రియపడ్డ నతఁడు మహోదారుఁ డనఁగఁదగునె
తగదుగాని నీయుదారత్వమే మని, పొగడవచ్చుఁ *దొంటిరంతుపొంటెఁదలఁప
శమితకుజనతర్క జయరమాసంపర్క, విమతకైరవార్క విక్రమార్క. ౨౪
క. జలములు పైఁబడక మహానల మాఱును శౌర్యభూషణా నీకోపా
నలము రిపుసతులకన్నుల, జలములు గనియాఱు నెంతసత్త్వం బిచటన్. ౨౫
క. కావున యశముఁ బ్రతాపము, నేవిధమునఁ బొగడఁజెల్లు నెవ్వరి సరిగాఁ
గావింపవచ్చు దీనులఁ, గావం బ్రోవంగ నీవె కారణ మగుటన్. ౨౬
ఉ. దేవసమాన నిన్ను వినుతించుట వాంఛితసిద్ధి భూమిలో
నేవసుధేశు నీయెదుట నెన్నఁగవచ్చు మదీయజిహ్వ ల
జ్జావశ మై చలింప దిఁకె సద్గుణముందఱ సద్గుణాఢ్యుఁ బ్ర
స్తావన చేయనేరనియతం డతిమూఢుఁడు గానఁ జెప్పెదన్. ౨౭
గీ. విపులదుర్గ మైన వింధ్యపర్వతసీమఁ, జంద్రకాంతసౌధజాలరుచుల
రాజపురము తోడ రాజుచు [illegible]చిన, రత్నపురము నాఁ బురంబు గలదు ౨౮
క. ఒకటొకటికంటెఁ బొడవనఁ, బ్రకటముగా నచటిహర్మ్యపంక్తులు దివి ము
ట్టికలశభవుచేవింధ్యా, ద్రికిఁ గృతమున నైన కొఱఁతఁ దీర్చుచునుండున్.
క. అందు జయసేనుఁ డనఁగఁ బు, రందరవైభవుఁడు †రాజరాజసనాథ్యుం
డిందుధరభక్తినిరతుఁడు, వందిజనప్రియుఁడు మనుజవల్లభుఁ డుండున్. ౩౦
క. ఆనరనాయకు వేఁడిన, దీనులు ధనవంతు లగుచు దేశములోన
న్మానవనాథులక్రియ నతి, దానంబులఁ బరఁగుదురు ప్రదాత లనంగన్. ౩౧
సీ. అట్టివిజయసేనుఁ డధికసంపత్తితో నొకనాఁడు నవవసంతోత్సవంబు
సేయ నుద్యోగించె నాయవసరమునఁ గవులును బట్లును గాయకులును
నర్తకులును నిజకీర్తి నుతించుచు సరసభావంబున సరస నడువఁ
జెలువార వారకాంతలు సుగంధద్రవ్యహస్తలై కెలఁకుల నరుగుదేర
దొరలు లెంకలు హితులు మంత్రులును గొలువ, నశ్వరత్నము నెక్కి యుద్యానభూమి
కేగి యచ్చట కొకపాదరింటి క్రేవ, సురుచిరంబుగ మాకందతరువుక్రింద. ౩౨

* తొంటిపొందెతలఁప. †రాజరాజౌదార్యం.

శా. అర్పింపందగు పూజ లెల్లఁ దగు మర్యాద న్సమర్పించి కం
దర్పుం దత్ప్రియమిత్రుని న్సముచితోత్సాహంబునం గొల్చి యే
కార్పణ్యంబును లేక యింపెనయఁగాఁ గాశ్మీరకస్తూరికా
కర్పూరాదివసంతఖేలనములుం గావించె నుల్లాసి యై. ౧౩

క. జనవరుఁ డయ్యుత్సవమున, మనమలరఁగ యాచకులకు మాడలు పదివే
లును దొమ్మిదిలక్షలు గ్ర,క్కున నిచ్చెం గీర్తి దిశలఁ గొనసాఁగంగన్. ౧౪

వ. ఆసమయంబున- ౧౫

ఉ. యాచకకల్పభూజ మగు నానరనాథు మహావదాన్యునిం
జూచితి వాని చేత నిలు చూఱలు గొన్న గతి న్మనస్సున
న్యాచకతత్వచిహ్నములు నాఁ గయికొంటి నతండు ధాత్రిలో
రాచగొనంబులం బరఁగు రాజుఁ గావున నెన్న నొప్పగున్. ౧౬

ఉ. అంచు నతండు రత్నపురియందలి మండలనాథచంద్రు వ
ర్ణించిన నయ్యవంతిధరణీధరుఁ డాతని చాగ మాత్మలోఁ
గొంచెము గాఁ దలంచి *నిజకోశగృహాధిపుఁ డైన లెంక నీ
క్షించి యనంతదానగుణశీలసమగ్రత †నత్యుదారుఁడై. ౧౭

చ. ఇతని కనర్ఘరత్నములయిండ్లును గాంచనమందిరంబులుం
జతురతురంగసద్మములు సామజశాలలు నూపురాద్యలం
కృతిసదనంబులు న్వసనగేహములుం బరిపాటిఁ జూపు న
మ్మత మగువస్తుజాతము సమస్తమునుం గొనిపోవని మ్మటన్. ౧౮

క. అనవుఁడు భాండాగారికుఁ, డను విస్మయమందుచుం గడుం బ్రియ మడరం
దనలోన వెఱఁగుపడ నా, తనిఁ దోడ్కొని యరిగి వరుసఁ దగ్గృహములలోన్.

వ. మదశుకానుకృతంబు లగు మరకతంబులు ను, బరిపుష్పరాగంబు లగు పుష్పరాగంబులు ను, ధామాధికంబు లగు గోమేధికంబులు ను, ప్రభాసఫలంబు లగు ముక్తాఫలంబులును, విడంబితబాలప్రవాళంబు లగు ప్రవాళంబులును, సదృష్టవైదూర్యంబు లగు వైదూర్యంబులును, యమునానీరనీలంబు లగు నీలంబులును, రుచిరజితవజ్రంబు లగు వజ్రంబులును, గల్పితపద్మరాగంబు లగు పద్మరాగంబులును, నవధీరితమేరుశిఖరంబు లగు కనకశిఖరంబులు ను, నధరీకృతార్కతేజు లగు తేజులు ను, నుపమితదిగ్గజంబు లగు

*నిజకోశగృహస్థితుఁ డైన- †నత్యుదగ్రుఁడై.

మత్తగజంబులును, గర్ణికారసువర్ణాకారంబు లగు సువర్ణాలంకారంబులును, నానాంశుకంబు లగు చీనాంశుకంబులును, గనుపట్టం జూపిన నవ్వందివరుండు నివ్వెఱంగంది తత్త్యాగసంపదలకుం గంపితశిరస్కుం డై యుండుదనకావటం బగువానిం గొనిపోవం దలంచి. ౯౦

క. అనుచరులచేత మణులును, గనకము మూటలుగఁ ద్రాణ్ణఁ గట్టించి నృపా
లుని గర్ణుని మీఱితి వని, కొనియాడుచు నర్థ మెల్లఁ గొనుచుం జనియెన్.

ఉ. ఆతఁడు చన్నపిమ్మటఁ దదర్థగృహాస్థితుఁ డైన లెంక సం
ప్రీతమనస్కుఁ డై నృపుని పెంపు మనంబున సన్నుతించుచు
న్నీతియు భీతియుం గలుగ నేరుపు చొప్పడ విన్నవించె న
త్యాతత మైన యాజ్ఞ వినయంబునఁ జేతులు మోడ్చి నమ్రుఁ డై ౯౧

క. తనియఁగఁ బట్టుకొనిపో, యినయర్థము కొలఁది మీకు నెఱుఁగఁగవలయు
న్వినిపించెద ననవుడు నమ్మనుజేంద్రుఁడు చులకఁ జూచి మందస్మితుఁ డై.

క. చనువాఁ డని నే నిచ్చిన, చనవునఁ గొని చన్నధనము సంఖ్య యెఱుంగం
బని లే దిఁక నాయర్థము, కొనియేగినవాఁడె యెఱిఁగికొన్నం జాలున్. ౯౨

సీ. అనుడు నా లెంకయు నాశ్చర్యమందుచు ధరణీశ నీకు నుదారమతికి
నిప్పటియీగతి యొప్పు న ట్లయ్యును బలికెద నా విన్నపంబు వినుము
పయి లెక్కకాండను గయికొల్పి వెలిపించి లెంక విశ్వాసంబు బొంకుచేసి
ధన మెంత గల్గినఁ దాఁ జుల్కఁ జూడక యాయవ్యయంబుల నరుగవలయు
వాని వివర మెల్ల వర్ణిగాఁ గూర్చి, నెఱయఁ దెలుపు లెక్క లెఱుఁగుకొనుచు
వ్యయముపుచ్చి నిలువ వ్రాయించికై కొంట, ప్రభుల కిదియ నీతివిభవ మండ్రు.

గీ. వ్రాఁతకాని నమ్మరా దర్థగృహముల, నుంచకున్న నేమి యొక్కనాఁడె
వెరసు గూడుమనినఁ గరణము పండిత, న్యాయమునఁ గనర్థము చటఁదెచ్చు.

క. ఒకదెసఁ దెచ్చిన యాయం, బొకదిక్కునఁ జెల్లు వ్రాసి యొకదెసవ్యయ మ
ట్లొకదిక్కునఁ జన వ్రాసినఁ, బ్రకటంబుగ వాఁడు మిగులఁ బాపాత్ముఁ డగున్.

క. వహీ వారణాసి యనఁగా, నుహిఁ బరఁగిన దిందుఁ గపటమార్గంబుగ నా
గ్రహమున వ్రాసినవానికి, నిహపరములు లేవు నరక మెదురై యుండున్.

గీ. రానిపైఁడి చెల్లువ్రాయుట యాయంబు, తక్కువై వ్యయం బదెక్కుడౌట
లెక్క తుడుపువడుట లిపి సందియం బౌట, చెల్లు మఱచుటయును గల్లతనులు.

క. కరణము తనయేలికకుప,కరణము నిర్ణయగుణాకరణము ప్రజకు
న్కరణము పగవారలకును, మరణము నాఁ జెల్లు నీతిమంతుం డైనన్. ౯౯

ఉ. న్రాలకు సందియంబుపడ న్రాయక మోసము పుట్టనీక గ
ర్వాలసుఁ డై సుఖింబడక యప్పటికప్పటి కిష్టబుద్ధితో
నేలిక చిత్తవృత్తిఁ జరియించుచు నుండియు నెద్దియైనఁ ద
త్కాల మెఱింగి చేయునది కార్యము రాజహితాధికారికిన్. ౧౦౦

క. అధికారము గైకొని బహు,విధముల నాయమును వ్యయము వినిపింపక యే
యధికారి యడఁచె మఱివాఁ, డధికారియు కాక పతికి నాప్తుఁ డగునా.

క. కావున నియ్యెడ నను హిత, సేవకునింగాఁ దలంచి చిత్తములోఁ గ
న్భావించినయట్లనను, నావన్నెప మవధరింపు నరలోకేంద్రా. ౧౦౨

వ. అట్లు కా దేని యెత్తువెరసైన నవధరింపు మని ప్రొక్కి యోవదాన్యశిరో
మణి బట్టు పట్టుకొని చన్న రత్నధనస్వర్ణసంఖ్య చూచిన నేఁబదికోట్లు నఖ
వదిలక్షలయ్యె ననిన నుల్లంబున సంతసిల్లి. ౧౦౩

క. తెలియఁగల దొకటి విను నా,సెలవున నతఁ డక్కుఖుష్లు చేకొని చనిమె
న్వాల దనుచు నడ్డపెట్టక, నిలుపక పంపినదిచాలు నీపని యొప్పన్. ౧౦౪

మ. అనినం బ్రగ్మజ ప్రొక్కి వాఁడు నరలోకాధీశ నీయాజ్ఞఁ గాం
చనరత్నాంచితశేఖరంబు కరణి న్సర్వక్షమాధీశులు
న్వినయానమ్రశిరస్కులై శిరముల న్విఖ్యాతిగాఁ దాల్చి నీ
పనివారై నెగడంగ నీ సెలవుఁ దప్పంజేయ నే నెవ్వఁడన్. ౧౦౫

క. ఎత్తఱినైనను బతి దన, చిత్తగతిం దగపు మాట చెప్పిన కని మా
ఉత్తర మీయక చేసిన, నుత్తమసేవకుఁడు వాఁడె యుర్వీరమణా. ౧౦౬

చ. పనిచినఁ *బోనివాఁ డొకఁడు పంచినఁ దా నొరుఁ బంచు నొక్కరుం
†డను విది గా దటంచు నెదురాడు నొకం డొకఁ డొంటిఁ బోవరా
దను నొకఁ డప్పు రోగినను నాపని గాదను నొక్కరుండు పా
ప్మునఁగఁ జలించు నొక్కఁడు జనాధిప ‡యేడ్వురుఁ గష్టసేవకుల్. ౧౦౭

గీ. ఆజ్ఞదప్పుట పతి యాయువు దరపుట, కాన నర్థమెంత యైన నేఁడు
వోవుఁగాక యేను దేవరయానతి, దప్పఁ జేయుదునె హితత్వ మేది. ౧౦౮

*బోయిరాఁడొకఁడు. †డనునిదిగాదటంచు. ‡యార్వురు. అని మూ.

వ. దేవ నీయానతి కనుగుణంబుగ నమూల్యరత్నాది సువస్తువు లెల్లను దాఁ
పురంబు నయక చూపిన నతఁడు తన యిచ్చకొలంది నె యవారితంబుగా
నింతధనంబు గొని చనియె ననిన మిక్కిలి సంతసిల్లి నవ్వుచు నాలెంకకు
లక్షధనంబు నొసఁగనం బొసంగెఁ గావున ౧౦౯

క. నీకంత యీగి గలుగక, యీకడ నను గిడఁ దరంబె యేగు మనిన నా
భూకాంతునిగుణము లుపశ్లోకించుచు నృపుఁడు మగిడి లోనికిఁ జనియెన్.

—౹ ముప్పదియవబొమ్మకథ ౹—

వ. మఱియు నొక్కశుభావసరంబున. ౧౧౧

క. నెఱయ మగతనము గలిగియు,నొఱపుగ జగములకు దల్లియుం దండ్రియునా
నెఱుకపఱనొప్పమేనను, దెఱవయు మగవాఁడునైన దేవరఁ దలఁతున్.

మ. అనుచు న్భోజనరేశ్వరుండు మఱియు న్నృత్యంబున రత్నకీ
లనరమ్యం బగు నమ్మహాసనముపై లక్ష్మీకళాసుందరా
ననుఁడై పాదసరోరుహం బిడునెడ న్వారించి యాపాంతకాం
చనపాంచాలిక యిట్లను న్సరసవాచాలత్వ మేపారఁగన్. ౧౧౩

ఉ. భోజనరేశ్వరా మగిడి పోయెద వెప్పటి యట్ల క్రమ్మఱన్
రాజనవృత్తి నెక్క ననురాగము గైకొని వచ్చె దింతటం
దేజముగల్గునే వసుమతిం బ్రతిలేని వదాన్యవృత్తి మా
రాజగు విక్రమార్కు సరిగాక పదం బిడఁ జెల్ల దేరికిన్. ౧౧౪

క. అతని వదాన్యత్వము విన,మతిఁ బ్రియము దగునేని వినుము *మందారముసం
తతదానశాలియనఁ దగు, నతనికి సరిరాక వెలుకనై తలవాంచెన్. ౧౧౫

ఉ. దండితశత్రుమండలుఁడు దానగుణార్థ్రసుతుండు వైభవా
ఖండలుఁ డార్తరక్షణనికామసముద్యతమానసుండు మా
ర్తాండసమానతేజుఁడు ప్రతాపసమగ్రభుజుండు మేదినీ
మండల మెల్ల నేలె గరిమంబున నబ్ధులు నాల్గు మేరగన్. ౧౧౬

క. సాహసభూమణుఁ డొకనాఁ, డీహామునఁ దలఁచి నిశ్చయించి కలిమిచే
నైహికసుఖమగు ధర్మో,త్సాహమునఁ బరోక్షసుఖము సమకూరఁదగున్.

క. ఈరాజ్యంబున కిటుసం,సారసుఖం బొదవె జన్మసాఫల్యముగా
నేరీతినైన ధర్మా,చారంబున నొందవలయు స్వర్గసుఖంబున్. ౧౧౭

*మందారము సం, తతమును సంతానముఁ దా, నతనికి,

మ. అనుచుం గల్పిత నిశ్చయుం డగు నరేంద్రాగ్రేసు చిత్తంబు వ
ర్తన మూహించి తదీయసన్మతికి నుత్సాహంబు రెట్టింప నా
య్యనఁ దన్మంత్రివరుండు నల్లె నిరపాయస్వర్గసౌఖ్యంబు ని
కనుమానం బగునే యనంతసుకృతవ్యాపారసంచారికిన్. ౧౧౯

సీ. అతిథిసత్కారంబు నార్తరక్షణమును దానంబు దయయు సత్యవ్రతంబు
తలఁచుగాఁ జేసినధర్మంబు తనతోడి నీడయై చనుదెంచుఁ దోడుగాఁగఁ
జిత్తంబు నానాఁటి చింతఁగూరకమున్న యాత్మసంపదలు పెంపఱకమున్న
ముదిమిచే సంధులు వదలకమున్న రోగంబున నొకకీడుఁ గాకమున్న
పుణ్యమార్జింపఁ డవసరంబునకు మొదల
గట్టియారాధనములు గూడఁబెట్టు టండ్రు
జీవ మెడలంగ సుకృత మార్జింపఁ జనుట
నిల్లు గాలంగ నుయి ద్రవ్వనేగు టండ్రు. ౧౨౦

క. ఈవచనం బితరులకొఱకై వినిపింపంగవలయు నది నీకడ స్వా
భావిక మైనది గావున, నీవెఱుఁగనియట్టి ధర్మనిరతులు గలరే. ౧౨౧

క. నావుడుఁ గడు మదినుబ్బుచుఁ, దైవిప్రులయిండ్లఁ గ్రతులు నర్థమువనముల్
బావులు నూతులుఁ జెఱువులు, దేవస్థానములు నిలిపెఁ దేఁకువ కెక్కన్. ౧౨౨

ఉ. ఎక్కడఁ జూచినన్ సుకృత మెన్నిక కెక్కఁగఁ గీర్తిసంపద
ల్పెక్కువిధంబులన్ ధరణిఁ బెంపు వహింపఁగ నానరేశ్వరుం
డక్కడఁ దీర్థసేవనసముత్సుకుఁడై పరివార మెల్ల న
ల్దిక్కులయందుఁ గొల్చి చనుదేరఁగ నర్మద కేగె సొంపుగన్. ౧౨౩

చ. కరితురగాదిసైన్యపరికల్పితమార్గనివేశుఁ డౌచు ద
వ్వరిగి యవంతినాథుఁడు నిరంతరవారివిహారశీలసుం
దరతరరాజహంససముదాయసమాహితశర్మద న్నిజ
స్మరణనివారితోన్నదభుజంగమదుర్మదఁ గాంచె నర్మదన్. ౧౨౪

క. కనుఁగొని కడుఁ బ్రియమున నాస్మనమునఁ బ్రణమిల్లి యచటిమాంధాతృపురం
బున విడిసి యనుచరులుఁ దా, నును నదికిం జని యొనిజమనోరథములరన్. ౧౨౫

మ. చని యాతీర్థములో సచేలముగ సుస్నానంబు గావించి నూ
తనవస్త్రాభరణానులేపముల గాత్రం బుజ్జ్వలస్ఫూర్తిఁ గై
కొని రాజిల్లఁగ నిల్చి విప్రవరులన్ గోభూతిలార్థాది దా
ననిరూఢిం దనిపె రవిగ్రహణపుణ్యంబైన కాలంబునన్. ౧౨౬

క. కొంకక యిచ్చును వెలుపడి, శంకరుఁ గింకరముతో వశంకరు నురగా
లంకారు నచట నిలిచిన, యోంకారేశ్వరునిఁ గొలిచె నుచితార్చనలన్.

మ. భువనాధీశ్వరు నిట్లు తత్పరమతిం బూజించి సేవించి త
ద్భవనప్రాంగణరత్నమండపములోఁ బర్యంత సామంతులుం
గవులు న్బ్రాహ్మలు గానవేత్తలు నలంకారజ్ఞులు న్మంత్రులు
న్యువతీస్తోమము లెంకలుం గొలువఁగా నుల్లాసియై యుండఁగన్. ౧౨౮

మ. ఒకవైతాళికుఁ డేగుదెంచి సభలో నుత్కృష్టహస్తాగ్రుఁడై
ప్రకటాశీర్వచనక్రమంబున నిజప్రౌఢత్వ మేపారఁగా
సకలాభిజ్ఞత చూపఁ బూని పలికెన్ క్ష్మాకాంత నీకీర్తికాం
తకు నీరేడుజగంబు సొక్కుణిసౌధంబై వెలుంగుంగదా. ౧౨౯

ఉ. ఓనరనాథచంద్ర సుగుణోత్తమ యిచ్చట నాకవర్గమున్
దీనుల బట్టను న్ధరణిదేవతలం గవులం బ్రియోక్తి స
న్మానము లేర్పడంగ ననుమానము సేయక యాదరించు నీ
దానమహోత్సవంబు విని దవ్వులనుం డిదె చూడవచ్చితిన్. ౧౩౦

గీ. అర్థినన్న మెత్తు వటుఁగాక నేర్పరి, సన్నమెచ్చువడయు టవియ కడిఁది
నేఁటి క్షోణీంద్రు నేమెఱయించెద, నవసరంబు నాకు నానతిమ్ము. ౧౩౧

క. అనుడుఁ దదీయకళావద్యనలాలసుఁ డగుచు నవసరం బిచ్చినఁ దా
గొని నామేళము సాక్షాని, పదివిని మొదనంచు వెడలిపారసుఁ డేగెన్. ౧౩౨

సీ. అమ్మేడ నొకకొత్తమెనముహోదియుఁ డందియ డాకాల నమరఁ బూని
బాగుగాఁ బులిగోరు పచ్చదిండుగఁ గట్టి నునుపార మేనఁ జందన మలంది
తిలకంబు కస్తూరిఁ దిలకించి చొల్లెంబు చెంగులపాగతోఁ జెక్కుబూఱ
హనుమంతు వ్రాసిన యడిగబిళ్లయు వ్రేలుఁగరములజకులుక్కి గడలుకొనఁగ
నొకఁడువచ్చె వెదక బింబాధరి, యంచునుప్పతిమసుఁ గనుఁ బెట్టి
మేనికాంతి కప్పులోనఁ గ్రిక్కిరియంగ, హంసయానయను నరుగుదేర.

క. *వచ్చి, నృపుంగని దీవన, నచ్చో నొకమంత్రి యోమహాపురుఁడ నీ
వచ్చోటనుండి నతితో, నిచ్చటికరుదెంచినాఁడ వెవ్వఁడ వన్నన్. ౧౩౪

శా. †ఆవీరుండు వినీతుఁడై మనుజలోకాధీశుతో ని ట్లనున్
దేవాధీశునిబంట నొక్కడఁ బలోద్దీర్ణుండనై తప్పగిం

*వచ్చి పరిణమిల్లినిల్చిన, †ఆవీరుఁడు వినతుండై, భూవరుతో నిట్లు పలికెఁ బలుపల రంగా- దేవతలుం దానవాంముల, తో వైరము పూని నన్నుఁ దోడ్పడఁ దలఁచిర్.

గావింపం గని నన్ను హీనపదునిం గాఁజేసిన న్వచ్చినా
*సీవామేక్షణ నాదుభార్య యిట నాకిష్టంబుగా వచ్చితిన్. ౧౩౫

క. క్రమ్మఱ నింద్యుఁడు రిపుసై, న్యమ్ములు పోరాడ వచ్చునవసర మని యు
ద్ధమ్మునకుఁ దోడుపడ నను, రమ్మని పుత్తెంచె నిపుడు రాజవరేణ్యా. ౧౩౬

క. నే నరుగంగ నక్కడ నా, దానవయుద్ధమున సుదతి దలఁకెడు నిట నే
మానవుఁడు హితుఁడు లేఁడటు, గాన సతికి నీవె ప్రాపుగాఁ దగుదధిపా.

గీ. †పాలనంబు సేయు ప్రభుఁడవు నీకంటె, నొండుచోట నుంచు టురవుగాదు
దిక్కులేని ప్రజకు దిక్కునీవటుగానఁ, దకు శి నరసికొమ్ము తంత్రికరణి. ౧౩౮

క. అని యప్పగించి సభలో, వినువారలుఁ జూచువారు విస్మయమందన్
హనుమంతుకొష్టనముతో, హనుమంతుని పగిది నెగసె నాకసమునకున్.

క. మిన్నంట నెగసి నరులకుఁ, గన్నంటిన యంతదవ్వుఁ గానంబడి య
త్యున్నతగతిఁ గనుపట్టక, చన్నం గని చోద్యమందె జనపాలుండున్.

సీ. ఆమీఁద దేవాసురాహవం బైనట్లు పంచమహావాద్యఘోషతు లెసఁగెఁ
బొడువుఁడు తలద్రెంచుఁడు పుఁడుసాన్లిపెదబొబ్బలార్పులు ముసులువడియె
నంతలోపల హనుమంతునొష్టనముతోఁ గూడ నాతని చేయి గూలె ధరణిఁ
దరువాత నాలుతో దక్షిణహస్తంబు నందియుతోఁ గాలునట్లు వడియెఁ
దోడి కాలును దెగితోఁటెఁ గెఁజెంగులపాగ, చొల్లియంబుతోనద్రెళ్ళెఁదలయుఁ
ద్రింపతోడఁ గూడ ‡మొండె పుడిగదొర్లెఁ, గొలువులోనఁ జూడ ఘోరమయ్యె.

ఉ. ఎక్కడి నుండి వచ్చె నితఁ డెవ్వఁడొ యింద్రుని బంట నంచుఁ దా
నిక్కమలాక్షి నుంచి దివికేగి సురాసురసంగరంబుచం
గ్రక్కున నొక్కెఁ డిల్లు కడికండలునయ్యె నటంచుఁ గొల్వులోఁ
బెక్కువిధంబుల న్భటునిఁ జెప్పని విస్మయమంది రందఱున్. ౧౪౨

గీ. మీఁది ముసుఁగు విచ్చి మెలఁతుక యలుకలు, చక్కమల్గియప్పు డక్కజముగ
నధిపునవయవంబు లామొష్టనంబుతోఁ, గూడఁ ఉగిచి బెగడుగొనక పలికె.

క. ఓనరనాయక యింకిట, నేనుండుట తగదు సమరనిహతుని వీరు
న్నా నాథుఁ గూడ నేగెద, నా నతి యీవలయు నాకు నగ్నిస్థానంగన్. ౧౪౪

---

*ఈవామేక్షణభార్యగా క్షితితలం బిష్టంబుగా వచ్చితిన్ †భారమెల్లమాన్ప ప్రభుఁడవు- నొండుచోటఁ గార్య మొందుపుట్టు- పాపమెల్ల మాన్ప- ‡గుండములు ద్రెళ్ళె- నెడను కాలును దెగి పుడమిబడియె. గుండలములు ద్రెళ్లె.

క. నాపని మొదలని యాతని, చావున కతిఖిన్నుఁడైన జనపతి కృపతో
నో వీరవత్సి జనకుని, కైవడి నినుఁ బ్రోతు నిర్భయముగఁ గను మనియెన్. ౧౪౫
క. ఇది చాగను కొలఁకనీ, పదములకడ నుంచె నిర్భయ పతిపోయిన న
త్పదమున కేగెద ననుపుట, మదిఁ జూడఁగ నిదియె తంత్రమున్నన గాదే.
ఉ. ఆకులపాటుతోడ ననుభాక్సతిన్ యొకవేళనైనఁ బోఁ
కాకుము లేక సొమ్ములకు నఱ్ఱుఱు పాఁపక పేరఁటంబులం
బోక తొలంగి పూఁతలును బువ్వలు దూరముగాఁగ ముండయై
యేకతఁ జేరిన న్విధవ కెన్నటె కాక †తరింపవచ్చునే. ౧౪౭
క. చచ్చియుఁ జావక తనలో, నెచ్చుచు నియమముల నిట్టి విధవాత్వము న
న్నిచ్చలు పూఁచుటకంటెను, జచ్చుటకుట మేలు సతికి క్షితి మెచ్చంగన్.
క. పతి దుఃఖితుఁడైనను దా, నతిదుఃఖిత యగుచు నూరకతఁ డరిగినఁ బీ
డిత యగుచు నతఁడు సచ్చిన, ధృతితోడన నచ్చునది పతివ్రత చుమ్మీ. ౧౪౯
గీ. పుట్టలోనిపాముఁ బట్టు గారడికుండు, బలిమి వెడలఁ దిగియు పగిది నింతి
తోడఁ జచ్చి పతి యధోగతుఁడైనఁ దా, నుద్ధరించి సౌఖ్యమొందుచుండు.
గీ. అతని కేమికొఱఁత పతి హితంబునఁ బ్రాణ, మిచ్చినాఁడు దివికినేగినాఁడు
రమణుఁడగుచునచట ‡రంభాదిసతులఁగూ, డనకమున్న నన్నుఁగూడ ననుపు.
గీ. ఉరక మాన్పితేని నురివెట్టి కొనియొండె, గుండు గట్టి నీళ్ళఁ గూలి యొండె
విషముద్రావి యొండె విడుతుఁ బ్రాణంబు లా, తగనిచావు కీడుదగులునిన్ను.
సీ. ॥అటుగాక పుణ్యమా నగ్నిప్రవేశంబు చేయుపు వాకీడు చెంద దిందు
నెన్న ముక్కోటియు నేఁబదిలక్షలు మానవు మేన రోమంబు లుండు
నన్నియేఁడులు స్వర్గమూర్తి నాయకుతోడ ననుగతయా సతి యనుభవించు
వీరువియాల నై విధవ నై యుండుట సముచితం బదిగాను చాగనిమ్ము
తడయనేల యనుచుఁ దరుణి ప్రార్థించిన, మాఱు నలుక లేక మనుజవిభుఁడు
కొంత యనుమతింప నతఁడో దజ్జను, లాయితంబు చేసి రాత్రు లగుచు.
చ. ధృతి మతిఁ బొంగి రాజునకు దీవన లిచ్చి నిజాధినాథు మే
నితునుకలం దదస్త్రములు నించి ఘృతప్లుత చందనేంధనా
న్వితమగు నగ్నికుండమున నింతి వెస న్నవనీతపుత్రి కా
కృతిఁ బడి యంతలోనఁ గరఁగెన్ జనులం దఱుఁ బ్రస్తుతింపఁగాన్. ౧౫౪

* ఆవీరభటుని చావునకై † చరింపవచ్చునే, భరింపవచ్చునే, ధరింపవచ్చునే.
‡ రంభాదిసతులను గూడకుండ- రంభాదులను గూడుకొనక మున్న- ॥ అటుగాన యుక్తమా.

వ. తదనంతరంబ. ౧౫౫

క. వసుధేశుఁడు వెఱఁగందఁగ, వెస నరిగడియు వాలు ద్రింపు నిలసిల్లఁగ నా
కసమున డిగి యయ్యగ్రుఁడు, కసుగందక వచ్చి తొంటికైవడి నిలిచెన్. ౧౫౬

ఉ. ఒక్కఁడు నిల్చి వచ్చి నిన యోధులు ముష్ణుగ మన్నుతేనికిన్
ద్రెక్కి సురప్రధానముల మోహనమా నొకదండ యిచ్చి నే
నక్కడ కేగి దానవుల నందఱఁ ద్రోలినఁ జూచి మెచ్చుగా
నిక్కుసుమస్రజంబు దివిజేంద్రుఁడు నాకొసఁగెం బ్రియంబునన్. ౧౫౭

క. క్రమమున నయ్యింద్రుఁడు నా, కమరపదం బొసఁగి నిజసభాంతరమున ని
త్యమునుండఁగ నయ్యుఁగూటుం, బమఁదో న్నిరతుట్టంచుఁబనిచె న్నగుడన్.

క. ఆ రణమునఁ గ్రమ్మఱ, నీకడ కరుదెంచినాఁడ నిఁక నేగెద నే
నీకప్పగించి పోయిన, నాకోమలి నిచ్చి నుగుడ సన్నను వృప. ౧౫౯

చ. అనవుడుఁ గొల్వులోనిజను లందఱు నిక్కిలి చోద్యమందఁ గా
మనుజవరుండు వాని కొకనూటయు నాడఁగ తాఁపు లేక వి
న్నన యగుచున్న మంత్రులు మనంబున విస్మితులయ్యె వీఁడా
యనిమొన నీవు దీఁచిన మృగాక్షియుఁ జిచ్చుటికై ప్రియంబునన్. ౧౬౦

ము. అనిన న్వారలఁ జూచి వాఁడు దివి నేనా దేవసంఘమ్ములు
న్ననుఁ జూడ న్నిపుసీనలం బఱపి యుంబారిస్రజం బింద్రు మ
న్ననగాఁ గైకొని వచ్చినాఁడ నిట నున్నాఁడ న్ననుం దీటినాఁ
డనిన న్నత్తురె రాచవారలకుఁ గల్లాడ న్ననం బొందునే. ౧౬౧

క. ప్రత్యక్షముగా నెమర ను, సత్యము వలుకుమురు గాక చనువారు హితా
మాత్యులునై మీరీతని, కృత్యము నడుపుమురు మిమ్ము గెలువం దరమే.

చ. అనుడు నిరుత్తరుం డగుచు నవ్వసుధేశుఁడు వానికంత నా
యనిమిషనాథునొండె మఱి యంతకునైనఁ గలంచి తెత్తు నేఁ
డని మది నిశ్చయించుకొని యాత్మహితుం డగు లెంకచేతి కాం
చనమయముష్టిరమ్య మగు శస్త్రిక యల్లన యందె నందనన్. ౧౬౩

క. ఆపేరుం డప్పుడె నిజభావము ప్రకటముగ నాత్మభామినితోడం
దానైతాళికుఁ డగుచుం, గైవారము సేసె జనులు గను వెఱఁగందన్.

క. నరనాథ నిన్ను నపుడవ, నర మడిగినవాఁడ నైంద్రజాలికురీతి
న్నరుల నణకించి నీచే, సిరి వొందం జోద్యమిట్లు చేసితి ననియెన్.

గీ. అనుడు వెఱఁగు పడుచు నవనీశుఁ డంతయు, నింద్రజాలమగుట యెఱిఁగియతని
గారవించి యెన్నికళ లభ్యసించితి, వన్ని నాకుఁ జెప్పు మనుడు నతఁడు.

గీ. పెక్కువిద్యలెఱుఁగఁ బృథ్వీశ నినుఁ గొల్వ, నేర్తుఁ గొన్నికళలు నేర్తుఁ దొల్లి
వానిపేళ్లు వినఁగ వలయును జెప్పెద, దానవైన నన్నుఁ దద్జ్ఞుఁడనరె

వ. కావున నవధరింపుము నాలుగు వేదంబులును శిక్షాదిషడంగంబులును స్మృతులును బురాణంబులును బూర్వోత్తరమీమాంసలును న్యాయవిస్తారంబులును నితిహాసంబులును వాస్తుశాస్త్రంబును శ్రౌతతంత్రంబును నాయుర్వేదంబును ధనుర్వేదంబును విషప్రతీకారంబును మంత్రప్రతీకారంబును గణితంబును మాంత్రికత్వంబును జలసూత్రంబును సంగీతంబును సాహిత్యంబును నుచితకృత్యంబును నాటకంబులుఁ గావ్యంబులు నలంకారంబులు నానాదేశభాషలును సకలలిపిపరిచయంబును దూరగమనంబును దూరశ్రవణంబును ధురంధరత్వంబును, వశ్యాకర్షణాది షట్కర్మంబులును వాహనారోహణచాతురియు జలస్తంభన, శిలాస్తంభన, స్థలస్తంభన, అగ్నిస్తంభన, ఖడ్గస్తంభన, వాయుస్తంభన, రసస్తంభన, శుక్లస్తంభన, రక్తస్తంభనాదులును మహేంద్రజాలంబును, నష్టవస్తుసముద్ధరణంబును, జీవితార్థదానముష్టీకరణంబును ప్రియభాషణంబును నదృశ్యకరణంబును నదృశ్యాకర్షణంబును కృషివాణిజ్యాదులును శకునియంబును రత్నగర్భాది పరీక్షణంబును మనుష్యాది జీవపరిరక్షణంబును ద్యూతాదిఖేలనంబును యమనియమాద్యష్టాంగయోగంబును అష్టావధానంబును వైదికంబును లోకాచారంబును రతిరహస్యంబును వాద్యకౌశలంబును నాట్యంబును బరకాయప్రవేశంబును బరవంచనంబును, ఉపాయాపాయవివేకంబును వీరత్వంబును వాచకంబును గందుక కుక్కుటాండ జలపూర్ణభాండ చక్రభ్రమణంబును బహురూపనటనత్వంబును వేణుదండభ్రమణంబును రాజముఖ మృగముఖ స్త్రీముఖ చోరముఖ దిఙ్ముఖబంధనంబును హాలిక ప్రయోగంబు నాకారగుప్తియు భావజ్ఞానంబును గ్రామణికత్వంబును లేఖకత్వంబును బరిహాసంబును వాచాలకత్వంబును సిష్టంపవృత్తియు సర్వజాతి శిల్పపరిశీలనంబును నా నీచతుష్షష్టికళలయందును దేవరసాన్నిధ్యంబునం గొంత పరిచితుండ ననిన.*

క. భూవల్లభుఁ డాతని విద్యావిజ్ఞానంబు మెచ్చి తనలోపల సం
భావింపఁ దలంచునెడఁ, ద్వారికుఁ డేగుదెంచి తగ నిట్లనియెన్.

* ఈవచనంబులోని చతుష్షష్టికళలను - ప్రతులలో నీవిధముగా మార్చఁబడినవి, సంఖ్య హెచ్చినది.

క. ఓనర్ఘనాయక తమకుం, బూనిక ఫలియింపఁ బాండ్యభూపతిమంత్రుల్
కానుకలు గొంచు దేవరఁ, గానం జనుదెంచినారు కరుణింపుమనన్. ౧౨౦

గీ. అనిన వారిఁ దోడికొనిరమ్ము నావుడు, మగిడి యేగి యచటినుండి వరుల
వారిఁ దోడుకొనుచువచ్చిదర్శింపించెఁ, గనకరత్నచయమునుమనుముగాఁగ.

సీ. ఆమంత్రివరులు సాష్టాంగముగా మ్రొక్కి నిలిచి ముందరఁ గరంబులు మొగిడ్చి
జనలోకనాయక యెనిమిదికోట్లు దీనారముల్ *నూర్వుర పారసతులు
తొంబదిమూఁడు ముత్యంబులు †కావళ్లు నేఁబదినుత్తరీబ్రము లును
మున్నూఱు జవనాశ్వములును గప్పంబుగాఁ బాండ్యభూపాలుండు పంపెనీకు
నవధరించి దండయాత్ర యుడ్గుమని, యతని గావవలయు ననుచు మ్రొక్కి
‡యున్నఁ గరుణఁజూచి యుర్వీశ్వరుండును, మోద మెసఁగ వారి నాదరించి.

ఉ. అన్నులు గోష్ఠి ¶చేయుసమయంబున వచ్చిన పర్వసంబు న
య్యర్థుల కిచ్చె నేని ప్రభు వతఁడె నాఁకు నెక్కడ నాఁడు గా
యర్థము మాలియుంబులు నవాంగినలుం గిరులున్ హయంబులుం
బార్థివుఁ డిచ్చి పుచ్చెఁ దను బాండ్యనిమంత్రులు ప్రస్తుతింపఁగన్. ౧౨౩

క. అట్టిమహోదారుఁడు తన, పట్టణమున కేగి రాయబారులఁ గృపఁ జే
పట్టి సిరి నెగడెఁ గావున, నిట్టిగుణము లేక యెక్క నితరులతరమే. ౧౨౪

క. అనవుడు భోజుండును నె, మ్మనమున నవ్వక మార్కు మహానీయము లౌ
గొనములు గొనియాడుచు ని, గ్గనయఁగ నాసాంపుదక్కి యింటికిఁ బోయెన్.

శా. శృంగారాధిపతిత్వసంజనితలక్ష్మీసంగతాంగు న్స్వయ
ద్గంగాకారణపాదపద్మునిఁ ద్రిలోకవ్యాపకుం గోపరూ
పాంగీకారకృతార్థితవ్రజకురంగాక్షీమనోరంగుని
న్సంగీతప్రియు సామవేదమయుఁ గంసధ్వంసి శిక్షింధరున్. ౧౨౬

శా. గంగాతుంగతరంగసంగతజటాకల్పాయమానాకృతిం
ద్వంగద్భోగభుజంగరాజఫణరత్నజ్యోతిరుద్దీప్తసా
రంగాంకద్యుతిధౌతరాజతగిరింప్రస్థానరంగస్థలీ
రంగద్భృంగిరిటిప్రసంగసుఖపారంపర్యధుర్యన్ శివున్. ౧౨౭

మాలిని. శశధరశకలాంకా సన్నసోనిష్కళంకా
విశదగిరినివాసీ [1]విశ్వబాధాసిరాసీ

---

*యువతులు నూఱుపురును †కోపిలు- ‡విన్నవించుటయును విని యవనీపతి ¶చేయు
సెడలందున- చేయుసెడ నప్పని [1]విశ్వబోధానురాశి.

దశముఖవరదాతా దైత్యహింసావిధాతా
పశుపతిహారిరూపా ప్రాజ్యపూజ్యస్వరూపా ! ౧౭౮

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలిక భేకఫణీంద్ర వీరఘోట్టవిభాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్ర మహారాష్ట్ర భూపాలమకుట నూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్య పౌత్ర హారితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజతనూజ గోపరాజప్రణీతంబైన సింహాసనద్వాత్రింశికయను కావ్యంబునందు సాహసాంకుని సాహసోపకారంబులును ఏటవంచని వంచకత్వంబును గర్వారాంగుని శాపమోక్షణంబును విక్రమార్కునౌదార్యంబు నన్నది యేకాదశాశ్వాసము.

---

శ్రీరస్తు.

# సింహాసనద్వాత్రింశిక.

## —। ద్వాదశాశ్వాసము. ।—

క. శ్రీపరిరంభణసమయ, ప్రాపితనవకుంకుమాంక భాసురనిజదే
హాళికమితసాంద్రనీరద, రూపు న్సురవిమతనిహితకోపాటోపున్. ౧

చ. హృదయమునం దలంచి ధరణీశుఁడు క్రమ్మఱ నొక్కవేళ నా
త్రిదశవరాననంబున కతిప్రముదాస్పద మైనరాజ్యసం
పద నరుదేరఁగా నతని భావము గన్గొని యల్ల నవ్వుచుం
దదనుమతంబు మాన్పి విదితంబుగ నచ్చటిబొమ్మ యిట్లనున్. ౨

### —। ముప్పదియొకటవబొమ్మకథ ।—

క. ముప్పదిమూఁటులు క్రమ్మఱి యప్పుడ చనుదెంచినాఁడ వాతనికథ లి
ట్లొప్పఁగదా యిఁకనొకకథ, చెప్పెద నీచేత నీకుఁ జెల్లదు చుమ్మా. ౩

ఉ. సజ్జనరక్షణోన్నతవిశాలభుజాయుగళుండు సర్వసం
పజ్జితకిన్నరేశ్వరుఁ డపారభటోద్భటవైరిమేదినీ
భృజ్జలజక్షపాకరుఁడు భీమబలాఢ్యుఁడు విక్రమార్కుఁ డా
యుజ్జయినీపురంబున గుణోర్జితుఁడై ధర యేలుచుండఁగన్. ౪

క. జననుతుఁడు శాంతిశీలుం, డనఁగా నొకభిక్షుకుండు హరిమూర్తికిఁ దా
నెనయగు భూవల్లభునిం, గనుఁగొనఁ జనుదెంచి ఫలము కానుకయిచ్చెన్.

క. ఇచ్చినఁ గైకొని నృపుఁ డిటు, విచ్చేయుం డనుచు గారవించుచు నతనిన్
సచ్చరితుఁ డనుచు నాసన, మిచ్చి యుచితగోష్ఠి జరపి యెలమిని ననిపెన్.

వ. ఇట్లనిపిన తదనంతరంబున- ౬

గీ. ఆఫలంబు తనగృహాధ్యక్షు చేతికి, నిచ్చి చేచి లోని కేగ విభుఁడు
మఱియు నాతపస్వి మఱునాఁడు గ్రొత్తగా, నొక్కపండు దెచ్చి యొసఁగెఁ బతికి. ౭

శా. ఆపండు న్నృపుఁ డట్లు పుచ్చుకొని భాండాగారిచే నిచ్చి ని
ర్లేపార న్ఫలహస్తుఁడై యవసరం బీక్షించుచు న్భిక్షుకుం
*డేప్రొద్దుం గవితావిలాసమున నక్షేందుప్రతీకాశుఁ డా
క్ష్మాపాలుం గొలువంగ నయ్యె దశవర్షంబు ల్వినోదంబుగన్. ౮

* దేపారం గనరానిశేవమున లంకేశప్రతీకాశుఁడై.

చ. అటు లోకనాఁడు కొత్తఫల మాతఁడు దెచ్చినఁ బెంచినట్టి మ
ర్కటమున కిచ్చె నాకపియుఁ గైకొని మూర్కొని చూచి మెచ్చుచుం
గటుకనఁ బాఱులం గొఱుకఁగా నొకరత్నము గెంజకాంతి ముం
దటఁ బడియె న్నిజప్రభలఁ దద్గృహమండప ముజ్జ్వలమ్ముగాన్. ౧౦

సీ. ఆరత్న మీక్షించి యాశ్చర్యమున విభుఁ డట గృహాధ్యక్షుఁడై నట్టి తెంకఁ
బిలిపించి యిట్టి శ్రీఫలములు దెచ్చిన నరిగి మాణిక్యంబు లైననాని
నన్నిటిఁ దెచ్చిన *నాదాఁపురుసకు మెచ్చి నాఁటికి నవి యిచ్చి వరుసఁ బిదప
శాంతిశీలుం డటు చనుదెంచుటయుఁ జూచి యనఘ నీకట్టి యనర్ఘమణులు
నాకు నిచ్చి యేమి నాయొద్దఁ గైకొనఁ, దలఁచినాఁడ విప్పుడు విలువఁ జూడ
నొక్కరత్నమునకు నుర్వి యంతయుఁ జాల, దన్నిరత్నములకు నెట్టియిత్తు. ౧౧

క. అనవుఁడు నాభిక్షుకుఁ డో, జననాయక దీనికంటె సమధికగుణమౌ
పని గలదు గాన వచ్చితి, ననఘుఁడ వధిపుఁడవు సాహసాంకుఁడవగుటన్.

చ. క్షితివర నా ప్రియంబు విను కృష్ణచతుర్దశినాఁటిరాత్రి యు
న్నత మగు మఱ్ఱిక్రింద మసనంబున నున్న పిశాచపంక్తి స
న్నుతు లొనరించి హోమము మనోరథసిద్ధికిఁ జేయువాఁడ నే
కతమున నీవు నచ్చటికిఁ గ్రక్కున రమ్మటు నాకుఁ దోడ్పడన్. ౧౩

చ. అనవుడు నింతకాలము ప్రయాసమునీదేటికి నాఁడె చెప్పినం
బనివిననే యడంచి యొక బ్రహ్మముఁ జేసితి నేఁడు నీవు చె
ప్పిన సమయంబు దప్పక యభీష్టము నీకొనగూర్ప వచ్చెదం
జనుమని వీడుకొల్పి నృపచంద్రుఁడు మానస ముత్సహింపఁగన్. ౧౪

వ. అంతఁ గృష్ణచతుర్దశి వచ్చినం దద్రాత్రి సమయంబున. ౧౫

క. నీలాంకితభూషణములు, నీలాగురులేపనములు నీలాంబరముల్
నీలోత్పలసరులు నిజదేహాలంకారములు గాఁగ నతఁ డొప్పొందున్. ౧౬

సీ. కరవాలహస్తుఁడై పురము వెల్వడి వీరభావంబుతోఁ బూర్వభాగమునను
డాకినీచండతాండవసముద్దండంబు ఘూకఘూత్కారాతిఘోరపదము
సంహృతశవదాహసమయసముజ్జ్వలచ్చటచటధ్వని విస్ఫులింగసంకులంబు
సకుటుంబవృద్ధజంబుకభీషణాక్రోశసంతతబధిరితాశాంతరంబు

---

*నాడాఁపురమునకు మెచ్చినదానికి నవి యిచ్చి శివ.

కర్పరాస్థిశూలకంకాళనృకపాల, దారుణంబు భూతకారణంబు
నాగభయరసంబునకు నాస్పదం బైన, యా శ్మశానభూమి కరిగి యచట.

క. వటతరువుక్రింద నవలో, కృష్టముగు గుండంబుపొంతఁ దపసిం గని యే
మట పనివంపుము నావుడు, శఠభావముఁ బొగడి కార్యపరుఁడై యతఁ డనె.

వ. ఇచటికిఁ గ్రోశమాత్రమున నొక్క శింశుపావృక్షం బున్నది యందు నిలుకుండగు బేతాళుం డున్నవాఁ డతని నీ వెచ్చట నున్నను దేహంబునం గాని రాఁ డని పంచిన నట చని యనేకవిహంగభుజంగ పిశాచ బ్రహ్మరాక్షస సతతనివాసం బగు నమ్మహాభూరుహంబు డగ్గఱి తదీయశాఖావలంబిత చరణుండును నవలంబమానహస్తుండును నధోముఖుండును నగు నా ప్రేత ప్రముఖుం జూచి. ౧౯

సీ. తరువెక్కి కాళులతగు లూడ్చి యంతలోఁ జేతులు పట్టినం జేతు లూడ్చి
మఱియుఁ గాళ్ళం బట్టి మొఱవెట్టు నాతని మెడమీఁద నిడుకొని పుడమి కుఱికి
బంటున కుచిత మౌ పనికిఁ బంపక భిక్షుకుండు పీనుఁగు మోపఁ గోరి పనిచె
ననిదూఱుఁగాఁ బిశాచాగ్రేసరుఁడు మీఁది కెగసి యెప్పటియట్ల తగిలియుండె
భూవరుండు మోసపోయితి నని తాను, మీఁది కేగి వీఁపుమీఁదఁ బెట్టి
కొనుచు డిగ్గి యేమియును బల్క నోడుచుఁ, గదలి వచ్చెఁ గార్యగౌరవమున.

క. ఆయెడ బేతాళుఁడు జన, నాయకుఁ బరికించి వేఁడి నరవర భార
వ్యాయామము మఱచి సుఖో, పాయంబునఁ దెరువు జరుగునని కథఁ జెప్పెన్.

వ. అది యెట్లనిన. ౨౨

గీ. అఖిలలోకవిదితమైన కాశీపురంబునఁ బ్రతాపముకుటుఁ డనఁగ రాజు
కలఁడు వాని కిష్టకాంత సోమప్రభ, యనఁగఁ గలదు పేరు ప్రాగ్భముగను.

క. ఆదంపతులకు సుతుఁడు ప్ర, మోదాకృతిఁ బుట్టె వజ్రముకుటుఁ డనంగా
మేదినిఁ బరఁగుచు నన్నఁగ, శ్రీదనరారంగ మరునిచెలువు వహించెన్. ౨౪

క. ఆరాజసుతుఁడు బుద్ధిశ, రీరుం డను మంత్రిసుతుఁడు ప్రియసఖుఁడుగ నా
నారూపవినోదముల వి, హారంబులు సలుపుచు న్మహావ్యసనుం డై. ౨౫

ఉ. ఇష్టసఖుండుఁ దా నడవికేగి మృగంబుల వేఁటలాడుచుం
గ్లిష్టశరీరుఁడై కొలని క్రేవ జలార్థము చేరి కన్యకా
సృష్టికి నాద్యలో యనెడు చెల్వలు*గొల్వఁగఁ దారకాంతర
స్పష్టహిమాంశురేఖ కిది సాటియనం బొడఁగాంచె నొక్కతెన్. ౨౬

---

*గొల్వగ నొప్పుచుండగా, స్పష్టహిమాంశురేఖకిది సాటియనందగు కొమ్మఁ గన్గొనెన్.

చ. అనువుగ బాహులోచనకుచాస్యకళ ల్గొనివచ్చినారు తెం
డని బిసమీనచక్రనలినౌఘము నీళ్ళను ముంచి వచ్చి శో
ధన మొనరించి చేకొను విధంబున నంబురుహాకరంబు పొం
*తను విహరించు బాలికయు ధారుణినాథతనూజుఁ జూచినన్. ౨౭

క. ఇరువురమూపుల మదనుఁడు, శరములుగాఁ జేసి పులకసముదయ మొదవన్
నరి నయ్యిరువురమనములఁ, గరఁగించెం బ్రేమరసము గడలుకొనంగన్.

ఉ. అంబురుహాక్షి యప్పుడు ప్రియంబున నొందలగల్వపూవుఁ గ
ర్ణంబునఁ జేర్చి, దంతశిఖరంబుల ఘట్టనచేసి, పాదప
ద్మంబునఁ బెట్టి, వక్షమున దాపి, మనోగతి లక్షణంబు వ
క్త్రంబునఁ దోఁపకుండఁ, జెలికత్తెలు గొంగ్రుఁగ నేగ నూరికిన్. ౨౮

క. ఇటనాథుఁడై వజ్రముకుటుండు పి ఘనభుజుఁడు దన్నుఁ గొల్వఁగఁ బురికా
దట నరుదెంచియు నొకచెం, గట నుండెం దెలియరాని †కనుబేటమునన్.

వ. ఇట్లా కన్నియ నామున్ను జన్మప్రేమాతిశయంబు లెఱుంగమి మిగులఁ బొగు
లుచు దాని తగులు వగల నొగులుచున్న రాజకుమారుం దెలుపకుండుట
బుద్ధిగా దని బుద్ధిశరీరుండు డగ్గఱి నీ కింతచింత యేల విను మా కోమలి తల
మీఁది యుత్పలంబు కర్ణంబున జేర్చుకొనుట కర్ణోత్పలుం డను రాజు గలఁ,
డది దంతఘట్టితంబు సేయుట దంతఘట్టకుం డను దన్మంత్రి గలం, డది పద
పద్మంబున మోపుటం బేరు పద్మావతి యను, నది హృదయంబున నత్తుట
నీవ హృదయేశ్వరుండ, వని సూచించె నప్పుడే నిశ్చయించితి నాకర్ణోత్ప
లుండు ‡కుంతలదేశం బేలుచుండు నని వింటిమి. ౩౦

ఉ. ఆతనిమంత్రికూఁతు భవదంగనగా నొనరించువాఁడ ర
మ్మా తలపోఁత లేల యని మానవనాథతనూజుఁ గొంచు న
న్నీతని గూఢవేషముల నేగుచుఁ ॥కాంతలకంబు చేరి మా
¹ర్గాతిథివృత్తి నొక్కతె గృహంబున నిల్చి యనుక్రమంబునన్. ౩౧

సీ. ఈపురం బేలురా జెవ్వఁ డాతని మంత్రి యెవ్వఁ డాతనికూఁతు రెవ్వరొక్కొ
యింతయు నెఱుఁగుదువే యని యడిగిన నుర్వీశ్వరుండు కర్ణోత్పలుండు
తన్మంత్రివర్యుండు దంతఘట్టకుఁడు తత్తనయ పద్మావతి యనఁగఁ గలదు
దానికి నే నిష్టదాసినై వర్తింతు నని యది చెప్పిన నాత్మఁ బొంగి

*తనిలిచియున్న బాలికయు. †కనుజకనమునన్ ‡కళింగదేశం ॥నేగికళింగపురంబుసొచ్చి
¹ర్గాతురవృత్తి.

మంత్రిపుత్రుఁడు తనమాట సిక్కువమైన, నతని నూఱడించి యదియ యటకు
దూతిగాఁగ మొదలుదొరకొని తమరాక, చెప్పిపుచ్చి రపుడు చెలియకడకు.

క. అది చని యొక రాకొమరుఁడు, సుదతీ సితలఁ పెఱింగి † సుగుణత యొందం
గదియఁ జనుదెంచి నమ్మద, మొదవఁగ నాయింట విడిసి యున్నాఁ డనినన్.

వ. అది విని గూఢభావం బేర్పడకుండ దాసిని భర్జించి రోమకుసుంబుసం గర్పూ
ర మలయజ సాంద్రంబు లగు రెండు చేతుల దాని రెండుచెక్కులం దనపది
వ్రేళ్లు నంట వ్రేసిన నది ఖిన్నవదనయై తిరిగి చనుదెంచి తత్ప్రతాపమానంబు
సూపిన నారాకొమరుం డింక నాకేది దని యుష్ణరసనం దత్సహచరుం
డగు బుద్ధిశరీరుం డి ట్లనియె. ౩౬

సీ. చింతింప కిఁక దీని చక్కఁదెలసి పదిరేఖలుగ వ్రేసి పంపు టరయ
నిదిశుక్లపక్ష మీపదిదినంబులుఁ బుచ్చి రమ్మని చెప్పుట నమ్ము మనుచుఁ
దెలిపి యీపదిదినంబులుఁ బుచ్చు యాదాసఁ బ్రార్థించి యెప్పటియట్ల పనుప
నది తోఁటక్రియ మాటలాడఁగాఁ గుంకుమనూఱడి నఖిఁ బిల్చినోఁ మీఁద
దీని నడుపు మనుచుఁ దెగి మూఁడువ్రేళ్ల వ్రే, యించి వెడలనడిచె వంచనమున
మగిడివచ్చి కుంకుమదగ్వాంకితము లౌ, పెట్లు సూపె నది యభీష్టమునుర. ౩౭

గీ. చూచి యాసకేమిఁ ‡ జూకురుఁ బొందుచు, చచ్చుటొప్ప ననుచు వెచ్చనూర్పు
వజ్రముకుటుఁ బోగల పల దిన లత్సుఖుఁ, డాన గలుగఁ దెలిపి దానిఁ బిలిచి.

వ. ఆకన్నియ రజస్వల యై యుండం బోలుఁ గావున నెట్టిగా నిమూఁడు వ్రేట్లు
వ్రేయించు త్రోలంచి నిమూఁడు దినంబులుం గడపి యింక నొక్క తోయంబె
యరుగవలయు నని వేఁడుకొనిన నది యుం గ్రమంబున నాలుగవనాఁడు
కన్యకాసౌధంబునకుం జని మగిడి వచ్చి. ౩౮

మ. నగుమోమొప్పఁగ నంటమాట వినుచు న్న న్నాదరింపంగ నే
నుఁగు తద్వాళి మదించు కంబము వెన న్నుగ్గాడి యేతెంచిన
న్నాగనాల న్వడలంగరా డనుచు నంభోజాక్షి పీఠంబుపై
డిగజాఱ న్ననుఁ ద్రాటఁ గట్టి విడిచెన్ డెందంబు బిట్టుల్లఁగాన్. ౩౯

క. అనవుడు తన్నారంబునఁ, జనుదెమ్మను టయ్యె ననుచు జనపతిసుతునిం
గొనిచని యాపిఠముపై, ననిపె నతని మీఁదివార లటు చేఁదుకొనన్. ౪౦

† సుందర మొదవన్ - సుగుణతనమునన్. ‡ సుర్కుచుఁ బొర్కుచు.

శా. ఆసాధ్వీ తరళాక్షి రత్నమయపర్యంకంబుపై నుండి త
ద్దాసీలోకకృతోపచారుఁ డగుచుం దాంబూల పుష్పాదు లు
ల్లాసం బందఁ జెలంగి కైకొనుచు బాల న్నిగ్గుదేఱం బరీ
హాసోక్తిం బఱికించి రాకొమరుఁ డేకాంతంబునం బ్రోడయై. ౪౧

క. తలఁపునకుఁ జొక్కఁ గొను నగ్గల మగుతమకమున బాలఁ గౌఁగిటఁ జేడి మైఁ
బులకలు మొలవఁగఁ దలకొని, చులకఁగ రతిసుఖము చవులు చూపుచుఁ గవసెన్.

ఉ. ఈగతిఁ బెక్కునాళ్ళు సుఖియించుచు నుండి విదేశభూమిలో
నేగతి నున్నవాఁడొ తన యిష్టసఖుం డని యిచ్చలోనఁ జిం
తాగతుఁడైన దీనికిఁ గతం బిటు నేఁటిది చెప్పు మన్న నా
త్యాగమనంబుఁ దన్మతియు నాతని యున్కియుఁ జెప్పె నేర్పడన్. ౪౩

క. అది విని నీ కాప్తుఁడు నా, హృదయస్థితి దెలుపఁగు జాణఁ డీక్రియ దాసీ
సదనమున నొగులుచుండఁగ, నది యేలా చెప్ప వాతఁ డాప్తుఁడు గాఁడా.

క. ఆతనికి విం దొనరింపం, జతురుఁడు నను మెచ్చుఁ బాయసముఁ బక్వాన్నా
న్వితముగ ఘృతముం గొనిచని, యతిముదమునఁ బెట్టి యింటి కరుదెమ్మనుచున్.

సీ. అపదార్థములు గయ్యమున సమకూర్చి యాత్రాడు వెంటనే యనుప నతఁడు
చని దాసిగృహమునఁ దన యిష్టసఖుఁ గాంచి బాలిక యిదె విందు వని చెనిన
సకట నాయ్యుసఁ జెప్పక యుండ నైతివి తెమ్మీఁది చిత్తంబు దరలుఁ గాన
నతులిత శుచిలికాని నైతురె నాకును విషము వెట్టెది దొడ్డ విందు వని చెఁ
జూడుమనుచు నతఁడు శునకంబునకుఁ బెట్టె, నదియుఁ దినుటతడ వయవనిఁ గూలె
నదిరి వారిచిత్త మెఱ్ఱఁగి వర్తించెడు, వారి కేల కీడు వచ్చు నరక. ౪౬

వ. ఇట్లు దృష్టాంతంబు చూపి నిశంక గూఢంబున నేగి యతనికి భోజనంబు
వెట్టితి నని చెప్పి మధుపానమత్త యగు నమ్మత్తకాశినికి లోఁదొడ గోరు
నాట మూఁడు పోటులు వరుసం బొడిచి పాదభూషణమ్ము గొని రమ్మిటుఁ
గార్యంబు చూచుకొంద మని యనిపిన నతండు నని యాక్రమం బొనరించి
యందియుఁ గొని వచ్చిన. ౪౭

ఉ. అక్కడ మాసి తత్పురి యుపాంతమున స్మశానంబులోన గో
రక్షుఁడు మీననాథుఁడు ధరం జరియించుచు విశ్రమార్థమై
యిక్కడ నిల్చినారొ యన సిద్ధులు నద్ధతి సిద్ధవేషులై
యొక్కమఠంబు గట్టుకొని యుండిరి శూలము కేలఁ గ్రాలఁగన్. ౪౮

క. ఒకనాఁ డటు కర్ణోత్పలు,ని కొడుకు మృతుఁడైన నెఱిఁగి నీతివిదుఁడుమం
త్రికుమారుఁడు నృపసుతు చే,తికి నూపుర మిచ్చి సంతఁ ద్రిప్పఁగఁ బనిచెన్.

క. అమ్మెద నని చూపుము తెగ, నమ్మకు మఱి దీనిజాడ లడిగిన నీచి
త్తమ్మునఁ గలఁగక నా కీ, సొమ్మిచ్చెను గురుఁ డటంచుఁ జూపుము నన్నున్.

సీ. అనవుడు నౌఁగాక యని పురంబున కేగి యంగడి నమ్మఁజూపంగ నొకతె
మనపాప సొమ్మని మంత్రికిఁ జెప్పిన నాతఁడు సొమ్ముతో నతనిఁ బట్టి
పృథివీశుముందఱఁ బెట్టినఁ గలుషించి చెప్పరా యిది యెట్టు చేరె ననిన
నే ముచ్చుఁగాను మీ కీజాడఁ జెప్పెద బంటుల నావెంటఁ బనుపు మనుచుఁ
గొంద ఱారెకులను దోడ్కొనుచువచ్చి, నాకుసొమ్మిచ్చెనీగురునాథుఁ డనుచుఁ
జూప వారలుమదిఁ గడుఁ జోద్యమంది,యట్టి నేమంబునకు సంశయంబునొంది.

క. ఓగురునాయక యీ సొ,మ్మేగతి నినుఁ జేరెఁ జెప్పవే తెమ్మనినన్
జోగులము మేము మాకట, రాఁగూడదు గాన రాజు రమ్మనుఁ డిటకున్.

క. అతనికిఁ జెప్పెద మనవుడు, నతివేగమ యేగి వార లటు వినిపింపన్
క్షితిపతియును మఱి నతివి,స్మితుఁడై చను దెంచి కపటసిద్ధుని మ్రోలన్.

క. వినతుఁడై యున్న యాతని, గనుఁగొని నీపేట దంతఘట్టకుసుత డా
కిని యై యీమసనములో,నను రాత్రులు దిరుగు నది దిగంబర యగుచున్.

క. ఈరాత్రి నీకుమారుని, మారిమసఁగినట్లు చంపి మలయుఁగ నేనా
ఘోరాతిశూలనిహతిఁ ద,దూరుస్థలి నొంచి చరణ మొడియుఁగ నెగసెన్.

క. కాలు విదిర్చిన నందియ, కీలెడలినఁ బుచ్చుకొంటి క్షితినాయక యే
స్త్రీలను జంపరు గావున, నాలలనను వెడలనుపు మంతియ చాలున్. గీః

క. అనవుడు వెరఁగంది భయం,బున మంత్రితనూజసౌధమున కంగనలం
బనిచి తొడపైఁ ద్రిశూలం,బునఁ బొడిచిన యట్టులున్న *పోటులు దెలిసెన్.

గీ. తెలిసి శోకరోషకలుషుఁడై యారాజు, మగిడి పురికి నేగి మంత్రికూఁతు
దయ్యమనుచుఁ బ్రజలుదలఁకఁగా వెడలఁగొ,ట్టించెఁ జూడనిదికడింది యనుచు.

శా. ఆకన్యామని దుఃఖమూలమునఁ బ్రాణాంత్యంబు చింతింపఁగా
నాకాశీపురరాజపుత్రకుఁడు వ్యాఘ్రాకారుఁడై తన్నన
శ్యైకం బార్చుచు †వెజ్జుజోగిఁ దనయిష్టుంగా నెఱింగించి య
స్తోకం బౌ నిజరాజ్యముం దెలుపుచుం దోడ్కొంచు నేగెం బ్రియన్. గీ

*భూపతిదెలిసెన్ †వెద్యజోగి.

క. తదనంతరంబ యొక నా,ల్గుదినములకు దంతఘట్టకుఁడు సతియును దా
మదిఁ *గూఁతుశోకదహనము,పొదివినఁబరలోకమునకుఁబోయెం బెలుచన్.

క. ఆపాపము గడపటఁ గా,శీపతిపుత్రుండొ యతనిచెలికాఁడో యీ
భూపాలుఁడొ వీరలలో, నేపురుషుం డొందుఁ జెప్పు మెఱిఁగినకొలఁదిన్.

సీ. ఎఱిఁగి చెప్పకయున్న నిప్పుడే నీతల పది వ్రక్కలై పడు నిది నిజంబు
కావునఁ జెప్పుమా నావుడు నిఁక నూరకుంట మోసం బని యుర్వీవిభుఁడు
కామాతురుం డౌచుఁ బ్రేమ రాకొమరుండు †తనపనిఁగాఁ జేసికొనుటతగవు
సచివసూనుఁడు నిజస్వామి కార్యమునకు మర్మంబుసేయుట ధర్మపథము
తలవరులచేత వానివర్తనము లెల్ల,మొదలఁదెలియక యదినిజంబుగఁదలంచి
చేసెఁగావునదురితంబుచెందుఁ బ్రభుని,రాష్ట్రకృతమైనపాపంబురాజుఁబొందు.

క. అనవుడు బేతాళుఁడు నె,మ్మనమునఁ గొనియాడి యతని మౌనత్యాగం
బున నిలువక యెగసి రయం,బునఁ జని తరుశాఖఁ దగిలెఁ బూర్వస్థితితోన్.

వ. ఇట్లు విడిపించుకొని పోయిన. ౬౫

క. ఆనరపతి క్రమ్మఱఁ జని, పీనుఁగు క్రియ వ్రేఁపుమీఁదఁ బెట్టుకొని చనం
గా నొకకథనెపమున న,మ్మౌనము విడిపించి యతఁడు మగుడం బాఱెన్.

వ. ఇట్లు మొదలికథంబోలె సారెసారెకుం గథలు చెప్పి మఱుఁగులైన సదుత్త
రంబు లందుచుం బరికించుచు నిరువదియేనుమాఱులుదాఁక రాకపోకలనల
యించి యతనివివేకంబునకు స్థిరోద్యోగంబునకుం బరిణమించి బేతాళుండు
మే లొనగూర్పం దలంచి. ౬౬

క. నరనాథ సర్వలక్షణ,పరిపూర్ణుఁడ వంచు నిన్ను బలిసేయ మదిం
బరికించి కపటభిక్షుకుఁ, డరుదుగ ననుఁ దోడితేర ననుపుట గంటే. ౬౭

గీ. నన్నుఁగొంచు నేగ నిన్నునుసాష్టాంగ,మెఱఁగుమనిన మ్రొక్క నెఱుఁగఁదొల్లి
నేఁడు నిన్నుఁ జూచి నేర్చెద నిప్పుడు, మ్రొక్కిచూపు మనుము మోసపోక.

క. ఇటు మ్రొక్కుమనుచుఁ జాఁగినఁ, దటుకున నడిదమున వాని తల ద్రెంచి నను
త్కట మగు ననలములో నొ,క్కట వైవుము సిద్ధులెల్ల ‡గతివడు నీకున్.

చ. అనవుడు నట్ల యియ్యకొని యాతని మూఁపునఁ బెట్టుకొంచు దె
చ్చిన మది మెచ్చి వాఁడు మును సెప్పిన రీతిని మ్రొక్కుమన్న నే

* గూఁతుశోకదహనంబున † తనదానిగా ‡ గనఁబడు.

రనిక్రియఁబల్కిన స్తుతి ధరం బ్రణమిల్లిన వానిమస్తకం
బనువునఁ ద్రెంచి పావకున కాహుతిగా నొనరించి సిద్ధుఁడై. ౨౦
గీ. ఆత్మరక్షణాధ్యుఁ డగువాని నటువేల్చి, నంత నూతనాథుఁ డతని మెచ్చి
యెప్పుడైనఁ దలఁపు మేవచ్చి నిల్చెద, సిద్ధు లెనిమిదియును జెందుననియె.
క. సుర లటు పేర్కొని విద్యా,ధరరాజ్యము గలుగనొసఁగి తద్గుణముల క
చ్చెరు వందుచు నేగిరి భూ,వరుఁడును బేతాళునవిపి వచ్చెం బురికిన్.*
శా. ఈసామర్థ్యము నేర్పుఁ దెంపు ఘనితాధీశత్వము న్లేక నీ
కీసింహాసన మెక్కఁ బాడి మదిలో నీక్షింపు మా యన్న ను
ల్లాసం బెల్లఁ దొలంగి తద్గుణగణశ్లాఘాపరుండౌచు ల
జ్జాసంగవ్యథఁ గ్రమ్మఱం జనియె భోజక్ష్మాధుం డింటికిన్. ౨౩

— ముప్పదిరెండవబొమ్మకథ. —

క. తదనంతరంబ యా ము,ప్పదిరెండవబొమ్మయెనఁ బద మిడు మని స
మ్మదమున నిఁకఁబల్కెఁ ఘనని,మదిలో వలఁదలఁచియుతఁడుమఱునాఁ డెలమిన్.
క. సన్మునిహృదయారాధితుఁ, జిన్మూర్తిఁ గృపావిశేషు శేషాభరణు
న్మన్మథమదగజకేసరి, జన్మజరామృత్యురహితు సర్వేశ్వరునిన్. ౨౫
క. డెందంబునఁ దలఁపుచు సిం,హాసనమణిపీఠ మెక్కఁ గడఁగెడు నెడ నా
కందువ నిలిచిన బొమ్మ వె,సం దిన్నఁగి నగవుతోడ జనపతిఁ బలికెన్. ౨౬
చ. వలదన నేల యిట్టి దురవస్థలఁ బొందఁగ నేల నీకు భూ
తలమున విక్రమార్కుగతి ధర్మము సత్యము సాహసంబు ని
శ్చలముగ నిల్పలేని మనుజప్రభుఁ డీదెస మెట్టఁజూచినం
దలఁపులు నిష్ఫలంబు లగుఁ దత్త్వ మెఱుంగని బుద్ధి నిన్నిటన్. ౨౭
చ. అతని గుణక్రమం బెఱుఁగు మయ్య భుజాబలభీమసేనుఁ డా
తతరణకౌశలార్జునుఁడు ధర్మయుధిష్ఠిరుఁ డార్తరక్షణా
చ్యుతుఁడు కృపాదిలీపుఁ డరిసూదనభార్గవుఁ డర్థబోధవా
క్పతి విభవామరేంద్రుఁ డనఁగా నతఁ డుజ్జయినీపురంబునన్. ౨౮
చ క్రతువు లనేకము ల్నడిపి గౌరవ మేర్పడ నుర్వి సప్తసం
తతులును నిల్పి వేదనినదంబు లవిప్రగృహంబులందు నం

---

*ఈకందమునకు మాఱుగా, వ. అనిన నట్లు విక్రమార్కుండు సంకల్పసిద్ధుండయ్యెఁగావున-
అని యొక ప్రతిలోఁ గలదు.

తతముఁ జెలంగ దీను లతిదానముల న్నగడంగ ధర్మసం
గతి మెఱయించె రాజసవికారము లెవ్వియుఁ జెందకుండఁగన్. ౭౯
చ. కఱవులపే రడంచి యుదకంబుల నెప్పుడు సర్ణవాకృతిం
జెఱువులు నిండియుండఁ దనుసీమలఁ దప్పక నాల్గుజాతులుం
దఱచుగ ధర్మము ల్నెఱపఁ*దస్కరజాతుల నప్రమత్తత
న్నెఱయఁగనీక సజ్జనులు మెచ్చఁగ శాశ్వతకీర్తికాముఁ డై. ౮౦
ఉ. అంబుజమిత్రు వంశ మని యార్యులు సన్నుతి సేయఁగా సము
ద్రంబులు నాల్గుమేర లగు ధారుణి యంతయు నేలుచుం బ్రతా
పంబున రాజు లెల్లఁ దన పంపు చరింపుచుఁ గొల్వఁ గార్యఖ
డ్గంబుల నైరులం దునిమె గట్టిగ సత్యము నిల్పకోర్కిన్. ౮౧
సీ. సత్త్వంబునను మహైశ్వర్యంబుగా గెల్చి వసుధేశులను నాత్మవశులఁ జేసి
వరరత్నకనకాది వస్తువు లన్నియుఁ దనసొమ్ముగాఁ జేసికొని యతండు
హయమేధములు మొదలైన యాగములందుఁగూడి దేవతలెల్లఁదోడుపడఁగ
బడుగులు వేఁడినఁ బ్రాణంబు లైనను వంచింప కొనఁగెడు వ్రతము వట్టి
సర్వదిక్కులందుఁ జాటించి యర్థులఁ, గూడఁ దిగిచి వారు గోరినట్లు
యాళ్ళ నర్థమును యథోచితంబుగ నిచ్చి, శాసనంబు గాఁగ శక మొనర్చె.
వ. భువిలో నభూతపూర్వంబు నద్భుతంబు నసుకృత్యంబు శకం బనంబడుఁ
దొల్లి జరుగు శ్రీరామశకంబు యుధిష్ఠిరశకంబు నడంచి నిజశకంబు నిల్పిన
నందానందాది సంవత్సరాద్యమ్మున విక్రమార్కశకంబై చతుర్లక్షజ్యోతి
శ్శాస్త్రగతిప్రవర్తకం బయ్యె ౮౩
గీ. సమము శాలివాహనశకంబు గలిగియుఁ, జెడక యుత్తరమునఁ బుడమిలోన
నెన్నిచూడఁ బడియు నెనిమిది వేలేండ్లు, లతనిశకము రూఢినలరఁగలదు.౮౪
క. ఈపాటి మహిమ గుణములు, నీపాలం గలిగె నేని నేఁ డెక్కు వృథా
టోపంబులు పల దని యో, క్ష్మాపాలక నిన్ను మాన్పఁ జలమో ఫలమో.
క. అని చెప్పి మఱియు నాతని, మన మలరఁగఁ బలికె నిన్నిమాటలు మానే
ర్పున నతనిమహిమకొలఁది, †న్వివరించితి మింతెకాక నీవల్పుఁడవా.
క. నరనారాయణులనఁగాఁ, బరఁగెడు హరిమూర్తు లుర్వి ఫల్గునదామో
దరులై పుట్టిరి నాఁ డా, నరుఁ డతఁడై పుట్టినాఁడు నరవరతిలకా. ౮౭

* దస్కరజాతుల † వినిపించిననింతనేమి.

క. ఈకలియుగమున విద్యల, కేకడఁ జేపట్టు లేమి యెఱిఁగి పలికి వా
ణీకాముని వినిపించిన, నాకమలభవుండు సెప్పె నచ్యుతుతోడన్. ౮౮

*గీ. అచ్యుతుండు విద్యలైశ్వర్యమునఁ గాని, మెఱయ వనుచుఁ జెప్పి యెఱుకగలుగ
నరునిఁ బుట్టఁ బంచె నరపతిత్వము గోరి, యతఁడు నవని నీవయై జనించె.

క. నరునకు నారాయణునకు, నరయఁగ భేదంబు లేదు హరి యొక్కఁడు న
య్యిరువురయి యగుఁ గావున, వెరవుగఁ బరికింప నీవ విష్ణుఁడ వనఘా.

క. ఈపుణ్యుని నినుఁ జూచిన, శాపావధి గలిగెఁ గల్మషం బడఁగెఁ గులో
ద్దీపక! "నావిష్ణుః పృథివీపతి" యనుకీర్తి నీకు విహితం బయ్యెన్. ౯౧

చ. అన విని చోద్యమంది వసుధాధిపుఁ డప్పటి శాపకారణం
బానరఁగఁ జెప్పు మెవ్వ రని యుత్సుకుఁడై తను వేఁడినం గ్రమం
బున నది క్రమ్మఱం బలికె భోజనృపాలక! పార్వతీసఖీ
జనులము నేము దేవి కనుసన్నల దగ్గఱి కొల్తు మెప్పుడున్. ౯౨

క. ఒకనాఁ డేమును నయ్యం, బికయును విశ్రాంతి కేగి శుకపికభృంగ
ప్రకరపరితోషకర మగు, నొకవనమున విరులు గోయుచు న్నెడ వేడ్కన్.

సీ. కన్నుల విని గాలిఁ జెన్నొందు నందియ యనుగుఁదమ్మికి బెడఁగడరఁ జేయ
నందిని నులికించు పెందోలు హారంబట్టు కైవడి నునుపారఁ గాసి వోసి
తలఁచినయంతనె వలపులఁ దలకొల్పు వెలిపూఁత మేనెల్లఁ గలయఁ బూసి
జక్కవకవ కెదురెక్కుహా రేవెలుఁ గెలమితో జడలపై వెలుఁగుచుండ
విసము మెడనుండియును దీప్తి( వెలికిఁ దోఁపఁ, గేలశూలంబు ఫణిపతిలీల మెఱయ
మిండజంగమై యామంచుఁగొండకూఁతు, నెదుటి కరుదెంచె ముక్కంటి చదురులాఁడు

క. ఆచందము గనుపట్టం, జూచిన యావేళ మనసిజుఁడు మున్నుఁ దెగం
జూచి తనకమ్ముఁదూపుల, మాచిత్తము లెల్లఁ గరఁచె మానము లెడలన్.

క. పులకించెఁ జెక్కు లలికం, బుల లేఁజెమ రొత్తె నధరముల నదరొదవెఁ
వలువల గనయము లూడెం, †బలుకమఱచియుంటిమేము ప్రతిమలమాడ్కిన్.

క. ఆతఱి నయ్యంబిక మా, చేతోగతు లెఱిఁగి కనలి చెలిమికి వెలిగా
భూతలమునఁ ‡బుత్తళులై, చైతన్యము లుడుగుఁ డనుచు శాపంబిచ్చెన్.

---

* అచ్యుతుండ విద్యలైశ్వర్యమునఁ గాని, మెఱయవనుచుఁ జెప్పి యెఱుకగలిగి
యవనిఁ బుట్టఁబంచె నాహరియిపుడు నీ, వై జనించినాఁ డవనిపాల.

( దీప్తి † బలుకక్కఱచుంటిమేము ‡ బుత్రికలై.

ఉ. ఆక్రియ శాప మిచ్చిన భయంబున నందఱు మాత్మ లజ్జర
త్యాక్రియసన్నిపాత ముకుళంబగు నైవడిఁ గామవిక్రియో
పక్రమ మానసం దెలిసి పార్వతికిం బ్రణమిల్లి తల్లి మా
కీక్రియ శాపమోక్ష మగు నింత దలంచుట మాతృకృత్యమే! ౯౮

మ. అనుచుం బ్రార్థన చేసిన న్విని కృపాయత్తాత్మయై మీరు కాం
చనపాంచాలికలై జనించుఁ డొక ప్రస్తావంబునం బుణ్యవ
ర్తనునిం జెప్పఁగ వాక్యసిద్ధి యగుఁ దత్కాలంబు మీశాపమో
చనమౌఁ బొందని వీడుకొల్పిన మనస్తాపంబునం బిమ్మటన్. ౯౯

వ. ఒక్కమాఱె భూలోకంబునకు రానోడి, మాసంప్రార్థన విశ్వకర్మనిర్మితం బగు నయ్యింద్రసింహాసనంబున నుండి పదంపడి భూమికి వచ్చి యీయుత్తమ నాయకు గుణకథనార్థమై యిన్నిన్నిమాఱులు వారించితిమి. నాపేరు శృంగారతిలక యనం బరఁగు, వీరలు జయయు ను, విజయయు, మలయావతియు, ననంగసంజీవనియు ను, గంధర్వసేన యుఁ, బ్రభావతియు, సుప్రభయు, సంభోగనిధియు, సుభద్రయుఁ, జంద్రికయు, కురంగనయనయు, ననంగధ్వజయు, నిందువదనయు, విలాసరసికయుఁ, గోమలియు, సౌందర్యవతియు,లావణ్యవతియు, లజ్జావతియు, నిందుమతియు, జనమోహినియును, విద్యాధరియు, హరిమధ్యయు, సుఖప్రదాయినియుఁ, బ్రబోధవతియు, మలయవతియు, హంసగమనయు, నంగసుందరియు, సుకేశియుఁ, జతురికయు, వామాంగియుఁ, దలోదరియు, *నను పేరులు గలవా రని యెఱుఁగు మిట్టి మేమును- ౧౦౦

క. బొమ్మల మై యీమణిపీ,ఠమ్మున బహుకాలముండి డస్సితి మని చి
త్తమ్ములఁ బొగులఁగ మాభా,గ్యమ్మున నీతోడ మాట లాడంగలిగెన్.

క. కష్టంబు వీడె నీకే,యిష్టం బని వేఁడు మిప్పు డిచ్చెద మనినన్
సాష్టాంగ మెరఁగి భోజుఁడు,హృష్టుండై పలికె వారిహృదయము లలరన్.

క. మీకృప సంపద లన్నియు, నా కుండఁగ నేమి ప్రార్థనము భవదీయా
లోకము గలిగెను బుణ్య,శ్లోకుఁడ నైయుండఁ గంటి లోకులు వొగడన్.

క. అని వినయోక్తులు వలికినఁ, గొనియాడుచు నిలిచి రాజకుంజర నీచే
సిన యుపకారమునకు నే, మని ప్రత్యుపకృతి యొనర్ప నర్హము మాకున్.

---

* మనోహారియు, మానవతియు, పద్మపాణియు, నీలవేణి, శుకవాణియు, పులినశ్రోణియు, నిరుపమయు నను పేరులు ప్రత్యంతరములలో నున్నవి. వీనిం జేర్చిన ౩౨ నకు మించినవి.

చ. సకలకళాప్రవీణుఁడవు సజ్జనరక్షణదక్షిణుండ వం
ధకరిపుభక్తిశీలుఁడవు దానవినోదివి సర్వభావభా
వకుఁడవు విష్ణుమూర్తివి దివానిశముం గవిపారకార్థిగా
యకనుతిశాలి పృథ్వీపతి వల్లుఁడ వౌ భువి భోజభూవరా! ౧౦౫
శా. నీ కేవాంఛయు లేకయున్న వినుమా నిన్నెవ్వఁ డీక్షించినన్
మాకిష్టంబు సరస్వతీవిభవ మామర్త్యుండు వేపొందు, వా
క్ప్రాభవుం డై విలసిల్లఁ జేసెదము భూపాలాగ్రణీ నీయశం
బాకల్పంబుగ నొప్పఁగాత జనలోకానంద మై సాంద్ర మై. ౧౦౬
సీ. కన్ను లయ్యును బండికన్నులయ్యును జంద్రసూర్యులెవ్వనికడసొంపుగనిరి
సుతుఁడయ్యురథము పైసూతుఁడయ్యునుసురజ్యేష్ఠుఁడెవ్వనికడశ్రేష్ఠుఁడయ్యెఁ
దల్పంబునయ్యు నాకల్పంబు నయ్యు నాగేంద్రుఁ డెవ్వనికడ నెన్నఁబడియెఁ
బదమయ్యు మస్తకాస్పద మయ్యు నాకాశమధ్య మెవ్వనికడ మహిమ కెక్కె
నట్టి యుభయమూర్తి హరిహరనాథుండు, దేవదేవుఁ డిష్టదైవ మగుచు
నెరయఁ బ్రోచుఁగాత నీకొల్వువారల, భోజనేంద్రభోజ భోజరాజ. ౧౦౭
క. పర్యాప్తంబుగఁ గథ లీ, మర్యాద న్విన్నయట్టి మానవునకు నౌ
దార్యంబును దెగువయుఁగాం, భీర్యమ్మును బ్రియమునయముఁ బెంపువహించున్
మ. అని దీవించి యుమాసఖీజనులు దివ్యాకారస ప్తి సొం
పున నాకాశమున న్మెఱుంగులక్రియం బొల్పారునుల్లాసపం
జనితప్రాభవచోవిలాసముల నాశ్చర్యంబు రెట్టింప నా
జను లెల్లం దముఁ జూడఁగాఁ జనిరి భోజశ్రేష్ఠు నగ్గించుచున్. ౧౦౯
శా. భోజేంద్రుండును నక్కరాము హృదయాంభోజంబులోఁ గాంచి ని
ర్వ్యాజం బై విలసిల్లు యత్నమున విద్వత్సన్నిధిన్ దానిపైఁ
దేజోమూర్తిఁ ద్రిలోకవంద్యుని *మహాదేవు న్మను న్నిల్పి త
త్పూజాలబ్ధ వరప్రసాదమహిమన్ భూమండలం బేలఁగన్. ౧౧౦
శా. సద్యోనిర్ణయ వాదులు న్సరసులు †న్సంగీతకావ్యక్రియా
విద్యావంతు లనంతశిల్పరచనావిజ్ఞానులు న్సర్వసం
పద్యోగ ప్రథమానకీర్తియుతులు న్భామామనోరంజనా
హృద్యాకారులుఁ బుణ్యవర్తనులు నై యేపారి రుర్వీజనుల్. ౧౧౧

* మహాదేవున్నివున్నిల్పి. మహాదేవుం దగన్నిల్పి † సంగీతవాద్యక్రియా.

మ. అనుచుం జెప్పిన నద్రిజాత మిగులన్ హర్షించి యోదేవ యే
నును బూర్వంబునఁ గొంత వింటిఁ బిదప న్నూత్నప్రసంగంబున
న్నవనింపౌగతి నేఁడు విస్తరముగా వింటి న్మహావీరుఁ డా
తనిసామర్థ్యము నీ ప్రసాదమునఁ జిత్రం బయ్యె మృత్యుంజయా. ౧౧౨

క. *నాకోరిన కథలెల్లను, నేకతమునఁ దెలియ నానతిచ్చితి దేవా
యీకలియుగపర్యంతం, బీకథలు ప్రసిద్ధి కెక్కు నిట నీకరుణన్. ౧౧౩

మ. ‡అని యీరీతి నుమామహేశులకు సాంద్రానందసంధానమై
విననింపై కవిసమ్మతప్రస్తుతమై విద్వన్మనఃపద్మజీ
వనమై పావనమై మహాసనకథాద్వాత్రింశి కర్ణామృతం
బన నెల్లప్పుడుఁ జెలుఁగాత భువిలో నాచంద్రతారార్కమై ౧౧౪

శా. అంభోరాశిజలప్రపూర్ణహృతివ్యాసక్తచిత్తాంబుజుం
గుంభీసంభవముఖ్యసర్వమునివాగ్గుంభస్తుతారంభునిన్
జంభారాతిసమీహితాయసముహస్తంభాంతసంభూతసం
రంభాటోపవిదారితారివరుఁ బ్రహ్లాదప్రతిష్ఠాపరున్. ౧౧౫

శా. బాణాగారముఖాభిరక్షణగుణప్రారబ్ధ యుద్ధక్రియా
క్షీణోపేంద్రసుహృత్త్వకృత్యుని దృఢాంగీకారసన్మానిగీ
ర్వాణాధీశసమర్చితాంఘ్రియుగళు న్వామాంగ[illegible]
ర్వాణీమగ్నమనోంబుజుం ద్రిభువనావ[illegible]భూషేశ్వరున్. ౧౧౬

మాలిని. నవహిమకరజూటా నందితామర్త్యకూటా
జవనవృషభవాహా శంఖచక్రాంకదేహా
ధవళనిజశరీరా దానవధ్వంసకారా
శివమురరిపురూపా శిష్టదృష్టస్వరూపా. ౧౧౭

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలిక[illegible]కోట్టవిభాళ
కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాట ద్రవిళాంధ్ర మహారాష్ట్ర
భూపాలరూపనూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెల
నాటిపృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొలని వెన్నయామాత్య పౌత్ర హరి
తసగోత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజ విరచితం బయిన
సింహాసనద్వాత్రింశిక యను కావ్యంబునందు బేతాళహరణంబును, బద్మావతి
యితిహాసంబును, విక్రమార్కుని యష్టప్రసిద్ధిసంసిద్ధియుఁ దన్మహాసామర్థ్యంబును,
బొమ్మలశాపాగమనమోక్షప్రకారంబును దదీయ నిజస్వరూపప్రాప్తియు నన్నది
సర్వంబును ద్వాదశాశ్వాసము.

UNIVERSITY OF HYDERABAD
S N Reddy
LIBRARY

---

* నాకోరినకోలఁదినియ్యా, ‡ అనుచుం బ్రార్థనచేసెఁ గావున నరేంద్రానందసంధానమై త్రిభువనవ్యాపారపారీణునిన్.

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD ( A. P. )

Cl. No. 81 Acc. No. 29380
G1 64S DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

29380

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

T Acc. No. 29380

Call No. 81 G64S

Author [illegible]

Title [illegible]

**UNIVERSITY OF HYDERABAD**
**LIBRARY**
**HYDERABAD (A. P.)**

1. Books . Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**